శ్రీమద్రామాయణ కల్పవృక్షము

కిష్కింధ కాండము



విశ్వనాథ సత్యనారాయణ

సర్వహక్కులు :
గ్రంథకర్త కుమారులవి

PLACED ON THE SHELF
Date..............

ఆరవ ముద్రణ : 1992
ప్రతులు : 1000

SRI VENK...
CENTRAL ...
RESEARCH CE...
Acc. No 50885
Date.......
TIRUPATI.

ధర : రూ. 55/-.
లైబ్రరీ ప్రతి : రూ. 80/-.

D.T.P., Printing
INDIA BLOCK MAKERS
VIJAYAWADA - 520 003.

ప్రతులకు:

విశ్వనాథ పబ్లికేషన్స్
విశ్వనాథపురము,
మారుతీనగర్, విజయవాడ - 520 004.

This Book is Published with the financial assistance of

TIRUMALA TIRUPATI DEVASTHANAMS

under their Scheme aid to publish relegious books.

ఒక్కమాట

విశ్వనాథ సత్యనారాయణగారు 1895 సెప్టెంబరు 10న (అనగా మన్మథ నామ సంవత్సర భాద్రపద బహుళ షష్ఠి) కృష్ణాజిల్లా నందమూరు గ్రామంలో జన్మించారు.

1976 అక్టోబరు 18న (అనగా నలనామ సంవత్సర ఆశ్వయుజ బహుళ దశమి) పరమపదించారు. హరిత సగోత్రీకుడైన వీరి తండ్రి శోభనాద్రిగారు, తల్లి పార్వతమ్మగారు.

ఈ కల్పవృక్ష రచన 1932 ప్రాంతాలలో ప్రారంభింపబడింది. 1944లో నాటి ముక్త్యాల జమీందారుగారి ద్రవ్య సహాయంతో బాలకాండ ప్రథమ ముద్రణ అయింది. 1944 ప్రాంతాలలోనే అయోధ్యాకాండ కూడా పూర్తయింది. దానిని కూడా ముక్త్యాల వారే ముద్రింపించారని వినికిడి. 1950 ప్రాంతాలలో అరణ్య, కిష్కింధకాండలు పూర్తి అయినాయి. వాటిని ఎలాగో అలాగ విశ్వనాథవారే ముద్రింపించుకో గలిగారు.

1950 నుంచి 1962 వరకు సుందర, యుద్ధకాండల రచన సాగింది. సుందరకాండ తొలిముద్రణ 1956. యుద్ధకాండ తొలిముద్రణ 1962 నవంబరు. ఇవికూడా విశ్వనాథవారు స్వయంగా ముద్రించినవే. 1970లో ఈ మహాకావ్యానికి భారతీయ జ్ఞానపీఠం వారి లక్షరూపాయల బహుమతి లభించింది.

1976లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు, విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగార్ల కృషి వలన ఐదవ ముద్రణకు ప్రభుత్వ సహాయం కొంత లభించింది. అప్పుడు విశ్వనాథవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థాన కవి.

ఐదవ ముద్రణ ప్రతులు అయిపోయి చాలాకాలం అయింది. ఎంతో మంది సహృదయులు రామాయణ కల్పవృక్షం ప్రతులు కావాలి, కావాలి అని అడుగుతున్నప్పటికీ- పెరుగుతున్న ధరలకి తట్టుకోలేక ఇంత పెద్ద కావ్యాన్ని ముద్రించటానికి పూనుకోలేక పోయాము.

మా నాయనగారైన విశ్వనాథ సత్యనారాయణగారిచే "తొలుతటి జన్మస్ను అందరి చెలిమికాడు"గా వర్ణింపబడిన (భ్రష్టయోగి-ఖండకావ్య సంపుటి- అంకిత పద్యాలు) శ్రీ జువ్వాడి గౌతమరావుగారు ఇంతలో మాకు అండగా నిలిచారు. మరి కొంతమంది సహృదయ వదాన్యులు ద్రవ్యసంపత్తి నందించారు. వారి సహాయ సంపత్తులతో ఈ ఆరవ ముద్రణను ఆంధ్రపాఠకలోకం ముందుంచగలు గుతున్నాము. వారి పేర్లు గ్రంథముచివర ముద్రింపబడి ఉన్నవి. వారికి మేము సర్వదా కృతజ్ఞులము. వీరంతా కలిసి మాకు కల్పవృక్ష ముద్రణకు కావలసినదాని కంటే కొంత ఎక్కువే అందించారు. ఆ మిగిలినదానితో ఒక పద్యకావ్యసంపు టము, ఒక నవల కూడా అందించే ప్రయత్నం చేస్తున్నాము.

ఇది కంప్యూటర్ సాయంతో చేయబడిన ఆఫ్‌సెట్ ముద్రణ. దీనిలో సాధ్య మైనంత వరకు ముద్రాస్ఖాలిత్యాలు లేకుండానే జాగ్రత్తపడ్డాము. ఏవైనా కొన్ని ఉంటే వాటిని వచ్చే ముద్రణలో తప్పక సవరిస్తాము. పూర్వపు ముద్రణలలో లేని, ఈ ముద్రణలోఉన్న విశేషం విషయసూచిక.

రామాయణ కల్పవృక్షంపై ఇంతవరకు దాదాపు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని విశ్వ విద్యాలయాలలోను M.Philలు Ph.D.లు ఎన్నో జరిగాయి. ఇంకా అనేకం జరు గుతున్నాయి. వాటిలో కొన్ని ముద్రణ కూడా అయినాయి.

విశ్వనాథ పావనిశాస్త్రి

ఈ గ్రంథము ఆరవ ముద్రణకు ద్రవ్యసహాయము చేసిన దాతలు

శ్రీ కందుకూరి శివానందమూర్తిగారు, (భీమునిపట్నము) వారిశిష్యులు		15,000-00
* శ్రీ బి.వి.ఎస్.ఎస్. మణిగారు	మద్రాసు	18,000-00
కీ.శే. జువ్వాడి చొక్కారావుగారి జ్ఞాపకార్థము		
శ్రీ జువ్వాడి గౌతమరావుగారు	కరీంనగరము	12,000-00
శ్రీ జువ్వాడి రామేశ్వరరావుగారు	కరీంనగరము	8,000-00
శ్రీ జువ్వాడి రఘునాథరావుగారు M.D.	నిజామాబాదు	20,000-00
కీ.శే. జువ్వాడి వరదరావుగారి జ్ఞాపకార్థము		
శ్రీ జువ్వాడి హనుమంతరావుగారు	కరీంనగరము	5,000-00
శ్రీ జువ్వాడి రామచంద్రరావుగారు	కరీంనగరము	5,000-00
శ్రీ జువ్వాడి మదనమోహనరావుగారు	వరంగల్లు	5,000-00
కీ.శే. జువ్వాడి తిరుమలరావుగారి జ్ఞాపకార్థము		
శ్రీ జువ్వాడి మధుసూదనరావుగారు	కరీంనగరము	4,000-00
శ్రీ వెలచాల కొండలరావుగారు	కరీంనగరము	4,000-00
శ్రీ చీటి అయోధ్యరామరావుగారు	కరీంనగరము	4,000-00
శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు	కరీంనగరము	2,500-00
శ్రీ నేదునూరి బాబూరావుగారు	కరీంనగరము	2,400-00
శ్రీ నేదునూరి మనోహరరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీ నిమ్మగడ్డ రామమోహనరావుగారు	కరీంనగరము	1,116-00
శ్రీ జి. రంగాచారిగారు	కరీంనగరము	1,000-00
శ్రీ చీటి ముత్యంరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీ ఎస్. జగన్మోహనరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీమతి మంగాదేవిగారు	కరీంనగరము	1,000-00
శ్రీ సిరికొండ ప్రభాకరరావుగారు	కరీంనగరము	1,000-00
శ్రీ నూకలమఠ్టి గంగయాచారిగారు	కరీంనగరము	2,000-00
శ్రీ గంద్ర నారాయణరావుగారు	హైదరాబాదు	1,000-00
శ్రీ ఆర్. మాధవరావుగారు	హైదరాబాదు	1,000-00
శ్రీ తులా ప్రభాకరరావుగారు	హైదరాబాదు	1,000-00
శ్రీ సిరికొండ వేంకటరావుగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ ఎ. రామరాజుగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ అవటపల్లి రాధాకృష్ణమూర్తిగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ సి.హెచ్. రామచంద్రరావుగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ డి. చంద్రారెడ్డిగారు	సిద్దిపేట	1,000-00
శ్రీ ఉప్పల వేంకటేశముగారు	సిద్దిపేట	1,000-00

శ్రీ బి. రవీందర్‌గారు	సిద్దిపేట	1,000-0
శ్రీ టి. పద్మనాభంగారు	సిద్దిపేట	1,000-0
శ్రీ పొన్నాల తిరుమలరెడ్డిగారు	సిద్దిపేట	1,000-0
శ్రీ కె. చంద్రశేఖరరావుగారు	సిద్దిపేట	1,000-0
శ్రీ బి. రాజారెడ్డిగారు	సిద్దిపేట	1,000-0
శ్రీ కోవెల సంపత్కుమారాచార్యగారు	వరంగల్లు	4,000-0
శ్రీ అనుమాండ్ల భూమయ్యగారు	వరంగల్లు	1,000-0
శ్రీ జి. అప్పయ్యశాస్త్రిగారు	ఖమ్మం	1,000-00
శ్రీ జనమంచి కామేశ్వరరావుగారు	రాజమండ్రి	4,000-00
శ్రీ సత్తి చంద్రారెడ్డిగారు	రాజమండ్రి	4,000-00
శ్రీ సిరిపురం వరదేశిగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ ఎఱ్ఱాప్రగడ రామకృష్ణగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ కుతపా వేంకటేశ్వరరావుగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ పెదపాటి సత్యనారాయణగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ బేతవోలు రామబ్రహ్మంగారు	రాజమండ్రి	1,000-00
శ్రీ కట్టి నాగార్జునశ్రీ గారు	చిల్లంగి	1,000-00
శ్రీమతి జి. పుల్లమాంబగారు	గుంటూరు	558-00
* శ్రీమతి భద్రమ్మ శ్రీ మర్లినరామచంద్రరావు దంపతులు	తణుకు	4,000-00
* శ్రీమతి విజయ శ్రీ చిట్టూరిబాపినీడు దంపతులు	తణుకు	4,000-00
* శ్రీమతి యశోదాదేవి శ్రీ కరటూరు సూర్యారావుదంపతులు	బెంగుళూరు	4,000-00
* శ్రీమతి రంగనాయకమ్మ సకలావరపింహాలుచెట్టిచారిటీస్	బెంగుళూరు	4,000-00
* శ్రీ ఎం. రుక్మాంగదనాయుడుగారు	బెంగుళూరు	1,000-00
* శ్రీ ఎన్. రాజారెడ్డిగారు	బెంగుళూరు	1,000-00

కీ.శే. సీతామహాలక్ష్మి, తంగిరాల వెంకటసుబ్బావధానులుగార్ల (తణుకు) జ్ఞాపకార్థము

* శ్రీ తంగిరాల సోదరులు :
సోమయాజులు, వేంకటసుబ్బారావు,
భాస్కరరావు, కృష్ణమూర్తిగార్లు — 2,000-00

శ్రీ తుమ్మపూడి కోటేశ్వరరావుగారు	అనంతపురం	1,500-00
శ్రీ శలాక రఘునాథశర్మగారు	అనంతపురం	516-00
శ్రీ ముక్తిమాతల గురునాథరావుగారు	విజయవాడ	4,000-00

* *వీరు సుందరకాండ (2000 కాపీలు) ముద్రణకై ప్రత్యేకముగా సమర్పించిరి.*

విషయ సూచిక

(అంకెలు పద్య సంఖ్యను సూచించును)

<u>నూపురఖండము</u> - పుటలు 1-40

రామలక్ష్మణులను చూచిన సుగ్రీవుని భయము 53 - రామలక్ష్మణుల వద్దకు భిక్షుకాకారములో ఆంజనేయుని రాక 75 - సుగ్రీవుడు సఖ్యమును వాంఛించుచున్నాడని హనుమంతుని విన్నపము 84 - హనుమంతుని భుజములపై సుగ్రీవుని వద్దకు రామలక్ష్మణుల రాక 121 - అగ్నిసాక్షిగా రామసుగ్రీవుల ప్రతిజ్ఞలు 134 - వాలిని వధింతునని రాముని వాగ్దానము 149 - సీతాదేవి నగలను రామునికి చూపించుట, లక్ష్మణుడు కాలి యందెలను గుర్తించుట 163 - పర్వతముపై కనబడిన మహాస్థిపంజరమును రాముడు కాలిబొటన వ్రేలితో మీటుట 222 - వాలిచే హతుడైన దుందుభి కథ - సుగ్రీవుడు చెప్పినది 226 - వాలి తనను పెట్టిన బాధలు సుగ్రీవుడు రామునితో విన్నవించుట 302 - సుగ్రీవుని రణాహ్వానము, వాలి సుగ్రీవుల యుద్ధము 393 - వాలి సుగ్రీవుల రూప సామ్యము - సుగ్రీవుని పరాజయము 401.

<u>గజపుష్పీఖండము</u> - పుటలు 41-82

సుగ్రీవుని కంఠమున గుర్తుగా లక్ష్మణుడమర్చిన గజపుష్పీమాల 11- రెండవసారి సుగ్రీవుని రణాహ్వానము 58- యుద్ధ సన్నద్ధుడైన వాలిని తార వారించుట, వాలి సమాధానము 62 - వాలి సుగ్రీవుల యుద్ధము 105- రాముని బాణ ప్రయోగము 118- వాలి వద్దకు రాముని రాక, వాలి యుపాలంభము 131- శ్రీరాముని సమాధానము 162- శాంతించిన వాలి, శ్రీరాముని అనునయము 200- తారరాక, తార దుఃఖము 229- హనుమంతుడు తార నూరడించుట 250- వాలి తన కంఠమాల సుగ్రీవునకిచ్చుట 286- వాలి మరణము, దుర్వారమైన తార దుఃఖము 304- సుగ్రీవుని నిర్వేదము 350- తార వద్దకు శ్రీరాముని రాక, తార దుఃఖము, రాముని అనునయము 371- వాలి అగ్ని సంస్కారము 398.

<u>నియమపాలనఖండము</u> - పుటలు 83-124

సుగ్రీవుని కిష్కింధా నగర ప్రవేశము 17- ప్రస్రవణమునందు రాముని నెలవు-లక్ష్మణుని సేవ 51- వర్షఋతువు 103- తారారుమల కామవాగురలో చిక్కిన సుగ్రీవుని మతిమరపు 158- హనుమంతుని హెచ్చరిక 165- సుగ్రీవుడు సేనాసమీకరణమునకు నలుని నియోగించుట 180- శరదాగమనము, శ్రీరాముని ప్రతీక్షా తీవ్రత 188- రామచంద్రుని విరహబాధ 198- జాడలేని సుగ్రీవుని పై రాముని కినుక 233 - లక్ష్మణునికి సుగ్రీవుని యందు కోపము 243- సౌమిత్రి కిష్కింధ చేరి తన రాకను సుగ్రీవునికి తెలుపుమని అంగదునితో చెప్పుట 266- మంత్రులు సుగ్రీవునికి చేసిన హెచ్చరిక 275- ద్వారమునందు లక్ష్మణుని భయంకరమైన జ్యానిస్వానము 338- సుగ్రీవుని పనుపున లక్ష్మణుని శాంతింప జేయుటకై వచ్చిన తార 344- తార మెత్తని మందలింపు, లక్ష్మణుని కోప వాక్యములు 348- తార సమాధానము, ఆమె తెలివికి అద్భుతపడిన లక్ష్మణుడు ఆమె వెంట సుగ్రీవుని కడకు పోవుట 366- సుగ్రీవుని చూచిన లక్ష్మణుని కోప విజృంభణము 372- తార లక్ష్మణుని ప్రసన్నునిజేయుట 388- సుగ్రీవుని భోగ విసర్జన ప్రతిజ్ఞ 407.

సమీకరణఖండము- పుటలు 125-161

రాముని వద్దకు సర్వసేనాసమూహముతో సుగ్రీవుని రాక, వానరవీరుల పరిచయము 4- సుగ్రీవుడు సీతను వెదకుటకై వానరయోధులను నాల్గు దిక్కులకు పంపించుట 57- వినతునికి సుగ్రీవుని పూర్వదిశా మార్గోపదేశము 61 - అంగదునికి దక్షిణ దిశా మార్గోపదేశము 105- సుషేణునికి పశ్చిమ దిశా మార్గోపదేశము 159- శతవలికి ఉత్తర దిశా మార్గోపదేశము 218- స్వనామాంకితమైన యంగుళీయము శ్రీరాముడు గుర్తుగా హనుమంతునికిచ్చుట 285- వినత, సుషేణ, శతవలుల తిరిగి రాక; హనుమంతుడు తప్ప సీతను మరొకడు కనుగొన జాలడని ముప్వురు సేనాపతులు రామునికి విన్నవించుట 326.

అన్వేషణ ఖండము - పుటలు 162-212

సీతను కనుగొనలేని హనుమంతుని దైన్యము, క్షుత్పిపాసా పరిపీడితులైన వానరులు 2- ఋక్షబిలమునందు వానరుల ప్రవేశము 26- పుష్పఫలసమృద్ధమైన బిలములో వానరుల స్వయంప్రభాదేవి దర్శనము 51- దేవికి హనుమంతుని విన్నపము 54- వానరుల క్షుత్పిపాసాపనోదనము 61 - ప్రసన్నురాలైన స్వయం ప్రభాదేవి వానరులను బిలమునుండి వినిర్గమింపజేయుట 90- నిరాశచెందిన వానరవీరుల మనస్సులందు సుగ్రీవ వ్యతిరేక బీజ నిక్షేపమునకై అంగదుని యత్నము, హనుమంతునిచే తద్విఘటనము 102- అంగదుని ప్రాయోపవేశము, వానరుల అనుసరణము 165- వానరులను భక్షింపవచ్చునన్న సంపాతియాశ 193- సంపాతిని చూచిన యంగదుడు తనకు జటాయువు వలె సార్థకమైన మరణము రాలేదని యాక్రోశించుట 201- జటాయువు పేరు విన్న సంపాతి వానరులతో తద్వృత్తాంతమడుగుట 214- సంపాతితో వానరులమైత్రి 250- సంపాతి చెప్పిన రావణ వృత్తాంతము, సీత జాడ 266- నిశాకరముని వరముచే సంపాతికి గరుదుద్గమనము, సంపాతి వీడ్కోలు 351- సముద్రము తరింపజాలని కపుల నాశ్వాసించి జాంబవంతుడు హనుమంతుని స్తుతించుట 403- హనుమద్విజృంభణము 434- సముద్ర తరణమునకై హనుమంతుడు మహేంద్ర పర్వతము నెక్కుట 453.

నూపురఖండము

క. శ్రీ వినతాసుతసుషమా గ్రీవాదేశాభిరామ! కృతనూపుర సం
ధ్యావిమలితామృతాంశు వ్యావర్తపదాభిరామ! అర్ధకృతోమా! 1

శా. ఆకుల్ పూవులు తప్తకుంభ శిఖర వ్యాకీర్ణముల్‌గా దృశాం
తాకుల్యాకృతి దైన్యధైర్య రమణీయంబై విడంబింపగా
నాకూతిం జనెడున్ బ్రియావిరహి మత్తానేకపం బొందు పం
పాకేళీవని మందఘీంకృతిరవ వ్యాహారసాహస్రియై. 2

చ. మరియు మతంగమౌని మహిమస్పృశముల్ పరమానుకూలశాం
తరసము మానలేవు రతినాయకసాయక తీవ్రరూప బం
ధురతఁ ద్యజింపలేవు సుమనోవ్రజ మల్లలఁ బంప నీటితుం
పురులను జల్లగాలులను మోచి సుమావళిమాత్ర మైనవై. 3

శా. కంబళ్ళన్ మెయినిండఁ గప్పికొని యా గండైన భల్లూక రా
జం బేదల్ తమిఁదేంట్లు చేయునదిలే కల్లాడి గగ్గోలుగా
సంబాధంబగు తేనె సీత్కృతులఁ బీల్చంజూచు నాకాశ శా
ఖం బట్టూడకయుండఁ గాలదిమి చక్రభ్రామ్యదక్షంబుగన్. 4

క. ఆ చెట్టున కా తీవకు రాచి పెనంగొనిన ప్రణయరాగము కలుగన్
వీచీదక్షిణవాయువు త్రోచెన్ మృదువల్లి దూరదూరంబులకున్. 5

ఉ. ఇంత మయూరరాజునకు నేమి పొసర్చెనో దుష్ట పాము దు
ర్దాంతగళోగ్రసారణ విసారితషడ్జముగాఁగ నేగుచున్
దాంత పదాభిఘట్టిత పదంబున నర్ధవికీర్ణ పింఛమై
ప్రాంత మహోగ్ర నాకువివరాంత ప్రవిష్టముఁ జూచి రోఁజెడున్. 6

చ. తిరిగిన పంపనీరములు తీర్చని సారణులై లతల్ పొదల్
తరువుల చిక్కపచ్చనల తన్కుల యాకులు నేత్రతర్పణ
స్ఫురణముచేయ నియ్యటవి ముగ్ధమనోహర కేళికాననా
దరము గడించెడున్ నవ లతాంతమహోయుధు బాకుటిల్లునాన్. 7

ఆ. రేఁగి ముదురు వెల్గఁగ క్రింద ముగ్గినపండ్లు రాలి కమ్మతావి గాలి సాగ
మూగికొనిన తేఁటి మొత్తమ్మునకు స్పృహా స్పృహలనడుమ తత్తఱింపు లయ్యె.

మ. వన మీనాఁటికి నయ్యె బిల్వఖదిరాశ్వత్థంబు లీ తీర్పు తీ
ర్చిన రేఖన్ దొలినాటి కిద్ది క్రతుధాత్రింబోలెఁ గన్పించుచున్
దనయున్ జానకియున్ జనుర్విభవ వృత్తాంతంబు నా పంప యొ
డ్డున దుఃఖోల్బణ కంఠరోధములు గండూషించెఁ బ్రాణేశుఁడున్. 9

చ. పొరిఁ జిఱుపిందెలున్ ముదురుపూతలు తేలిన నింబవృక్షముల్
విరిసి కషాయవాసనల వెల్లువలై నవవత్సరంబు దు

ర్భరమయి సేవ్యతాగుణము వాసినయట్టులఁ దోఁచు శాఖికా
విరుదిత వాయసీకుల దవిష్టఫలాగమ సంధిబంధమై. 10

గీ. వెనఁగొనియె నిందు నశ్వత్థ వృక్షకంబు నింబవృక్షంబు, మిన్ను పూనినది తాళ
ముంబెనంగొనెనిచ్చట భువినిగూటములు పవిత్రము లపవిత్రములు స్ఫురింప.

శా. పంపాకానన భిన్న దేశముల సౌభాగ్యంబు చిత్రంబు నె
లింప శ్రీకముగాఁ గనంబడెడు వల్లీగుల్మవృక్షాదులం
దింపౌ నీడిగచెట్లు ఆగరప తానిచ్చోటు నిచ్చోటు చా
క్కంపుంగుమ్మల జీడిమామిడిపొదల్గా సైకతశ్రేణులున్. 12

గీ. గగనమునయందుఁ బూచె జాకాలమల్లి తొడిమపట్టింతలేని కూతుండ్ర తల్లి
నేల రాలినపూలలో నిలిచి తేంట్లు విరవిరల తేనె గ్రహియింప వెక్కసించు. 13

ఉ. కాశ సితాంబుజంబు లనగాఁ జను తారల పంపనీటి యా
కాశముమీఁదఁ బాదహతిగా సితమత్స్యమటన్న సీతఁ గా
కాశరుఁ డిట్లె తన్నుకొని యక్కట యేగెను డేగయొక్కఁడా
హో శరమట్లు వచ్చినను నాగక తప్పకపోయెఁ గాకమున్. 14

చ. అలఘులు పారిజాతము లనార్తవ మీ తరురాజి ప్రొద్దుటిం
త లనుచులేదు కాదు దిననాథుఁడు తా నడిమింట నుండె నం
చలయదు ప్రొద్దు క్రుంకిన దటంచును లేదు మనోజ్ఞ భావనా
విలసిత పేలయౌ ననుఁగుఁ బ్రేయసివోలె సదాసుమాకృతిన్. 15

చ. మరి తెలిరేకు లెఱ్ఱతొడిమల్ నునుమల్లెలకంటె నందముల్
పరువములై కనంబడని స్వర్గమునందలి సౌఖ్య మూహసుం
దరమయినట్టు లీ పులులతావియు నూహకొలంది స్వాదుసుం
దరము నకృత్రిమంబయిన నాస ప్రధానగుణంబు చుట్టమై. 16

ఉ. పూవులవింటిజోదు మరి పూర్వపుమాదిరికాదు క్లిష్టమౌ
త్రోవలు చూచి లొద్దుగల దుమ్ములు కన్నులఁజల్లుఁ దంగెడుం
బూవుల నిండుగుత్తులయి పొల్చెడు కారపుటుండలన్ గనుల్
క్రేవులఁగొట్టు వట్టి యపకీర్తి గడించె నయోధమార్గుఁడై. 17

ఆ. ఇంత పెద్దవృక్ష మీ పూఁత చుక్కలు పొడిచినట్లు సాగుఁబో రసాలి
తేంట్లుకామమార్గధృష్టముల్ కాలెందుమోపు నెపుడు రసము పొందు నెందు.

ఆ. కొన్ని చెట్లు వ్రాలుకొమ్మల ధాత్రిని గదిసి యుచటె పూచుఁగాచు నిచటె
కొన్ని బెరిఁగిపెరిఁగి మిన్నుల గాలికిఁ బోయి హద్దు మీఱి పోవు నెచటొ. 19

శా. మత్తానేకపహంసయానను బికీమంజు ప్రియాలాపనున్
నృత్తప్రౌఢ మయూరపింఛ కబరిన్ నిర్వ్యాజముగ్ధాకృతిన్
జిత్తంబందున మాహచేసెదను నా సీతన్ సరఃకాననా
యత్తోద్యన్మధుమూర్తి నస్పృహముగానై నిస్పృహం జెందుచున్. 20

క. ఆవిష్కృత్యభిముఖ నవ భావజ సుమనో మనోజ్ఞ బంధుర హేలా
జీవన వసంతవేళా యౌవతమును బోలుc గాననాంతరవల్లుల్. 21

మ. ఉదితేర్ష్యజ్మ్రథుమాస వంచితుcడ నేమో సీత జీవించియు
న్న దట న్నాశయు లేదు నాకును నరణ్యానీ సమాసన్న సం
పద యీబాలరసాల సూనవిభవప్రాకృష్ట పృష్ట్యాది మో
హ దశ త్క్రామముగాక దైత్యులు సతిన్ బ్రాణాలతో నుంతురా! 22

క. ఇది యొక యాశావృక్షము మొదలు మొదలు చివరిదాcక భువి ప్రాణులయున్
బ్రదుకుల జగత్తు కట్టిన యది నే నిందొక్క రెమ్మనై యారటముల్. 23

గీ. నష్ట సారంగపతి సమాకృష్ట యామె సంగతాకృష్ట ముగ్ధసారంగ వీవు
విప్రతీప దశాగత పృథ్వితనయ నీకుc గనిపించెనా జెప్పవే! కదంబ! 24

ఆ. అదిగొ! సీత యంబుజాప్తకరోద్దీప్త మైన చీరచెఱఁగు లాఱ నేగు
దవ్వు భ్రాంతిదంబు దగ్గఱకును జీగిర్చినది యుద్ది లేcత రేలకొమ్మ. 25

చ. తునుకలు కొట్టుచున్ జెఱకుతోcటల వింటికి విత్తనాలు పా
తిన తఱిc గర్షకుండయిన తియ్యనివిల్లుముదారు సీతc గై
కొని చనుదెంచి మైథిలులకోటకుc బంపమ యింతదాcకc, బం
పునది యికేమి యున్నయది, పోవుట నేనునులే దయోధ్యకున్. 26

క. తెలిసిన వయసున నన్నుం గొలుచుట యబ్రమ్మకాదు క్షోణీసుతకున్
దెలియని వయసున నన్నుం గొలిచినయది సర్వదైవకూటమ్మువలెన్. 27

ఉ. భార్యకునంచుc బ్రాcజదువు బాటల నేమి గుణాలి యున్నదో
భార్యకు ధారుణీసుతకు బంధుర మాగుణపాళి యున్న దీ
యర్యము వంశ నూత్నవధు వామెకునాకు వియోగకల్పనా
ధుర్యము దైవ మే గుణము తోcచని యంధముగాc గనంబడున్. 28

సీ. నీటిమట్టముగాcగ నీలముల్ పరిలఘుల్ జలములు తెక్కలc జరణములను
గదపుచు నెగురు నీ మదమరాళంబులు కాళ్ళయెఱ్ఱనయు తెక్కలచివళ్ళ
పసిcడికాంతియుc బరిప్లవమాన శీకరగత బాలమార్తాండ కరనివహము
పంపైకదేశంబు పాకారి నవచాప ఖండ మనోజ్ఞ రేఖం దనర్చు
గీ. వారిజాంతరోచ్ఛలిత బంభరగరుత్పరాగ సాధుకిర్మీరవర్ణములు కలిసి
రామణీయకతావారిరాశి పంప నమృతవీథులయందుc బ్రాణములు పంప. 29

శా. ఇంతాలస్యము చేసినా ననుచుc దానేమైన నాకోస మై
కాంతారంబునయందునన్ వెదకcగా క్ష్మాపుత్రి యేతెంచెనా
ప్రాంతారణ్యములందు నామెcగనcగా రక్షోదురాచార వృ
త్తాంతం బాతను మఱచిపెటుకొనc గాసంతైన నీ సీతకున్

ఆ. వేఁపకొమ్మమీఁద విరుదించుఁ గాకమ్మ దీనిఁబ్రశ్న యడుగఁగానువలయు
మీకు ననుఁగుఁదల్లి కాకమ్మ! కాకమ్మ! వనిత యెపుడుతిరిగి వచ్చుఁ జెపుమ.

ఆ. గంతువేసి కూయకయ లేచిపోయెను పాడుకాకి ప్రాఁతపగ తలంచి
తల్లి బిడ్డలకును చెల్లనీయదుగదా కోప మెంతయైన కుటిలగుణము. 32

*క. మునికాళ్ళ నిలిచి కుందెలు ననుఁ బరకాయించి చూచు నలినాక్షి కథల్
తనకుం దెలిసినఁ జెప్పను దనచేతంగాక పోవు దక్షిణదిశకున్. 33

శా. నోరున్ వాయియులేని జంతువులు నన్నుంజూచి జాలింబడున్
దా రక్షఃకటుజాతి యూరక విరోధంబూను నేనన్నచో
నౌరా! సృష్టి సమస్త మొక్కఁడును దైత్యశ్రేణి యొక్కండునున్
స్ఫారంబై చను సృష్టి యిర్మలకలై చైతన్యధారాస్రుతిన్. 34

మ. ఒకసీతం గొనిపోయె రావణుఁడు నాకొక్కొక్కవల్లీ నికుం
జకమం దొక్కొక సీత యున్నది పరిష్వంగంబులం బట్టెదన్
బ్రకటంబైన సహస్రబాహువుల నే రాముండ నా భార్గవుం
డొక తచ్ఛత్రువు కార్తవీర్యుఁడును దామున్నారు నాయందునన్. 35

చ. మును పాకసీతఁ గౌఁగిలికిఁ బొందిన సౌఖ్యమొకండె యిప్పుడో
జనకజలన్ సహస్రశతసంఖ్యలఁ గౌఁగిళులన్ సుఖంబులం
గనుఁగొనఁగా సహస్రమునుగాక యొకండుగఁదోఁచె భ్రాంతిపొం
దిన మది విచ్చిపోయి సుదతీ విరహానలభాజనుండనై. 36

మ. ఇదిగో దైత్యుఁడు చాఁచి బాహువులు తానేతెంచు నేత్రంబు లి
ర్వదిగాఁ గన్పడు వీనిఁజంపుట కహో రక్షస్సు కాఁడాయెఁ దా
నిదియుం బూరుగుచెట్టు మిణ్గురులకట్టే దీర్ఘచైత్రక్షపా
మదలిప్తల్ పరిలుప్తధైర్యుఁడ ననున్ మల్లాకృతుల్ తూల్చెడున్. 37

మ. అనయంబున్ జలజాప్తుఁడై యుభయసంధ్యా కామినీ కోపభా
జనుడై యాసతి యుష్ణబాష్ప సలిలవ్యాసక్త చిత్తాబ్జగాన్
దినముల్ పుచ్చెడు నీ వియోగమునకుం దీరంబు లేదాయె నా
దనుజగ్రస్తకుఁ గాఁడు భాస్కరుఁడు సంధ్యా వేళకేయింతయున్. 38

సీ. ఇది సరస్సుకు వర్షఋతువున విమలపాథస్సులు తెచ్చెడు తల్లికయ్య
కడు గ్రీష్మమునఁ దటాకమ్ము నీరమ్ములచే నతార్యంబయి చెందియుండ
నిఱుప్రక్కఁగొంతార మెనసి గోలాంగూల సమితి యట్టిటు దాఁటు జతనమందు
నన్యోన్య హస్త పాదాలంబనంబున నుభయ తటీ సంగతోన్నత తరు
గీ. శాఖికాగ్రహణంబు సంస్పందమానమైన యుయ్యాల వంతెన ప్రాణయుతము
కట్టిన వసాధ్య మగు కార్యఘటనగాఁగ వానరంబుల దగు బుద్ధివైభవంబు. 39

శా. నానా మౌనికులంబులన్ బ్రియసఖుల్ నానా మునీంద్రాంగనల్
కాన ల్కోనలయందుఁ బందుగులకుం గైకొంచుఁదా రేగి డో
లానిర్వ్యాజ రసానుకూలమగు హేలన్ వల్లులం దూఁగి నా
తో నా వార్తలు చెప్ప జానకియుఁ జేతోవీధి బాధించెడున్. 40

ఆ. బిగిసి కొయ్యబాఱు వేలుపుఁబగతుఱ యందు సురభిమాస మనుచు లేదు
తరులలోన గాలిదారి గగుర్పాటు మొలకలే వసంత ముగ్ధ సుషమ. 41

ఉ. క్రిందికి వ్రేలు హారమును గేవలమున్ గుడిమూఁపునం జనన్
మందితరశ్మి సప్త ఋషిమండల మట్లుగ స్వేదబిందు ని
ష్పందము శ్వేతవారిదలవంబులుగాఁగను దీర్ఘచైత్రమా
స్సుందరయామినీ గగన శోభను దత్ప్రియకేళి నెన్నెదన్. 42

ఆ. ఎగిరిపోవుదాఁక నిది కొంగయో తమ్మి మొగుడుపూవో తెలియఁబోకయుండ
గుమ్ముగాఁగ నున్న గొడుగాకులకు మధ్య భంగ పెట్టెఁ గొంగ దొంగతబిసి. 43

సీ. ఒడ్డున నెత్తైన యుర్వీరుహమ్ముల వరుసల నీడలువాఱు నెడలు
నింద్రనీలమ్ముల నెసలారు బురుజులై యెఱ్ఱకల్వలుపూయు నెడలయందు
మాణిక్యతోరణమండపవ్రజమునై పల్లటీల్గాను చిన్నిపక్షివితతి
గాలికూగెడు పతాకా శ్రేణియయి వైడితమ్మిపూఁదోట సౌధములుగాఁగ
గీ. వరుణ దేవుని దుర్గసౌభాగ్య మెల్లఁ బ్రకటముగఁ జూపుచుండెఁ బంపాసరస్సు
తెల్ల తామరపూవుల దిమ్మలందు మధుకరీగానములు ప్రేమమధువు లూన. 44

మ. కనులందున్ ఖగముల్ లతాంతములు వృక్షంబుల్ సరోవారి య
ల్లిన వల్లీచయమున్ మృగంబులు సుమాళిన్ యౌగపద్యంబు గాఁ
గ ననిర్వాచ్యమనోజ్ఞతామధురిమల్ కల్పించుఁపో వాకొనన్
మనసాక్కొక్క మనోజ్ఞవస్తువె పరామర్శింపఁగాఁ గల్గెడిన్. 45

శా. పారావారము ధారుణిం బుడిసిటం బట్టంగ సామర్థ్య సం
భారం బుండిన నుండవచ్చు నొనరింపంబోవ నేకైక దే
శారంభంబు ఫలంబునన్ గ్రమముగా స్వాధీనమౌఁ గాని ద్రా
క్స్ఫూరవ్యక్తము గావు సర్వజగతీ సంసృష్టిసంహారముల్. 46

క. అట శబరియు నిట పంపయు నటు లాత్మకు నిటులఁ గనుల కనవధి భూత
స్ఫుటతర సుఖానుభూతిం ఘటియించిరి యింత కష్టకాలమునందున్. 47

క. ఆ యాపద యచ్చోటిది రా! యని తెలిసినను గొంత రాపిడి తగ్గున్
గోయిలయు నల్ల కొండల లోయలలో నుండి యెడఁదలో నిడియించున్. 48

శా. పాప మ్మీ పులి పీఁట వెట్టికొని యీ బాటం దువాళించెడున్
వే పుచ్ఛాహతి తర్జనోగ్రరదనావిర్భూత రక్తచ్ఛవిన్

జాపం బెత్తక హస్తకర్షణముగా జ్యావల్లి మ్రోయింపుమీ!
ప్రోపుం జెందుత దాని దారి నదిపోవుం జంపఁగా నేటికిన్. 49

ఉ. చంపుట చంపుటే యనును జానకి హేతువివక్షచే ఫలం
బింపగుఁగాని యిప్పటికి నేమగునో యఘమేమొ యన్న వా
క్యంపు యథార్థమున్ జరిగె నక్కట తాదృశసీతఁ బాసి నై
రింపులు దక్కియుండుట భరింపఁగఁజాల నిమేషమేనియున్. 50

మ. ఇదిగో నిల్చినపాటు నిల్చినటు లిట్లే చేరుకొంటిన్ వియ
త్పద మాలంబముగాఁగ దైత్యపదవీ విధ్వస్తదేశంబు నే
మొదలన్ సర్వచరాచరంబు విలువింపున్ మీటునన్ దేల్తున
న్నది కాదంటెని పోవనిమ్ము యిపుడైనన్ నాసతిం జూడఁగన్. 51

వ. అని యనుచున్న యన్న సౌమిత్రి మధురప్రియాలాపంబున సుగ్రీవ ప్రసంగమ్ముల
నాదుకొంచున్నంత. 52

సీ. ఋష్యమూక గిరీంద్ర శృంగమ్ములను మ్రింగనైన యుత్తాల దేహముల వారి
సప్తసాల సముత్థశాఖాంతముల చెంత నమరు కోదండచూడములవారి
నీరా కరంబు డిండీరమ్ములకు సమ్ముఖములైన జాటజూటములవారి
నాహవనీయవహ్న్యతిపవిత్రతకు గోత్రమ్మైన మేనియందములవారి
గీ. గుమ్ములుగ నున్న తరువులకొమ్మలందు నుండి గిరిరాజు కొమ్మలనుండి వారి
దగ్గరయు దూరములనుండి యగ్గి మొగ్గి సూర్యసూతి వారిద్దఱఁ జూచి చూచి.

మ. ఇద మిత్థమ్మని నిర్ణయించుటకు లే దీ వీరు లెవ్వారలో
మదదైత్యున్ పొనరించు యజ్ఞపరిహింసాకాండ మాన్పింపఁగా
ముదుకంద్రా మును లూహచేసి ధృతిమన్మార్ధన్యులన్ వీరిఁ దె
చ్చెదరో శౌర్యమహోంబుధుల్ తఱచి రాశీభూత తేజస్కులన్. 54

మ. తన యీచోటికి రాను జాలమికిఁ జింతంగూరి పంతంబు పూ
నిన యవ్వాలియు నా యుపాంశువధ పొంటెం దెచ్చెనో వీరిఁ గ్రు
వ్విన కోదండము నేర్పు నమ్మికొని జీవింపంగనా బీటవి
చ్చిన యౌదాత్త్యపురేఖ తోఁప దిట సుశ్రీప్రౌఢపాథోః ్. 55

చ. వెఱపున ఋష్యమూకమును వీడి యొకంగుళ మేగలేను ని
వ్వెఱ యగు నేరఁజూచినను విజ్ఞతలేక జగత్ప్రవృత్తి నీ
తెఱఁగగు వార్త యేనరపతిప్రకటాన్వయమందుఁ బుట్టెనో
తఱచిన వార్ధి సారహాయదంతుల మిన్నునఁ గ్రక్కినట్లుగన్. 56

శర్హితుఁడై త్వరాఘటన సుగ్రీవుండు సాలోచనా
...గ దూరమైన గిరికొప్పున్ లంఘనప్రస్తరో
నేగుచుండఁగను దూరానన్ విలోకించి త
వెనువెంబడిం జనిరి తత్ప్రౌఢోగ్రశృంగానకున్. 57

వ. తత్ర సమావిష్టులం బ్రవృత్తిజ్ఞానాశానిశితాక్షుల మంత్రులంగాంచి సుగ్రీవుం డిట్లనియె. 58

క. ఆరూఢ మేరుశిఖరాకారుఁ డొకఁడు వార్షుకాభ్రకారణకాంతి
స్ఫార శరీరుం డొక్కఁడు మీరలు చూచితిరె మన సమీపాటవులన్. 59

శా. దృక్కోణంబులు పట్టరాక మలఁగెన్ గ్రీవాంతదేశంబు తా
దృ క్కోదండప్రచండధారులును దాదృక్సారబాహార్గళుల్
చిక్కంబట్టఁగ లేక నాదు నెడఁదన్ శీఘ్రంబ యేతెంచితిన్.
దిక్కుల్ నాల్గిట మున్ను తాదృశులు సందీపింప రీ ధారుణిన్. 60

చ. నియతముకాని కోపమును నిష్ఠురవృత్తి పరాక్రమైక జీ
వియు రిపుభావనిష్ఠుఁడును పెక్కసమై చను వైరవృత్తి వా
లియు నిది చేయుఁ జేయఁడని లేదు మఱెవ్వరొ పీ రెఱుంగఁగా
భయమగుఁ బూర్వ మెవ్వరయి వచ్చిరి యీదృశు లీ వనానకున్. 61

చ. కమలమునందునన్ వెడఁదకన్నులు మిన్నునఁ జాపకోటులున్
దమరు సహాయులై సకలధారుణియున్ సమకూర్చి పెట్టఁగా
దమరు విరోధులై యము పదంబు నటుల్ గలిగింపఁజాలఁగా
నమరిన యాకృతుల్ మరి భయంబగు వారి నెఱుంగఁగానగున్. 62

శా. ఆ యేనాటికొ రాజసోదరుఁడనై యారాటమే లేక యొ
క్కా యేఁడాదియు రాజ నోట పరవార్తాధీన జీవుండనై
నా యీ దుస్థితి కూడఁ దాదృశముగా నై రాజ్యమేలేదు కా
నీ యీ కార్ముకరుద్రులం దెలియకన్ నిద్రింప లేకుండఁగన్. 63

వ. అనిన నమ్మంత్రులయం దొక్కఁడు చెక్కటఁ బెద్ద కత్తిదెబ్బ నొక్క గలయాయన యిట్లనియె. 64

శా. ఆ మూర్తిద్వయ మేనుఁ జూచితిఁ దదీయాకారరేఖల్ ప్రమా
సామానాధికరణ్యమై చను దిదృక్షా స్వాదురేఖావధుల్
కామారి ప్రథమాన మూర్తులు జటాకాంతిచ్ఛటావహ్ని రే
ఖా ముగ్ధైకజగత్ప్రదీపములు విక్రాంతిప్రథాహేతువుల్. 65

గీ. భావ మకుతోభయమ్మును శ్వోవసీయ మానసేందిరా పర్యాప్తమై వెలుంగు
నచ్యుతులకును బుణ్యభావ చ్యుతులకు నూహగతమును సంబంధ ముండఁబోదు.

ఆ. లౌకికాధికారలాభవాంఛాధౌర్త్య వశత నాచరించుఁబాప మెంతొ
యంత జనుఁడు దానిదగు దుష్టఫలమును దగులునంచు భీతిఁ దగులుచుండు.

మ. తమకం బందఁడు నూహచేతఁ గ్రియచేతన్ ఋష్యమూకంబుప్రాం
తములన్ ముట్టఁడు వాలి వాని వెడయౌ దర్పంబు వేఱొండు వి
క్రమ సాహాయ్యము సమ్మతింపదు పరాక్రాంత్యేకనిష్ఠంబు న
త్తమమౌ లక్షణ మొక్కఁడున్నది భుజోద్యత్కేళికిన్ వాలికిన్. 68

శా. వీరుల్ వీరెవరో మఱేల యిటకున్ విచ్చేసినారో జటా
ధారుల్ చాపములూని క్లిష్టమగు వృత్తం బేలొకో శైలకాం
తారంబుల్ చరియించు టెక్కటతమొ వృత్తాంతంబు దీపింపఁగా
నేరంగా నగుఁగాని భీతిఫల మున్నే కార్యమార్గంబునన్. 69

మ. అన, సుగ్రీవుఁడు నీవు చెప్పినది న్యాయ్యంబున్ సమర్థంబు కా
ని నితాంతోగ్రశరాస శృంగక వృషాణి ప్రౌఢదేహుల్ నిజం
బునకున్ భీతి యదేల పుట్టదు దృఢవ్యూఢంబులౌ వక్షముల్
కనులం బట్టగరాని తేజమును నాకారంబులం జూచుచున్. 70

చ. ఉరవడి నున్నచోట నిలుచుండఁగనీయక బిట్టు నాలుగౌ
చెఱువుల నీళ్ళు తాచెఁ దుదిచెందినదంచనరాని వైర ని
ష్ఠురుఁడయి యెత్తినట్టిదగు నూడును దా నిటు తీర్చునంచు లే
దరియన వాలి యైనయెడ నక్కట! సౌఖ్యములేదు గుండెకున్. 71

ఉ. క్ష్మాపతి చారచక్షువును గార్యముపట్లఁ బరప్రయో క్తయౌఁ
బ్రాపితధారుణీశ్వర సపత్నత రాజదశాయమానమౌ
నా పురుషోత్తముల్ తెలియనైనది ముఖ్యము వారలెవ్వరో
యాపయి వారి నెంచిన సమార్ద్రితఁ బొందెదు భావమంతయున్. 72

ఉ. వేలుపువెజ్జు లిద్దఱును విండ్లనుబూని మహోజ్జ్వలౌషధీ
జాలము కోసమై యిటకు సాగిరొ! నీవుగఁబోయి సాధువౌ
వేళను జూచి వారల ప్రవృత్తి నెఱుంగుము రమ్ము వెంటనే
వ్రాలి ఛలాకృతిం జనుము వానరమంచు గణింతురో మఱిన్. 73

గీ. మూఁడుస్థితు లొక్కటి విరోధమునువహించు
టయును రెండు సఖ్యము పూనుటయును మూఁడు
నదియిదియుఁ గాక యుంటయు నద్దియేదొ
తెలిసినన్ భావికార్యంబు తీర్పనగుట.

వ. అనిన నట్లే యని యమ్మహానుభావుండు నిమేషంబున రాఘవులకు నంతద
వ్వునకు లంఘించి భిక్షుకా కారంబున రాఘవులఁజేరి వినయ భావ సమున్మిషిత
శరీరుండై యభివందనపూర్వంబుగ నిట్లనియె. 75

ఉ. ఇవ్వనరాజిలోఁ దిరుగు చెన్నఁడు చూడనులేదు మిమ్ము మీ
రెవ్వరు వ్యూఢవక్షులు మహేశ్వర తేజులు దీర్ఘబాహువుల్
నవ్వులరారు మోములఁ గనంబడు సన్నని దైన్యరేఖగా
నెవ్వరికోసమో వెదకు చేగెడునట్లుగఁ గానిపించుచున్. 76

ఉ. కవ్వినవౌ జటల్ చివురుకానుగుజొంపము లట్లుగాఁ గనుల్
పువ్వులమీఁద తేంట్లు ననువున్ విడుదుల్ పొనరించుకొన్నటుల్.

మవ్వపుఁగాంతియున్ సురభిమాస వికాసముగాఁగ నున్న మీ
రివ్వనపత్రపుష్పప్రభ లేచు పుమాకృతులా వచింపుడీ. 77

చ. కలిత తనూచ్ఛవి ద్యుతిత కానన భాగులు మస్తకోజ్జ్వల
త్పులకిత ధూర్జటాపతిత మూర్తులు నవ్యదురాపచాపవి
హ్వాలముఖకోటిశాత్రవ సమాగమచండులు శాంబరీజయం
తులు మఱి మీరలెవ్వరు వినూతన దైవత మోహనాకృతుల్. 78

ఉ. ఇక్షుశరాసుఁడున్ మధువు నిద్దరు జంటగ వచ్చిరో శమీ
వృక్షగతాగ్నికిన్ విచలితేంధన వహ్నికి రెంటె మధ్యఁ బ్ర
త్యక్షపరోక్ష భావ విదితంబగునట్టె యుషర్బుధాకృతుల్
దక్షులు మీర లెవ్వరు ప్రదక్షిణయోగ్య లుదాత్తతేజసుల్. 79

శా. వే విండ్లొక్కపరిన్ ధరించునటులౌ విక్రాంతి తాదాత్మ్య పా
రావారీణులు సర్వలోకసృజనారంభాదివేళా ద్విధా
సౌవర్చస్వులు సంవిదాసముదయ త్సంకల్పయుగ్మంబునా
నీ వేషంబులు మీర లెవ్వరు మహోహేలాప్రధానాకృతుల్ 80

చ. సకలచరాచరాగ్ర సహసా గమనాత్మకమైన కాలరూ
పక వినతాతనూజుఁడు శుభంబులు రెప్పలు వెల్గులై చక
చ్చకితముగా దివానిశలఁ జూచిన ఱెక్కలువోలె నున్న మీ
రకుటిలమూర్తు లెవ్వరు హృదంతరవర్తిప్రదీపికాకృతుల్? 81

వ. మఱియు నమ్మహామేధావి యిట్లనియె. 82

ఆ. అన్న వాలిచేత నపహృతరాజ్యదారుండు వానరేశ్వరుం డొకండు
సుగుణవారిరాశి సుగ్రీవుఁ డనువాఁడు అతని కేను సచివులం దొకండ. 83

క. మీతో సఖ్యము చేయఁగఁ జేతోగతి నతఁడు వాంఛ చేయుచు నుండెన్
నాతోడ వార్తనంపెను వే తెలియఁగ మిమ్ము ఛలితవేషము తోడన్. 84

వ. నా తండ్రి కేసరి, మాయమ్మగా రంజనాదేవి. నాపేరు హనుమంతుఁ డని
యూరకుండిన శ్రీరామచంద్రుఁడు లక్ష్మణునితో నిట్లనియె. 85

ఆ. తెలియ నీయనయు నధీతఋగ్యజుష్కుండు స్వరనిబద్ధ శుద్ధ సామవేద
నిత్యగాన జనిత నిభృత సమశ్రుతి సర్వశాస్త్రములయు జ్ఞానరాశి. 86

గీ. అనపమృషితంబు ఘుషితంబునైన వాక్కు త్రిస్థల వ్యంజకంబగు దీప్రరవము
పూత వేదశిఖా సారభూత బుద్ధి యౌచితీజ్ఞాన పర్యాప్తమైన మనసు. 87

ఉ. దర్శనమాత్ర తర్పిత హృదంతర భావుఁడు సాధుమూర్తి యా
దర్శగతాత్మబింబ కలితంబుగ నక్కపిరాజుఁ జూపెడున్
స్పర్శముచేత వాయుసుఖశైత్యము దీపితమెట్లొ భావనా
మర్శితవాక్కుచే నుభయ మంజులభావము దీప్తమయ్యెడున్. 88

ఉ. ఇంతటి చారుధీకు వినయేందిరు సాధుని వాక్ప్రతిష్ఠ నా
చెంతకుఁ బంచినట్టి కపిశేఖరు నౌచితి హృద్య మయ్యెడున్
జింత సురారి చెప్పినది చెప్పినయట్టులఁ గానిపించుఁ దా
నింతటి మంత్రి నేలెడు కపీశ్వరుఁ డెంతటివాఁడు కావలెన్! 89

క. ఇది కాలఁదవులు తీవియ వెదకంబోయిన దటంచు వే చెప్పమనన్
గదలి సుమిత్రాసూతియు మృదులోచనకాంతి హనుమ కిట్లని పలికెన్. 90

క. మీ యధిపతి కెట్లున్నదొ మా యెడ, మీ రాజునెడల మాకు నదె యభి
ప్రాయమ్ము దానికోసమె మా యిట కరుదెంచుటయును మతిమన్మౌళీ. 91

గీ. హనుమ తా మాటలాడుచున్నంతసేపు ప్రాల్పకయ తెప్ప నాతనివంకఁ గనుచు
లక్ష్మణుఁడు ప్రాణముల నూర్మిళామనస్కుఁడయ్యె నవిదితసర్వవృత్తాంతుఁ డగుచు.

గీ. హనుమ తా వారిఁ జూచుచున్నంతసేపు నన్నదమ్ముల కన్నులయందుఁ గనుచు
రాముకన్నులఁ బరమేశ్వరత్వ మనుజుకన్నులను యోగిరాజులక్షణము గంచు.93

గీ. వేయిపడగలు విచ్చిన విధము వేయియంచు లాడిన విధము రత్నాంశు లరసి
నుసమధిగతయాథాతథ్యుఁ డసువులందు వానరేశ్వరు సుగ్రీవుభాగ్యమెంచి. 94

శా. స్వామీ! తమ్మునితో ద్వితీయుఁడవుగాఁ బంపాసరోభూవనీ
సీమన్ వచ్చితి, మీరలెవ్వరు ధరాసీమంతినీ మోహనుల్
హేమాద్రింబలె దేవతాయతను లుర్వీశాన మూర్ధన్యు లం
హోమిథ్యాకరణప్రభావులు సమప్రోన్మీలదంతర్ద్యుతుల్? 95

ఆ. అన్న కనుల దీనమైన యంగీకృతి నరసి స్వామి యిట్టు లాడెఁ గపికి
నాడఁబోవునంత నాయన కీయన ప్రాణబంధుఁడన్న పగిది తోఁప. 96

సీ. జన్నంపుఁబొగలచే మిన్ను మేదిన నైల్యభావ మాకల్పశోభానిధాన
మైనట్టి యజమానుఁ డాయన రఘువుల తలమానికంబైన దశరథుండు
పరమచాతుర్వర్ణ్య పరిపాలనాకార్యసాధుచిక్కణ పరిష్కర్త నృపతి
తానుద్వేషింపఁడు తన్ను ద్వేషింపదు జగము మర్యాదాప్రసన్నమూర్తి
గీ. అమృత రసభావ పర్యాప్తి నందినాడు దశరథావనీపతి యయోధ్యాప్రభుండు
ఆయనకు జ్యేష్ఠపుత్రుఁడీ యనఘమూర్తి మేనుతాల్చు త్రయీధర్మమైనవాఁడు.

సీ. నలువుర మన్నదమ్ములము మే మన్నయెడన్ దాసభావంబు నంది, నేను
వనవీథులకు వెంట వచ్చినా, నన్న కులాంగనతోఁగూడ నడవి కరుగ
నాయమ జానకి యాయమ మున్ను శైవధనుర్వికర్షణ పణము దేవి
తా జగజ్జన మార్గదర్శియై యన్న, యనుగ్రహించెను దండ్రినుడి పానర్ప
గీ. దైత్యుఁ డెవ్వఁడో భూమిసుతన్ హరించె జన్నపుం బైఁడినాఁగేటి సన్నకొఱ్ఱు
గీఁతఁ గనుగొన్న శ్రీపరిపూత సీత నిటఁ దదన్వేషణార్థుల మేగుచుండి. 98

క. ఒకఁడు కబంధుడు శపితుఁడు మొకరియయిన పెద్దమద్దిమొద్దువలెన్ మా మక
మార్గరోధి సహసానికృత్తబాహుఁడును నింగి నిండెను వేల్పై. 99

శా. వే సౌహార్దనిధాన మా దితిజుఁ డుద్వేలప్రియవ్యక్తి మా
తో సుగ్రీవునిహార్పి కేశవతి యెంతో మంచివాఁడంచు నెం
తో సమ్యఙ్మతియంచుఁ జెర్మికిని బాత్రుం డంచు నన్వేషణా
గ్రాసామర్థ్యవిచార సాధన సమగ్రుండంచుఁ జెప్పెంజుమీ. 100

క. ధృతి నెత్తిన చాపమునకుఁ బ్రతిలేని మహాప్రతాపవార్నిధి నతది
క్షతి యన్న, యహో శరణాగతుఁడై చనుదెంచెనయ్య కపిరాజునకున్. 101

క. మతి సంరూపితవేదత్రితయార్థ వినిర్ణయైకధీకుండు నుతవా
కృతి యన్న యహో శరణాగతుఁడై చనుదెంచెనయ్య కపిరాజునకున్. 102

గీ. అన్న శరణాగతుండయి యరుగుదెంచెనెన్న సుగ్రీవునకు వానరేశ్వరునకు
శబలితములైనయవి యశస్సాధుజగము లెవనిచేఁ బిత్రువాక్యసాహిత్యుచేత. 103

గీ. అన్న శరణాగతుం డయి యరుగుదెంచె నెన్న సుగ్రీవునకు వానరేశ్వరునకు
స్పర్శమాత్రవిఘటితముల్ శైవవైష్ణవములు ధనువు లెవ్వనిచేతఁ బ్రభువుచేత.

శా. కందర్పారి సకామనిష్ఠుర తపత్కార్మంది త్రేతాపరా
స్కందిక్రూరశిరశ్ఛిదా శిత పృషత్కప్రౌఢుఁడౌ నన్న తా
నొందుంబో శరణంబు మీప్లవగరా జాహ ప్రియుండంచు నం
చుం దీప్తోరుమతిప్రభావయుతుఁ డాశుప్రక్రియాబుద్ధియై. 105

శా. నిర్ధూతాఖిల లోకకల్మషుఁడు మన్నీఁడై పుమాకార వే
దార్థీభూత సమస్తధర్మచయుఁడై తానైన మా యన్న తా
నర్ధాంగీ విరహార్తిచేత శరణంబందున్ గపీశాను స్నే
హార్ధస్వీకరణాభియానరచనా హైయంగవీనార్ద్రినిన్. 106

ఆ. ఒక్కరేకు హంసముక్కుతోఁ జీర్చిన నవ్యమైన కోకనద ముకుళము
ప్రొద్దుపొడుపువేళ పుల్లమైనట్లుగా హనుమ వదనసీమ యందగించి. 107

ఆ. ఇంత మంచితనము నింత పాండిత్యంబు నింతశౌర్యరేఖ యింతదీప్తి
సాధులోకమౌళి సరగ సుగ్రీవుండు చూడవలయు మిమ్ముఁ జొక్కవలయు. 108

ఆ. అన్న వాలిచేత నపహృతరాజ్యుఁడై గూడ సూర్యసూతి వాఁడెమగఁడు
అతని పాల్యవర్గమైన మే మున్నాము పృథ్వితనయ మేము వెదకఁగలము. 109

ఆ. మీరు మీరు కలసి మిత్రు లౌటయ మాకు జక్షురస్తిభావచారితార్థ్య
మఖిలసృష్టిసారమైనది యొక్కఁడే యరయ సాధుజన సమాగమంబు. 110

వ. రండు, దయచేయుండు, సుగ్రీవుపాలికిఁ గొనిపోదు నన లక్ష్మణుండు శ్రీరా
మచంద్రునితో నిట్లనియె. 111

చ. పరముఁడు సాధుశేఖరుఁడు పండితమౌళి యబద్ధమాడునే
విరిసినమోమునం దెడఁద విప్పి కనంబడుఁ గంటికాంతులన్
బెరసి సుఖానుభూతి కనిపించెడుఁ బ్రశ్వసనీయతాగుణ
స్ఫురణము కోటికెక్కినది పోవను వచ్చును వీనివెంబడిన్. 112

క. పరివిదిత ప్రసన్నాంతఃకరణుండవు నీదు వెడఁదకన్నుల వెలుఁగుల్
ధరణిజను గుహుని శబరిని బరికించినయట్లు దీప్తిభాస్వరములుగా. 113

గీ. శ్రీ హనుమ భిక్షురూపు పరిత్యజించి ప్రోడ కపివృషభాకృతి మోకరించి
బుజములం దెక్కుడీ కొంచుఁబోదు ననిన నన్నదమ్ములు బుజముల నధివసించి.

గీ. మహితపరిణాహములును మాంసలములగుచు మృదుపిశంగజాంబూనదమృష్టలోమ
సమితి చిక్కణ వినిభృతాస్తరణమైన నన్నదమ్ములు బుజముల నధివసించి. 115

గీ. సరగ నాగ్నేయమునకు నీశాన్యమునకు వ్యాప్తమైన మహేంద్రచాపంబు కొసల
వరుణ పర్జన్యు లధివసింప నయినట్టులన్నదమ్ములు బుజముల నధివసించి. 116

ఆ. పక్షియెగురు దూఁకువానరం బిది దూఁకినాఁడొ హనుమ యెగిరినాఁడొతద్బు
జాగ్రసంస్థులయిన యన్నదమ్ములును సుగ్రీవబుద్ధు లవధరింపలేదా! 117

చ. నడచియ పోవునంచును మనంబుల నెంచిరొ దూఁకుచుండగాఁ
గడువడి వానరంబె యవుఁగా యని యెంచిరొ! పోవుచుండఁగా
నిడివిగఁ జిత్రమంచును గణింప రహో! ఖగవాహనత్వ మే
ర్పడి చిరకాల మద్ది యలవా టయినట్లుగ రామభద్రులున్. 118

మధ్యాక్కఱలు

ఈ యనంతాకాశ మెల్ల నీయన యీగతిఁ జనునొ
మాయురే యీ మింట నేగు మహిమంబు మహితుండు వైన
తేయుండు మింటిలో ఱెక్కతీర్చిన తీర్పుగా నెగడె
నీయన యెంతటివాఁడొ యెఱుగంగ నే గతి నౌను. 119

భావమం దీయన దేహ పరిమాణ పరిణాహములను
భావింపఁగాఁ గొంతయైన వఱకైనఁ బట్టుందఁబోదు
తా వచ్చి భిక్షువై యల్పతను వున్నతబలిష్ఠదేహుఁ
డై వానరం బంసములను నష్టాపదాదిచూడములు. 120

వ. అనుకొన్నంతసేపు లేదు రామలక్ష్మణులే ఱెక్కలుగా హనుమయన్న గరుడి
సుగ్రీవునిముందు వ్రాలి యిట్లనియె. 121

చ. దశరథుఁడన్న కోసలుఁడు ధారుణీనాథుఁడు జన్నపుంబొగల్
విశదముగాఁగ మింటికిని బెట్టిన పూఁతలుగాఁగ నొప్పెఁబో
ప్రశమితచిత్తుఁ డాయనకు రాముఁడు లక్ష్మణుఁడన్న పుత్రు లీ
విశదమతుల్ జటాచీరములు విచిన చొక్కపు ... [illegible] 12[illegible]

చ. తనదగు రాజ్యమున్ సవతితల్లి మనస్సును బట్టి తండ్రి పం
పను విడి శాంతుఁడై వటశిఫాఘటితోగ్రజటానిటాలుఁడై
వనమున వచ్చినాఁడు పితృవాక్యగతాదరవార్ధి గుండెయం
దున ననుజాతుతో వనితతో నెడఁబాయు టెఱుంగరానిదై. 123

చ. పసితనమందు గల్లమున వజ్రపుఁ బెట్టున బాధలేద యీ
మస్పృణతనుల్ బుజాలపయి మన్ననగా దయచేసినంత వె
క్కస మయిపోయెఁ గార్ముకశిఖాజ్వలదగ్నులు ధర్మలగ్న చే
తసులు గభీరభావులును ద్రాస విహీనులు మైత్రిదీనులున్. 124

ఉ. రావణుఁడన్న దైత్యుఁడు ధరాతనయామణి దొంగిలించె నా
దేవియు మైథిలేశసుత దీపితబాల్యమునందె రాముఁడున్
శైవధనుర్వికర్షణ విశారదబాహుఁడు పెండ్లియాడెఁ దా
మీ వన మెల్లచో వెదకు చిచ్చట వచ్చిరి పంపఁ జూడఁగన్. 125

ఆ. వీరు మొదట వాలి వేరైన నెఱుఁగరు దను కబంధుఁ డల్ల నిను వచింప
వెదకికొంచు నిన్ను విచ్చేసి రిచటకి పరమమైత్రిభావబద్ధు లగుచు. 126

చ. నిను శరణంబు పొందెదరు నీరజనేత్రులు భాస్కరాన్వయుల్
జనకసుతాగవేషణ వశంవదచిత్తులు మిత్రభావ సం
జనిత షడంగలాభగత చారుమనస్కులు రాజచూడముల్
ధనురుదితప్రచండ నిభృతంబగు శక్తి మదిం దలంచుచున్. 127

గీ. అర్చనముచేసి యర్ఘ్యపాద్యంబు లిచ్చి రమ్యవాక్యమర్యాదాపురస్సరముగ
సఖ్యభావ మర్థింపు నిస్సంశయముగఁ దీర్ఘభూతు లలౌకికాతిథులు వీరు. 128

ఉ. మానుషమైన రూపము సమంజస గౌరవభావ మంతఁ దా
నూనిన సూర్యసూతి మఱియున్ మృదులోచన మందహాసుఁడై
తానుగ నంజనాసుతుఁడు తమ్ము బుజంబుల మోసి తెచ్చినన్
నేనును దెచ్చినట్లె యగు నీరజపత్రవిశాలలోచనుల్. 129

చ. హనుమ వచించె నీ సకలమైన కథావిషయంబు తోడఁ ద
మ్ములనిఁ గొనివచ్చి నిల్చితివి ముంగిట నేస్తముగోరి, నేను రా
నని తొలుదొల్త రాచబిగుపైనను చేయవు నిన్నుమించి నా
యునికియు లేదు రాజ్యమును నుగ్మలి లేరనుటన్ సమానుఁడన్. 130

క. ఈ కొండ వదలి రాలే నా కారణమొక్కఁడుండె నది పాలింపం
గైకొంటె నన్ను నెచ్చెలిఁ గైకొంటివి యావదసునికాయ కృతజ్ఞున్. 131

క. వాగర్థభూతబుద్ధిస్థాగూ సమదీపితాంతరానందాస్యా!
నా గడప త్రొక్కి తనుటకు నేగడపయు లేని నే నదేమనఁగలనో. 132

వ. అనిన మరాళ ముఖకీలితేందీవరమువోని హస్తాకర్షణంబులఁ గైలాసగిరి శిఖ
రనికషకాదంబినివోని పరిష్వంగంబుల హనుమత్కృత సర్వసంభారసామగ్రీకం
బగ్నియందు వేల్చి. 133

మధ్యాక్కఱ.

ఈ మేనిలోపలఁ బ్రాణ మెన్నాళ్లు లెసలారుచుండు
నీమైత్రి యన్నాళ్ళు నాకు నిరపాయనిర్నిద్ర మొప్పు
నీ మేనిలోపలఁ బ్రాణ మెన్నాళ్ళు లెసలారుచుండు
నీమైత్రి యన్నాళ్ళు నాకు నిరపాయనిర్నిద్ర మొప్పు. 134

వ. అని ప్రతిజ్ఞ లాడుకొన్నంత హుతాగ్నిలో. 135

క. వెలి సమిధ లెరిసి పొనువడు తెలి సడలని బూది బీట్లు తేలి తదంతః
కలితారుణానలచ్ఛవి వెలరిచెఁ గపిరాజ రాజ విస్రబ్ధాక్షుల్. 136

వ. సుగ్రీవ హనుత్కృతాస్తీర్ణ సాలచందనశాఖలమీఁద నన్నదమ్ములు విశ్రమించి
నంత సుగ్రీవుఁ డిట్లనియె. 137

చ. ప్రభువులు మీరలిద్దరును బచ్చనియాకులపై నిషణ్ణులై
ఋభు పరిషన్మణీ స్థలిని నింద్రబృహస్పతు లట్టివారలై
శుభమతు లౌచు నన్నుదయఁజూచెద రీగతి భాగధేయ వ
ల్లభనవవల్లి మోక ద్విదళంబుగఁ బూతను బట్టినట్లుగన్. 138

ఉ. అచ్చట మిమ్ము మామకగుహామణిరాజ సభాంతరంబునన్
మెచ్చుగు రత్నవేదికల మిమ్మును జేరిచి నాదుగుండెకున్
నచ్చిన మిమ్ము గౌరవసనాథుఁడ నౌటకు లేదు లేదనన్
గ్రుచ్చిన బల్లెమైనయది గుండెకు భ్రాతృవిరోధిదుష్టుఁడన్. 139

చ. ప్రియతముఁడైన తమ్ముని సరే! యెవరైనను దాసభావ భా
రయుతుని నేల పోనడచి రాళ్ళల ఆప్పల నుండనిత్తురా
దయయని మారి వాలియను దా నొకరుండును దక్కఁ బోవనీ
స్మయమతి నాదుభార్యను రుమన్ హరియించుట కేమిచెప్పుదున్. 140

ఉ. మీ స్థితి చూచెదం బ్రతినిమేషము తమ్ముఁడు గ్రుక్కునేమొ య
న్యాస్థ కనంగ నయ్యె నయనాంతములందున నీకు నిట్టి నీ
సుస్థితి వాలి దుస్థితికిఁ జొచ్చిన ఖేదము కొండలందు రా
జ్యస్థితిఁబాసి మత్ప్రియుల కైనను నేనది కాకపోవుటే. 141

క. కోపమ్మును రావచ్చును గోపమ్మును నంటిపెట్టికొనియుండుట యుం
గాపురుషలక్షణం బగు నా పొనరించినది చూచినన్ స్వల్ప మగున్. 142

క. ఆయనయో నేనో మఱి యీ యిలపై బ్రదికియుండు టిద్దఱ మసమా
దేయము। నసంభవమును ఆయన యది యెట్లు చేసె నంభోజాక్షా! 143

ఉ. నిద్దురపోవుచుం దొరలి వే నొకవేళను ఋష్యమూకపున్
హద్దునుదాఁటఁ బైఁబడి యమాంతముగా నను మ్రింగివేయు నీ
యెద్దడి తట్టుకో ననువొకించుక లేదనుమీ దివానిశల్
దద్దరిలంగ నయ్యెడిని దా నిది నాకు సుహృత్త్వ వార్నిధీ. 144

ఉ. కన్నులకేమొ కల్వచెలికాఁడుగఁ దోచితి వీవు నాకు లో
నున్న భయాన వాలి మఱియున్ నినుఁ బంచెనొయేమొ యంచు నీ
సన్నుతబుద్ధి మారుతి వెస న్నినుఁ గొంచును వచ్చెఁ గాక నా
కన్నులతెల్వి యేమనుచుఁ గావలె నీలసరోజలోచనా! 145

చ. తనకును బ్రాణపుంబదము తార, రుమన్ గ్రహియించుటేల, కా
దని తనభార్యఁ జేసికొనెనా! రుమ పిచ్చిది దాని జీవితం
బునకును భర్తయంచనినవానికిఁ బ్రేమయులేదు భర్త చ
చ్చినదియుఁ గాదు, నేను గతిచేద్వ్రిడి కొండొక న్యాయమైచనన్. 146

వ. లక్ష్మణుని కన్నులఁ గించిదరుణాంశువులతోఁ బాటు రాముండిట్లనియె. 147

గీ. సజ్జనుని మానసమున కశాంతి గూర్చువాఁడు లోకాన నిజముగా బాగుపడఁడు
నీవు సుగుణగరిష్ఠుఁడ వీవు సుజనలోకచూడామణివి నతిలోకమతివి. 148

శా. వాలిన్ నే వధియింతు నిక్కువముగా వాగ్దానముం జేసెదన్
గాలోగ్రంబులు నా పృషత్కములు చక్రభ్రాంతిమచ్చండముల్
నీలో నింతటి దుఃఖ మాపుకొనియున్ నీకింత సౌజన్యమై
పోలున్ హోవళిలేని నీ యెడఁద యింపుల్ సొంపు లేలాటివో. 149

ఉ. ఆ భరతుండు తాఁ గఠినుఁడైన ధరాపతి వ్యత్యయంబు క్షో
ణీభరణంబునన్ జరుగనేరదు మాతృగతంబు ధర్మ సం
క్షోభము నామతింపఁడు విశుద్ధమనస్కుఁడు వాని కర్తనై
యా భయ మేర్చి రాజ్యమును నిచ్చెద నీ సతి నీ కొసంగెదన్. 150

గీ. వాలి యితఁడని తెలియఁగావలయు గాని నాకు, మఱునిమేషముక్రూరనారసమున
నింద్రవజ్రాహత గరున్నగేంద్రుపోని యతనిఁ గాంచెదు నీకు భయంబులేదు. 151

ఉ. ఆసమయంబునన్ వికసితారుణ నీల పిశంగవర్ణముల్
భాసురమూర్తి సీతకును బంధురదానవలోకభర్తకున్
గీశధరాధినేతకును గేవలవామవిలోచనంబులున్
బ్రీ సమకూర్చి బెట్టు నదరెన్ గతధైర్యత గర్వరేఖలన్. 152

క. కుడికన్నును గుడిభుజమును గదువడి సుగ్రీవునకును గదలెన్ ఫల మి
బ్బడియుగ సమకూరు ననన్ గడిఁది మగండైన స్వామి కైకొను బ్రతినన్.

వ. అంత సుగ్రీవుం డిట్లనియె. 154

ఉ. ఆయమ సీతకావలయు నప్పుడు మువ్వురు మంత్రు లేమునుం
బోయి గిరీంద్రపున్ శిఖరభూమిని నుంటిమి మింటిలోన దై
తేయుఁడు నొక్కరుం డొకసతిం గొనిపోవుచునుండె దైత్యుఁడున్
మాయెడ కెంతొదవ్వుగను మానిని గైకొనియేగె నెత్తుగా. 155

ఉ. ఆ పరమాభిమానవిభవాకృతి యా సతి రామనామ శ
బ్దాపయ దంబరాధ్వమున నార్తరవ ప్రతిరావ నిర్గతా
శాపరితోనిరాశముగ సాగిన దవ్వుగఁజూచినాము క
ట్టా! పరమాప్తురాలనిన నచ్చట నచ్చటె యాపియుండమే. 156

ఉ. ఈ పవమానసూతి వచియించెను సీతను రావణాఖ్యదై
త్యాపహృతన్ గవేషణకృతాధికయత్నుఁడ వీవు కానవా
శీపవమాన ధూత కదళీకృత దేహుఁడ వంచు లక్ష్మణుం
డోపికతోడఁ గంబముగ నూనుచుఁగైకొని తెచ్చు నంచునున్. 157

ఉ. దారిని బక్షిరాజు కటుదానవు నాఁగిప్రాతాసు వయ్యె నం
చో రఘురామ! యీవిరహ మోపనుజాలవు నీ వటంచుఁ బ్ర
జ్ఞారమమాణచేతసులు సంగతదుఃఖము నోర్చికోనులే
రోరిమి యన్నదా గుణ మికొక్క యెడం గనరాదు చూచినన్. 158

ఉ. ఈ చతురంబురాశివలయాకృతధాత్రిని నెందు జానకిం
దాఁచిననైన బూతక్రతుధాత్రిజ నే వెదకించి తెచ్చెదన్
నీ చెలికార మెంతయున నేర్పు నసాధ్యకృతిప్రయత్న రే
ఖాచణ మాశరాన్వయ శిఖానిహితాగ్నికణంబు రాఘవా! 159

ఉ. ప్రాజ్ఞతవీడి బాహుబలబంధురమంథరబుద్ధి నూని తా
నాజ్ఞయటంచు నేరఁడు ధరాధిపుఁడయ్యుఁ జమూసమూహ కా
ర్యజ్ఞత లేదు రాజగుచు నన్యకపీంద్రప్రయుజ్యమాన కా
ర్యజ్ఞతలేదు వాలికి భుజార్గళబద్ధనృపోగ్రనీతికిన్. 160

ఉ. నా కనుసన్నలం బ్లవగనాథు లసాధ్యు లనంతకోటి సం
ఖ్యాకులు కామరూపులు దిగంత వియద్గమనక్రియాప్రచం
డాకృతు లుర్వరా దశదిశాద్రిగుహా బహుకాననోగ్రవీ
థీకృతపర్యటుల్ వసుమతీసుత యొక్క యభిజ్ఞ నేర్తురున్. 161

చ. కడువడి మబ్బులో మెఱుపుగాఁ గొనిపోఁబడినట్టి యామెయే
పుడమి తనూజ యేమొ యదిపోల్చుకొనంగవచ్చు నామెయుం
దొడవులుతీసి మూటయిడి త్రోచెను మా నిలుచున్నచోట బ
ల్విడి కొనచీర చించి ముడివేసెను దానిని జూతువా యనన్. 162

గీ. ఇద్దియడుగనువలయునా యింకనిచటెకూరుచుంటివా యనియె రఘుప్రభుండు
నిజరహోగుహాగ్ర ప్రవేశనిష్క్రమణముగను గపీశ్వరుఁ డివ్విగో యనుచుఁ జూపె.

చ. ఒక నిఱుపేదకున్ మణిమయోగ్రనిధానము తోఁచినట్లు నే
త్రకములు విచ్చి రాఘవుఁ డుదారగళస్వనమొప్ప నింద్రియ
ప్రకరము సంజ్ఞమాలి ధరపైఁబడి మూర్ఛితుఁడైన లక్ష్మణుం
డొక పరిదీనదృక్ఛవియు నూని సహోదరునూఁది తేర్చెనన్. 164

మధ్యాక్కఱ.

హా! హా! పయోధరకైశికా! మనోజ్ఞాకారకా! వి
దేహరాజకుమారికా! క్షితివ్రతతీవిలాసాంగి!
యూహాసౌందర్యరేఖానవోదయవ్యూహ సౌశీల్య
ప్రోహోద్ధ్వభర్తృవ్రతానిరూపితారుంధతీతుల్య. 165

మ. కనుగ్రుడ్డుల్ నవవార్షుకాభ్రపటలీ గండూషిత క్షోణిభృ
న్మణికూటంబులుగాఁగ బాష్పపటలిన్ క్ష్మాకన్యకాభర్త కెం
చు నగల్ నూపురమంచుఁ గంకణములంచున్ రత్న కేయూరమం
చు నిది న్నేరఁగరాదు రాదురలుచుం జూపంబునిష్పీడమై. 166

క. ఎందుకు చూపించితి నంచుం దిగులుం బడనుజొచ్చె సుగ్రీవుఁడు నే
త్రాందోళిత మాశ్చర్యస్పందమునం బ్రణయ గౌరవము తొలుకాడన్. 167

మ. ఒకయేదైనను గుర్తు కల్గినదా లేదో తేల కామాట తీ
రిక సౌమిత్రిని జూడుమంచనియె సుగ్రీవుండు సౌమిత్రియుం
జకితాక్షంబులుగాఁగఁ జూచుచు శిరస్సంచాలన ప్రక్రియా
ధికయత్నంబున నూపురద్వయము గుర్తించెన్ దృశాంతంబునన్. 168

క. అవి తల్లి కాలియందెలునవి గురుతే నాకు నిచ్చ లాయమ చరణ
చ్ఛవిదీప్తములై వెలిఁగెడునవి రూపముచేతఁ గష్టమయ్యె గురు తిడన్. 169

గీ. సంజలను రెంట నా నమస్కారసరణి నేను పదుమూఁడువర్షంబు లెఱిఁగియుంటి
నివి విడిగ నూపురములని యిపుడు తెలిసె చేతము విభక్తికిని నింతసేపు పట్టె.

వ: నే నింకేమియు నెఱుఁగను, నాకు తెలియ దనిన. 171

క. స్మృతిమార్గాతీతంబై వ్రతను మహోధర్మశిఖర పర్యంతంబున్
మతి మానవ నృపనాగరకతఁ గని సుగ్రీవుమేన గగురయ్యె వెసన్. 172

గీ. అంత రాముఁడు బాష్పపర్యాకులేక్షణుఁడు సుమిత్రాతనూజుఁ గన్గొంచుఁ దెల్ల
నైన మంజిడికన్నుల నాత్మయందు నంగనారూపధేయంబు నరయునట్లు. 173

చ. పృథివితనూజ తాను గనిపింపక భూషలు కానిపించు టీ
పృథుశకునంబు లగ్గునో యెగ్గునో తెలియంగరాదు సా
రథి కనిపించి మేఘములక్రమ్మి యొకింతన సూర్యుఁడున్ వియ
త్పథమునఁ గానిపింపమియు వార్షుకవేళఁ గ్వచిత్స్వభావమే. 174

ఉ. తమ్ముఁడు నందెలే యెఱుఁగుఁ దమ్ముఁడుగాఁ డొకదైవ మీతఁడీ
క్రమ్మిన బాష్పరోధమునఁ గాంచఁగఁ జాలను భూషణచ్ఛవుల్
తమ్ముల నిచ్చెనాకు మఱి దైవము జానకి నిచ్చె నాకు నీ
తమ్ములు దేవతాసములు తన్వియు దైవత లోకరత్నమై. 175

మ. తన సేమమ్మును దాను చూచుకొనఁగా ధైర్యంబు లేకున్నచో
జనకక్ష్మాపతిపుత్రి యేమిటికి భూషల్ విడ్చునిచ్చోట నీ
తనకు న్నాకును బొందుగల్గుటయుఁ దద్భావప్రభావంబు పొం
తనయే నాకును దారిచెప్పుటయె యేతత్సర్వతాత్పర్యమున్. 176

వ. అంత శ్రీరామచంద్రుండు తేరుకొని యిట్లనియె. 177

ఆ. తాను పెద్దదైన తరువాతఁ జేయించి నాఁడివెల్ల నగలు నాదుతండ్రి
మా విభూష లెల్ల మాకిచ్చి చన్నది గాక సీత దైత్యలోకనీత. 178

గీ. నాయనా! యోయి నా లక్ష్మణా! నగ లివి చూచి నంతన నాగుండె సురిగిపోవు
నివియుఁ గనిపింపకున్న ముందే నయంబు రీఢచే మొద్దువాఱినిద్రించుచుండె.

మ. అవు నాతమ్మునకున్ నమస్కృతి సమర్హంబైన యీ నూపురం
బవు నే మోవ బుజాలపైఁ దల సమర్హంబంచు భూమీసుతా
ధవుఁడా యందియలన్ బుజాలనిడి చింతామగ్నుఁడయ్యెన్ మనో
భవనైరాశ్యము భ్రూశరాస లతికాప్రహ్వీకృతిం దోఁపగన్. 180

వ. అట్లు చాలసేపుండి శ్రీరామచంద్రుండు సుగ్రీవునితో నిట్లనియె. 181

ఉ. ఈ యొకమేలె చాలు సఖ! యిప్పటి కింక భవత్కృతంబులై
పోయెను జానకిన్ వెదక పుత్తువు పుచ్చవు నీ చమూతతిన్
నా యెదయందు నీవయి పొనర్చిన యాకృతి బ్రహ్మలోక సౌ
ఖ్యాయతిగాఁ దనర్చినదయా! సదయాంతరుదారతానిధీ. 182

శా. ఆ యంభోజదృశన్ బిశాచకవశన్ బ్రాణేశ్వరిన్ వీడి య
న్నా యీ ప్రాణము నిల్చునట్టులుగఁ గన్పట్టంగరా దీవునున్
మా యీ తమ్ముఁడు జానకిన్ వెదకి వే భ్రమందింపు డాదుష్ట దై
తేయున్ జానకితోడఁ జెప్పఁడు తదర్థీభూత మద్దుస్థితిన్. 183

ఉ. భూసుత శ్రీజగత్తునకు భూషణ మాయమ భూషణంబులన్
భాసురముల్ కనుంగొనెడు భాగ్యముకంటెను భాగ్యమున్న దే
యీ సొబగైన భూషణము లెవ్వఁడు చూపెను వాఁడె మిత్రమా
నీ సొబగైన భూషణము నెవ్వఁడు గుర్తిడె వాఁడె **తమ్ముఁడా**. 184

వ. అనుచున్నంత సుమిత్రాంజనాతనయు లొక్కరినొకరు చూచికొని హనుమదక్షి
చాలన నిబంధమ్ముగ నొక్కవానరంబు తరుశాఖనవతరించి శ్రీరామచంద్రుని

ముందుకూర్చుండి జానకినగలుతీసికేయూరంబు కంఠమున నూపురంబు గళం
బునఁ గంకణంబు పాదమునఁ దొడిగి కుండలంబు లేమిచేయవలెనో తెలియక
నోటితోఁ గొఱుకఁబోవ శ్రీరామస్వామి పకాలుననవ్వి యిదియేమి సంచారి
యనిన నందఱు నవ్వులందేలి సుగ్రీవుండు రామున కిట్లనియె. 185

క. నీ వంటివాఁడె యిటు మోహావేశము పొందునేని యస్మాదృశులున్
ధీ విరహితు లేమి మఱింగావలెఁ గాకుత్స్థవంశకల్హార హితా. 186

క. మాదగు సృష్టికి మఱియును నీదగు సృష్టికిని భేద నియమం బున్నన్
పైదలి వలని వియోగజమౌ దుఃఖము మాకుమాత్ర మల్పమ్మె సఖా. 187

ఉ. గుండియజాఱిపోవుటకుఁ గోవిదమస్తక దేశరత్న మొ
క్కండు మహామహోజలధి కావలె నంచని యున్నదేమి యె
వ్వండునుజాలు శత్రుజనపాపభుజంగఫణాప్రణీత పా
దుండును దుష్టశిక్షణకుఁ దూఁగనిచో జగ మేమి కావలెన్. 188

చ. ఉవిదను బాసియున్ బ్రదికియుంటినిగావున నీదు సఖ్యసం
భవదతిలోక భవ్య సుఖ భాజనుఁ డైతిని దీని చేత నా
యువిదను రాజ్యమున్ మఱలనొందెద నంచనునట్టి ధైర్యముం
దవిలితి మేనుపోయిన యనంతర మేమిపొనర్తు మేమగున్. 189

ఉ. ఇంతయినట్టి ధైర్యము వహించితి నీవును ధైర్య మూనవే
గొంతునఁ బ్రాణమున్న యెడ క్షోణిసుతన్ వెదకించి తెచ్చి యి
ప్పింతున యీాయలేనియెడఁ బిల్వకు నన్నును నాదు పేరఁ బ్రా
ణాంతకమయ్యె నీదు విరహస్థితి నాకు సుమిత్రబిడ్డకున్. 190

క. నీవిటు లయ్యెడివాఁడవు నీ వెనుకన తోఁకలట్లు నీ విలసన మే
మా విలసన మగు మేమే కోవిదమణీ, వేళ్ళు పాతుకొను వారమునా. 191

ఉ. తెచ్చినయట్టి ధైర్యమును దేల్పకు నీదగు పున్నెమాయె నీ
వచ్చని నీడచూచికొని భార్యయుఁ బిల్లలుగా సుఖంపడన్
వచ్చునటంచు నెంచితిని వచ్చితి నీవుగ నీవు మైత్రికై
వచ్చినపైని నీవెవరివాఁడవు మా కధికార మున్నదిన్. 192

వ. అంత శ్రీరామచంద్రుండు సౌమిత్రిసమానీత జలంబుల ముఖమార్జనంబుచేసి
చిఱునవ్వున నిట్లనియె. 193

క. మీరంత భయంపడనగుఁ గారణ మేమియును లేదు కాంతావిరహా
స్వారాగ్ని యుండియుండి జ్వాలారూఢిం గాంచుననుట యద్ది ప్రకృతియే. 194

ఉ. నీ చెలికారమున్ హృదయనిర్మలమైనది వాక్యధోరణీ
ధీచతురత్వమున్ నరపతిప్రకటోన్నత భావరమ్యమై

తోఁచిన దేమి మిత్రుఁడవు తోఁచితి తమ్ముఁడు నీవు నాకు దో
శ్శ్రీ చెలువారు వేఱయిన చేతులుగాఁగఁ జతుర్భుజత్వమై. 195

చ. క్షితిసుత నేమియైన వెదకింతును దెత్తునటన్న మాట నీ
మతి పరికింపఁగా నతిప్రమాణము నీ వనినట్లు నాపయిన్
గతమయి నాకులేద యధికారము జానకి యేలుచుండెఁ ద
త్కృతముగ మీరలేలెదరు కేవల మీ విరహార్తుని న్ననున్. 196

గీ. వాఁడెవఁడొనాకు జూపింపవలయుమీరు మేనఁగల మాంసశకలముల్ మెరికలుగను
లీన రక్తబిందువులు జల్లింతు మేను తూట్లుతూట్లుగా బాణాలతోడ విద్రిచి.

వ. వాఁడెవఁడో నాకుఁ జెప్పు మన సుగ్రీవుండు దీనానుండై యిట్లనియె. 198

శా. నాసామీ! యది నేనెఱుంగను గదన్నా, వాఁడెవండో మఱిన్
నీ సీతంగొని యెచ్చట న్నిలిపెనో నిక్కంబుగా యోగ్యవే
శాసంపన్నముగాఁగఁ బంపి పటుగోలాంగూలసైన్యంబు నా
నీ సీతన్ వెదకించి తేనియెడఁ గానేకాను సుగ్రీవుఁడన్. 199

చ. వలువుగ నమ్మి మచ్చముగ నా పనులం బొనరించుకొంట కే
సలుపఁగలేదు నీ దయిన సఖ్యము నీదగు సఖ్యమన్నచోఁ
దెలియనివాఁడగా నదియు దేవతలైనను బొందలేరు నా
తొలుతటిజన్మలన్ ఫలముతోఁచుట యియ్యది లక్ష్మణాగ్రజా! 200

ఉ. నా రఘురామ! నాయెడల నమ్మకముండిన మైత్రి సాగ ని
మ్మారక వట్టిమాట లని యుల్లమునందునఁ దోచెనేనియున్
నీ రమణీ గవేషణము నీవును దమ్ముఁడు చేసికొందు నా
వైరము తీర్చిపెట్టుటకు వచ్చితివా! యటవీప్రదేశముల్. 201

గీ. అనిన రాముండు చాలులేవయ్య సఖుఁడ! మన ప్రతిజ్ఞలు నాకష్టమునకు నీవు
నేను నీకష్టమునకును నీ వెఱుఁగవు నతని నే నెఱుంగి ననంగ నర్థమేమి.

క. నీకేమొ మంచిదినములు రాకుండఁగఁ జేసిపెట్టు రా ముందర నీ
నా కార్య మనుచు నెవ్వఁడయా కోరెడు నిన్ను నిట్టి ప్రాంచితశీలున్. 203

మ. అన సుగ్రీవుఁడు రావణుం డనిన పేరంచున్ వినంగంటె నా
తని శౌర్యాదులు వానిదౌ కులము నేతద్వృత్తముల్ నేనెఱుం
గను నాయన్నకు వాలికిం దెలియు రక్షస్సుండు టే మూలనో
జనకక్ష్మాపతిపుత్త్రి నెందునిచెనో చారైకవేద్యం బగున్. 204

ఉ. వాలిని బోయి నీవడుగ వాలికి వట్టి పరాక్రమైక దు
శ్శీలికి భోగశాలి కవశీకృతచిత్తునకున్ భవత్ప్రభా
జాలము నీ వియోగభరసంగతమైన యుదాత్తభావము
ద్వేల మెఱుంగనైన దగు పేర్మియు నోర్మియు లేవు రాఘవా! 205

50889 TIRUPATI

వ. అనిన శ్రీరామచంద్రుం డిట్లనియె. 206

మధ్యాక్కఱలు.

నీవును హనుమయు వాలినిం గూర్చి నిట్టి పల్కెదర
ఆ వాలి యెవ్వఁడో వాని వ్యవహార మదియేల నాకు
నీవు నావెచ్చెలి వతఁడు నీ నేల నెలత హరించె
నా వేల్పు నీతోడిచెలిమి నాడెన యతనితోఁ గాదు. 207

అతనికి నాతోడఁ గానునైన కార్యంబింత లేద
యతనిని జని నేనుగాని యాశ్రయ మందినయెడల
నతనికిఁ దేలిక యగుదు నది శ్రేయ మతనికిఁ గాదు
తత కర్మగతిఁ బట్టి చెలిమి తగు సపత్నతయు ఘటిల్లు. 208

అతఁడు నీకింతగాఁ జేసె నన్యాయ మదియు శిక్షార్హ
మతఁడౌ యపేతధర్ముండు నతనికి నక్కట! నాకు
జతనుగాఁ గలయిక యనుచు సమకూరఁ జనుటస్వభావ
గతి కాదు దైవ మంధమ్ముగాదు సంకల్పవిజ్ఞమ్ము. 209

అది యట్లు జరిగిన దనఁగ నది యెప్పు డట్టులే జరుగు
మదికి నూహింపఁగా వేయి మార్గముల్ మనలునేగాని
యది కర్మనిర్ణీతమైన దా యొక్క యర్థమే పోవు
నది మంచిదా చెడ్డదా యటంచను నదియొండె ప్రశ్న. 210

క. నా కహితము స్ఫురియింపదు నాకు హితముగాఁగఁ దోచినను దత్కాల
వ్యాకృతి శుభతమ పరిణామాకారకమై సుధర్మమై ఫలియించున్. 211

చ. కపిపరమేశ్వరుం డనియె క్ష్మాతనయాహృదయేశ! నీదు జీ
వపుఁ దొలినాఁటికూర్పు బలవత్తమ మూర్జిత మయ్యు వట్టి ని
ష్ప్రపము జగత్తు, భూతమయతం దనురూఢము, వాలి లోహ శై
ల పటుశరీరుఁ డాతనిబలంబు సచేతనపర్వతాభమున్. 212

చ. నిను మునుజూచి నీవు కడు స్నిగ్ధుఁడ వం చనుకొంటి వాలి పం
చె ననుచు నెంచినాఁడ నిది చేతము చిత్రముగా మెలంగెడున్
సనద నదీ ధరిత్రిధర సాగర మీ యవనిన్ ద్వి్ధాప్రభే
దన మొనరింతు వేనెఱిఁగి తత్కపిభీతిఁ దొలంచజాలనున్. 213

సీ. హనుమకు నీకును నగ్నిహోత్రమువేళయైనది రేపు మాటాడవచ్చు
ననఁగ రాముఁడు మందహాసచాంద్రీ ముఖాబ్జుండు మైత్రీసితాక్షుండు లేచె
లవలీలతా కిసాలభ్రాంతిఁ బరికాఁడు తరుశాఖవోని ప్రస్తరము చిదిమె
రమణీయ సిత చకోరభ్రాంతి గిజిగాఁడు కొమ్మ్రవేలెడు తనగూఁడు వదలె
గీ. ఋష్యమూకధరాధర శృంగములను నుర్వితెట్టెలుగా దోచెఁ బర్వచంద్ర
చంద్రికా వాహినీ పరిస్ఫార మృదు తరంగరంగానుషంగ సారంగములుగ. 214

మ. చనుదెంచెన్ విలసన్మతంగ మునిరాజప్రాణ తేజశ్ఛటల్
చనుపల్ కైరవిణీసతీమధుర లజ్జా మందహాసచ్ఛటల్
వనసంభూత సితాంశుమూర్తి హిమరుక్పంచాస్యలోలత్సటల్
కనదంశూజ్జ్వల ఋష్యమూక గిరిశృంగస్విన్నచాంద్రీఘటల్. 215

ఉ. పేరిమి మౌనిరాజు తన బిడ్డల శిష్యులకంటెఁగూడ ము
ద్దారఁగఁ బెంచుకొన్న తరులందవు దీవలు సాగులాడి జ్యో
త్స్నారుచిరప్రభా శకలితచ్ఛవి గుచ్ఛము లూగులాడె గం
బూరయు బచ్చకప్పురము బుప్పముబంతులయాటవోలికన్. 216

గీ. అరయఁ దెలిదీవిలోని యుల్లాంద్రయొక్క తనకుఁదలకట్టు సహజావదాత మదియు
నరయు, రాకానిశాదేవి మఱియు శ్వేతవేగ నామెకుఁ తలసూపె వేఁగు నరలు.

గీ. చెడి పనికిరాకపోయిన శీతకిరణు స్థూలకిరణంబులను ప్రాంతదూలములను
గుట్టగాఁ బోసిరో యనఁ గొండవోని యొక మహాస్థిపంజర సమీపోర్వియందు.

వ. మంత్రులతో సుగ్రీవుండును సౌమిత్రితో శ్రీరామచంద్రుండును దత్ప్రాతఃకా
లంబున విహరించుచు రామచంద్రుండిట్లనియె. 219

చ. అరుదగు కొండవోని మహిషాకృతి రిక్తవసాత్వగస్థిపం
జర మిది ముగ్ధపత్రకకిసాలయు సూన మనోజ్ఞతా జలా
కరమగు ఋష్యమూక గిరికాననలక్ష్మి శరీరమందునం
బురిపిడికాయనా వెగటు పుట్టఁగఁజేసెడు చూచుకంటికిన్. 220

ఉ. ఎంతటి బ్రహ్మనిష్ఠుఁడొ మహేశ్వరుఁ డామువి యంత భావుకుం
డింత యసహ్యమైనయది యిచ్చట నెట్టుల నోర్వగల్గె నీ
ప్రాంత ధరిత్రిశోభ కపవాదిది తా శ్రమణిన్ మదర్థమై
యింతట నుంచిపోయిన మునీశ్వరు ప్రీతియొనర్తు నిచ్చటన్. 221

వ. అని శ్రీరామచంద్రుఁడు కాలిబొట్టనవ్రేల నాకళేబరంబు లీలగా నెత్తి విసరిన
నదిఆకాశంబున హిమగిరి శిఖరంబునాఁబోయి యెచ్చటనో పడిన సుగ్రీవుని
మంత్రులు వెదకుచుఁబోయి చూచి వచ్చి పడిన దవ్వు పదియామడ యని
చెప్పిన. 222

గీ. అంత సుగ్రీవుఁ డిట్లనె నార్య! దీని యునికి యిచ్చట మునిరాజు నోర్వలేద
యోర్వలేదు కావుననె నాయునికి యిచట సంభవించెను వాలి రాఁజాలకిచట.

ఉ. వీఁడొకరాక్షసుం డితనిపేరును దుందుభి దుందుభిస్వన
క్ష్వేఁడుడు వేయియేనుగుల చేవగలాఁడు జగద్భయంకర
క్రీడుఁడు దిఙ్మురాంచల వికీర్ణ వియద్గత మృత్పయోధర
క్రోడవిలాస విష్ణుపద కుత్సిత కాలకభావుఁ డుగ్రుఁడె. 224

చ. బలమని యున్నచో నొడల వాఁడునుగాని స్వభావదుష్టుఁడై
వెలసిన వాని నొంచెదను వీని గలంచెదనంచుఁ గారణం
బులకయి సర్వదా వెదకుఁ బొందని గారణముల్ ఘటించు గొం
దలపడు నవ్యవస్థితమనస్కుఁడు వానికి సౌఖ్యమున్నదే. 225

శా. పైఁగా నీతఁడు బ్రహ్మచేత వరముల్ ప్రాపించి తత్ప్రాప్తి రే
ఖాగంధంబున మిన్నుమన్ను గయికోకన్ గొమ్ములం జిమ్ముచున్
వే గిట్టల్ బడి దున్నుచున్ బరిలుఠ ద్వీచిప్రచండాకృతిన్
చేగన్ సాగరరాజుఁ దాఁకెఁ జని యక్షిప్రోజ్జ్వలద్వహ్నియై. 226

ఆ. అంతరూర్జితైక హవ్యవాహన దహ్యమానుఁడైన జలధి మహిషదనుజ
క్రూరనేత్రవహ్నిగోళద్వితయ మెంచి యుండియున్నయటుల నువ్వఁబడియె. 227

మధ్యాక్కఅ.

కదలి విజృంభించి యసుర కాల్దువ్వి కహకహ నవ్వి
యదియేమిరా సముద్రా! ధరాంతంబు నావరించితివి
బెదరనేటికి నల్లు డుండె విష్ణువన్ బేరు పెట్టికొని
కొదువయే సాయమ్ము తెచ్చికొమ్ము నా కొమ్మునఁ జెడక. 228

గీ. అంత చేతగానియతండ వాకసమ్ము తగిలి లేలిపోనమువోలె నెగిరెదేల
యనిన భయపడి జలధిరా జంతయెత్తు కెరటముల నొడ్డునన్ విరిగించుకొనియె.

క. కడలి కడలి నీ ప్రళయపు విడివడుటలు చెప్పఁ బ్రజలు విరిసెదరయ్యో!
జడిసెద వేటికి నాతోఁ దొడరుము కయ్యాని కంచు దుందుభి మొరసెన్.

ఉ. ప్రన్నన వార్ధి యిట్లనియె రాక్షసరాజ! మఱేమి నిన్ను నే
నన్నదిలేదు మున్నెఱిఁగి యాడుటయెట్లులు? నీదు క్ష్వేడముల్
విన్న చెవుల్ బడల్పడఁగ వెక్కసపాటయికూడ, నింతలోఁ
తున్నది నేను నీపటిమయు న్నిజ మింత యెఱుంగలేమికా! 231

ఉ. ధాతయు నిన్నువంటి సముదారభుజాపరిపాకదీపనో
పేతమహోనిధానమును బృధ్వితలంబున సృష్టిచేసి క
ట్టా! తగువాని శౌర్యప్రకటత్వము కోసము సృష్టిచేయునే
కా [illegible]నెవ్వఁడో వెదుకఁగావలె నెచ్చట నుండియుండునో. 232

క అదికాదు నే నదెవ్వఁడు విదితంబుగఁ జెప్పికొనఁగ వినుటయె కానీ
కదలి చనలేద యిట, కన్నదికా దాతనిఁ దుషారనగవరమేశున్. 233

గీ. అతఁడ ఎలశాలియందుర యౌషధీ సమూహములచేతనేకాక మొదలులేని
మంచుచెఁగూడ బిగిసిన మల్లుఁడందు రట్టిబిగువు గలానిపై నరుగవలయు. 234

వ. దారి యెఱుఁగుదువుగదా యన సరిగా నుత్తరమేకదాయని. 235

చ. శరభమృగంబుచొచ్చిన యసాధ్యగజేంద్రఘటానుకారిగా
విరవిరలాడుచున్ విరిసె విస్ఫుట తన్నగపాదదేశ ప్ర
స్తరము లుపత్యకాశిలలు జాఱుచు వ్రీలుచు దైత్యశృంగని
ర్భరతర ఘోరదారణపురాణ నిబంధపరిశ్లథంబులై. 236

చ. బరుజుల దున్నకొమ్ములకుఁ బట్టిన యెఱ్ఱని మట్టి హైమభూ
ధరపతి దేహయష్టిగళితంబులు కండలవోలె నొప్పఁ ని
ర్ఝర తటినీ ఘటాకృతికచక్రము కాళ్ళల మట్టగింపులై
బురదలపిండుగా నెగడె బుద్బుదమంథరరావబద్ధమై. 237

శా. అంతం గాళ్లల ముండ్లు గ్రుచ్చుకొనునట్లై హైమభూమీధరుం
డంతర్యామిసుపర్వచేతనము ముద్దై మూర్తిగానై మహః
శాంతుం డంబుజపత్రశేఖర శిరస్త్రాణంబుగాఁ దోచి దు
శ్చింతుం దుందుభిఁజూచె శృంగవిగళజ్జృంభచ్ఛిలాగహ్వరున్. 238

క. ఇటుచూడుము నీ వెవ్వర వటు కోరాడెద వనంగ నసురయు నాసా
పుట వమదగ్నిజ్వాలానట వికటాననుఁడు శీతనగమున కనియెన్. 239

శా. నేనా! దుందుభినాముఁడన్ దనుజకంఠేకాలుఁడన్ యుద్ధరం
గానన్ నా కెదురై నిలంబడనులేకం బోయి రత్నాకరుం
డీ నిన్ జెప్పె శిలానిబంధ పటుతాహేవాక దోశ్శాలి వం
చీ నాతో నెదిరించి నిల్చుకొనుమీ యీా నీ యశోబంధమున్. 240

గీ. అనినహిమవంతుఁడనియె సురారి! యతనికెవరుచెప్పిరోతెలియ దేనెపుడుయుద్ధ
మాడియెఱుఁగన యాడెడువాఁడఁ గాను నేనునతిథులౌ ఋషులునునిదొక గోడు.

గీ. అసుర వకపకనవ్వి కొండంత మేను నందులోఁ జూడఁగా నలుసంత మనసు
పోవసీ! నన్ను నెదిరించు పురుషుఁడున్న నీవెఱింగినఁ జెప్పెదవే యటన్న.

క. ఎఱుఁగుదువా యనియెదవా యెఱుఁగుదు ననుకొందుఁ గాని యిప్పుడుపోర
క్కుఱగా నెంచఁడొ యాతఁడు గఱితల కౌఁగిళ్ళ మనికిగా మనుచుండెన్. 243

ఉ. ఐనను వెట్టపుట్టునటు లాడుమ యాపయి నీ యదృష్ట మీ
వైనను బోయి వార్ధిని హిమాద్రినిఁ జూచుఫలంబు పండు రే
లైనను నుండు మేల్కనియ యాతఁడు శీధురసోగ్రపాయి, యా
పానము తూలనాడుము విపత్తును నెత్తికిఁ దెచ్చికొంటివే. 244

గీ. అనిన నతఁడంతవాఁడా యటంచు నసుర వానిపేరును చెప్పినవాడ వేమొ
కావనఁగ నవ్వుచును హిమగ్రావరాజు వాలి, కిష్కింధపురి నేలు వానరుఁ డనె.

వ. అంత దుందుభి దక్షిణాభిముఖంబుగ నార్చినహిమగిరియిట్లనియె. 246

క. నిన్నొక్కటె యర్థించెద నిన్నాతఁడు కొమ్ములూని నింగిని విసరున్
నన్నుం జెప్పకు కోపము న న్నా మీఁదికిని విసరినన్ విసరుఁజుమీ. 247

వ. అనిన దుందుభి హిమగిరిమీఁద మలుసంజవారినట్లు చూచి చని, యదిపున్నమ
రాత్రి, యమావాస్య దాడివెడలినట్లు కిష్కింధాపురి గవనుద్వారము కొమ్ములతోఁ
దాడించి చేసిన మహాధ్వనికి. 248

ఆ. వాలి పెదవివద్ద వనితాశిరోమణి తార చేత నిడు నుదారశీధు
కనకపాత్ర జాఱి కాళ్ళపైనొలికిన క్రొత్తవేఁడి వాలి నెత్తికెక్కె. 249

చ. మరల ఫెడేలుమం చసహమానము రాజగుహాముఖోగ్రప్ర
స్తరపటుతాడన ధ్వనియు సాగెను వాలియు లేచెఁ దీక్ష్ణుఁడై
కరమున భర్త నాపె చిఱుకన్నులఁ దారయు నట్లె సుంత ని
ల్చి రట ప్రఘూణ ఘూర్ణన విశీర్ణ మహార్గళరావముల్ వినన్. 250

గీ. వాలి గవనికి లంఘించి ద్వారమైన ఱాయి తొలఁగించి యెవ్వఁడురా యటంచుఁ
జూచె నిర్యాత దక్షిణాక్షతమువోని కాసరమ్ము బర్హిశ్శిఖాకేసరంబు. 251

వ. అంత మే మందఱము ద్వారదేశ మాశ్రయించి నిలంబడిన వందకాగడాల వెలు
తురుచే వెన్నెల లెఱ్ఱనైన వికృతభయంకరాకృతి దుందుభి యిట్లనియె. 252

శా. ఆ నీ వేమొ మహాబలుండవట భూమ్యాకాశముల్ పట్టవం
టా నీరాకరమున్ హిమాద్రియును నిన్నాడంగ నిన్ దీవ్రశృం
గానన్ దూయఁగ నూహచేసితిని నాకంటెన్ బలాఢ్యుండ టం
చి నేలం గలఁడొక్కరుం డనెడు పల్కే నోర్వఁజాలమ్మ! కపీ! 253

శా. ఆ వారాశి నెదిర్చి హూమ్మనుచు నే నార్వంగఁ గంపించి నా
నావిక్షేపమునందె నాతఁడు దురంతంబైన మచ్చోర్మ్యరే
ఖావిస్ఫూర్తిగ దున్నినాఁడ సికతాక్ష్మావీధి నా చాళ్ళవీ
థైవచ్చెన్ బడి నుప్పుమళ్ళుగను బాధాక్రాంతుఁ డైనట్లుగన్. 254

మ. హిమశైలంబఁట తాను కాదఁట సరేలే! యంచు నేనేగ నా
హిమశైలానికిఁ జీమునెత్తురులు లే వేమందు విల్వెల్ల ర
క్తము లేనట్లుగఁ బాలిపోయె నిఁక నాకా! వీనితోనా! రుజా
శ్రమ తీర్పంగను శాంతులున్ వ్రతములున్ సంతర్పణల్ తీర్పఁగా. 255

ఆ. మూలనున్న యట్టి ముసలమ్ముఁ గొట్టెనుసాగి యాఱునెలలు సాముచేసి
యున్న యట్లుగాఁగననుకొంచు నుండంగ నతఁడు నిన్ను జెప్పె నంతనంత.

వ. అంత దుందుభి యర్ధక్లిన్నఘాసం బంగిలినుండి దంతదేశమ్మునకుఁ గ్రుమ్ము
కొను పశువువోలె నవ్వె. 257

ఉ. వీరుఁడవే! బలే బెదురు పెట్టితి చెట్టుకు మంచుగుట్టకున్
నేరక నిన్నుఁజెప్పినది నీకును నెక్కడఁ జెప్పిపోదునో
వారక వే నటం చతఁడు పడ్డ భయంబును జిట్టెలయ్యె నా
సారభుజాబలంబునకు సాటెగఁ జెప్పుటయున్ విచిత్రమై. 258

క. కేవల బాహాస్థ్రయె యావెనుకను నీవటన్న నది యిప్డు సురా
సేవాదుష్టుఁడ వీ వని నే విని ద్వేషమ్ముగాఁగ నెగడినది కపీ! 259

మ. తొలినా డబ్ధి మథించుచో సురయు నుద్భూతంబుగా నద్ది వి
హ్వాలతాసంజనకం బటం చనుమతింపంబోరు సద్ధీకులై
తొలివేల్పుల్ మఱివేల్పు లల్పధిషణాదుష్టప్రచారుల్ మదా
విలులై త్రావిరి త్రావువాఁడనిన నా వేరం బపారం బగున్. 260

ఉ. త్రావినవానికిన్ స్మృతిపథంబునయందునఁ గోఁతులాఁడు నా
త్రావుట కోతియైనయెడఁ ద్రావినవానికి ఁదేలు కుట్టిన
ట్లే వెడబుద్ధియై యతఁడు నెంచడు తల్లినిఁ దోడుఁ, జూడ లే
దా! విబుధుల్ సురాపు లయినంతట దైత్యుల వెళ్ళఁబుచ్చుటల్. 261

ఉ. 'వాఁడెటువంటి వాడయిన వా డనినట్టిది నిక్కువంబు వాఁ
డాడినయట్లు వాలియును నక్కట సోదరు వెళ్ళఁబుచ్చె న'
న్నాడికలైనఁ బానవిషయంబున వాలి మహాగ్రహంబునన్
గోడిగ నిల్చి నిందయెల గోలగు కోసమొగంబు నవ్వులై. 262

క. తన యాత్మనిగ్రహము మాలినవానికిఁ ద్రాగకయునులేదు వ్యవస్థా
వినియతము మనోభావము తన యింద్రియనిగ్రహము ప్రధాన మెవనికేన్. 263

ఉ. త్రాగని మీరు దానవులు త్రావినవారె నయంబనన్ గ్రుధా
భోగులు మీరు చేయవలె భూమికి ధర్మవినిర్ణయంబు మీ
చేగయుఁ దెర్వి యెంతయినఁ జెప్పవలెన్ మఱి దున్నపోతవై
యీగతి వచ్చుటే తెలుపు నేమిర! త్రావుటగూడఁ దప్పురా? 264

ౕ. కొంచె మాలోచనము చేసికొమ్ము నీదు **తెలివి** స్పష్టమ్ముగా నీకె తెలియఁగలదు
ఎచటఘోరాంబురాశి నీవెచట నెచటహిమగిరీంద్రంబు నావ! నీవెచటచూడు.

. వట్టి వెఱిపప్ప క్రిందం గట్టిరి నిన్నంచుఁ దార కై కైకొనిపో
నట్టె మగుడ దుందుభియును గిట్టలతో మన్ను చిమ్మి కిశేశువయిన్. 266

ౙ. గప్రయాతము.
అౕ: చేతకాదేని యట్లాడి పోరాబిరానన్ సతీసంగవీరా! చనంగన్
గిరీంద్రాంబురాసుల్ ప్రకృష్టాత్ములైనన్ మఱెంబోయితేల్తున్ జమత్కారమెల్లన్.

అనిౘ్ వాలియు మోమునన్ బిగిసి తానచ్చోటనే నిల్చి యి
ట్లనియెన్ నీ విటనుండి వెళ్ళినఁ గదా యంభోధి శీతాద్రులం
గనుటన్నన్ సురవైరి త్వాదృశులు నిక్కం బంగనాసన్నిధిన్
మొనగాండ్రంబలె మాటలాడెదర యంభోజాక్షు లాలింపగన్. 268

క. అను మాటవెంటఁ బౌరుషఖనియైనన్ నీవు ప్రథమ కక్ష్యాగతుఁడౌ
దనినఁ గపిరాజు కానిమ్మనినన్ దుందుభియు రమ్మటంచు వెనుచనెన్. 269

ఉ. తీక్ష్ణమరుత్ప్రవేగమున దెప్పరమై చనుదెంచుచున్ గుళ
శ్లక్ష్ణము కొమ్ముచేఁ బొడిచెఁ జండుఁడు రక్కసిదున్న తన్మహో
ఢీక్ష్ణము నుగ్రమున్ కడిఁది బెట్టిదమై చను తాఁకునన్ గ్రుధా
తీక్ష్ణతఁ బూనెగాని మఱి తీయఁడ యొక్కఁడుగైన వాలియున్. 270

ఆ. ఏడు పర్వతమ్ము లెంత బర్వెంత బర్వాని చివరికొండ యొరుగఁగలుగ
మొదటికొండ కెంత మోపైనదెబ్బ కావలయు నంతవలయు వాలి యొఱుగ.

క. నే నెఱిగినంతవఱకున్ దా నంతయు లేద సగమొ దానన్ మఱి పా
వైనను వేగము బలమును బూనింపంగలుగు తీవ్రభుజుని ధరిత్రిన్. 272

శా. పక్ష్మభ్రాంతి విచిత్రచంక్రమణ సంచారుండు రక్షోలులా
యక్ష్మాభర్తయు నట్టిటుల్ విధ్రిచె శృంగాగ్రోగ్ర భుగ్నక్రియన్.
సూక్ష్మంబైచను రేఖయుం గదలఁ డాశుక్రీడచేతన్ బ్లవం
గక్ష్మాభర్తయు రొప్పికొం చసుర చక్రభ్రాంతి నూటాడఁగన్. 273

క. ఒక నిట్టమెఱుపు మేఘమ్మొకఁడు పెనఁగునట్లు బిడుగు లుఱుములుగా వా
రక పెనఁగి రిద్ద రక్షుల్ చకితములయ్యెన్ వియత్తు క్ష్మా చలియింపన్. 274

ఆ. మహిషదనుజుఁ డంత మందేహుఁడై రక్తదిగ్ధసాంధ్యజలద దేహుఁడయినఁ
గానిపించె నంత గమలబంధు సితాబ్జకేసరాభ ధవళ కిరణకాంతి. 275

క. శ్రమమెఱుఁగఁడు వాలి పరాక్రమ మెన్నఁడు వాలివాని కాయ మనిర్భే
ద్యము లయఝంఝా పవమానము వానిఁ గదల్పలేదు నలినాంతదృశా! 276

వ. అంత నవ్వాలి వాలం బసుర వెనుగాళ్ళఁ దగిలించి లాగి కోలు కొక్కిరగాఁ బడ
నొత్తి ప్రక్కటెముకల మోఁకాటితాఁపున విఱుగ బొడిచిన నసుర మూరెఁడు
నాలుక వెలికిజాఱఁ బుట్టెడు నెత్తురు గ్రక్కికొని చచ్చిన, వాని కళేబరంబున
కటునిటు దూఁకి నిలఁబడి పకాలున నవ్వి నాని యిరుకొమ్ములూని యీ
యామడ దూరంబునకు విసరివైచె. 277

శా. ఆ వేగంబునఁ బెద్దగాలియును రివ్వై సాగి తద్వాయుధా
రావిద్ధంబుగ దైత్యవక్త్ర విగళద్రక్తావగా బిందువుల్
ప్రోవుల్ గాఁగను మౌని యీ వన లతా పుష్పాగ పత్రోపరి
స్రావంబై మునిరాజు నాశ్రమ గవాక్ష స్యందిగా నై చనన్. 278

క. అపవిత్ర స్పర్శఁ గ్రుధా విపులం బగు నడక నిల్లువెడలి చని తపః
కృప మాలిన యెడఁదఁ గపిన్ శపియించె మతంగమౌని సాధూత్తముఁడై. 279

శా. ఈ నా యామడమేర యాశ్రమములో నెందైనఁ గాలూదినం
దానై వాలి మృతింగనున్ మఱియునుం దన్మంత్రు లీ యాశ్రమా

స్థానిన్ జేపటెదాఁక నిల్చినను బాషాణంబులై పోవ, వీ
రో నిక్షేపమువంటి పత్రకుసుమవ్యూహంబు ప్రత్యూహముల్. 280

క. అని స్నానమాడి హోమములను జేసి పునర్వినిర్మలత్వము శౌచం
బును బొందియుండ వాలియు మునిఁ గన్గొన వచ్చి కృతనమోవాకముగన్.

క. ఈ నాయం దెపుడేనీ మౌనుల కపకారమన్న మాటయుఁ గలదే
పూను భుజాబల మధికంబైనది మీకంటె నన్న యజ్ఞుఁడఁగానే. 282

మ. అనినన్ మౌనియుఁ జీదరించుకొని యేమన్నావొ యన్నాను పో
కను నా యాశ్రమభూమికాని ధరణిం గాంతార మెంతున్న దం
దున నీ విక్రమమున్ వెలార్చుకొను నా తోఁటల్ప్రవేశింపకు
న్నను ప్రాణమ్ములు నీకు నిల్వవొ యటన్నన్ వాలి జాలింజనెన్. 283

వ. అంత శ్రీరామచంద్రుం డిట్లనియె. 284

గీ. కనలి తిట్టుటయున్నది కాళ్ళవ్రేళ్ళఁబడిన వెంబడి జాలిఁజేపట్టు టున్న
దెందు మౌనులు వాలియందేమి కలదొపరముఁడౌ మునికోపంబు మఱలకునికి.

గీ. అనిన సుగ్రీవుఁ డిట్లనె నది యెఱుఁగడు వాలి లోకాన నెఱుఁగ రెవ్వరునుగాని
యితరులేమనుకొందురో యేమొయంచుఁ జెట్టియాధిక్యమును బ్రదర్శించుకొంచు.

శా. ఆ దూరమ్మున సప్తసాల మది తా నవ్వాలి యొక్కొక్కటన్
గోదండంబునయందు నమ్మునిడి యాకుల్ డుల్చు నాచెట్టు పెం
పేదన్ సప్తకమం దొకొక్క శరమై యే యాకు లేకుండఁగా
నీ దర్పంబగుచేఁత యుత్సవముగా నేటేటఁ గిష్కింధలో. 287

ఉ. తూచినయట్టి వేగమును దోర్బలమున్ శరచారణాత్తశి
ల్పాచరణం బనన్యకృతమై యొక యద్భుతమై కనంబడన్
రాచినయట్టి యుత్సవ పరంపర పెంపఱరాని క్రోఁతి గో
లై చివరల్ గ్రహించిన మహాముని యోర్మిశ్లథాభిముఖ్యమై. 288

గీ. తుదకు నీదైత్యతనుపాత ధ్వానమునవెడఁద పగులు ఫెళ్ళుమన బీటచ్చియుండు
మఱియుఁ దుదిగాలిపొరచేతమందునన్నీ యావెనుకగాలు లాభిముఖ్యమునమర్చ.

మ. కృతసంస్మేరుఁడు రామచంద్రుఁడనె సుగ్రీవా! మఱేన్ జీవి సం
స్కృతి చిత్రంబగు మూలభూతమగు దుష్కృత్యంబు ప్రాణంబు నం
దతుకున్ బ్రాణియొనర్చు సర్వమగు కార్యంబందు దీపించు బో
కృతులౌ మౌనులు సూక్ష్మదర్శులును దర్శింపంగ మూలాఘమున్. 290

చ. మఱియును నవ్వి శ్రీరఘుకుమారకమౌళి ధనుర్ధరేంద్ర మీ
ధరణి మహావిచిత్రముగదా యది మీకును వాలి నేర్పటం

చురవడి నమ్ముదూసి పతి యొక్కటి చిత్రవిచిత్ర వేగ బం
ధురతర తీవ్రచంక్రమణ ధూననవైఖరి నేసెనంతటన్. 291

గీ. ఒక విచిత్ర ఖడ్గక కేళియో యనంగ పుల్లపత్రావళిన్ దుల్చి బోద నఱకి
తీవ్ర ఝంఝా మహామరుత్ప్రేరకముగ నావెనుక ధాత్రి పెకలిచి యమ్ము తూఱె.

శా. సుగ్రీవుండును రామచంద్రుని పదక్షోణిం ప్రణామ క్రియా
వ్యగ్రుండైనను స్వామి నవ్వుచును బాహుస్పృష్టిగా లేపి హో
స గ్రంథిస్ఫుట ముగ్ధ ముగ్ధ వదనచ్ఛాయా మిళత్సాంత్వనం
డగ్రీయంబగు మాటలెత్తి మఱి యేలయ్యా! భయంబందగన్. 293

క. మరి యందుచేత వాలియుఁ బరువడి నీ ఋష్యమూక పర్వతధాత్రిం
జొరరాఁడు గాన నీకిది యిరవుగ నైనయది యంతియే కదవయ్యా! 294

క. ఎపుడా వాలికి నింతగు నపకృతి చేసితివి నిన్ను నతఁ డద్దానం
గృపమాలి వెంబడింపఁగఁ ద్రవమాలినయట్టు లన్నదమ్ముల మధ్యన్. 295

వ. అనిన సుగ్రీవుండు జానకీదేవుని యౌదార్యంబు కృపగా మాఱునన్న భీతి నిట్ల
నియె. 296

క. ఒక యపకృతి యని యాతని కకటా! నేఁ జేసిననుగదా యటులాడన్
వికృతమతి యతఁడు మనమేయొకటియుఁ జేయకయ యట్టులూహించుకొనున్.

క. బతిమాలితి బామాలితి మతి సర్వస్వంబు తన్ను మన్నించుటయై
నుతిచేసితి నతిచేసితి మతికిని నెక్కించుకొనఁడు మత్ప్రార్థనముల్. 298

ఉ. ఒక్కనిపై విరోధమును నొక్కనిపైఁ బ్రణయంబు లేద త్వా
దృక్కృత సర్వవిద్యులకు దీపదమం దభిమానభావమున్
జిక్కఁగఁ బూనఁగా వలయుఁ జెప్పెద సర్వము నాలకింపుమీ
యక్కడ నాది తప్పయిన నాతనినే గ్రహియింపవే ప్రభూ! 299

ఉ. లీలగ మీరు లోకమును లెక్కయె చేయరు, మీకు సర్వముం
దేలికగాఁ గనంబడును దీర్పని కార్యము తీర్చినట్లుగా
బోలు నపారశక్తిగల బుద్ధికి, మాయెడ నట్లుగాదు, ప్రా
ణాలును బ్రాప్తకార్యకరణంబును తూనిక పట్టినట్లుగా. 300

మ. మదవ ద్దుందుభి బంధువౌ నసుర య మ్మాయావి మాయా విశా
రదుఁడున్ దానొక యర్ధరాత్రమున ద్వారక్షోణిఁ గిష్కింధకుం
గదియన్ జేరి ప్రశాంత వాయువు కలంగన్ సింహనాదంబు దు
ర్మదుఁడై చేసిన నిద్ర మేలుకని ద్వారక్షోణి కే మేఁగఁగన్. 301

గీ. అర్ధరాత్రంబు కాక వేత్రైనవేళ పనికిరాదేమి వీరి కన్పగిది నన్న
ప్రళయకాలోగ్రరుద్రుని పగిదినున్న, నసుర చూచుచు గుండియ లావటిల్లి.

చ. పరచిన వానివెంటఁబడి పట్టుకొనంగను పొంగె నన్న యొం
టరిగను నన్న పోవుటకు నా మన సొప్పక నేను వెంబడిం
బఱచితిఁ ద్రోవ వెన్నెలలు వారెను ముగ్గులు పోసినట్లు క
ప్పురములు చల్లినట్లు కనుమూఁతలు విప్పినయట్లు రాఘవా! 303

క. మా యిద్దఱ యప్పటి స్థితి యా యామినియందు నాకు ననిపించెను దై
తేయకుల మ్మఖిలంబును మాయించియ యుందుమన్న మంటగ నుండెన్. 304

శా. ఆమాయావి పలాయితుం డగుచు దూరానేక కాంతార వీ
థీ మధ్యంబులఁ బాఱి పాఱి శతధాదీర్ణంబుగానైన క్షో
ణీ మధ్యంబున రాళ్ళు ఱప్పలగు నా నేలన్ మహాగహ్వర
వ్యామిశ్రంబు బిలాస్యమందునఁ జొఱంబారెన్ జలంబాఱగన్. 305

ఉ. తెలతెలవాఱెఁ దూర్పు సతి తీర్చిన కుంకుమబొట్టువోలెఁద
మ్ముల చెలికాఁడు తోఁచె బిలముం జొఱఁబాఱె శ్లథాంధకారసం
కులముగ సంతటన్ దనుజకుంజరుఁ డంతరవర్తి దైత్యవి
హ్వాలతర గ్రామనృత్య కలితారవముల్ వినవచ్చుచుండగాన్. 306

ఁ. నీ విందుండుము నేను వచ్చెదను వానిం జంపి యం చన్నయుం
బోవం జూడఁగ నేను జెప్పితి, బిలంబున్ ఘోరవక్త్రంబు నా
లో విజ్ఞాతముకాని యాపదలు క్రాలున్ గ్రాల, వేకైక వీ
రావేశంబునఁ బోవనేమిటికిఁ గాలాధీనతం జూడకన్. 307

. కయ్యంబందున నీవు నజయ్యుండవ యనుము, వట్టిశ్రమ యేలా వాఁ
డొయ్యన యాపరి వచ్చినఁ జయ్యనఁ బోకుండఁ బట్టి చంపఁగవచ్చున్. 308

. అని వారించిన వాలి కైకొనక నే నట్లాడకుండన్ మఱిం
దనపై నొట్టిడుకొంచు దూఱెఁ జనెఁ బాతాళాధ్వదేశంబునన్
నను నా గహ్వర వక్త్రమున్ గదలకుండం జెప్పె నే నంద యుం
టిని సంవత్సర మానిశాదివముగా వ్యగ్రైకనేత్రంబుగా. 309

నేనున్ లోనికిఁబోయి చూత మనినన్ నేనొక్క త్రోవంజనన్
దా నింకొక్క బిలాన వచ్చినయెడన్ దా నేను లేకున్కి నే
మైనానో యని దండడించునని నే నచ్చోటునందే ప్రతీ
క్షానైశిత్యము సర్వవృత్తియయి దీక్షావ్యగ్రుఁడై యుండఁగా. 310

బిలముఖంబున నెత్తుటేఱులు స్రవించె గహ్వరాంతరమున దైత్యభటుల వికృత
మోదకృత నర్తనారావములు వినఁబడెఁ దొలుత నేమి చేయను నాకుఁదోఁచలేదు.

కడువడి నన్నుఁ జంపి రటుగాక జయోన్మదవృత్తు లూరిపై
బడియెదరేమొ దానవులు వచ్చి యటంచు గుహాముఖంబు చా
ప్పడు నొకకొండవంటి పెనుబండను దైత్యులు తూల్పరానిదా
పెడిదపుదానిఁ ద్రోసి పురవీధికి వచ్చితి నొచ్చితిన్ మదిన్. 312

చ. అతనికిఁ దర్పణాదికము లవ్వియుఁ జేసితి నంత బిట్టు దుః
ఖితుఁడగు నన్నుఁ బ్రెగ్గడలు కేశధరిత్రి యరాజకంబుగా
నతికెడు నట్లు చెప్పి మఱి యౌనని చెప్పిరి రాజనైతి నీ
చతురుదధి ప్రణీత కపిసంగత ధాత్రికి శౌర్యధాత్రికిన్. 313

మ. ఒకనాఁ డేనును జేరి ప్రెగ్గడలు కొల్వుండంగ ద్వారంబునన్
వికటాస్యుండగు వాలి భీకరుఁడు కన్పించెన్ ఘరట్టోగ్రదం
తక నిష్పీడన రావఘూర్ణిత సభాధాముండు లాంగూల వ
ల్గు కృతాస్ఫోట విశీర్ణ భిత్తి శకల క్షోదంబుగా ముందటన్. 314

శా. నా ప్రాణమ్ములు లేచివచ్చినవి యన్నం జూచినంతన్ మఱిన్
బై ప్రాణమ్ములు పైనిబోయినవి యవ్వాలిం గనన్ గ్రోధరే
ఖా ప్రస్ఫీతుఁడు గాఁగ నున్నతని వంకంగాంచి సింహాసనం
బప్రార్థ్యంబుత్యజించి నేగురుని పాదాంభోజముల్ మ్రొక్కుచున్. 315

చ. ప్రభువవు వచ్చినావు కపిరాజ్యరమారమణీమయూరి వ
ల్లభ సుకుమారమోహనవలాహక మూర్తివి నిన్నుఁ గాని పై
రిభదనుజాత మర్దను నరిందము ఘోరమహోపదబ్ధి వీ
చిభర రుజా భుజాతరణ సింధురబంధురవీరుఁ జూచితిన్. 316

ఉ. నా పొరపాటు గాని భుజనాథ వినిస్రుత దివ్య శౌర్య ధా
రా పరిణామ దుర్ధర పరాక్రమ వార్ధికి భంగ మున్నదే
యే పరమాభిముఖ్యమున నే నిముసంబు ప్రసన్న మౌనాకో
యోప మెఱుంగఁగాక మఱియు న్నినుఁ జూచితి నే యదృష్టమో. 317

శా. రాజాంతఃపురమెల్ల దుఃఖమయవారాశి ప్రకీర్ణాంబు ధా
రా జీమూత మహాంధకార మయమై మ్రగ్గున్ భవద్దివ్యమౌ
తేజస్సంగత మూర్తి దర్శన హరాద్దీప్తోరు మోదప్రభా
భ్రాజిష్ణుత్వము సంతరింపవె మహోవారాన్నిధీ! శ్రీనిధీ! 318

ఉ. ఏదిన మోదరేఖయయి యిర్లయి పొల్చిన నా యెడందఁ జం
ద్రోదయమైన దుజ్జ్వల గురూదయమైనది మన్మనోవియ
ద్వేదికమీఁద సర్వకపివీర జగత్ప్రథమాన నూత్న మ
ర్యాదుఁడవైన నీదయిన రాక నిమిత్తము గాఁగ నగ్రజా! 319

మ. అవివేకం బగునేమొ నే నెఱుఁగ దోషాచారుఁడన్ గాను ని
న్నవమానించెడు నంత దుష్టమతిఁగా నస్మత్పురాభక్తి నీ
వవలోకింపుము నీకు నీడవలెఁ దోడైతిన్‌గదా సర్వమౌ
వ్యవసాయంబున నంత దాఁచుకొని తా నన్నాళ్ళు లెట్లుండనౌ. 320

వ. అనుచున్న నన్ను ముంగాలఁ బెడఁద్రోచి నామంత్రుల నదలించి తోలి యొక్కఁడు
సభామధ్యమ్మున నిట్లనియె. 321

గీ. అన్నదమ్ముల కొక తండ్రి యగుటకంటె నన్నదమ్ములకొక తల్లి యగుట కాదొ
ఋక్షరజసుని మఱియాద యెంతొ తలఁచుకొన్న నిప్పటికినినాదు గుండె లవియు.

చ. తెలియని యాపదల్ గలుగు తెన్నని చెప్పి బిల ప్రవేశమున్
వలదనె నెంతొ తమ్ముఁడగువాని విధంబున నట్లె యైనచోఁ
దలఁప గురుండు చెప్పినది దాఁటుదురేమి యనిశ్చితార్థమౌ
పొలమునఁగాక తా నగుచుఁ బోఁడొ పోఱుడుకాని తమ్ముఁడై. 323

చ. క్రమమునఁ జూడఁడొ మహిష రాక్షస పర్వతదేహ ధూననం
బమరెన సప్తతాళ దళనాద్భుత కృత్యము లోకజేతృ వి
క్రమమునఁ బొల్చునట్టి దశకంధరు చేతను బ్రార్థ్యమాన వి
క్రమమున నేను చచ్చితినిగాఁ దలపం బసిబిడ్డ నేర్వడొ. 324

ఉ. ఎన్నడులేని పేర్మి వెలయించుట యన్నది చాల చిత్రమై
కన్నులు కప్పఁగా నపరకర్మలు చేయుట చేసినన్ మృతిం
గన్నటు లైననున్ ఫలము గన్నటులైనను బొల్చుఁ బ్రేతమున్
దిన్నదికాదు ప్రాణియును దిన్నదికాదుమ గ్రొత్త నేరుపై. 325

చ. నెలవునఁ జూచుచుండ మరణించిన నమ్మరు కాలుచేతులున్
జలువలు క్రమ్మెనో యనుచు సన్నగ నూపిరి యాడునో యటం
చొలిసిన తెల్లగ్రుడ్లు పడెనో యని చూతురు ప్రేమకల్గు బం
ధులు బిలమందు నెత్రుపడె తోఁచెను లెక్కకువచ్చె వాలియున్. 326

ఉ. ఆ పనియే పొనర్చుటయు నచ్చట రక్షగ నుంచినందుకై
యే పనివారు చేయుదురొ యేమొ యటంచును భీతి కల్గుటన్
బ్రాపుగ నుంచినంత బిలవక్త్రము దైత్యులుగాని పూడ్తురో
హో పరమాధముల్ కితవు లాత్మ పదార్థ పరార్థ విద్విషుల్. 327

చ. అదిర! వసంతుఁ డెన్నడును నాకులు రాలిన వల్లిఁ జూచు ట
న్నది యెఱుఁగండు నయ్యదియు నాకు ఘటించెను దారయందున
య్యదియుఁ బదాభిఘాతముల నా శిల విచ్చెను గాని లేని య
య్యదనున దబ్బఱే యగుయధార్థముపై నది యాప్త వాక్యమై. 328

ఆ. తార తెలివి యేమి తన రుమ మిక్కిలి యందకత్తె యంత యందకత్తె
రాణి కానువలయు రాజు వేఱొక్కఁడు అట్టి యందకత్తె యెట్టులగును. 329

వ. అంత నత శిరస్కుండనై నిలుచున్న నా కిట్లు వినిపించె. 330

విజయభద్రము.

ఇది ఋక్షరజస్సుత హిత వానరాభినుత
కపిలోక పరమేష్ఠి కదన భీకర ముష్టి
విదళితాసురపాళి వినాహిత లోకాళి
వాలిసుమహారాజ వల్లభేంద్రుని యాజ్ఞ. 331

ద్విపదలు.

మున్ను రాజునకుఁ దమ్ముండు సుగ్రీవుఁ డన్నట్టి వానరు నంద ఱెరుగుదురు
చన్న రెండేండ్ల కిచ్చట నొక్క రాత్రి దున్నరాకాసి పుత్త్రుని దాడిరాక.
వెన్నంటి చనియెఁ బృథ్వీజాని రక్క సు న్నీల్గఁజేయఁగా శూరమార్తాండుఁ
డన్నయందునఁబ్రేమ యభినయించుచును నిన్నీచుఁడగు తమ్ముఁడే గెఁబిఱుంద.

హరిగతి.

అసురయుఁ దప్పించుకొనన్ బిలమున యందునఁ జొచ్చెన్ వెంబడి
కసిమసఁగంగా రాజుం బోవం గాంక్షింపంగా నీ తమ్ముండున్
మసలున్ ఘోరమహాపదలంచును మాన్పించుటకై యత్నముచేసెన్
బ్రసరద్బాహామహాబలవిక్రము వారింపఁగరామి యెఱింగియునున్. 333

నీ విందుండి బిలద్వారంబును నిర్నిద్రముగా రక్షింపుమనన్
భూవలయంబున నాశం బొందెన్ భూపతిచావునుగల్పించుచు నన్
భూవిభునాశము కల్గఁగ లోపలఁ బూడిచిపెట్టిన యట్టులు ద్వారం
బీవల పెకలుపరాని ఘనశిలాపిహితముగాఁ గిష్కింధకు వచ్చెన్. 334

రాజాజ్ఞోల్లంఘనమును మఱియును రాజద్రోహమునివి రెండగుచున్
రాజాజ్ఞోల్లంఘనమునకును గారాగృహవాసము శిక్షవిధింపఁబడెన్
రాజద్రోహమ్మునకును పైని శిరచ్ఛేదంబొండు విధింపఁబడెన్
తా జీవద్భూమిపతి కపర కర్మలుసేసి పదికశాఘాతంబుల్. 335

వ. అంత నపగమిత రాజ పురుషయోగ్యవస్త్రాభరణుండ నయిననన్ను రాజభటులు నిగ్రహింపరాఁ దక్కిన మన్మంత్రులవనతశిరస్కులుగా నీ హనుమంతుఁడు సభా మధ్యంబున భయంకరమూర్తియై నిలుచుండిన సర్వకపిలోకంబు విహ్వాలించె నంత వాలి యిట్లనియె. 336

ఉ. ఈతఁడు తమ్ముఁడౌట క్షమియించితి మంతటి యుగ్రశిక్షలన్
జేతము సమ్మతింప దదిచేయగఁ గావున నిర్వసింపఁగా
నీతని నేకవస్త్రుని బహిర్గతుఁ జేసితి ధాత్రినుండి వే
యీతని భార్యయైన రుమ నేము గ్రహించితిమిందు రాణిగా. 337

వ. అని సింహాసనమునుండి లేచి నిష్క్రమించిన నే నున్నవాఁడనున్నపాటుగాఁ గిష్కింధ పొలిమేరలకు వెడలింపఁబడితిని. కానిమ్ము, నన్నంత నా బ్రదుకు నన్ను బ్రదుకనిచ్చెనా! 338

ఉ. ఓయి రఘుప్రవీర! కరుణోదధి! ప్రాణసఖా! జగత్ప్రభూ!
పాయనిచోట పాసితిని బట్టెడు నిద్దురనుండి లేచితిన్
బోయినచోట నిల్వను ప్రభూ! సగమే తిని లేచి పాఱితిన్
మూయను కన్నుపాంశువధపొంలె మహాభయమగ్నవృత్తినై. 339

వ. చిట్టచివర కీ మతంగాశ్రమము స్మృతికిఁ దగిలి యిచటఁ జేరితిని. నామంత్రులును
నన్ను వెదకికొంచు వచ్చిరి. భయరహితముగ నిద్రాహారములు లభించుచున్నవి.
అంతకునూరకుండలేదు. మతంగాశ్రమపుఁ బొలిమేరయందు శిలావానరులను
జూడుము నేటికి. 340

గీ. నవ ప్రతీక్షా పవిత్ర మైన దగు శుక్తిలోనఁ బడె స్వచ్ఛమౌ స్వాతివాన చినుకు
నిన్నుసఖునిగమన్నింతు నిన్నుదైవముగనుయజియుంతు నీవె నేనుగ రమింతు.

వ. అనిన శ్రీరామచంద్రుం డిట్లనియె. 342

క. ప్రతి చిన్న విషయ మాలోచితముం బొనరించి వాలి చేయును నీవో
ద్రుతమతివై భగవత్ప్రేరితమై చన్నట్లుగఁ బొనరింతు కపీంద్రా! 343

ఆ. అతఁడు పురుషకారమం దధికాదరుండీవు విశ్వసింతు దైవమందు
నతఁడు రాజభావమం దతి· తీక్ష్ణుఁడు నీకు బంధుభావమే కడింది. 344

క. పొసగించుట కైనను మఱి పొసఁగుదలకు నమరు మార్గముల నన్నింటిన్
విసిగించి కంప కొట్టెను మసలుటకును వీలులేని మాదిరి నతఁడున్. 345

క. అతని వధించుట కాక మఱితరము కనఁబడుట లేద యే నే పోతు
ప్రతతి కలిపించిచంపుట యతఁడును దెలిసియెదిరింపఁ డరుదెంచిననున్.

వ. మఱియు సుగ్రీవుం డిట్లనియె. 347

చ. ఉబుసులఁబట్లుపట్టి మునుపొక్కొకరాడెడు వేళలన్ సమా
న బలుల మేము నిద్దఱము నాకొక వేళకు రొప్పవచ్చు వా
ని బరడుమే న్బడల్పడదు నీలిగినంతఁ బునస్సమిద్ధమౌ
చబుకు విధాన సాగి పరిచంక్రమణోజ్జ్వల దేహుఁడై చనున్. 348

గీ. నన్నుఁ దేలికగాఁ జూచు నాటినుండి యందుచేత నాతో యుద్ధమాడు తఱి న
తం డడంగిన వాని మదం బడంగుఁ బూని సౌదర్య మర్యాద లేనివాడు. 349

ఆ. అనినరామచంద్రుఁడనియె మీరుసగంబు మృగములు నరులుపెఱసగము రెండు
ధర్మములు వహింపఁ దద్వృత్తులుం గనశిక్ష రెండు గతులఁ జెంది వచ్చు. 350

శా. ఈ సర్వంబగు ధాత్రికిం బ్రభువులై యిక్ష్వాకు వంశ క్షమా
ధీశుల్ ధర్మపునాదులై చెలఁగు నెందెం దందునందున్ సమా
జ్ఞా సంపన్నము నార్జవంబు నుపపన్నంబౌ గతిన్ జేఁత తా
రా సూర్యంబగు నిత్య ధర్మమయి నిత్యంబై విడంబించెడున్. 351

చ. అతని కెఱుంగఁ బుచ్చెదము నాహవ మాడఁగ నీవు పిల్తు వే
ను తరువు చాటున న్నిలిచి నూల్కొను బాణమునన్ వధింతు ను
ద్ధతమగు క్రూరజంతువు వధం బొనరించిన యట్లు జంతువై
మృతి గనునో మఱేమి యొనరించునొ మానవ భావ మేర్పడన్. 352

మ. ఉరువౌ కొండొక తీవ్రకామము బడిన్ వ్యూహంబునిర్మించుకొం
దురు తామే తమచుట్టు కొందఱు మఱెందుం ద్రోవలేకుండ ని
ర్భరమున్ దుర్దరమైన యా స్థితికి నే భంగంబు వాటిల్లినన్
మరణం బెంతయు బుద్ధిపూర్వకముగా మన్నించుటే మార్గమై. 353

ఆ. పరగనేని యొకఁడు బంధురకామంబు దురభిమాన మదియుఁ దోనఁ బెరుగు
దురభిమాన మొకఁడుమరణంబు రెండును గవలలనగఁదగిన ఘనగుణములు. 354

ఆ. అతని కిచట రెండె యాచరణీయతాయోగ్యములగు గుణము లూహసేయ
దురభిమాన మూని మరణంబు పొందుటో తాను సన్యసించి ధర వదలుటొ!

ఆ. నీకు వానరావనీరాజ్య యువరాజ పదము మఱల నొసఁగి భ్రాతృభావ
సామరస్య మెసఁగు సర్వమార్గంబుల నిప్పు పెట్టినాఁడు నిర్గుణుండు. 356

మ. ధరణీ రాజ్యము నీకొసంగి మునివృత్తం బూనునో లేక ని
ర్భరుఁడై నన్నెదిరింప వచ్చునొ మహాబాహుండు తా వచ్చినన్
దొరయై తాను కబంధుఁడో మఱి విరాధుండో యగున్ రాక సో
దరునిన్ నిన్నును నింత చేసిన మహోద్యత్క్రోధముం బండెడున్. 357

వ. అనిన సుగ్రీవుం డిట్లనియె. 358

గీ. ఇది యతనితోడఁ జెప్పఁగా నెవరు సాహసింప రొక యంగదునితోడఁజెప్పవలయు
నాతఁ డైనను దల్లితో నాడు నామె క్ష్మాపతికి నిద్దె చెప్పుట సంభవించు. 359

గీ. అతని మరణంబు నిశ్చయమైన పిదప నతఁడు నీకు క్ష్మాపతి యయ్యె ననియెస్వామి
యంత సుగ్రీవుఁడాస్యంబునందు విరిసె వెలతెలంబోవు నవ్వున విహ్వలించె.

మ. తనకుం బ్రత్యయమింతయుం గలుగమిం దా రాముఁడెంతే గ్రహిం
చెను దత్ప్రత్యయమున్ ఘటించుటకునై చేసెన్ మహాశ్చర్యముల్
కొనగోటన్ విదలించె దుందుభి తనూగోళంబు కంకాళమున్
దన బాణంబున సప్తతాళ దళనోద్యత్కేళి నిర్మించుచున్. 361

ఆ. సర్వజీవ హృదయ సంగత పరిసూక్ష్మ భావవేత్త యేమొ ప్రభు వితండు
సుప్రసన్నుఁడైనఁ జొచ్చి యీపనిచేయు నిద్దె చేయడనుచు నెంచలేము. 362

క. ఒక పర్వత శిఖరంబును బెకలింపంబడి లయోగ్ర భీకర ఝంఝా
ప్రకరముచేఁ దాఁకిన వాలికి నా వీరుఁ డడుగుం జలింపడు కానీ. 363

గీ. తాను సప్తతాళ దళనంబు చేయఁగాఁ బంపఁబడిన రామబాణమునకు
లిప్తలోన నంత సప్తమారుత వేగమందుకొనిన దాని కాఁగఁలేదు. 364

సీ. మానసకాసార యానాభిముఖరాజహంస పక్షచ్ఛాయ లవఘళించి
యనిలధూ తారగ్వధావనిజాత పల్లవ మాలికా కాంతి సవదరించి
సంగతాస్కంది తాజానేయ చూడాగ్ర సితచామరప్రభ చెంగలించి
ప్రస్ఫోట నాంచలప్లవమాన గోధూమ కింశారు సుషమలఁ గ్రేణిసేసి

గీ. బాల ఖర్జూరికా శిరోభాగ గర్భతోర్ధ్వ నిర్గత నవదళాహంయువులయి
బాలలవలీకిసాలయ ప్రభల నొరసి స్పర్శసహములు సూర్యాతపములు కాచె. 365

సీ. శ్రీ భావగత పుండరీకాగ్రకింజల్క కాశ్మీర కాంతులు కందళించి
ఆరామ తరు శేఖరానీత మధుర కిసాలయారుణిమము లందగించి
రాజత్కుజాగ్ర నిష్కూజ స్తిమిత కోకిలాంగనా నేత్రాంశు లనుగమించి
మధ్యాహ్న సంధ్యా సమాత్త దృష్టాదృష్ట సూక్ష్మారుణాంశు రింఛోళి బెరసి
గీ. పృథివిధర పార్శ్వ ధాతుచ్ఛవి ప్రతాడి తారుణాతప చక్రమ్ము లభిచరించి
ప్రకృతిగతమైన యొక నిత్యరక్తకుల్య జాలు వాఱినయట్లుగా జాలువాఱె. 366

శా. ప్రభువై హేళి వియత్త్రికోష్ఠమున హేరాళాంశుమాలా దహ
త్ప్రభలం జిమ్మిన సూర్యకాంత శిల శౌర్య ప్రౌఢ వహ్నిచ్ఛటా
స్వభువై నిప్పులు పుక్కిలించెను దదచ్ఛస్వాదు కోష్ణాంబులన్
ప్రభువై వెచ్చని నీటిబుగ్గలను నాస్వాదించె మార్తాండుడున్. 367

వ. అంత వనంబుల దూరానఁబోవు నంగదుని నీలుండు పిలిచి యతఁ డిష్టంబు
లేకుండ నాగి యెందుకన నేమియు లేదని నీలుం డిట్లనియె. 368

చ. మన వనదేశమం దసహమాన పరాక్రమవహ్ని కోసలే
శుని తనయుండు రాముఁడను శూరుఁడు సౌర్యుఁడు ధర్మభంగకో
పనమతి చాప ధూర్జటి ప్రభాజలజాప్తుడు తాదృశానుజుం
డును మఱి తాఁజరించెడుఁ గనుంగొనినావె వనాంతవీథులన్. 369

వ. అనిన నంగదుండు సరేయని పోవుచుండ నీలుం డిట్లనియె. 370

క. వట్టి పరేకా దాయన ముట్టిన భాణంబు వేగమునఁ గ్రౌంచాద్రిం
ఘట్టించిన భార్గవ శర పట్టాభిషవణము ప్రయ్యపఱచినది సుమీ! 371

వ. మఱికొంత దవ్వున నలుం డంగదుని నిలిపి యిట్లనియె. 372

గీ. నీవు వినివావొ యిచటి వనీతలముల రాముఁ డనువాఁడు ఘోర సంగ్రామదహనుఁ
డుగ్రతేజుఁడు తిరుగుచు నున్నవాఁడు కార్ముకియు భగవంతుఁడౌస్కందుఁడట్లు.

గీ. మఱియు నొకమాట యాయన మహితమూర్తి
మన వివేకముమన్నించు మఱియుమనల
నగము మృగములుగాఁ జూచుఁజాటునుండి
మనలఁజంపను వచ్చునుమాటుపెట్టి. 374

గీ. వనమున కుపద్రవంబైన వ్యాఘ్రమైన వానరేశుండు వాలి కావచ్చుఁ జూడు
తనకుమాటుగ మీపినతండ్రి కలఁడు విభుఁడు రాముఁడు క్రూరుఁడౌ వేఁటకాఁడు.

వ. అనిన దుర్ధరంబగు కోపంబును నిర్భరంబగు భయంబును గా బాలుండైన
యంగదుండు మొగమడ్డంబు త్రిప్పికొనిపోఁగా మఱి కొంత దవ్వునఁ దారుండు
కనిపించి యిట్లనియె. 376

ఉ.నీ కొకమాట చెప్పటకు నే నిటనిల్చితి రాముఁడన్న వాఁ
డా కుటిలోగ్ర భూమి భుజగాభుఁడు నీ పినతండ్రితోడ తా
నై కరముల్ కరమ్ములును నగ్గియు సాకిరిగాఁగఁ గట్టి నా
రా కపిలోక రాక్షసుఁ డహంయువు నీ పిత యేమి కానగున్. 377

గీ.వాలి దుందుభి దనుజ శవంబును నిరు గేలఁ బూని యామడదవ్వు తూలనేసె
కాలి బొట్టనవ్రేలఁ గంకాళ మతని దనఘుఁ డాయన పది యామడలకు విసిరె.

గీ.వాలి యొక్కొక్క బాణాన సాలశాఖ లేదు నేడు సారులుగ దూయించుచుండు
రాముఁడొకబాణముననెపత్రములుదూసి మొదలుకొమ్మలువిదళితంబులుపొనర్చె.

ఆ.సగము మనిసి మృగము సగమైన మనజాతి యందు రామచంద్రుఁ డల్లె చూచు
రెండు జాతులయును వృత్త సౌఖ్యము లంది రెండు నైన శిక్ష లుండ వెట్లు.

క.వే నవమర్యాద బడిన్ దానై యెదిరించు నొక్కొ తమ్ముని పగకున్
వానర మర్యాదంబడి ప్రాణము పాయునొ వికల్పభావము పొంటెన్. 381

వ.నేఁడో తేపో సుగ్రీవుఁ డాహవమునకుఁ బిల్వకమున్న నిర్ణయించు కొనవలయును. నేను తేనియం దభిమానము కలవాఁడను గానఁ జెప్పితిని. నీవు వెంటనే తండ్రికిఁ దెలియఁజేయు మన నంగదుండు తీవ్రాలోచనాముద్రిత వదనుండై చనిన. 382

శా.సప్తర్షుల్ విమలాంబరంబు విడి భాస్వద్దేవ కార్యార్థులై
దీప్తిం బోయెదరేమొ వాలిదెస నర్థింపంగఁ గిష్కింధ నా
దృప్తాకారులు బద్ధచూడులు సమాధి వ్యగ్ర దృక్స్ఫారణుల్
సప్తాంభోధులు మౌని యాశ్రమ పరిస్పందంబు లైనట్లుగన్. 383

మ.అల వ్యాయామముచేసి చన్న పదినా ళ్ళా సూర్యపుత్రుండు ను
జ్జ్వల బాహానవ దండమండలు డుదంస క్షోణిభృచ్ఛేఖరుం
డు, లఘు ప్లావిత జంఘుఁ డున్నమితకంఠుం డుజ్జ్వలన్నేత్రుఁడై
వెలలెన్ సాంధ్య శరత్పయోధర వియద్వీధీ చలత్క్రీడగా. 384

మ.హరువౌ నాస్యము జానకీ విరహవేళాయాస భావస్ఫుర
త్పరిదీనాసిత నేత్ర కోణములుగా వర్షాంత వేళాపరి
స్ఫురితాంభోజముగాఁ గనంబడ భుజామోఘస్థి తేష్వాసనో
ద్ధురతూణీరుఁడు రామమూర్తి నడచెన్ దుంగాద్రిసానుక్రియన్. 385

చ.తన యెదయెల్ల రామపదతామరసంబులఁ జిక్కి యంజనా
తనయుఁడు పోయె నా కడక తత్పద కోమలభావ మంత ప్ర
న్నని వగు సీలమండల కనత్ప్రభ మోహము నెల్ల గుత్తకొం
చును జనినట్లు తోఁపఁగ విశుద్ధ హృదంతర దివ్యభావుఁడై. 386

చ.తాదృశుఁడైన యా భరతుఁ దానుగ పూర్వము సంశయించె నా
హా! దయమాలి లోకమున నందఱు నన్నలు రామచంద్రులై

పోదురా! కాను గల్గుదురా! భూతనయాపతి వాలిమీద ని
ల్పై దయమాలు టక్కతన నంచును లక్ష్మణుఁ డెంచుచుం జనెన్. 387

ఆ. సప్తతాళ దళన సమయంబునందునఁ జూచె మఱల నేడు చూడవలయు
రామశరము దుర్ధరము వేగమంచును నడచె నీలు డల్ల పుడమి యద్రువ. 388

ఆ. నడువఁజొచ్చె నలుఁడు నవ్వుచు లోలోన సగము మృగము సగము చంపవలయు
మనిసితనము కూడ మడియించు టగుఁ గదా అంగదుండు చెప్పెనా యటంచు.

మధ్యాక్కఱ.
తారుఁడు తాఁ జివురెత్తు తరువు నుత్తాలంబు చూచి
దూరాన వాలియు రాముతోఁ బోర దూఁకివచ్చునొ య
పారాభిమానుఁ డంచుఁ దనుపారఁగాఁ బాఱఁగాఁ జూచు
వారితో నడువఁగా వెన్కఁబడి తోన పరువెత్తి కలియు. 390

శా. కిష్కింధాపుర మేగుదెంచెఁ బరితః కీర్ణోర్వీజాతోల్లతా
పౌష్కల్యంబునఁ జూపఁగావలసె సంబద్ధోగ్రభూ భృద్దరీ
కిష్కుప్రాంగణ మాత్రలక్ష్య మగుచుం గ్రేణించి లోకైక ధా
నుష్కుండౌ రఘురామమూర్తి గనె గన్నుల్ సూదులై మోవఁగన్. 391

శా. సుగ్రీవుండును మందయానమున నాశుప్రస్థలద్గ్రీవుడై
యగ్రీయుండయి చేరి కోట్టముఖ సింహద్వార దేశంబు క్రూ
రోగ్రాట్టంబుగ సింహనాదమును వీరుండై పొనర్చన్ దిశల్
ప్రగ్రాహో ద్వమనంబుగా విఱిచె దూరాకారమున్ ధ్వానమున్. 392

మధ్యాక్కఱలు.
అంతట నాకాశమందు నండజాతానీక మురిసె
ప్రాంత కిష్కింధాపురాగ్ర గపన భూభాగంబులందుఁ
జింత యుపుళ్ళైన కమల చెందిర చిఱువన్నె లొలయ
గంతులు నఱవులు తక్కి కపిచమూ కాండమ్ము నిలిచె. 393

వాలి మహాంభోధి భంగ భయద దోఃపాండిత్యశీలి
వ్రాలి యుడ్డీనోగ్రయాన పరిలఘు ప్లవమాన కేళి
తూలి సుగ్రీవునిఁ జూచి దుష్టుఁడా! దోఃక్రీడ నేలి
వాలి నెదుర్పంగ నీవు వచ్చితివా బుద్ధిమాలి. 394

పదరి వారిద్దఱుఁ గలియఁబడి మహాభయద నఖాళి
చిద్రుపలై కండలు వదన సీమలు చీలుచుకొంచు
నదిరదిర యంచు ఓట్టు నార్చుచు నలఘు భుజా స
మద నినదరేఖ రంగమధ్య ధర్మంబులు చెడక. 395

త్రోచిన త్రోచును, వాలి దుమికిన దుముకును బెరిగి

చూచినఁ జూచును వాలి చొచ్చినఁ జొచ్చును సమతఁ
గ్రాఁచిన శూరుఁడై చెలఁగెఁ గదనానఁ గమలాప్తసుతుఁడు. 396

రెండు భూధరములువోలె రెండు వారిధరంబు లట్లు
రెండు వరాహము లనఁగ రెండేచు మృగరాజులట్లు
రెండు వాహినులట్లు రెండు రెండు వార్నిధు లన్నయట్లు
దండి వీరులు పోరి రన్నదమ్ము లుద్ధత శౌర్యనిధులు. 397

వడ్లు దంపిన రీతిగాఁగఁ బటు ముష్టిపాత రావములు
గొడ్లు తొక్కిన రీతిగాఁగ క్షుణ్ణమై క్షోణిదేశంబు
గ్రుడ్లు వెళ్ళక వచ్చునట్లు గ్రుద్దుచుఁ గుములఁ బొడ్చుచును
నొడ్లు నేరని రీతింగాఁగ నుద్ధత యుద్ధ పండితులు. 398

ఒక కొంతవేళకు డస్సి యుగ్రత యుడిగి సుగ్రీవుఁ
డకట! శ్రీరామబాణమ్ము నరుదెంచునం చెదు రరసి
యొక గడియయు నొక్క గడియ యురువేది యొక్క నిమేష
మొక నిమేషము నొక్కలిప్త యొకలిప్తయును జూడఁ జూడ. 399

అనుకొంచు రామచంద్రుండు నగ్రజుఁ డనుజుం డటంచు
ననుజుండు నగ్రజుఁ డన్నయట్లుగా నతఁ డితఁ డౌచుఁ
గను ముక్కు తీరును సంధిఘటన చంక్రమణ వైఖరియు
ఘన సింహనాదంబు నొకటిగా విడిగా నెఱుంగకయు. 400

నిస్తబ్ధుఁడై నిలిచిపోయె నిర్వ్యాజ నిభృతాననుండు
శప్తమౌ ఋక్షరజుని సద్భావ సంగతి మెచ్చు
చస్తోక మైనట్టి వారి యాకృతులందు సామ్యమున
మస్తకకంప మోహనుండు మహిజాత మానసహేళి. 401

ఇఁక నాఁగ లేక సుగ్రీవుఁ డెట్టెట్లో యింత నంతటను
చకితుఁడై పోరుచు నాశ సన్నమై జాఱిపోవంగ
నొక యింత నిల్వఁగా లేక యురియుచు నూడని బాడె
వికృతాననుండు వాలి విద్రిచి కవ్వించి నవ్వంగ. 402

ఖండాంతము

గీ. ఇద్ది నూపురఖండ మహీపరివృఢ పదాగ్రనూపుర! ముక్తీల యవనిపతికి
నీ సపత్నినామునకుఁ బండించిపెట్టు నవ యశోభూమి వంకసన్నాలు స్వామి!

ఉ. నా యెదలోన నుంటి వయినన్ వెనుచూడనులేదు కన్ను సా
ధీయము మంగళం బుభయ దృష్టి యెఱుంగదు కన్ను మిన్ను వాఁ
గై యెసలారు నీ శిరసునందలి తుంపురు గుంపు సోఁకి తం
డ్రీయొక చెమ్మ యింత ఘటియింపవె కంటికి వెన్కతట్టునేన్. 404

తోదకము.

ఆహ్వాత సంయమి హారి తపోర్రై! యాహత నాద విహారి శిరోగ్లా!
మోహా వియుక్త విభూతి మనోభూ! ధీహ్వాతి సంగత దీప్తి మహాశ్శ్రీ! 405

* * *

గజపుష్పి ఖండము

క. శ్రీయోజనాపగతమతిప్రాయశ్చిత్తాభిధాన! ఫణిరాజాగ్రే
వేయ శిరోమణికాంతి వ్యాయామ విదీర్ణ కంధరాసిత కాంతీ!

మధ్యాక్కఱలు.

అవనతవదనుఁడై యనియె నంబురుహోప్త సుతుండు
తవిలి నీ బాణవేగమ్ము తత్పరతం జూచి చూచి
అవుర! నీవిచటఁ జాలవంచు నందునా యగ్నిసాక్షికము
నవు చెల్మి నీవు మన్నింప వందునా! అగ్నిహోత్రివయి. 1

గడియయు నిముసమ్ము లిప్తగాఁగ లెక్కలు చూచుకొంచు
వడి నాతనికిఁ జిక్కఁబోక బరిమీఁదఁ బాముగా శరము
విడిచెద విప్పుడిప్పుడని వ్రేఁగయి విహ్వలించితిని
జడుఁడు పొమ్మని నన్ను జాలిచేఁ జంపక విడిచె. 2

ప్రభువై యతఁడు పాఱిపోయి ప్రాణాల రానిచ్చినాడు
నిభబలు డాతండు వెంట నేతెంచి యింతంతఁ గొని, శ
లభము వోలికఁ గాలరాచి లాఁచి యిలాస్థలిఁ బెట్ట
సభయుఁడ దిక్కేమి నాకు చాపశిక్షా నీలకంఠ! 3

వ. సుగ్రీవ పలాయనానంతరమున ఋష్యమూకగిరిశేఖరంబునఁ దత్ప్రత్యక సమావేశంబున సుగ్రీవుఁ డిట్లు పరిదేవనంబు చేయ శ్రీరామచంద్రు డిట్లనియె.

గీ. ననుదురర్థము చేసికొన్నావు నీవు నతఁడునిను వెంబడించిన, నపుడె వాని
హృదయనిర్భేదముగ సంహరించియుందు సడలినప్పుడువానిని జంపుటెట్లు? 5

ఉ. నీవు విచిత్ర చంక్రమణ నిర్భరవృత్తి మెలంగ నేను నీ
వే విను! వాలివంచు నెద నెంచితి నమ్మును దూసినాను కా
నావల నీవలై మెఱపులై చరియింపఁగ మీరలిద్దఱున్
నీవొ యతండొ యెవ్వరని నిర్ణయముం బొనరింతు వాలిగన్. 6

గీ. కవలు కా కింతయైన యాకారసామ్యమునకు మీ తల్లి కివియ నమోవచస్సు
లంతగా నామె స్వచ్ఛదివ్యాంతరంగ పొగుచుకొనె నెంతగాఁ బతిమూర్తి ముద్ర.

క. మీ తండ్రి ఋక్షరజసుఁడు చేతఃపావిత్ర్య పరమసిద్ధుడు కృతియున్
మీ తల్లి చిత్తశుద్ధి స్ఫీతహృదంతర పతిప్రవిష్టాత్మయునున్. 8

మధ్యాక్కఱ.

అనినంత సుగ్రీవునకును నానందమై బాధ మఱచి
తన తల్లియును దండ్రిదైన తపము నుత్తమము కొండాడ
మనుకులేశుఁడు లేఁతనవ్వు మసలఁగా మఱియు నిట్లనియె
నిను నీ వటంచు నే నెఱుఁగ నిజముగా నేరగావలయు. 9

వ. అంత శ్రీరామచంద్రుండు సౌమిత్రిం గాంచి యయ్యా! లక్ష్మణ! అడవియెల్లఁ గన్నులు విచ్చినట్లున్న యీగజపుష్పి గుర్తుగా సుగ్రీవుని కంఠమం దుంచుమన నతండు పోయి యాపూలు త్రెంచి మాలగా నిర్మించి సూర్యసూతి కంఠదేశమం దమర్చిన. 10

సీ. సిత బాలపత్ర భూషిత నాగవల్లి హారాకృతిఁ బ్రాఁకిన యతసివోలె
నిరుపేటగానైన శరదంబుధరరేఖ యల్లుకొన్నట్టి జాబిల్లి వోలెఁ
బుష్పాటవిం జొచ్చి పోవఁ దద్వల్లికారచిత హారము మృగరాజువోలె
సితబలాకా సమాశ్లిష్ట వర్షామిల త్సంధ్యా పయోధర స్వామివోలె
గీ. వెల్లకొట్టిన బురుజుల విభవ మెసఁగి దూరధాత్రి సంజ్ఞాతమౌ దుర్గమట్లు
కంఠగత గజపుష్పి ప్రకాశమానుఁ డంబుజాప్తసుతుండు వెల్లందగించె. 11

మ. మధుమాసోజ్జ్వల పుష్ప కేసర మిళన్మాంజిష్ఠ వర్ణుండు సా
రథి వీర్యేందిరకున్ శ్రమాపనయన ప్రారంభణోద్యోగి శై
లధునీ సంగతభంగ కుట్టమిత హేలా హేతు శృంగార వా
ర్నిధి మందానిలుఁ డేగుదెంచె సుమనోప్రాచ్చోరుఁడారాద్వనిన్. 12

క. శకలితమణి పార్శ్వచ్ఛవి నికాయముల కాణయూచి నిభృత తరులతా
ప్రకర దళోపరి సంశ్లథ చకితము తరుణాతపంబు జాలులుకట్టెన్. 13

గీ. బేడిసలు పైకి నెగిరెడు విమల వాహినీ విధంబున నిభృతముల్ నేత్రకాంతు
లురల హరిణీచయంబు వనోర్వియందు సాగెఁ గొంతులపైఁ దరుచ్ఛాయలాఱ.

చ. తన గజపుష్పిమాలఁగని తామరసాప్తసుతుండు కోర్కిమైఁ
దన మఱునాఁటిదైన కపిధాత్రిపతిత్వపు లక్షణంబుఁగా
దనరుట నెంచె నన్నియును దా రఘురామునకున్ వచించెఁ బో
ల్కిని వచియించి యుండినను గేవల మిప్పటికే ప్రభుండగున్. 15

మ. తొలి వర్షాసమయంబునం దసితవృత్తుల్ తాముగా నొచ్చుఁ ద
మ్ములకుం జేసిన కీడుమాపె శరదంభోదంబు లంతన్ మఱిన్
జెలిమిన్ నిల్పఁ దటాకరూపమున వచ్చెం ధాత్రికిం దాము ను
జ్జ్వలుఁడౌ రాజున కింతమాత్రమును సౌజన్యంబు లేదాయెఁగా. 16

క. హనుమంతుని సుగ్రీవుని కనులకుఁ గరయుగము నీడగా నిడి కనుచున్
వనిలో శాఖామృగములు తునిఁగి కనుచుఁ జనియె దూరదూరంబులకున్. 17

ఉ. వ్రాలి మనుష్య విహ్వలిత వాసన పట్టుచు గాలిపాటు, శా
ర్దూలములున్ మృగేంద్రములు దూరపునేలఁ దొలంగిపోఁ దదు
ద్వేలములైన గుఱ్ఱులు సదీర్ఘలతాహతి గుర్తుపెట్టుకొం
చోలి ఖగంబులుం గపు లొకొక్కఁడు పిల్పులు పెట్టుచుండగన్. 18

ఉ. తన్నెదిరింపఁగా భయగతంబగుచిత్తముతోడ వాలియున్
మిన్నకయుండె మొన్న తనమీఁద శరంబును వ్రాల కుక్కికిన్
దన్ను వధించు టెంతయు నధర్మముగాఁగఁ దలంచియుండు నం
చెన్నెనొ ధర్మసూక్ష్మము వహింపరు స్వార్థము పట్టుచోటులన్. 19

గీ అని తలంచుచు గాఢబాహావలీఢ ఘనభుజోత్తుంగ మూర్తియై చనియె స్వామి
యుభయపార్శ్వ వనీతరులూహచేయుచమ్మతుదివాఁడి వ్రేళ్ళులనంటుకొంచు.

శా. శ్రీపుల్లంబులు గంధసార తరురాజి వ్యగ్ర చక్షుశ్శ్రవ
స్త్రీఫూత్కార సమోద్గిర త్పరిమళ చ్ఛిన్నైక భాగంబుగా
శేఫాలీ సుమమాలికా విదళన స్నిగ్ధంబు కాంతార వీ
ధీ ఫల్గూచ్చలనంబు తావితెర యేతెంచెన్ సమాఘ్రాతమై. 21

గీ. అంచ దమరేందిరా గుంఫితార్ద్ర యౌవనం బనెడి పున్నుకాయ గంధంబు గుబులు
కొనఁగవిచ్చినయట్లుగా గుమ్మలగుచునొక్క పరిమళవీచికయొద్దువిఱిగె. 22

ఉ. అంచితమైన యా పరిమళానిలసంహతి వెంటనంటి తోఁ
తెంచెను కేళినర్తనగతి స్ఫురితామరలోక కామినీ
చంచల మధ్య తాళకృతి సంగతపాణి నటత్పదాంగుళీ
కొంచి వినూత్న రత్నమయ కంకణ నూపుర కింకిణీధ్వనుల్. 23

క. మొలనూలు పసిఁడిగంటల సలలిత మవ్యాప్తరవము చరణాబ్జయుగీ
చలిత నవకాంస్య కింకిణు లులివును మిను మన్ను గంగలో యనసాఁగెన్.

గీ. ఎలమిమీఱ దధీచి వైన్నెముక కథలు మధురమవు గొంతుసవ్వడుల్ మక్కళించి
పాల్కడలిలోనఁజిలుకుకవ్వంపుఁగొండయంచులులివుగాఁబాడిరి యచ్చరలును.

క. అమరాంగన యొక్కర్తుక యమరసభా దేశిరాగ మాలాపింపన్
గమలాక్షుఁడైన రాముఁడు కమలాక్షాంతముల సుంతగాఁ జెమరించెన్. 26

ఉ. ఏ విసురొప్ప వాలి వధియింపఁగ నేగిరొ మొన్న మొన్న నీ
త్రోవనె రాను లే దెడమఁ దోఁటను జూడనులేదు తచ్ఛిఖా
కేవల నిర్గతంబులయి గీతిసుధల్ కలితాప్సరోజన
శ్రీవిభవాత్తభూషణవిశేష నినాదములున్ స్ఫురించెడున్. 27

శా. ఆ మిన్నందునఁ బక్షి యాడదు గరుద్వ్యాపారపారీణమై
యీ మన్నందున జంతువుల్ తిరుగ వాహిండక్రియాదక్షమై
భూమీజంబుల శేఖరాళి నటదంభోదంబు మార్దంగిక
శ్రీమీమాంసక గర్జల న్నెఱపుఁబో నృత్యానుకూలంబుగన్. 28

శా. ప్రాతఃకాల తుషార ధూరరుణ మృత్ప్రత్యంత భూమీధరో
త్థాతక్రీడన రమ్యకానన కరీంద్రారక్త మాంజిష్ఠమై

యాతోద్యస్వన రమ్యమై యెసఁగె సంస్యందృండ వేళా మరా
శీ శీవ్రోదర వర్ణమై పరినటల్లీలాంబువాహం బొగిన్. 29

శా. తాచ్ఛీల్యప్రవిభాస్వరంబుగ సముద్యద్రూపమై యేకదే
శచ్ఛత్రంబుగ నేకదేశ పటుహ స్కంధంబుగా నేకదే
శచ్ఛిన్నాంబుకణాత్త మౌక్తిక సరస్సంవ్యాన భృత్కాయమా
నచ్ఛాయంబుగ నందముల్ వెలిచెనన్నా! వారివాహం బొగిన్.

గీ. ఓయి సుగ్రీవ!యీతోఁటయునికి చూడ మనికి చరితార్థమైనట్లు మది కరంగు
నిచ్చటి విశేషమేదియో యెఱుఁగఁ జెపుమ తిరుగ నీదారిరాఁబడదేమొ మఱల

వ. అనిన సుగ్రీవుం డిట్లనియె, ఓయి రఘుప్రవీర! యీ వనంబెల్ల నీ సప్తజ
నాఖ్యులైన ఋషులయు మతంగ మౌనియు మహత్త్వంబున నిత్యవసంతంబు.
ఇది తుది గ్రీష్మం బయ్యును బంపాసరస్యాదిఁ గిష్కింధాంతము వఱకు నీ
వనంబెల్ల వసంతర్తువే. 32

మ. శతవర్షంబులుగాఁగ స్వర్గపదవీ సంప్రాప్తులైనారు స
న్నుతులై సప్తజనాఖ్యులైన మును లిందున్ వారు మున్నాశ్రమ
స్థితిమై యుండి రథశ్శిరుల్ పరిణతశ్రీకుల్ తపోభాగసం
గత నానా మహిముల్ తపోవన కృతాకాంక్షామహాశ్లాఘ్యులై. 33

ఉ. వారు త్యజించిపోయినను వారి తపోవన దేశ మీదృశో
దార విచిత్రభోగమహితంబయి యొప్పుచునుండు నిద్ది యె
వ్వారికి నప్రవేశ్య మొకవంకను జొచ్చిన వేఁడు సాహస
ప్రారభమాణుఁడై తిరిగివచ్చుట యన్నది లేదు రాఘవా! 34

ఉ. ఈ పరమర్షి దేశమున కెత్తిన జోతలుగాఁగ మస్తకా
రోపిత హస్తయుగ్మునకు రూపముపొందున యెల్ల కోరికల్
దీపితభక్తివై యనుమతింపుము నీవును రాఘవా! ధర
న్మోపిన శీర్ష మెత్తు నదనుంబడి సర్వశుభంబు లాడెదున్. 35

గీ. అనిన రాముఁడు మొన్ననీయధ్వమునసె పోయితిమొయన్న నిట్లనే పోతిమనినఁ
జూడు మద్దాననే కపిక్షోణిపతివి నా సఖుఁడ వీవు నేఁడు నైనావు కావు. 36

ఉ. మిత్రజనానుకూలుఁడు నమేయభుజాబలశాలియున్ నసౌ
మిత్రి రఘూద్వహుండు ఋషిమేదినికిం దలవంచుచున్ నమ
ద్గాత్రుఁడు నంజలించె ఋషికానన నిర్గమితాప్సరో వధూ
మాత్ర పరిస్ఫురద్విస్మృత మంజులగీతిక లాలకించుచున్. 37

శా. అంతన్ స్నాతుని యజ్ఞపూరుషుని చూడాంతంబునా నాశ్రమ
ప్రాంతాకాశ పథాంత రాజ్యకృత ధారాపూత సాన్నాయ్య వ
ర్త్యంతాసాదిత ధూమరేఖ చెలఁగెన్ రాజీవనేత్రంబులన్
శాంతం బద్భుతముం బెనంగొన రఘుస్వాముల్ విలోకింపఁగన్. 38

శా. అధ్వం బంతటఁ గోమలాతప సహంబై పార్శ్వభూమీలతా
సాధ్వారామమునై మనోజ్ఞకదళీ సంచారరమ్యంబునై
ప్రధ్వస్తశ్రమవారివాహ నివహోపాత్తంబు శీర్షంబుగా
మాధ్వీక ప్రసవోపరి ప్రవిచలన్మందానిలాపూర్ణమై. 39

క. కనుచూపుమేరఁ గనిపించెను కిష్కింధాపురంబు ఛిన్నద్రుమ ధా
త్రిని భూధరకందరధాత్రినిఁ బటువానరచమూ ప్రదీపితధాత్రిన్. 40

వ. అంతఁ గటిబద్ధోత్తరీయులు సజ్యకార్ముకులు యుద్ధసన్నద్ధులైన రామలక్ష్మణులం
గాంచి సుగ్రీవుండు సింహనాదంబు చేసిన. 41

మధ్యాక్కఱ.

తమతమ వనులలోఁ బగపులు తలలెత్తి తా ర్వెనుదిరిగి
కమలాప్తతనయుండు సింహగర్జన కావించు టరసి
యమరేంద్రసుతునకుఁ జెప్ప నరిగినా రందు గొందఱును
కమలాప్తకులులను దవ్వుగాఁ జూచి కదలి రందఱును. 42

వ. మఱియు సుగ్రీవుం డిట్లనియె. 43

ఉ. ఓయి మహాప్రభూ! రఘుకులోదధి పూర్ణశశాంక! వచ్చినా
మీయెడ కిద్ది యింద్రజ కపీశ్వరగుప్తము వానరోగ్ర సే
నాయుత రక్షితంబు నిఖిలాసుర దుర్జయమౌ పురంబు న
న్నీ యెడ కీవు తెచ్చితివి నేనె భవత్పరిరక్ష వచ్చితిన్. 44

క. తననేర్చిన విద్యంగాకను నితరోపజ్ఞకంబు కళ నాధారం
బునుగాఁ జైకొని కయ్యంబునకుం గాల్దువ్వువాఁడె మూర్ఖుఁడు ధరణిన్. 45

శా. తాదృఙ్మార్గశిరోవతంసమను నాథా నన్నుశాసింపవే
కోదండోగ్రశరాభిపాతమున నాకుం దెన్ను చూపింపవే
నీ దీప్తోరుశరంబు సాగర హిమానీశైల పర్యంత ధా
త్రీదర్పప్రవిభేదనోగ్రము మదారి ప్లోషణేషుచ్ఛటా! 46

క. ఈసారికూడ సామీ! భాసురముగ గుర్తుపట్టఁబడకుంటిని బో
నీ సుగ్రీవునకు జలము చేసేతన్ వదలుకొమ్ము చేతః ప్రభువా! 47

శా. సేగిన్ రక్షణచేసికొందు గజపుష్పిం గంఠమం దో ప్రభూ!
సాగించుం గుదియించుఁ గర్జణ విధాచండుండు నవ్వాలి బా
హాగోళంబుల దండ త్రెంచిన నతం డౌదేను గుర్తింప నీ
ప్రాగల్భ్యంబును నా యదృష్టము ద్విధాపర్యేషణాదుష్టమై. 48

మధ్యాక్కఱ.

ఆవాలి వచ్చెడులోన నాశ నిరాశలు తేల్చు
మావిష్కృతదయాసముద్ర! యంబుజాతాక్ష! శ్రీరామ!

నీవు నన్నేమొ యాదుకొని నిజముగా నిలువ నెంచెదవొ
నీవు కేళీ విలాసివి వనీదేశ నిర్యాతుఁ డైతొ? 49

గీ. వేగ నా చేతిలోఁ జేయివేసి కాని నేను బోనయ్య ప్రియసఖా! నేను బోను
కాదయేనియు ఋష్యమూకంబు గలదు పరమ మునిదత్త వాలిశాపంబు కలదు.

మ. అనినన్ శ్రీరఘురామమూర్తి దరహాసాంకూర మాస్యాంత సం
జనిత జ్యోత్స్నయుగా శశాంక వదన చ్ఛాయాసనాథంబుగా
ననియెన్ నమ్మకమన్నయట్టి దినుసాహో! స్వచ్ఛమైకూడ నే
చిన వక్రంబగు సన్నివేశమున వంచింపంబడున్ స్వచ్ఛతన్. 51

గీ. మొన్నఁ జంపక పోవుటయు న్నిజంబు బాగుగనె యున్నయది సుమీ వాలితార
చేతవారింపబడవచ్చుఁ జేతమందుమఱియునూహించుకొని, పోరుమానవచ్చు. 52

చ. పగ యెదఁ దీసివేసికొని భ్రాతృత నిన్ యువరాజుఁ జేసినన్
బగయె ప్రధానమా మనకు వానరరాజ్యము నేలనిమ్ము తాఁ
దెగి కపిసేనతో నెదురుతీర్చిన లక్ష్మణు చేతిలోపలం
దెగునది నేను వాలిని వధింతును నీకును రాజ్య మేర్పడున్. 53

శా. ఆలోచించి పొనర్ప రే పనియు మోహగ్రస్తులై జీవుల
వ్వాలిం జూచిననైన నల్లె కనిపింపంజొచ్చెఁ గానిమ్మ యా
గోలాంగూల ధరాతలేశ్వరుని మత్కోదండ నిర్యచ్ఛర
జ్వాలా దగ్ధశరీరుఁ జేసెదుదెసన్ సందేహ మేలా పడన్. 54

ఉ. నీ వొకవేళ మెత్తపడి నీదగు నన్నయెడన్ సమార్ద్రుఁడై
కావు మటంచు నన్నడుగఁగా జెలికారముచేఁ గృతాఘునిం
గావక తప్పదంచు నెదఁ గ్రాఁగుచు నూహ పొనర్చుచుంటిఁగా
నీ విను నీ కొసంగుటకు నేలను నమ్మిన గ్రుచ్చియుంచితిన్. 55

శా. మందేహారుణ రక్తదిగ్ధము దివామాంజిష్ఠ భోగంబు మే
లొందన్ వేచెదు నగ్నిహోత్రివలె ని న్నూహింతు ని న్నింకఁజే
రుం దీరంబునుబోలె రాజ్యరమ ఖర్జూ దుస్సహోర్మిల బా
హాం దేవాధిపసూతిఁ గర్కశమతి వ్యూహాత్మమన్నింపకన్. 56

గీ. ఇంతలోఁజూచెదవు నవాసృక్ప్రిహితుని ధారుణీశయాను నతని సంధ్యామహోగ్ర
నటమురజనిస్వనము సింహనాదమునకు నిలువెడలివాలియేతెంచు నెంతలోన. 57

వ. అనిన సుగ్రీవుండు దిగ్భిత్తికల బెత్తిక లూడిపడ రణాహ్వానంబు సేసి కిష్కిం
ధాద్వారనికటధాత్రి కేగి శ్రీ రామచంద్రాదులు వృక్షాదులుచేతఁ దిరోహితులై
ప్రతీక్షించుచుండ. 58

గీ. వాలి సుగ్రీవకృతము రావంబును విని మండిపడి లేచి యీ సిగ్గుమాలినతని
వేగ వధియించి కాని యీ విసుగు తెగదటంచు నడుమునఁగాసె బిగించికట్టి.

క. సన్నద్ధంపడఁదారయుఁ గన్నుంగొనలందు భీతిగా నిట్లనియెన్
మొన్న విఱిగి దిక్కఱి తాఁ జన్నయతని నేఁటిరాక చను హాస్యంబై. 60

గీ. అనిన వాలియు నిట్లనె నంబుజాక్షి! యోడిన కొలందిఁ గొందఱి యురెసిపోక
యిట్టులేయుండుననఁ దారయిట్టులనియె మున్నునినుయుద్ధమాడ రాఁబోనివాడు.

శా. ప్రాంచన్నీతి పథ ప్రమాణధిషణా భావుండు తానై విచా
రించున్ జేయకమున్న సర్వమును సుగ్రీవుండు నీ ముందుఁ దా
నంచున్ నిల్వఁగలే డెఱింగియును నేలా వచ్చె గర్వించుచున్
గించిత్తైనను జేయఁడాతఁడు వృధాకృత్యమ్మనుత్యంబుగన్. 62

గీ. మొన్న లేదా విచారణ నిన్న నేఁట వచ్చెనా యన్న నామొన్న వచ్చినపుడె
యద్ది యున్నది యున్నదం చంగదునకు నీల నలతారు లాడిన నీ వెఱుఁగుదు.

శా. ఆయేదో యది మొన్న నేమిటికిఁ జేయంజూడలేదన్న న
జ్ఞేయం బేమి ఘటిల్లెనో యచట నీ నేఁడీ గతిన్ వచ్చుటే
యాయేదో కలదన్నమాట ఋజువౌ నా రాముఁ డారామ వృ
క్షాయాతానిల పోతముల్ సయిత మాహో యూఁదు దచ్చౌర్యముల్. 64

మ. మునువిన్నామును భార్గవుండయిన రామున్ విన్న రామాహ్వయం
బునఁదచ్చౌర్యము శైవభక్తియు మనంబున్ ముట్టి మెచ్చించు, నీ
తని పేర్విన్న హృదంతరంబున విచిత్రంబైన యాకర్షణం
బును దీపించెడుఁదత్స్వభావము మనంబున్ దాఁటు నూహింపఁగా. 65

మ. మఱియున్ నీవునుగాని యెవ్వఁడయినన్ మన్నింతువే వానిపై
నుఱుకంబోయియ యుందు వీవఱకె యా యుల్లోక సౌజన్య వి
స్ఫురితాత్మాఖ్యుఁడు రామచంద్రుఁడు మఱిన్ సుగ్రీవుతో మైత్రికిన్
దొరకెన్ వానియదృష్ట మండదొరకెన్ దూకెన్ సమిద్భూమికిన్ 66

ఉ. ఆకడ రామశౌర్యమహిమాదుల మాట యటుండనిమ్మ యి
క్ష్వాకుల బిడ్డ యాతఁడు రసాతల సర్వదిశాభిరక్షు లి
క్ష్వాకులు సూర్యదీధితి భవంబగు తేజము జీవలోక ధ
ర్మాకృతి పూర్వకల్పనిభమై స్మరియించిన నాఁటినుండియున్. 67

ఉ. ఈయనయేమొ సూర్యులకు నెల్లర కాదిమ సూర్యుఁడైన య
ట్లాయతధర్మమూర్తి ప్రభువై పితృవాక్యరహస్యచాలనం
బై యరుదెంచెఁబో స్మృతిగతార్థము స్పష్టము చేసినట్లుగా
నాయెడ వేదమారముల కరము చెప్ప మహారికలుండె. [illegible]

ఉ. తాదృశులైనవారలు వృథా ధరణీతలరాజ్య మేటికిం
గాదని వత్తు రెచ్చట నికామ మధర్మము గూడుకట్టె నా
పాదులు పెల్లగించుటకు వత్తురుగాని యధర్మలక్షణం
బాదిమమూర్తులా ప్రభువులైన నెఱుంగుదు రంతియేసుమీ. 69

శా. లోకం బాపని యీ పనిం బొనరుచున్ లోకుల్ ప్రమాణంబుగా
నాకార్యంబులె ధర్మమంచుఁగొని దేశాచారమైనట్టుల
స్తోకంబౌ పరిపాటి ధర్మమని యెంచున్ ధర్మమో నిత్యమో
క్షాకారాభిముఖంబుగా నడచు జీవాద్వైక సూక్ష్మస్థితిన్. 70

శా. ఆ రాముండును దొల్తగా నిటకు రాఁడాయెన్ సఖిత్వంబు నీ
తో రాణింపదు, సూర్యసూతికది యే త్రోవన్ లభించెన్ మహా
శూరుండాతఁడటంచు నెవ్వడు వచించున్ నిన్నుఁగాదంచు నౌ
రౌరా! కర్మపథంబు నిట్టిదని యేర్పాటున్నదే యిద్ధరన్. 71

మ. అతఁడేమేమి వచించెనో యవియ యాథార్థ్యంబు లన్వించు స
న్మతియున్ దొల్తగ విన్న దాన నభిమానంబూను, నీకున్ నిరా
దృతి, నీపై యనుకొన్నదే నిజము, సుగ్రీవుండునుం దోషిగా
మతికిం దోచిన దంతియే యతని యేమాట న్నిజం బెన్నకన్. 72

ఉ. ఊహ యొనర్ప మంత్రబల మున్నది పెద్దయు సూర్యసూతికిన్
బాహుబలంబు నున్నయది పండితలోక శిరోవిభూషణం
బా హనుమంతుఁడుజ్జ్వలమహామతి తానె రఘు ప్రవీరుతో
స్నేహము కల్పియుండును గణింపవు నీవు మఱంత వానినిన్. 73

ఉ. భ్రాతృత నిల్పి వాని యువరాజ పదంబును వానికిచ్చి ధా
త్రీతలనాథుఁడైన రఘుదేవుని రాకయె నేరనట్లుగా
నీతిని నిల్పునిన్నును గణింపడు నీవు గణింప వాతనిన్
సీతను బొంద నింక నెదిచేయునొ కాననవీథులన్ బడిన్. 74

మ. మనమున్ వారి విధాన నుంటిమికదా మాటాడి యూహించి ధీ
ఘనమౌ మానవవృత్తమున్ నడిపి శాఖావృత్త మొక్కండు క
ల్గిన దోసాన మృగాల మౌదుమె శరక్రీడాసమారూఢ దు
ర్జన రేఖావ్యసనుండుకాక హితకార్యక్లేశవృత్తుండునై. 75

ఉ. నీవు కులాచలేంద్ర సమ నిశ్చల దేహబలుండ వద్రి నీ
పై విసరన్ మఱిం గదలఁబాఱవు తాదృశుఁడయ్యుఁగూడ నో
హో వెస సప్తతాళదళనోగ్రము బాణము నెంచ గుండెలో
నావులు తేరు నిల్వగలవా! రఘురాముని యంపఱివ్వనన్. 76

శా. నీవే యుద్ధము చేయఁబోయినను గానీ నేను భీతిల్ల సు
గ్రీవుల్ వందలువచ్చినన్ భయపడన్ శ్రీరాముఁడచ్చోట నే

దో వృక్షంబును జాటుచేసికొని దూయున్ బాణ మేవేళనో
యా వేళ న్నినుఁగాచుకోఁగలుగు నూహంజేయలేనయ్యెదన్. 77

శా. ఏదైవంబులు వచ్చి సాయపడఁగా నేనిప్పుడర్థింతు నా
నా దైవంబులు మూటకట్టికొని యైనాడా మహాస్వామి వెం
పేదం బౌరుష మాశ్రయించి చనఁగా నేమౌను శ్రీరాఘవుం
గోదండోగ్రుని ముందు నిల్చుటకు నీకున్ సాధ్యమా చెప్పుమా. 78

శా. ఏనొక్కండు వచింతు నిశ్చితముగా నేర్పాటుగా శౌర్యపా
రీణంబైనది వచ్చి పిల్చినది సుగ్రీవుండె యా వెన్క నేఁ
డో నారాచనిగూఢుఁడుండికద యా యూఁతంబడిన్ వచ్చెఁ దాఁ
గానన్ వాని నెదుర్చు మూఁతను బరిష్కారంబుగా సర్వమున్. 79

మ. ఇవి రెండే తుదకున్ వినిశ్చితములై యేపారు సుగ్రీవునిన్
యువరాజుం బొనరించి శత్రుతకు స్వస్త్యుత్క్రాంతులం జెప్పుటో
ప్రవిభక్తంబగు శౌర్యదీపనముగా రామున్ ఘనశ్యాము నా
హవ రంగంబునయం దెదుర్చుటయొ వీరానీకసంశ్లాఘ్యమై. 80

మ. అదియున్ నీకును రామచంద్రునకుఁ బ్రత్యక్షంబు వైరంబు లే
దెదురై పోరఁడు దాన రాముఁడటులే యీవున్, మఱే చెట్టునో
మఱుగై నిన్ను వధించు దాని కదియున్ మర్యాదయై పొల్చు తా
నదియే హేతువుగాఁగ నీవతనిమాత్రై పోరవచ్చుంజుమీ. 81

క. ఈ మాటలు సుగ్రీవునితో మాటాడుము బహిర్గతుం డగు నతఁడున్
రాముండేమనునో సుత్రామసుతా! యిట్లు పోవఁదగ దెవ్వరికిన్. 82

గీ. అనిన వాలి మందహాసాస్యుఁ డిట్లనె నింత సూక్ష్మబుద్ధి నెవరు చెప్ప
రైన నింతకంటె నతిసూక్ష్మమున్నది తగవు నీకుఁ జెప్పెదను లతాంగి. 83

ఉ. ఏనెదిరింతు నాతని సరే యెదిరించుట లేదు చూడ, నే
నైనను మల్లహస్తముల నాహవ మాడుదుఁ జాపహస్తుఁడై
తానెదిరించు నన్నతఁడు దానికి దీనికిఁ బొత్తులేదు వి
ల్లేనను బూని యేగ నతఁడెక్కడ నెక్కడ నేను తన్విరో. 84

శా. నాకోసమ్మతఁడేమొ మల్లుని విధానన్ వచ్చునా దూరమం
దే కోదండవినిర్గతాశుగములన్ దీర్యత్తనుం జేయుఁగా
దీ కైపట్టులఁ బట్ట రమ్మనుదునా యెవ్వాడునున్ స్వస్వభా
వైకౌన్ముఖ్యము నాయుధంబున సపత్నానీకముం దూల్చెడున్. 85

చ. అతఁడఖిలాస్త్రవేది యొకయమ్మున ఝంఝను బెట్టునో సమా
హిత లయహ్ని కూర్చునో మహేంద్రుని బ్రహ్మను సంతరించునో
యతనికిఁ జాపపాణికెదురై చనుటన్నది లేదు మల్లుఁడై
యతఁడును రాఁడహో యసమమైనది యీ విషమంపుఁ గార్యమున్. 86

క. నా కస్త్రబాధ యన్నది లేకుండఁగ వరములైన లే, వాతనికిన్
జేకోఁ గైకొను శరాళీకృత గుంఫన మెడమ్ము లేదు లతాంగీ. 87

ఉ. దుందుభి ముఖ్యరాక్షసులు దోర్బలసాధ్యులు వారి వేగమం
దొందు నెడమ్ము నిర్మథనయోగ్యముగా మఱి శక్తి క్షీణతం
జెందును గొంతసేపటికిఁ జెందదు నా కధికత్వ మద్దియై
పొందును రామునందదియుఁ బొందెను నా కధికత్వ మొప్పనే.

ఉ. అతని సప్తతాళదళనాత్మక దుందుభి కీకసోగ్ర మా
లాతను ధూననాత్మక విలాస మహాబలకార్యముల్ వినం
జేతమునం దతండు పయి చేయిగ నెంచితి నాకు మల్లయు
ద్ధాతతకేళి నిత్యకలితాభ్యసనం బొకఁడున్న దంగనా! 88

గీ. పైని నెగిరి నల్గడ దూఁకగాను గలను జేతులకుఁదోడు వాలమ్ము చేతఁగూడఁ
గర్షణాకుంచనంబులు గడపఁగలను నఖములం జీల్పఁగల నెలనాఁగ నేను. 90

మ. సమయుద్ధానఁ బరాజయంబొ జయమో సంధిల్లు దుఃఖంబు లే
దమరేంద్రాత్మజుఁడై మృగంబువలెఁగట్టా! బాణపాతంబుచే
త మృతింజెందుట కష్టమైనయది యింతన్ వాఁడు సుగ్రీవుఁ డీ
సమరోదంతము తెచ్చిపెట్టినది నేఁ జంపన్ వలెన్ వానినిన్. 91

క. నే గుహలో నున్నప్పుడు ఆ గుట్టలు పేర్చి కందరా ముఖమందున్
దా గురు పిలిగినాఁడని వేఁగి యెడఁద క్రమ్మగ్గెనంట వీఁడఁట బళిరే. 92

క. మృగములకును మనుజులకును దగు భేదము బుద్ధిబలము తగ బుద్ధిబలం
బగుపడియెడు మనయందున మృగబుద్ధింజేయు టేమిమేల్ రఘుపతికిన్ 93

క. నిన్నొక్కఁడు బోరికి రమ్మన్నను నీవెనుక నున్న యాతని మును ర
మ్మన్నను మును నాతోరా! నన్నీ వెదిరించి బ్రదికినం జూతు ననున్. 94

గీ. గొంతులో నాకుఁ బ్రాణ మున్నంతవఱకు వీనిచే నంతమాట యన్పించుకోను
అతనినెదిరించుటన్నది యసలులేద యీవెలితిమాటయేటికే యిందువదన.

ఉ. రాము నెదుర్చు టాపగిది రాజముఖీ! యది యెట్లొ చెప్పితిన్
రాముని నేస్తు వాని యువరాజుగఁ జేయుటయన్న దెట్టిదో
నీమది నీగ చూడు, మతనిన్ యువరాజునుజేతు నిన్ను ర
మ్మా మనలోపలన్ మనకు నంత విరోధ మదేల నన్నచో. 96

మ. అతఁడేమంచు వచించునో తెలియునా? యన్నన్న యెన్నాళ్ళ కీ
మతి సౌభ్రాత్రము ప్రేమ యొడ్డిగిలెడున్ మాయన్న యేమన్న మ
న్ను తినున్ నాఁడును నేఁడటంచు నెఱచిందుల్ త్రొక్కుఁబోరాడఁ బి
ల్చితి నీవో మఱి నేనొ యంచుఁ బలుకున్ లేనట్టి శౌర్యంబునన్. 97

50885

క. వానిని నేను నెఱుంగుదు వానిని వీవెఱుఁగుదువును వాఁడా! చలముం
బూనిన బ్రహ్మచలం బది మానిని! మా జన్మకింతె మది వెఱపేల్లా. 98

శా. ఆ యీ చెప్పిన యెల్లన్యాయముల వైయర్థ్యమ్ము చూపింపఁగా
నే యుద్ధంబున కేగుటొండె మిగిలెన్ నీవింక నేమందు విం
తై యాశాంకుర మొక్కఁడున్నయది తానై రాముఁ డన్యాయమున్
జేయం బోడను నమ్మకంబు మఱి యా స్నేహం బికేమై చనున్. 99

గీ. ఎంత యాలోచనముచేసి యంతమునకు నద్దియే నిశ్చయంబన, నంబుజాక్షి
తార ప్రాభాత హైమపాతమున సరసిఁ బోలెఁ జెల్వేది పరిదీనమూర్తి యగుచు.

వ. ఆవురుమని కుప్పగూల వాలి యామెనెత్తి కవుంగిలించి యోదార్చి. 101

మ. సమరాహూతుఁడ నౌచు శూరజన భాస్వద్ధర్మముం బుణ్య ము
త్తమముంజేయఁగ నేను పోవుతఱిఁ జింతంబొందు టేలే సకీ!
భ్రమ బేల్పోకుము నొక్కబొట్టు నిడ నాపై నొట్టు కన్నీటి ము
త్తములం జేర్చుట వీరపత్నికి సుదాత్తశ్రీ కయోగ్యంబగున్. 102

వ. అనిన తార యతనికి సమంత్రంబు శ్వశ్రేయసంబాడి ప్రదక్షిణించి గవనుద్వా
రముదాఁకఁ దోడు నడచి దుఃఖమూర్తి యంతిపుర మేగిన నిట సుగ్రీవాదులు
వాలి తడయుటకుఁ జాలదవ్వు ప్రతీక్షాతీక్ష్ణులయి వెక్కసంపడుచు నతండు రా
వ్యగ్రతం గన్న వాలి యుత్తరీయంబు బంధించి నిశ్చల పురోన్యస్త దృష్టియయి
నడచుచు సుగ్రీవు ముందరఁ గాంచి యుఱికి యిట్లనియె. 103

క. ఈ యొక్క ముష్టిఘాతము తో యమలోకమున కేగుదు దురాచారా!
నా యేకోదరుఁ డగుటకు నా యెద నిప్పులను బెట్టినావు దురాత్మా! 104

క. అనుచున్న వాలి కన్నులఁ గనఁబడియెన్ రామబాణ కథ సర్వంబున్
దనుజారిసూతి యెఱఁగిన సునిశిత తీవ్రత్వ మెల్ల సుగ్రీవునకున్. 105

క. ఆ ముష్టిఘాతమునకున్ రాముం డెదఁ దల్లడిల్లె రవిసుతు ప్రాణ
గ్రామమ్ము దక్షిణేశ గ్రామము పొలిమేరలందుఁ గదలునొ యంచున్. 106

చ. గిలగిలలాడి యంతఁ బయికిన్ జనుదెంచెడు వాలిఁ దప్పకోఁ
దెలిసి ప్రచండుఁడై నికట దేశమునందలి పెద్ద వృక్షమున్
జలమునఁ బీకి వాలి నొక చాపున మోదిన వాలి తూలి వి
హ్వలుఁడయి యిద్ద ఱిద్దఱు మహోగ్రహవృత్తులు క్రూరచిత్తులున్. 107

వైతాళీయము.

ఎగిరియెగిరి హేళి మార్గముల్ చిగిరిచి చిగిరిచి చీల్చుకొంచునున్
తగిలి తగిలి దండనోగ్రులై రగులుచు రగులుచుఁ బ్రౌఢవహ్నులై. 108

ఆపాతలిక.

కడఁగి కడఁగి క్రమ్మఱు రుగ్రుల్ సుడియక సుడియక చొత్తురుదారుల్
కడచి కడచి ఘాతలు గాఁగన్ బొడుతురు విడుతురు భూరిభుజోగ్రుల్. 109

మహాస్రగ్ధర.

గజమున్ వ్యాఘ్రంబు రెండున్ గదిసి మలఁగి ఘీంకారగర్జావియద్దే
శ జరద్రేఖాపథంబై చటుల కర నఖోర్వీ మహాకర్షణాస్పృ
క్పృథిజనిక్రూరవ్రణంబై వన జగతిఁ బ్రతిధ్వాన దర్పోద్ధతంబై
గజమొగ్గన్ వ్యాఘ్రమిగ్గన్ గదనమొనరుచుం గాఁగ సుగ్రీవవాలుల్. 110

లయగ్రాహి.

ఱొమ్ములను గ్రుద్దుచును గ్రుమ్ముకొను బాహువుల
గ్రమ్ముకొను చిద్దఱు గజమ్ముల విధానన్
ఱెమ్ముకొను కండలుగ దిమ్ముకొను పోటులుగ
దుమ్ము దివిలేచు పెనుదొమ్మి చెలరేగన్
సమ్ముఖము వేచుచును ఝుమ్మమని హుంకృతిగఁ
గ్రుమ్మి పెనుగర్జగ నభమ్మొగురు చట్లో
క్కుమ్మడిగఁ బర్వతబలమ్ము మృగరాజుల చ
లమ్ము గొని పోరిరి బలమ్మినుమడింపన్. 111

లయహారి.

పిడుగు లురలినగతిని బొడుచుచును నడఁచుచును
బెడిదముగ విదలుచుచు విడివడని పట్టున్
నడగిరులు వెడదరులు విడులుకొను పెనుగరుల
సుడివడిన యులివులను బొడుచుకొనురీతిన్
దొడలు తొడలు విఱుచుచు మెడలు మెడలు విఱుచుచు
నొడలు నొడలు కుములఁగఁ బొడుచుచు మహోగ్రుల్
విడివడిన కనలు వెలువడిన పెనుపరిచలము
కడవ నొకఁడొకఁడు పెనవడినగతి పోరన్. 112

ప్రహేయము.

అమరపతిసుత ప్రాలంబబాహు భ్రమణచటుల ధూఃపాతంబు క్రాలన్
కమలపతిప్రసూకాయంబు గ్లానిన్ జెమరిచి కలఁగెన్ జేతంబు తూలన్. 113

స్రగ్విణి.

వాలి బాహామహాపాతనోగ్రత్వమై తూలి సుగ్రీవుఁడున్ దూఁగఁడే కాహవా
ఖీలదంగంబునన్ బిట్టుగా నొడ్డుకొం చాలమున్ జాగుచేయన్ ఫలాకారుఁడై.

త్రిభంగి.

బలి, కపిపతి, కరతలమునఁ జమరఁగ, బలమఱి యంతట
సుగ్రీవుఁ డపగ్రీవుండయి ధృగ్రీ
తులు కళవళపడఁదొలఁగుచు మలఁగుచు ఫలపఱిచెన్ మఱి
వాలిన్ ధృతిమాలిన్ సంగరకేళిన్

నిలచిన యదనున నిలువక పదమున, సలలిత వేగ గ
తుండై వినయుండై ·హేసరతుండై
కలఁచును వెలుచును వెలిఁజను బలమగు పోటులు
తప్పన్ జవమొప్పన్ లాఘవ మెప్పన్. 115

శా. శ్రీరాముండును దూరమందుననె సుగ్రీవున్ విలోకించి బా
హేర్యాక్షత్వము సన్నగిల్లి రిపుబాహోఘాతముల్ తప్పఁకొం
చారూఢిన్ లఘుభావ లంఘనవిధా వ్యాజత్వ మొక్కండె యా
ధారంబై రణభూమి నిల్చెనని చిత్తంబందు దీపింపఁగా. 116

మ. ప్రభుహస్తాంతమునన్ దిశా గగన కంపం బుద్భవిల్లెన్ మహా
బుభులోకంబులు తల్లడిల్లె భయసద్ధీచీనముల్ హీణముల్
రభసారావ విదీర్ణకర్ణకుహర ప్రాంతమ్ములై దిగ్గజ
ప్రభువుల్ మొగ్గతిలం బడెన్ రఘుపతి ప్రౌఢోగ్ర మౌర్వీధ్వనిన్. 117

ఉ. కామ నికామ భావమును గర్వగుణం బభిమాన మింద్రియ
గ్రామమునం బ్రభుత్వమును గల్గఁగఁజేయు నొకొక్క యప్డు శ్రీ
రాముని చండబాణ గుణ రావము దిక్కునఁ జూడలేదు సు
త్రామ సుతుండు వాలి పటు దర్పమహోగ్ర విలోచనాంతుఁడై. 118

ఉ. ఆ శర మిట్లు వచ్చెనని యైన నెఱుంగఁగ రానియట్లుగా
కేశ ధరాతలేశ్వరుని కేవలవక్షమునందు జొచ్చె ఘో
రాశనిపాత మంత పటువై చనుదెంచద యంత వేదనా
వేశము నూన దంత పరివేగము తాల్చద యంత కాల్చదున్. 119

గీ. ఒక మహాశనిచేఁ గనకోర్వీధరము సానువున వ్రయ్యలై ధాతు సంగతారు
ణాంబువులతోడి బుగ్గ పెల్లార్చి కొట్టి నట్లు కనిపించె వాలి మహాపఘనము. 120

గీ. ఎఱ్ఱవెన్నెల లుమిసెడు హిమనవాంశు బింబ సంగతైరావణ విమలదంత
మూడి పడినట్లుగా ధాత్రి నొప్పె వాలి శ్రమ నవాసృగ్జలౌఘకర్దమ తనుండు.

గీ. వాలి ధాత్రిప్రపతితుఁ డుజ్జ్వలుఁడుతోఁచెఁబడియుగా నొక్కచోట నేర్పడిననీట
నింపుమీఱ నేకాకియౌ నెఱ్ఱ కలువ యూఁటిచనిన గంగానది యొద్దువోలె.

గీ. మఘవదత్తము మౌక్తిక మణిసరంబు వక్షమునయందు దీపింప వాలి యొప్పె
నింద్రచాపంబు చేతఁ బ్రావృషము సాంధ్యదరనవారుణమగు జలదంబు వోలె.

శా. ఏఁడో దైవము శాపదగ్ధుఁడయి తానీ భూమిఖండాన స
ద్మాదూర్జస్వల లక్షణాంకితుఁడునై వ్రాలెన్ దివఃఖండమున్
వీడంబాఱి దృఢోరసుండు నయనావిర్భూత దివ్యార్చిషం
డీడంబోయిన దేవతామహిమమై హ్రీతాత్మ తేజస్కుఁడై. 124

శా. బంధూకారుణ దారుణాతపములుం బాఱాడె జీరాడి కి
ష్కింధా పట్టణ గోపురోపరి పద క్రీడా ప్రచండంబులై
సింధుస్వామియు నింకిచన్న సికతాక్షేత్రంబుగానై ప్రవా
హాంధంబైనది యార్ద్రితావిరహితంబై ధూతమై భీతమై. 125

క. తనపాదధూళి తలఁ దాల్చెను బూర్వంబునను నిచటి క్షితిమృత్తామృ
త్తును దానిపుడు తలం దాల్చెను దేహంబెల్ల దానిచేఁ బిహితముగా. 126

ఉ. తాదృశ దుస్థితింబడియుఁ దా నయనంబున రాచఠీవియుం
బోదు, ముఖాంబుజాతమునఁ బుట్టదు దైన్యము, దేహకాంతి మ
ర్యాదయుఁబాయ, దామరవనాంతర కల్పకశాఖ యొక్కఁడు
త్పాదిత ఝంఝచేఁ జెదరి వచ్చి ధరిత్రిని బడ్డయట్టులై. 127

క. పరమేశ్వర నిర్మాల్యము పురాణ సంతాన రమ్య పుష్పస్రజమున్
ధరణిం ద్రోసిరొ యనఁగను సురరాజసుతుండు వాలి క్షోణిం దోఁచెన్. 128

మ. ధరణిం దాఁకియుఁ బాతకాల కలితోద్యత్కాంతివారంబు వీ
సర వోకుండినయట్టిదొ గగన నక్షత్రైక ఖండంబునాన్
బరమోదార విచిత్ర భాసుర మహఃపర్యాప్తదేహుండు ది
వ్యరమం బొల్చెన యశ్మకుట్టనవ్రతుండో యోగిచందంబునన్. 129

వ. అంత లక్ష్మణ సహితుండై శ్రీరామచంద్రుడు ధరణీశయానుండయిన వాలి నుపసర్పణంబు చేయఁగా వాలి శ్రీరామచంద్రుని దీక్ష్ణ నేత్రముల నిలువెల్లఁ జూచి మొగము త్రిప్పికొని నిట్టూర్చి యుస్సురంచు నిట్లనుకొన్నట్లు వచియింప నారంభించె. 130

శా. అహా! యెంతటి సౌమ్యమూర్తి ప్రవిలోకానంద పర్యాప్తమౌ
దేహచ్ఛాయయుఁ జంద్రమో విమలసందీప్తాస్య మంభోరుహా
స్నేహం బొప్పెడు నేత్రయుగ్మము మఱి న్నిర్వ్యాజసౌందర్యమున్
దేహాతీత మచింత్యవైభవ మహోదివ్య ప్రభారేఖయున్. 131

క. నీవేమిటె శ్రీరామా! యీ విమలేతరము కార్యమేమిటె రామా!
నే విన్నదాని కెంతో పై వెలసిన దీ మహానుభావత చూడన్. 132

క. ఇది యేమి చేసినాఁడవు త్రిదివాయోగ్యంబు కర్మ దెప్పరమున్ బె
ట్టిదమును నింద్యంబును దుర్మదు లస్వర్గ్యులు పొనర్చు మలినంపుఁ గృతిన్.

ఉ. ఉన్న పరిస్థితుల్ సకల మూహ పొనర్చితి నొక్క ధైర్యమై
యున్నది దాని మాపితి వయోగ్యముగాఁబొనరించి, త్వాదృశుల్
సన్నుతులే యధర్మపథసంగతులై నెడ నింక నేమిది
కున్నది ధర్మదేవత కహో విపరీతమయైన సృష్టిలో. 134

మ. సొరిదిం జెప్పెను తార పోవలదటంచున్ నీ మహాధర్మ సుం
దర శీలంబునయందుఁ బొల్చిన మహాధైర్యంబుతో వచ్చితిన్

బరమోదాత్తుఁడ విట్లు చేసితివి నీ పాపంబు నీచేత సా
కిరియై వానర రాజ్యలోభమతి సుగ్రీవుండు చేయింపగా. 135

శా. అయ్యో! రాఘవ యేమి చేసితివయా! యాచంద్రతారంబుగా
నొయ్యన్ నీదెస మచ్చచెప్పఁ పని యేఁడో వాఁడు దుర్మార్గుఁడై
ముయ్యేక్షై చను నీ యుదాత్తచరితంబున్ ఖండదేశంబునన్
జియ్యంబట్టు మతిన్ విసంబు కలిపించెన్ భాగలుబ్ధాత్ముఁడై. 136

మ. ఇదిగో వీనికి రాజ్య మిమ్మనిన నేనిత్తున్గదా నన్ను నే
పొదలన్ గుట్టలఁ గానలన్ వెలుగులన్ బొమ్మన్నఁ బోదుంగదా
అదియుం జూడుమ యాతఁ డైనదియు నీకా నేను గాకున్నయ
ట్టిది యేమున్నది భూసుతన్ వెదకుపొం టెన్ నీకుఁగార్యంబుగా. 137

క. అలఘుభుజాబలసా రోజ్జ్వలుఁడై విదలించి సప్తసాగరములలో
పల ముంచి యెత్తఁగల్గుదుఁ గలితమహాకేళిఁ బంక్తికంధరు నేనై. 138

శా. గోరంటం బొనరింపనైన పనియున్ గొడ్డంటఁ దీర్పంగనున్
నేరంగల్గుటయే విచిత్రమగు నీ నీచంబు కార్యంబు నీ
వారంభించుట యిద్ది యిట్లనుచు నీకా చెప్పవా రుండిరే
వారింగారించి చెప్పగావలయుఁ దద్వైదగ్ధ్యసంభారముల్. 139

ఉ. కోమలమూర్తి నిన్నుఁగని కోపము వచ్చుటలేదుగాని నీ
యీ మలినంపుఁ గార్యమున కేమియుఁ జేసినఁ జేయవచ్చు ని
న్నా మెయి నన్నెదిర్చి రణమాడవుగాని రణంబు లోపలన్
నీ మృదుదేహమున్ మెదిపి నిర్మథనం బొనరించియుండనే. 140

క. ఔరా! యా యిక్ష్వాకువు నా రఘువును నా దిలీపుఁడా దశరథుడున్
వారల ప్రతిష్ఠ యేమిటి వీరుండ వీ చెట్టుచాటు వెలిపని యేమీ? 141

క. మా మాంసము తినియెదరో మీ మానవు లయిన పతులు మేము నభక్ష్యం
బౌ మృగపంచకముం దున్నామయ్యా! రామ! పంచనఖములయందున్. 142

మ. నలుపౌ లక్ష్యము నంతయున్ నిలువకుండన్ లిప్తలిప్తన్ మహో
జ్జ్వలధారా పరివేషుఁడై బహుదిశాస్పందోగ్ర దేహండనై
చెలఁగ న్నేనును, నీకు లక్ష్య మెటునిల్చెన్ సూటిగా గుండెలో
పలఁ గాలాణువునందె లక్ష్యశర సంపాతంబు లెట్లొప్పెడిన్. 143

చ. ఇదియు మహాద్భుతంబగు సుమీ! రఘునాయక! నీ గుణధ్వనుల్
కదలినతోననేఁ బెడముఖంబయి పూర్వము పార్శ్వవర్తినై
మెదలితి నీదు లక్ష్య మది మేలుగ వక్షముమీఁద నే గతిం
బొదలిన దమ్మువచ్చి యెదఁ బుచ్చిన సూటియువేళ యెట్టివో. 144

ఆ. బాణ మేగు వేగపటిమ యెంతైనను బయలుదేఱుటకును బ్రాప్తి కెంత
లే దటన్ననైన లిప్తైకదేశంబు కావలయున దాని కలిమి లేదె. 145

శా. ఆ నీ చేసిన సప్తతాళ దళన వ్యాపార మాశ్చర్య హే
లానిస్తంద్రముగాఁగ నాడు టది యేలా! నాదు వక్షంబునం
దీ నారాచము గ్రుమ్మ్రుటబ్బురము పై నెంతేని నబ్రంబు హే
లా నారాయణుఁడై సుదర్శన సముల్లాసాభ శార్ఙక్రియన్. 146

శా. ఈ హేరామి శరంబు తీర్పు కులమం దేపారు నవ్విద్యయే
బాహాబాహి పెనంగ వాలి నెదిరింపంజూడ వట్లైనచో
నీ హేవాక మదప్పు డుండెడిది యీ నీ తోమ్ము దోర్యుగ్మసం
ధ్యాహిక్కోల్బణకంఠరావమున డిందం జేసియుందుం జుమీ. 147

మ. మఱి యింకే మనుమందు విందునవశంపా యజ్ఞసూత్రంబుగన్
సరసాషాఢమనోజ్ఞనీరదతనుం జంపంగ నిన్నప్పు దు
ర్భరమై యుండును నాకు నిట్లు జరిగెన్ బ్రారబ్ధ మీ నీ కహో
వరమంబౌ నపకీర్తి ధాత నొసటన్ వ్రాసెన్ ప్రమాణంబుగన్. 148

శా. నే నింకొక్కఁడు చెప్పెదన్ రఘుపతీ! నే నింత సౌజన్య రే
ఖానిష్పత్తిగఁ బల్కుచుంటి ననుటే కానీ హృదంతస్థితిన్
నూనంబై యది యెంతకోపముగ నుండున్ దుష్కృతి ప్రక్రియన్
దా నంతున్నది యేమి నిన్ననుటకుం దా జిహ్వ రాకున్నదిన్. 149

గీ. దేవగురునకుఁ జంద్రునిదీప్తివోలె నేయి యని ద్రావుటకును నూనె యనిదలకుఁ
బోసికొనుటకుఁగావైతి మోహనాకృతివి దురాచార కుటిలవృత్తివియు రామ!

కం. నా కంటె గూడ దొరకు నీ కథ తెలియును జుమీ మనీషీతర వృ
త్తి! కలిత దృశామృత వర్తీ! కోదండకర నవపతిత సమవర్తీ.

చ. ఎవఁడును మధ్యవర్తియయి యెప్పుడు సంధినిఁజేయ యత్నముం
దవిలి పొనర్పుఁ దొల్తనది దాఁటినచోఁ దనకంత యిష్టమౌ
చు వెలయుఁ బక్షమందునను జొచ్చినఁజొచ్చునుగాక యీగతిన్
వివరములేనిదౌ కలహవృత్త మసాధుపదంబు దూష్యమున్. 151

ఉ. నీ బహుశూరకృత్యములు నిర్భరమోదమునన్ వినంగ నీ
యే బవరం బధర్మమగువృత్తము కల్మి యెఱుంగరాద యిం
దే బహిపెట్టు నీ కుటిలవృత్తము చూపుట నా యదృష్టమో!
యో బహుమాన భావకలశోదధి! యిద్ది యిటన్ ఘటింగగన్. 152

ఉ. ఊపిరి యున్న యందనుక నూరక నిట్లనుచుండు నెద్దియో
యూపయి సర్వమున్ దనదె యంచును నీ సఖుఁ డూహచేయు నా
శాపరమానుకూల పథసంగతభావుడు గానఁ, గాని యా
హా! పరలోక మున్నయది యక్కట! పాపము బుణ్య మున్నవిన్.

ఉ. చిన్నతనంబు నుండియును జేవయుఁ దక్కువవాఁడు నాకుఁ దా
నిన్నను గాక మొన్న నని నిల్వనులేక పలాయమానుఁడై
చన్నటువంటివాఁడును వెసన్ జనుదెంచినఁ బ్రొద్దుటన్ సుఖా
సన్నుఁడ వీవుకాక తనశక్తి యటం చనుకొందునా మతిన్. 155

గీ. తెలిసియే వచ్చినాఁడ నీ తీరిదెల్లఁ దెలిపియే చచ్చుచున్నాఁడ దేశములకు
కాలమునకును నెల్లలోకంబులకును నాకు నష్టంబు లేదయ్య నాథ నాథ! 156

గీ. అంత సుగ్రీవు మొగమునయందుఁ జూడనొక్క నెత్తురుచుక్క లే దుపలవిగ్ర
హంబువోలిక నిశ్చలంబైన యంగకములఁ గన్నుల వాలిని గంచు నిలచె. 157

గీ. రెండుజాములుదాఁటె మార్తాండుఁడొకడు లక్ష్మణుం డొక్కరుండు వేళా నిగూఢ
గమనమూర్తులు కదలిన కదలికయును గనఁబడనియట్లు కాలసంకల్పదృఢులు. 158

గీ. హనుమదాదులు దూరంబునందు నుండి నికట దేశంబునకు వచ్చి నిలిచి కనిరి
హాలహల పానవేళా మహానుభావు నీలలోహితువలె యోగనిభృతు వాలి. 159

వ. అంత యుద్ధ మారంభించినవేళ సుగ్రీవుండు వాలిపై విసరిన వృక్ష మందుఁ
బడియుండ శ్రీరామచంద్రుండు దానిపై నాసీనుండై యిట్లనియె. 160

శా. తాతా! యూరక కోపగించకువె యీ ధర్మార్థ మీవంచుఁగా
దే! తాత్పర్య వినిర్ణయంబునను బ్రహ్మేంద్రాదులుం జాలరే
నా! తత్సర్వమునందుఁజాలుదును బైనం జాలుదున్ మోహముం
జేతో వీథిఁ దొలంచుకొమ్ము మఱియున్ సిద్ధించుఁ బెల్లర్థముల్. 161

గీ. కాలమునకును నెల్లలోకంబునకు దెలియఁజేసె చచ్చెదవు నా తీరుసీవు
నీవలెనె గాఢమోహ సంభావితాత్ము లెలమి నెవరికేఁ గ్రొత్తగాఁ దెలుపవలయు.

గీ. ఎవ్వఁడెవ్వఁడు తనకర్మ యెంతయెంతొ యనుభవింపఁగ వలయున యంతయంత
తదనుభూతిలో వాని చిత్రప్రవృత్తి కొంతభాగము తెలియని యంతవఱకు.

గీ. కర్మఫలదాత యెవ్వడు కర్మభోక్త యవు నెవండు వ్యాపారసమాశ్రయుండు
కర్మచేయుచు నెవనినిఁ గర్మయంట దీ వివేకంబు కృచ్ఛము ఋషులకైన. 164

చ. వదులుగ నున్న రాతిపయి బావికి నొడ్డునఁ గూరుచుండి యే
యదనునఁ దీవ్రభాషణ కృతాభినయాహతి నట్లు తూలునో
మది నెఱుఁగండు నుంతయును మానవుఁడుం బెఱవారి వృత్తమా
స్పదముగఁ దర్కవైఖరికిఁ జర్చయొనర్చుచునుండు మూఢుఁడై. 165

క. ధర్మార్థకామలౌకిక మర్మంబులు తెలియవట్టి మందవుబుద్ధిన్
ధార్మికుల యుపన్యాసము లర్మిలిఁ బలికెదవు దూషితాచారుఁడవై. 166

ఉ. మన్యువు దక్కి యాపదల మధ్యమునందున జీవకోటి సౌ
జన్యమునందు నప్పటికి సాధువె యెవ్వఁడు గాని మత్తధీ
జన్యము పూర్వకాలిక మసాధువు వాని చరిత్రఁ బొల్చినన్
వన్యమృగంబులున్ నయము వానికి, లోనికిఁగాని పైపొరల్. 167

శా. ఏమృత్యూపచయంబు సన్నిహితమై యిప్డింత సౌజన్యమో
యా మృత్యూపచయంబు నిత్యకృతభావాపన్నమై ధర్మర
థ్యామృష్టంబగు వృత్త, మప్పటికిఁ దా నాపత్తి యైనప్డు నీ
వేమీ యెవ్వఁడుగాని ధర్మకలితాహీనోహ భాగుండగున్. 168

ఉ. ఏ పురుషార్థమున్ విమలవృత్తిని సాత్త్వికవృత్తి ధారణా
దీపితబుద్ధచే ననుమతింగనుఁ దామస రాజసంబులై
యేపునఁ బొందెనేని తపమేని యుపాసనయేని రాక్షసం
బై పరిణామమందు విలయంబు ఘటించుటయొండె లాభమై. 169

క. మీరును మానవు లన్నం గారాయెను వృత్తిమాత్రగత వర్ణంబై
వారక వృత్త్యనుకూలో దారము ధర్మంబు నడవఁదగు మీ చేతన్. 170

ఉ. చోదిత దేవతాంశములు చొప్పడి జన్మల మానవత్వ మ
ర్యాదయు నార్యవృత్తము తదాగతధర్మము మీకుఁగాని సం
పాదితమయ్యె గొందఱకు మానవులందె యకర్మమార్గు లిం
వేదగ ధర్మహీనులయి యెందఱొ మీరును వట్టి ప్రాణులై. 171

గీ. శ్రీవిశేషధర్మంబులు లేవు మీకు వట్టి ప్రాణిధర్మంబులు వఱలుచుండు
జంతుధర్మంబులందున సాధులక్షణంబు సర్వోత్తమంబు వానరకులేశ! 172

క. ఆ సాధుత్వము నీ దెస భాసింపనెలేద మొన్నవఱకును ననుజుం
డౌ సూర్యాత్మజ చటకము వేసడమై యెంత ఛిద్ర వెట్టితివి కపీ! 173

చ. అతిబలశాలివౌట సహజాగతి కోప మనన్యసాధ్యక
ర్మతతిఁ బొనర్పగల్గు నభిమానము పెంబడినంత నంత యే
కృతియును జేయఁజొచ్చి యొనరించిన దంతయు ధర్మమంచు దు
ర్మతియగు నాత్మనిగ్రహ సమాధులు లుప్తములయ్యె నీ దెసన్. 174

ఉ. రాజ్యముకాని రాజ్యమున రాజవు నీకును వానర ప్రజా
పూజ్యత యెట్లు నీదయిన భూభరణక్రియ యెట్టి లక్షణ
ప్రాజ్యత కల్గు నింద్ర పరిపాలిత వృక్షఫలంబు లేరులే
యిజ్యయు దాన భాగమున నేమి విచిత్రపు టర్థ మే చెడున్. 175

క. మెకములకుం దమకు మిపులు నధికబలజంతువుల భీతి దీపించును నా
యకుం డట్టులైతి రాజవు ప్రకటితరంజనముపొంటె రాజగును కపీ. 176

చ. అల నలంగొమ్మలం దిరుగులై సహజంబగు నుంఛవృత్తియో
నల కపిజాతియందున షడంశము నీ పరిరక్ష యేగతిం
గలిగి గ్రహింతు విందు విడిసాం బురుషార్థము వల్ల నర్థముం
బలుకంగ ధర్మసమ్మతము పల్కంగ నేమియులేద యేగతిన్. 177

గీ. ఇద్దికొట్టుక తినుటలో నేదొ కట్టు అలఘు పురుషార్థ మెఱుంగని కలిసికట్టు
తనము, భయభీతజంతులక్షణము దానియందు నేల రాజ్యమ్ము రాజన్న పేర్లు

గీ. వేదహిత నాగరకతలో విభుండు మనువు నిహపరంబుల రెంటెని నేకపఱచె
బారలౌకిక సంపత్తి వదలి జంతు సములు గ్రహియించి దాని దుష్టతం జరింప.

శా. ఏకత్రస్థితముల్ పరస్పరము సాహిత్యంబు దీపించు న
స్తోకంబౌ సహజస్వభావబలమై తోరంబుగా జంతువుల్
కాకే కొంచెము పైనిమెట్టునం జెలంగన్ మీరు సాహిత్యమా
హా! కన్పించద యేకగర్భజు కుండౌ తమ్మునందేనియున్. 180

క. అది యేమి రాజ్యరమ తా నదితమ్ముండు దొంగిలించెనంచు దురాశా
మదవృత్తినేమి చేసితి తదనుచితంబగు నకాండతాండవము కపీ! 181

గీ. ధరణికొఱకును దండ్రి సోదరులనెల్ల జంపుటన్నది యుండు మ్లేచ్ఛజనవృత్తి
మంత్రిజనుల యిష్టంబుగా మహిని దమ్ముం డైనం బొందంగం జనుట
యార్యజనవృత్తి.

క. ఒకవేళం గాదు తమ్ముండు ప్రకటితముగ రాజ్యవాంఛ వచరించిన వా
నికి రాజ్యమిచ్చి యన్నయు నకటా! పోనేల రాదొ యడవులయందున్. 183

శా. ఆ సుగ్రీవుని మంత్రశక్తియు సదూహప్రక్రియా వైఖరుల్
ధీసామగ్రియు నార్యబుద్ధియు ధరిత్రీజానికిన్ యోగ్యముల్
నీ సంపన్నత బాహువిక్రమమునన్ నీవో చమూనాయకుం
డై సోదర్యుని రాజ్యరక్షణకళా వ్యాపారయోగ్యుండవున్. 184

గీ. ధర్మరహితంబులైన యర్థంబు కామ మెలమి సారథిలేని రెండెడ్లు సుమ్ము
బండితలక్రిందులైపడుంబల్లమందు మడియునెడ్లను మెడలంబట్టెడలు బిగిసి.

గీ. కర్మమార్గానంబోని దుర్గతుల నెపుడు నర్థకామంబు లీ రెండె యనుమతించు
నొకని నర్థపిశాచికి నొకనిం గామ రాక్షసికి నుగ్రమైన యుగ్రాణములుగ. 186

గీ. స్త్రీ ప్రజార్థముకావుట శిష్టవేద మార్గమగు ధర్మయుతము కామంబు కొఱకుం
గావుట పురాణపథ మిట్లు కామి యధమజంతులక్షణ మోయి కీశకులనాథ.

శా. నీ కామాధ్వ మధర్మమై నెగడెం దూష్ణీంభావదూరంబుగన్
నీ కాయమ్ము మృగంబు జీవమయమై నిల్చెన్ సురాంశంబు శి

క్షాకాండం బఖిలంబు దేహమునకున్ సంబంధియై పొల్చు నీ
సాకల్యంబగు సూక్ష్మధర్మమున శిక్షానీధి యిట్లొప్పెడున్. 188

క. దోసము జీవకృతంబగు భాసురమగు శిక్ష దేహబద్ధంబగు శి
క్షాసమయమ్ము తదాత్మ వ్యాసక్త తనూ ప్రమాణమై యొప్పారున్. 189

గీ. కూఁతువంటిది తమ్ముని కోమలాంగి తదభిగమన మ్మధర్మవిద్ధంబు కర్మ
మరణశిక్షయె యట్టి పాపంబునకును జంతువులు చేయు నవిమృష్టసంగమంబు.

ఉ. ఆ యనుజుండున్ మరణమందిన నాతని భార్య దేవర
న్యాయముచేతఁ బొందనగు నంతియకాని యిదేమి న్యాయ మీ
తోయము రాజకీయ మగుదోషము చూపి తదంగనా రతా
ధ్యాయము సేంతకున్ మఱుగుటమ్మన నేయుట శిక్షయై తగున్. 191

గీ. తమ్మునందున రాజకీయమ్ము దోష మట్లు చూపించి తద్భార్య నిట్లు దొంగి
లించితివి వానితోయుద్ధమట్లుచూపి యిట్లుశరమున నిను వధియించుటకును.

ఉ. ప్రస్తుత మీ ధరావహన భారము కైకయి పుత్రునందు న
భ్యస్తమగాఁగ నున్నయది వానికి నే నధికారినైతి ప్ర
ధ్వస్తమ కాకయుండ మను ధర్మము నిర్వృతి నింద్యదుష్కృతి
ప్రస్తర మెప్పుడేనియును బద్దలుకాకయ తప్పదో కపీ! 193

గీ. రాజు దండ్యుని నెదిరించి రణముచేయు నన్న ధర్మంబులేదె యట్లున్న నీవు
మున్ను సుగ్రీవునిన్ దేశమునను వెడల నడచినప్పుడు మఱి యుద్ధ మాడవేమి.

మ. ఒక యేకార్యము చేయఁగల్గుదు నటం చుండుంజుమీ సుంత వా
నికి నైత మ్మది తత్ప్రవేశమును గానీ యున్నఁ దద్విద్యలో
నకటా! త్వాదృశుఁడైనవానికిని దా నట్లున్కిలోఁ దప్పలే
దు కదా యుద్ధమునందు నన్నెదుర శక్తుండంచు నన్కొన్నచో.

శా. ఈ నిన్ జంపకముందుగూడ మది నిట్లేయెంచుకొన్నావొ ము
న్నీ నన్నున్ వినివప్పు నీ మనసు నిట్లే తీర్చుకొన్నావొ యే
మైనన్ బర్వత నిశ్చలుండ వని నిన్నన్నాఁడు సుగ్రీవుఁ డా
హా నారాచ మొకండు తాఁకినను యిట్లైనావు చిత్రంబుగా. 196

మ. నిను మన్నించితినోయి వాలి! యదియున్ నీ కంఠమేనుత్తరిం
చను నీకాయ మదెచ్చటో విసరఁ, జంచత్ఖండ ఖండమ్ముగా
చన భేదించను నీ యసుప్రచయమున్ సద్యస్సముత్క్రాంతి వ
ల్గనముం జేయన యెంతొ యంతయగు శిక్షాబుద్ధి మన్నించుచున్. 197

క. అల భరతరాజునకు నా తలవరితన మంత తూఁచి తాల్చితి వాలీ!
తెలిసికొని తప్పు శిక్షయు నలఘుమతియు స్వర్గసీమలఁ దేగుఁ జుమీ. 198

మధ్యాక్కఱలు.

రఘుకుల క్షీరాబ్ధిచంద్ర! రాజీవ రమణీయనేత్ర!
యఘనాశి గుణరాశి! మోహనాంభోధరానీల గాత్ర!
మఘవమాణిక్యాంశు మంజుమంజుల మధుర తోరణ స
రఘుమాలికారమమాణ రమ్యాంశు రథ్యాశరీర! 199

ఆనందవీథీవిహార! యఖిలలోకైకధానుష్క!
పూని వారించెను దార పోవద్దు పోరికం చతివ
నేనె వచ్చితినయ్య మోహనీహార నీరేజబంధు!
నా నిండు కోరిక పండినది నీదు నారాచముక్తి. 200

వ. నాకు దిగులు లేదు. సుఖముగాఁ జనిపోవుచుంటి నన్న వాలిం గాంచి శ్రీరా
మచంద్రుం డిట్లనియె. 201

శా. తాతా! యాగుమె! నాశరం బమృతదిగ్ధం బీవు మాహేంద్రలో
కాతిథ్యంబును స్వీకరించుటకుఁ బోనౌమున్న నీకోర్కెలున్
నాతోఁ జెప్పుము చెప్పనక్కఱయునైనన్ లేదు లోకానఁ బ్ర
ఖ్యాతంబైనవె యెల్లకోరికలు మోహాధీన చిత్తత్వమై. 202

చ. కొడుకయినట్టి యంగదునిగూరిచి యక్కఱలేదు చింత, నే
రడు పసివాడటం చెడద రాపిడిచెందకు సూర్యసూతికిం
గడువడి వాఁడటన్న మమకారము, నాతనిమీఁద బెట్టు ప్రే
ముడి గలఁడెందు నీ ముడులు పోవునె రక్తపుస్వర్శయున్నచో. 203

గీ. అన్నయన్న విరోధంబ యన్నకొడుకులన్నఁ బడిచచ్చుటయు నున్నదయ్య జగతి
నంగములను వ్రణగ్రస్తమైనయదియొచ్ఛేద్య మితరంబు సమభిలషితముకాదె?

గీ. అంగదునకును ప్రేమతో నబ్జబంధుసుతుఁడు యువరాజపదము నిచ్చుందనంత
నంత యీయకపోయిన నతఁడు నామతం బెఱిఁగిదాఁటిపోవునా దాఁటిపోఁడు.

చ. మరియును దారఁ గూర్చి యనుమానము లేదను మంతకన్న నం
బురుహ హితాత్మజుం డెపుడుపూనఁడు కోపము తారఁగూర్చియుం
గొరకొరలేద యంగదుని గూర్చియు, నీదెసఁ గూడ గౌరవ
స్ఫురణములేక పల్కఁ డొక సూడును దీర్చుట యట్టివెట్టినన్. 206

ఉ. నీ తరువాత భద్రముగ నీదగు రాజ్యము నిర్వహించినన్
నీ తనయుండు నంగదుఁడు నీ యనుజన్ముని పిమ్మటన్ ధరి
త్రీతలనాథుఁ డౌటయును దీవదమం దభిలాషయేనిఁ దా
నాతఁడు తార నేమియవఁ డాయమ ధీగత గౌరవంబునన్. 207

ఉ. తారనుగూర్చి నే వినినదానిని బట్టి వచింతు దద్వివే
కారణమాణమె జరుగు నన్నియు నీ కపిరాజనందనున్

దారసుగాత్రి! నీదు వెడఁదన్ భయమింతయుఁ బెట్టుకోకు తా
తా! రుమ నీ కొకందుకును దార యొకందుకు సూర్యసూతికిన్.

ఉ. ఈమెయి నీవుగాని పసుబెచ్చుటొ యాయువ యేమియైన నీ
కేమి? మనుష్యజాతియు వహించుఁ గపిత్వము బుద్ధియందు మీ
రో మతియందు దేహమున యుగ్మమునందు వహించుచుండి రీ
ప్రేమలు శ్వాశతంబని జరింతురు ప్రాణము పోవునప్పుడున్.

మ. అమృతాసేచన మైనయట్లు కపిరా జస్మత్పురానేకపు
ణ్యములుం బండిన వీ విధాన రఘురామా! శాంతకామా! వికుం
ఠమహాధామ! వధించుచో కరుణ యన్నన్ స్వామి! నీయందె సా
ర్థముగానైనది శ్రీదయాగుణసముద్రా! రామభద్రా! ప్రభూ!

వ. అని మరణాయాసంబు తోడి చిఱు నవ్వున మఱియునిట్లనియె.

మ. కమలాంతర్మృదుకేసరాభ నయనాగ్ర స్వాదుకాంతీ! హృద
బ్జమిలచ్ఛాంతి! సమీక భూమ్యపగత శ్రాంతీ! రఘుస్వామి! చి
త్రము నీ చేత వధింపఁబడుటయున్ దానొక్క యర్చా విశే
షముగాఁ గన్పడు నిక్కమా! రఘుపతీ! సంతోషరోచిర్మతీ!

సీ. అనిన శ్రీరామచంద్రుఁడిట్లనుకొనియెను జిత్ర మీ జీవలోకంబు చెలఁగి బం
కెంతగర్వాదినిలయ మోయంతలోన ముగ్ధమును దీనమును స్పృహాస్నిగ్ధముః

ఉ. లీలగ మృత్యువొందు విదలించును సర్వము, కాక పట్టఁ బ
గ్గాలవి యుండునే బ్రదుకఁగా నగు వేళను బొంగిపొంగి యు
త్తాలమహోగ్రవార్నిధి విధంబున నొక్కొకఁడేమియేమి పం
తాలు దురంతముల్ మతికృత ప్రళయంబులు చేయఁజొచ్చెదున్.

ఉ. వ్రాత్యునికన్న వ్రాత్యుఁడగు వాఁడయి వాని కిరాతకృత్యముల్
మత్యనుమేయతావధికమానము ముట్టుచునుండ నేగుచున్
మృత్యువు రాన్ దహద్స్పృహ సమీప ధరాస్థశిరీషవృక్ష వ
త్రాత్యతిదీనమై మఱియు నంతటిలోపల గ్లాని పొందెడున్.

ఉ. అత్తఱి వాలి నెంజిలిఁ గృతాంజలి రామ! రమేశ! మోహవి
చ్ఛిత్తిపొనర్చి తింకఁ గృపనేసి యనుజ్ఞ నొసంగవే యనన్
గ్రొత్తళ మందుఁ బెద్ద మెలగోలయి యచ్చటఁ జూచె సాధులో
కోత్తముఁడైన స్వామి యసితోత్పలముల్ వికసించినట్లుగన్.

సీ. ఉత్తాలచూడాచలత్తాలతరువు శరీరమ్మున దిరస్కరించువాడు
నాభోగవివృతిరేఖాభోగఫణి, ధనుర్విధృతకోటి నధఃకరించువాడు
నాక్షేటశబర మాలాక్షేటమతి, సమాదృతచిత్తతఁ బురస్కరించువాఁడు
నొకఁడు లయాంతకుం డుగ్రుండు మానిసిదిండి వెన్ వ్యాఘ్ర మేతెంచినాఁ

గీ. సకలవానర మారణచండుఁ డగుచు జ్యానినాదవిదీర్ణ దిశాకరీంద్ర
కర్ణకుహరుండు క్రూరదృ క్కర్ణఫణవిదీర్ణమౌళి జటాజూట దృప్తుఁడొకఁడు.

ఉ. క్రొత్తడముల్ త్యజింపకుఁడు కోట కవాటములన్ బిగింపుఁ డు
ద్వృత్తిని గోటమీఁద కరుదెంచున యేనియు మీరలెల్ల నా
యత్తపడుండు దుర్గపు రహస్యబిలంబుల శైలకాననా
వృత్తిఁ పలాయమాను లగుడీ! లగుడాహతులైనయట్లుగన్. 218

మ. మన రాజంతటివాఁడు ధాత్రిఁగలఁడా మాహేంద్ర వజ్రాఘుఁడం
చనుకోనైనటువంటివాఁ డతని ప్రాణాకర్షణ ప్రక్రియా
ఖనన క్రూర పృషత్కకర్మ సమలంకర్మీణుఁ, డెందైన నే
గినఁబ్రాణంబులు నిల్పు, నీర్వదులుకోఁ గిష్కింధకున్ రోజులై. 219

మ. అని గగ్గోల్పడుచున్ బిశంగనయనాంతావర్తమానాంశు వ
ల్గననిర్మాతృ త్రియామకాల దినకృత్కాషాయ వర్ణాతపా
యనులై యట్టిటు కోటలోఁ దిరుగుచున్నంతన్ దురంతంబు వా
ర్తను విన్నట్టిది తార దారహితు భర్తం జూడ రాఁగోరెనన్. 220

క. వారించుచు వానరచము వారారా! యేమి సాహసాధ్వనము నీ
ప్రారంభ మచట కేగిన నారికి మఱి తిరిగివచ్చు టారక యగునే. 221

గీ. ఏము మగవాండ్ర మచ్చుటె కేగలేక నిలువుగ్రుడ్లుగా నుంటిమి నీ మగఁడు
సకల రాక్షస సంహార చటులభుజుఁడు నట్టులయ్యె నిదేమి సాహసము రాణి!

శా. నీ వున్నావు సమస్తవానరచమూ నిర్వ్యాజ రక్షాకళా
ప్రావీణ్యోజ్జ్వల ధీధురీణ వని మా ప్రాణంబులు స్నిపయిం
గా వర్తిల్లుచునుంటి మీవు నచటం గాల్పెట్ట మా జీవితా
శావర్ణాటుత మెట్టఁబట్టినది సంజ్ఞావృత్తిగా నిద్దియున్. 223

శా. ఈ దేశంబును వీడి యేగెదము తల్లీ! యెందో దూరాటవిన్
నీదౌ బుద్ధియు నీకుమారుని భుజానిర్వాహకత్వంబుగా
మీ దాసేరులమై చరింతుము కృపామిథ్యాత్వ రూపుండు నా
కోదండోగ్రుని చెంత కేగకువె నీకున్ వేయి మ్రొక్కుల్ సతీ. 224

వ. ఇట్లు వారించు వారిఁ దొలంగి వచ్చు తారం గని వానరసేన యెలగోలై. 225

గీ. అకట! పరికాఁడు చచ్చిన నావటెలుచు వచ్చుచున్న కరేణుకా ప్రసభ గతియుఁ
జంద్రుఁడస్తంగమించిన సమయదుఃఖ నిభృతదీన నిశాసతీ దీనముఖియు. 226

గీ. ప్రియసహచర వియోగాగ్ని భీత చలిత శీర్ణహృత్కోకకామినీ ఛిన్నరవయు
ప్రాణనాయక మృతశరీర పరిసర విచర కపోతికా ధూతపక్షయును దార. 227

చ. ఒక విసురైనఁ దూలిపడునో కసుగందెడు కాలితమ్మియై
ఒక ముసురైన నొడ్డుకొనునో పయికెత్తిన కేలుజంటయై

ఒక తరగొత్తి యొడ్డిగిలునో పెనుదుఃఖపుటేటి నావయై
సకియ విముక్తనూపుర విచారమనోహర తారవచ్చుచున్. 228

వ. రామసుగ్రీవాదుల నందఱను దాఁటి వాలి పడియున్న చోటికిఁ బోయి యత
నిమీఁద బడి యింతసేపేడ్చి. 229

శా. రాముండన్న యముండు కాచికొనె భర్తా! పోకుమయ్యా! మహో
గ్రామంబైనది ధర్మయుద్ధమున కీ సంగ్రామ మాపూర్వసం
గ్రామంబుల్ బలెఁ గాదటంచుఁ బలుకంగా నీవు విన్నావు కా
దీ మాద్రిం జనుదెంచి కొంపకును నీ వీ నిప్పు ముట్టింపఁగన్. 231

ఉ. నెత్తిన నోరువెట్టికొని నేనటుపోరఁగ నాదు మాటలన్
జిత్తమునందునన్ గణనచేయవు కాలవశాత్మబుద్ధివై
యిత్తరి నేమికావలయు నేనును నీ కొడు కిట్టి సాహసా
యత్తము జీవితాన కెపుడైన నిదిట్టిది యుండె నంచనన్. 231

ఉ. అంధువునందు దూఁకినటులైనది కన్నులు మూసికొంచు నా
బంధువ! యెన్ని త్రిప్పలయి వచ్చిన నీ చనిపోయినట్టి కి
ష్కింధకు వచ్చెఁ ద్రస్తులయి కీశచమూతతి ఘోరశైల సం
బంధులుగాఁగ నేగెదరొ పాడుగఁబెట్టుచు నీపురంబదిన్. 232

చ. రుమకును భర్తతో విరహ రూక్షము దుస్స్థితి చేసినందుకుం
గమలభవుండు నీదు ప్రియకాంతకు భర్తృవియోగరోగదుః
ఖము సమకూర్చె నేర్చిన సుఖంబును దుఃఖము చేసిపెట్టుకొం
దుము దుముదారులొంచు నవి నూతన కర్మచమూ శిరంబునన్.

చ. అలుపవువాని భార్య తదనంతరమౌ స్థితియందుఁబెద్దయున్
దొలిస్థితికంచు భేదమయి తోఁపద యెప్పుడు పేదరాలె, భూ
తలపతిభార్య రాణితొలుతన్ మఱి యిప్పుడు దాసి, నిన్న నం
దలమును నేఁడు జోలెయును నాన్ విపరీతవిధిప్రదూషితా. 234

ఉ. గాలికి లేచిపోయినది గంధగజోన్నతశౌర్య! కప్పు క
ప్పౌలునుబిడ్డ యేమగుదు రంచుఁ దలంచితి వీరుఁడైన నీ
యాలగునప్పుడే తెలియనైనది యీ విధవాత్వ మయ్యయో
వ్రాలియుఁగూడ నీదు ముఖవర్ణము మారద యేమి చెప్పుదున్. 235

ఉ. అమ్మటులట్లు గాయమునయందునఁ బార్శ్వము లొత్తుకొంచు దుః
ఖమ్మగు బాధకల్గునని కైజతఁ గ్రుమ్మకొనంగనైన దే
హమ్మునయందు వ్రాలుటకు నైనను జాలని యేమి భాగధే
యమ్మును బొందినావు మగఁడా! బెగ డింతగఁ దెచ్చి పెట్టుచున్. 236

చ. వెస దశకంఠ రాక్షసుని భీతి శమించెను సర్వదుష్ట రా
క్షస కులమందు వెక్కసము శాంతి వహించెను వీరలోకసా
ధ్వసమును బాసిపోయినది వచ్చి సమస్తభయంబు లుగ్రక
ర్మసముదయప్రదూషితను మానిని నన్నును బొందుచుండగా. 237

ఉ. నీవు యమాశఁగూర్చి చన నిర్భర శీతల వాతపోతముల్
రా వటనుండి కాలమును రాచి చనంగను నీ వు జైత్రవే
శావిమలోజ్జ్వలత్వపు హళాహళి కల్గదు చల్లవెన్నెలల్
రా వికముందు నీవు కపిరాజవు మింటఁ జరింప బోవగాన్ 238

గీ. అయ్యో! నాప్రాణములయందునగ్గివెట్టియెచ్చటికిఁబోవుచున్నావొ యీవుగాని
కయ్యమున కేగవద్దనెఁ గొంత యనుచు మచ్చరము పూన నేటికి మామకీన.

వ. అని వివేకదుఃఖంబు పొందుచున్న తారకన్నంగదునిమీఁదఁ బడి యెలుంగెత్తి
చేతులు చాఁచి కొడుకుఁ గౌఁగిలించుకొని యిట్లు పగులఁబడియె. 240

ఉ. చూచితివయ్య తండ్రి! రిపుసూదనుఁడై చను నీదు తండ్రి యా
హో చనిపోవుచుండెఁగదరా! మన నోటను దుమ్ముకొట్టి నా
యీ చనినన్ని నాళ్ళ బ్రదుకేగతి సొగెదునయ్య నాకు నీ
రాచతీకంపుఁబెంపకము రాపిడిపొందిన దీ విధంబుగన్. 241

మ. పితృపైతామహమైన రాజ్యము మహావీరుండు తా నేలి త
త్సుతుఁడీ వౌదువు రాజటం చనుకొనన్ దోదూయమాన క్రియా
హతుఁడై నీ పిత యిట్టు లయ్యెనుగదయ్యా! దయ్యమిట్లెంచి వం
చితమౌ రాజ్యవివాద మెంచికొని చచ్చెం దాను నన్ జంపుచున్. 242

చ. చటులమహాహవంబులను శత్రులు వీచు నగాభి పాత వి
స్ఫుటములు కాయలైన కిణముల్ వెను దిమ్మలుగాఁగ నైన ను
త్కటముగ రోమరాజియును గ్రమ్మిన నీ పితరొమ్ము పద్మసం
పుటములు శైవలంబులుగఁ బొల్చిన మానసచింత కూర్చెడున్. 243

ఉ. ఆడగ నుంత కానన పదాంతర వీథులనేగఁ బిల్లవాఁ
డేఁడి యటంచు నన్నడుగు నెప్పుడు నీ జనకుండు వీఁడు స
మ్రాడభిరామవక్షుఁడు ధరాతల సంవహనైకదక్షుఁ డీ
వాఁడిశరంబు తాఁకి యమవాటిక కేగుచునుండె నాయనా! 244

ఉ. వాలిని జూడు నా బ్రదుకు పైనను నిప్పులుపోసి పోయినా
డాలము సేంత కిచ్చటికి నాగము సేంతకు వచ్చినాఁడు నా
భీలుఁడు పృథ్విరక్షకుడు పృథ్విశయానుఁడు దీనుఁడై యసృ
గ్జాలములోపలన్ మృగయు జాలములోపలఁ జిక్కియుండెడున్. 245

ఉ. తేలి యదృశ్యమౌ మన యదృష్టముకాకను లోకమందు రా
జ్యాలునుగల్గుఁ దత్కృత మహాహవముల్ ఘటియిల్లుచుండుఁగో
పాలును గల్గుఁ దత్కృత మహాహవముల్ క్రియలున్ ఘటిల్లుఁ బా
పాలును గల్గుఁ గ్రూరనరపాలకశిక్షలు సంఘటిల్లెడున్. 246

ఉ. అంచితమైన పాల్యజన మచ్చట చేయు నఘంబు రాజు శి
క్షించును భూమిపాలకుఁడు చేసిన పాపము దైవ మొండు శి
క్షించును దైవముం దిరిగి చేసినదానికిఁ గర్మ యొండు శి
క్షించును గర్మ జన్మలను జెందెడు దైవ మనుష్య సంహతిన్. 247

ఉ. శ్రీహసన క్రియా పరవశీకృతచిత్తులు కొందఱుగ్ర దుః
ఖాప్లుతకోపవేగ నిహతాత్ములు కొందఱు నందఱున్ మతి
వ్యూహకషాయకర్మ కలనోగ్రులె యీ ధరయందు మందస
న్నాహము పొందె నీదెసను నాదెస నేటి కదృష్టరేఖయున్. 248

వ. అనుచున్న తారా నిరూఢ నిగూఢ దుఃఖోల్బణజనిత వాక్యసంజాతమ్మునకు
రామసుగ్రీవులు వెఱఁగొందుచుండ హనుమంతుఁ డామెతో నిట్లనియె.
249

చ. అతితరదుఃఖవేగ నిహతాత్మవు పండితురాల వీదృశో
ద్గత పరితాపతప్తియును దావకపూర్వవివేక భావనా
స్రుతమతియుం బరస్పరవిరుద్ధములైనవి వేని కెవ్వరీ
క్షితితలమందుఁ గన్పడుచుఁ జెందుచుఁ జిందుచు బుద్బుదంబులై. 250

ఉ. సొంపఱీ నీవు దీనవును శోచ్యవు, దీనుఁడు శోచ్యుఁ డెవ్వఁడీ
తెంపున వానికోసమయి దీనత శోకము నీవు పొందఁగా
సంపుటి ఛిన్నభిన్నమయి చార్విడి దేనికదై చనన్ ప్రవా
హంపు వియుక్త కాష్ఠకలనాద్భుతవృత్తికి నాపటిల్లుచున్. 251

చ. అరయ నశోచ్యమైన విషయంబున శోకము పొందుచున్కికిన్
మరియు నదీనమై చనిన మార్గమునందున స్రుక్కిపోవుచున్
వెఱఁగు భజింపనైనయెడ బిట్టగు కోపము శోకమందుచున్
బరువడి విజ్ఞులై జనులు పామరులంబలె నౌదురేలొకో. 252

చ. వికటపు మృత్యువీథి పలవింపగఁ నేటికిఁ దప్పినట్లు వే
ఱొక సమయంబు నందున మఱొక్కవిధంబున నైనఁగల్గుఁ బా
యక భ్రమపొంది యెప్పటికి నప్పుడె యిప్పుడు కాదటంచు ని
త్యకలితమాయ నేడ్వ రనునట్టిది యున్నదె మ్రొక్కుకొన్నటుల్. 25

గీ. ఈ మహాపయోరాశిలో నెన్నియెన్ని బిందువులు సూర్యరశ్మినిపీతము లగు
నెన్నియెన్ని బిందువులు వర్షేందిరానిబద్ధకంచుక జలధరోద్వాంతము లగు.

ఉ. అయనకేమి వాలి సహసాద్భుత సాహస శూరకార్యుఁడై
పోయెను ధాత్రి యేలి బహుభోగములంగనె వానికోసమై
యీ యపలాప మేమిటికి నే యపలాపములాడి వచ్చునా
పోయినవారికై పొగిలిపోవుట నీకునుగాదు ధీనిధీ!

మ. పసివాఁ డంగదుఁడుండె వానికి ధరాభారంబు కల్పించి బు
ద్ధిసమున్మేషణ రాజకార్యకరణాధీనాత్మ వీ వుండి వె
న్కఁ సముల్లాసిత భావ మింత యెసగంగాఁ జూచుకోలేక వె
క్కసపాటందెదు నీ మతిస్థితి కయ్యోగంబైన దైన్యంబునన్.

ఉ. అంగదుఁడున్ భుజాబలసమంచితుఁడైనను నేర్పుమీర రా
జ్యాంగము చూచుకోఁ గలుగునట్టి వయ స్సనుభూతి లేవ, యు
న్నం గడుసీవలెం గలుగునా! కపిరాజ్యము నీవు ముందు ని
ల్వంగను వెన్కఁ దక్కిన బలంబు కలట్టిది కాని ధీమతీ!

చ. పొదలు ప్రవాహమందుఁ బడిపోవుట యిష్టమ యయ్యె నొడ్డు చే
రుదమని కోర్కిలేదు మఱి స్రోతసి యట్టుల లాగు నిట్లు లా
గుఁ దివియు లేవగొట్టునని కుందఁగ నేటికి దాని లక్షణం
బది, వలెనంచుఁ గోరికొనునట్టిది యందొక వై పనిష్టమా?

గీ. తూగి సౌఖ్యమ్ము వాంఛించి దుఃఖబహుళ మైన జన్మంబునందుట యబ్బురఁ
సాధుపానీయవాంఛమై క్షారజలనిధి ప్రవాహంబు నందు నీఁదెడు విధాన.

వ. అనినఁదార నిమేషైకభాగంబున నూరకుండి హనుమంతుని వంకఁ గాఁ
దుఃఖంబులో నవ్వి యిట్లనియె.

మ. అవునయ్యా! హనుమా! ప్రవాహమునయం దావర్తమైరా బయో
వివరంబందునఁ జొచ్చుచుంటిని శుచా వీరావఘోరంబుగా
నవు దుఃఖంబును దత్ప్రవాహ సహజంబౌ లక్షణంబే, మనో
ధవుఁ డిట్లైనెడ నొడ్డుచేర నికఁ జింతాసాగరం బీదెదన్.

క. పెనిమిటి స్వరాజ్య మతివకుఁ దనయుఁడు పరరాజ్య,మేనుతనరాజ్యము పో
యినదానను సుగ్రీవునకును నెక్కువ యైనయట్లు కోల్పడుదానన్.

ఉ. వానికి రాజ్యముం దిరిగివచ్చెను నాకును వచ్చునన్న యా
శానత మూలలేశమును క్ష్మాకుహరంబునఁ బెల్లగిల్లగా
వాని ధరాధిపత్యమున బాలకుఁ డంగదుఁ డేటికిన్ రిపు
సానము గల నీ తరముచాలక పెని నన్నుఁశంతంబుగన్!

క. ఒకవంద యంగదులు మామకదుఃఖము పాపలేరు మహనీయమతీ!
యొక వేయి నీతివాక్యములకు నొక్క యథార్థవాగ్బలం బుండనటుల్. 264

గీ. వానకురియంగవలయును వసుధపండవలయుఁ బండుటకుంగానివసుధ దేని
కవు వసుధలేని వానయేమవునటన్న వానయన నీర మది సృష్టిప్రథమమూర్తి.

ఆ. మిన్నువగిరి ప్రళయమేఘగర్జలు మహానిలము లశనిపాతములును జేయు
భూమికూడఁబగిలి భూకంపములు మహాప్రళయములనుజేయు బలముకలదు.

చ. సబహుమతిప్రగల్భ మృదుసాంత్వనవా క్కలితాదరా! సురా
రి బహుళ మర్దనక్షముఁడు శ్రీనిధి వాలి మనోజ్ఞ మేఘమై
గుబురుల సస్యముల్ వెలుచు క్షోణిని వేనయి సృష్టికార్యమం
దబలనుగాక రాజ్యమున నంగదు నిల్పుబలంబు లేకనా. 267

గీ. ఆగ్రహమువూని యాహవ మాడఁగల్గుదున యెవనికోసమై యాడుదును కపీంద్ర!
యెవనికోసమో వాఁడు మహీశయానుఁ డుగ్రశోచ్యస్థితిం బడియున్నవాడు. 268

గీ. వారివారి ప్రతిజ్ఞలు వారివారి నిర్వహణశక్తులు తెలియని వెలఁది విక
టీకృతము సేఁతగా బొమిడికము కొడుకునకు నొసంగి నిప్పులు చెరిగికొననేల.

గీ. నడుమకంబమ్ము నాటిన నల్లచెఱువుఁబోలెఁబడియున్న వాలిలో మునుకలిడుదు
కూడియన్నింటి కతఁడెయున్నాఁడు నన్నుఁజంపినాతఁడుతీవ్రభాస్కరసుతుండు.

వ. అనుచుఁ దార చేతులు వాలిపై నుంచి తొడలపైఁ బడియున్న వాలి చేసన్న
సుగ్రీవునిఁ జేరఁబిలిచి యిట్లనియె. 271

చ. నిజముగ రామచంద్రునకు నీవలె సాయము చేసియుందునే
యజిరము చేరినన్ రఘుకులాంబుధిచంద్రుడు గర్వబుద్ధినై
వృజినములాడియుందు నొకవేళను జంపినఁ జంపియుందు నీ
రజదళ చారులోచనుఁడు రాముఁడు న న్నిది యెప్పుఁడున్నదే. 272

మ. ననుఁ జంపించెడునంతదాఁకఁ జనియున్నన్ నీదు కోపంబు పొం
దని యీ నాళుల పొందియున్న సమయానన్ నీ స్వభావంబులోఁ
తున నాయందలి నీదు గౌరవమునందున్ దీని చిన్నెల్ కనుం
గొనరాకుండఁగ నుండియుండునుగదా గూఢప్రమాణంబుగన్. 273

మ. కదు నీ కోపపు మూలఘాతపు టహంకారంబు నీ చిన్నయ
ప్పఁడు నట్లున్నది రాజ్యపాలనము నీవున్ జేయఁగా గల్గు దె
క్కుఁడు నాకన్న నటంచు నున్నయది నీకున్ దాని నేనెప్డొ గు
ర్తిడితిన్ దానఁ దలంచుచుంటె నినుదూరేత్యుం బొనర్పన్ మతిన్. 274

మ. నిను వేటాడితి నేల నాల్గుచెఱఁగుల్ నేనద్దియే యొండు చే
సినదోసంబును నీకుఁగూడ నదియే చెందించెఁ దా నింతయా

కనలున్ నీ కనుకూలమైనది సుమీ కాలంబు, కాలంబు వి
ప్పిన వృత్తంబు కనంబడున్ బురుష దోర్విస్ఫార కృత్యంబుగన్. 276

ఉ. కాలము పండఁగావలయుఁ గాని యొకానొక యెండుమోడు ని
ర్వేల వసంత సంపదురరీకృతి భూషితమైన యప్సరో
జాలము పేల నవ్వులును జాలవు నా సుమనోమనోహర
శ్రీలకుఁ దావలం బగును జెందిన కాలముపంట పండగా. 276

ఉ. తల్లివరంబు కోరుటయుఁ దా వనసీమల సంచరించు టీ
యెల్ల భవద్విలాసపు టదృష్టము సాధుఫలాభిముఖ్యమై
పుల్లము కావుటే యిహము పోవఁగనిమ్ము పరంబు చూడు మీ
కొల్లలుగాఁగ ముక్తిసతికొప్పున నుంచిన పూలదండలై. 277

క. అరయ నిజమైన ప్రేమము పరస్పరవిమర్శ చేయఁ బాల్పరచదు సో
దరు శీలంబున నీ నా విరుద్ధము జనుస్స్వభావవిభవము కాకన్. 278

క. ఏకైక దోషకారియుఁ బ్రాకటగతి రాజశిక్షఁబడసి జనుఁడు న
స్తోకస్వర్గసుఖ పరీ పాకాకృతిఁ బరిమళించుఁ బ్రామాణికమై. 279

ఉ. సంగడికాని సూర్యకులచంద్రుని గుర్తిడుకొమ్ము కుఱ్ఱవాఁ
డంగదుఁ డీవు వానిదెస న్యాయముకానిది చేయఁబోకు మీ
యంగన దుఃఖపున్ వ్రణము నంతకొయింతకొ మానుపట్టు రా
జ్యాంగమునందు నీకును సహాయపడున్ గుణలుబ్ధుఁడైనచో. 280

ఉ. ఎన్నఁడుగాని రాజ్యరమ యీగతిఁ జేకుఱె నీకు నెత్తికిం
గన్నులు వచ్చుఁబో మఱపుకల్గును భోగనికాయ కృష్టిచేఁ
గ్రొన్నెలవింటి కోఱయయి గోధుమత్రాచు సుమిత్రబిడ్డ నీ
కన్నులు కారయా రఘుకులాంబుధి చంద్రులు రామలక్ష్మణుల్. 281

ఉ. కాదనుకొమ్ము నీ యెడఁదఁ గ్రమ్మిన భావమునందు నాకు నీ
పై దయలేద యంచనుట వాస్తవమే యనుకొమ్ము కొంత నే
మోదుగు విచ్చెనా విరియఁబూచితి రాఘవ తర్పణంబుగా
నే దయమాట యేమిటికి నెవ్వరిన్యాయము వారు చేయఁగా. 282

క. నాదాఁక వచ్చినప్పుడు కా దీ న్యాయంబుమాట కలితహరిధను
శ్ఛేద పరిదీప్త జలధర పాదాపఘనుండు రామభద్రుని వలనన్. 283

గీ. నేను నీదెసఁదీక్ష్ణుఁడ నీవు పాల్యకపి జనమ్ములయందుఁ దీక్ష్ణతభజింతు
స్వామి చెప్పిన గతి నుంచసహజవృత్తి యా జనంబున జేయకు మాగ్రహంబు.

వ. అని తనమెడలోని బంగారుదండ తీసి సుగ్రీవున కందీయ నతఁడు బెరుకుక
న్నులతో దానివి స్వీకరింప వాలి యంగదునితో నిట్లనియె. 285

సీ. అతనికిన్నాకుఁ బొరుపు లేనట్టినాళ్ళ నీవు పినవాన్న పినవాన్న, నెఱి నతండు
నెపుడునబ్బాయియబ్బాయి యావిధముననుండి రిప్పుడారీతినే యుండుడింక.

చ. కపిధరణీపతిత్వ సుముఖంబగు లక్ష్మణ మర్మిలిన్ ద్రిలో
కపతి మహేంద్రుఁ డిచ్చినది కాంచనమాల యెవం డిదిన్ భుజా
విపులుఁడు తాల్చు నాతఁడు కపిప్రభు డాతని సర్వవానరా
ధిపులును నేతగా ననుమతింతురు భక్తి ననుశ్రుతంబుగన్. 287

శా. నాకుం గొంచెము తక్కువంతె యసమాన ప్రౌఢ బాహాబలుం
డీ కోదండసఖుండు పైని సఖుఁడెంతే ఢీఁడు సుగ్రీవుఁ డ
స్తోకప్రాభవ వారిధానము ధరాశుద్ధాంతకాంతా వయః
స్వీకారార్హుఁడు నీవు చూడు మితనిం బిన్నయ్య మున్నయ్యగన్. 288

క. నా కడుపునఁ బుట్టిన బిడ్డై కోలను తండ్రి నీతఁడై యేయించెన్
సీ! కుటిలుఁడంచు నుండున యా కొంచెము లేకయుండ నరయుము వీనిన్.

ఉ. ఎయ్యది తప్పువెట్టి శరమేసెనొ శ్రీరఘురామమూర్తి తా
నయ్యది తప్పు కాదనుటయన్నది యున్నదె? కాన నీవు పి
న్నయ్యమొదన్ మతేదావిధమందుట న్యాయముకాదునాయనా!
కయ్యలుకోయుచుం జనెదు కర్మఫుఁగాలువ యడ్డుబెవ్వరో. 290

మ. కొదమై యీ యొక మోహముం దొలఁచికో, గుఱ్ఱా, మదిం జాలన
మ్మోద, భార్యాధరణీ సితంబయిన దిట్లే త్రెంచితిన్, రామచం
ద్రదయాపంచితుఁడౌచు నీదెసను బుత్రప్రేమకుం జాలన
మ్మోదు, దా నమ్మోదలోని మోహమునకీవే కోటియన్నట్లుగన్. 291

శా. ఇంకేటేమిట్టి జగంబు సర్వమును గోలాంగూల రాజ్యాంగ మా
తంకం బింతయులేక సాగుటకు నీ తల్లిన్ ధరానీతి ని
శ్శంకం జూడక తప్పు దాతఁడు సుదంచద్బుద్ధి సుగ్రీవుఁ డా
పంకం జూడక తప్పదు స్నిను భుజాప్రౌఢున్ గుణాంభోనిధిన్. 292

సీ. పెత్తనపు పెట్టుకొన్నార యుద్ధమును మహాభుజాఢీలు నిన్నుఁ గాదనను లేరు
అత్తయుమునాక సుగ్రీవుఁ డద్దగోలుమనిపి కాదని నే నెఱింగినది కుఱ్ఱ! 293

చ. వరు నొకనిన్ సహాయముగఁ బట్టుకవచ్చి ననున్ వధించె ని
ర్భరతర వైరభావమున వాఁడని నిందను మోపి చెప్ప మా
యిరువురియందు వేఁడెవని కెక్కువ చేసెనురయ్య వేని యం
బురుహాదళాయతాక్షి బలముగొని వేడు గ్రహించెగా సుతా 294

శా. అట నేఁడాది గతించె రక్తములు కొల్కల్ వారె బిక్షోయుపా
ర్భటులు లేతెంచె మఱేమి తా ననుకొనున్, రాజైనడన్ మంత్రులా
క్కటిగాఁ జేసిన, దేను నమ్మనిది నా గర్వంబుకాకం బడి
స్ఫుటమై యాతని శుద్ధభావము కరంబుం బొల్చె లోకంబునన్. 295

ఉ. ఈకథ విన్న రామునకు నేటికిఁ గోపమురాదు నాపయిన్,
గాక, సతీవియోగజముకాక యొఱింగినవాఁడు వానికై
కోక మఱెట్లు లుండు ననుకోక చరింపుము, వానియందు న్యా
య్యాకృతి సూర్యసూతి వలయాకృతి లోకప్రభాగధేయముల్. 296

చ. అతని బహిష్కరించితిన యంతకు నూరకయుండలేదు బూ
క్షితిసకలంబు త్రిప్పితిని చెర్వునఁ జెర్వున నీళ్లు త్రాపి శ్రీ
మతియు మతంగమౌని నను మాన్పెను గాకను యుద్ధమిట్లు సం
గతిఁగన నయ్యె శ్రీ ప్రభుని కార్య మిదిప్పుటి కేమికానరెన్. 297

క. ఒకవంక వైరభావ ప్రకటితముగఁ దఱిమినట్టి పని నాని కదే.
యొకవంక మతంగగిరి ప్రకరంబున బ్రదుకు ననఁగ బ్రదుకం బడితిన్. 298

వ. అని, చాలసేపు మాటాడితిని మాట వచ్చుట లేదని యూయూఁగ పడి యేదో చెప్పఁబోయి చెప్పలేక కళ్ళనీళ్ళతో నంగదుని చేయిపట్టి సుగ్రీవునిచేత నిడినంత సుగ్రీవుండు భళ్ళునఁబగిలి వాలి కాళ్ళపైఁబడి రోదించి లేచి యంగదునిఁ గౌఁగలించుకొని యేడ్చుచుండ.

గీ. అన్నదమ్ముల వ్యవహారమందు జోక్య మింత కలిగించుకొన్న లా విధాన తనకె
తెలియదాయెను లక్ష్మణువలనఁ జూచి యొక్క చెఱునవ్వు నిగ్రోల్చుండె స్వామి.

చ. ఇమ్ముగ దవ్వునేలకును నిచ్చటి దెల్లఁ గనం గలుగుండు దుః
ఖమ్మగు సన్నలై వెఱఁగుగా మెలమెల్లగఁ గొట్టవచ్చె చే
శమ్ములు డిగ్గి వానరులు సన్నగ సన్నగఁ జేరి రప్పుడున్
గ్రమ్మగఁబోవు చీఁకటుల క్రంతలు చిల్చిన తెల్ల వెన్నెలన్.

గీ. అమితదంష్ట్రాకరాళ గహ్వరముబోని నోరు తెఱచెను వాలియుఁ, దార నాభి
గత పవనసంచలనమాఁగి కంఠదేశనిభృత భావమ్ముసర్తించి నేలఁ గూలె.

సీ. హాహా! సురారిబాహాహారి నీహార కరమౌళిసమ పరాక్రమవిహారి!
హాహా! కపీంద్రలోకేహా సుపర్యాప్త ధారుణీవహనసంధాబలారి!
హాహా! మహా తుషారాహార్యపతి కీర్తనీయ సంగరనైపుణీప్రకారి!
హాహామటంచుఁదా నావటెల్లినఁ దార బడి కపిసైన్యంబు పల్లటిల్లె

గీ. నంత నస్తంగతుండైన యంబుజాప్తు నముపసంప్రాప్త కిరణవ్రజంబు తోడ
సాధుకాంతి యరాదికచంద్రబింబ మాకసమున

మధ్యాక్కర

అంతట వానరచముపు హర్షభావాపేతముఖులు
ప్రాంతధాత్రికిఁ బోయి చూచి ప్రణమిల్లి బాష్పలోచనులు
చెంతకు మఱఁగి నిల్చి వతశేఖరుల్ శ్రేయోనిధానుఁ
జింతించుచుండిరి వాలి శ్రిత భుజాశ్రీ ప్రచండకేళి. 304

ఆ. వేయికాగడాల వెలుతురులోపలవాలిమేను కానఁబడియెఁ దాను
నిగ్రహంబు పాసి నింగి దోఁచిన గ్రహవితతి వంగియున్న వింజమట్లు. 305

మధ్యాక్కర

వెన్నెల నీడలు దివ్వె వెలుఁగుల వెనుక నీడలును
జిన్న భూజముల నీడలును జిక్కని చెలఁగు నీడలును
కన్నులకుఁ దోఁచె ధాత్రి కాలకింకరు లేగుదెంచి
సన్ననాఁ దిరుగాడుచున్న సన్నగా వ న్నానాగ్రమున. 306

ఆ. వాలిమేనినుండి బాణమ్ము పెకలింపఁబడియె మఱి పెకల్పఁబడిన యమ్ము
నల్ల త్రిపుర సంగరాంతంబునందున శివుఁడు బండియిరుసు చీల్చునట్లు. 307

మధ్యాక్కర

ఈదృశబాణమ్ము చూడనేలేద మెవ్వరు నెపుడు
పాదరిపై ధాత్రి పైకిఁ బట్టిన బంగారుకంటి
జూ దైత్యు కోఱమో యద్రి యూనాఁడు హరియించి దాఁచి
మా దిట్టయమ్ముగా మలఁచి యున్నాళ్ళ కేతఁడు తెచ్చె. 308

ఆ. అమ్ము వెడలఁబడిన యవ్వాలి వెనుఱొమ్ము చెక్కతెగిన భూమిభృత్తుకొమ్ము
చిలికి చిలికి మెట్టజేరపై మందర పర్వతమ్ము నెత్తు పాలవెల్లి. 309

ఆ. అంత శ్రీరామచంద్రుండు సలక్ష్మణుండు దవ్వు చని విశ్రమించి యుండఁ
కపిలోకమ్ము పెంపులు పెంపులై. 310

మధ్యాక్కరలు

అమ్మహమ్ము కిష్కింధ యంక సాంధ్యమ్మునందు మున్గినది
నెమ్మదైనది వృక్షశోభ వనములన్ వాహ్యాళిసొబగు
కమ్మ కోసినది వైతరణి కపిలోక కనకదుర్గమునఁ
గ్రమ్మవెట్టెను మమ్ము గోప వటువులు భాగ్యదేవతలు. 311

ఇమ్మైన సంవత్సరములు పవలు రేల్ బవరమ్ము చేసి
[illegible] కుదియించి పంపె సుటిలుని గోలభనాము
[illegible] సంభర్తృపతిని మా వాలి మహా శూరజేత
[illegible] పేఱుమెచ్చట దొరకు నట్టి మహారాజు మాకు. 312

[illegible] తనదాని సప్తతాళక దళనోత్సవములు
[illegible] చిమవెంచి దైత్యసంహార సమయోత్సవములు

వెనువచ్చి మునువచ్చి యురక వెలయించు వీరోత్సవములు
వెనుకఁబడ్డవి మనకును కపిజగతి వీరుండు పోవ. 313

గోఘృత కృత దీపము నిదిగో పుటుక్కున నార్పివేసె
తా ఘోరకర్మనిపుణుఁడు ధాత మా ధామమ్మున లందు
నోఘంబులుగఁ గట్టి వచ్చుచున్నట్టి యుజ్జ్వల లక్ష్మి
నీ ఘోరకలి చేసి దుష్టుఁడిట్లె మాయించె విధాత. 314

గీ. అకట! యీ రాముఁడని చెప్పనట్టివాఁడు నీ మహాకపిరాజ్య శౌర్యేందిరా మ
హోజ్జ్వల ప్రవాహం బెల్ల నోడ్చిపెట్టె కపిజగన్నాథు శౌమ్మున గండికొట్టి.

వ. అనుచుఁ గపిలోకం బెల్లఁ బ్రొద్దువోయినకొలది నొకొక్కఁడు నిదుర క్రొ
నంగదుఁడును నంత కునుకఁ దారాసుగ్రీవు లిద్దఱే తెల్లవాఱు లట్లే యుండిరి.

గీ. అదియెదో యిట్టిదైన దంచైనఁగాని యెగచి త న్నాడు నంచైన నెదురు చూపుఁ
గెరలయొకమాటయనదుసుగ్రీవుఁదార వదినెతోఁబల్కనాతఁడుభయముఁగాఁచు.

గీ. తార తనలోనె తా సముద్రాలు త్రవ్వి వెళ్ళువెళ్ళలు గాఁగ క్రిప్పికొనుచు నుండె
నొక్కపుడు ముర్మురమ్ము లింకొక్కయపుడు ప్రకుపితాకాశమండలోత్కికలుగాఁగ.

క. తూరుపున నుషోరాగము చేరికఁగనె నంచవెక్కు చెదటికలు నాన్
వీరకపులు జాగ్రచ్ఛోకాయాఢి సమంబుగాఁగ నక్షులు విప్పన్. [illegible]

వ. అంతఁ దార తూరుపుదిక్కునందుఁ జూపుడు నిల్పినది. [illegible]

ఆ. ఎంతమంది లేరొ యీ జగమ్మునయందు నిచ్చినిచ్చి కమలబాంధవునకు.
తనకులంబువానిఁ దనదిక్కుఁ దన శిష్యు నక్షి నా మొగానఁ గ్రాల్చెనిదె. [illegible]

గీ. మగని కసరిష్టమేదియో మదికిఁదెలిసెమొదట నేస్తి మనకొంచుఁటిపదె నాష్టు
లక్ష్మి యదియిష్టమనుకొంటఁ లక్ష్మిమీలనమున సుఖమనేయన్నట్టి యుప్పడి.

మ. ప్రధిత శ్రీపతివాహామూర్తియన తారం జెప్పఁకో లక్ష్మినా
పథసమ్మర్దముగాఁగ నా సకలసౌభాగ్యంబు మృగ్యంబుగా
మథితంబై సిరియెల్ల నిప్పటికి సామాన్యంపు స్త్రీనైతిఁ గా
దధమస్త్రీ నయితిన్ సుమంగలులలో నంశంబు ధ్వంసంబునన్. [illegible]

శా. ఓహో రాత్రిరియెల్లమున్ బ్రదికియే యున్నాను నేఁడే పవల్
దేహం బెటకిఁ దార్చియుండను సమర్థింపఁగ నేలుంటిని
శ్రీహోదుష్టత నిట్లెయుండెదన యీ యీహాస్వరూపంబె నా
కాహో తోఁచదుగాక దేహగత మోహభ్రాంతి యిట్లుండునా! 324

చ. ఇవియుఁ దమంత తా మనువు లేటికిఁ బోవు మనోసుమేలనం
బవు నొక గాఢసంస్మృతి విహారము మాలిన నుండెకాక.

త్రవిహ్వాతి యాత్మ కిష్టమును దారులు రెండును రెండుగా వ్యధా
భవ మిది శిష్టమైన పరిపాకము పొందని మొండికట్టెయై. 325

క. బలవంతపుఁ జావు మహా విలము నరకహేతువన్న విధమగు టెల్లన్
బొలసిన దుఃఖము లన్నియు వలపోతఁగ ననుభవింప వలసినయట్టుల్. 326

శా. ఉద్దీప్తాంబక కాలరుద్రుఁ డతఁడోహో స్వామి యచ్చోటు పో
వద్దయ్యా యని యెంతచెప్పినను నా వాక్యంబు పాటింప కీ
షద్దోశ్శీలము శౌర్యధర్మము ముముక్షాబుద్ధిఁ బాలించితే
మొద్దుంజేసితి నన్ వసంతవిదళ ద్భూమీరుహశ్రేణికన్. 327

క. ఆ వాలి చచ్చిపోఁగా నీ వనితయుఁ దార బ్రతికి యెట్లున్న దనన్
దా వర్షఋతువు పోఁగా నో విభు! పొగగుంపు మబ్బు లుండవె మింటన్

మ. ఇది యేదో యొక మృత్యుతాపముగ స్వామీ! నన్ను లోనుండి త
ప్పదు నిన్నుంబడి యొప్పుచుంటివని పిత్రాప్త మార్గంబునన్
ప్రైద మావర్త్తము గాఢవాత్స్యవర సంరావంబు సర్వంబు నా
యెదలోఁ బుట్టె నికొక్క దించుకొనుటే యూ వేగ కాత్రోవలో. 328

వ. అని గ్రుక్కు తేలవేయుచున్నంతలో నంగదుం డమ్మాయని యఱచి కౌఁగిలిం
చుకోఁగాఁ దార సుడిగుండంబునుండి పైకితేలి తెప్పరికొడుకు మెడమీఁద వ్రాలి
యేడ్చి యేడ్చి మెల్లఁ దన్నుఁదా సంబాళించుకొని చీరచెఱంగునఁ గన్నులు తుడి
చికొని కుమిలి పోవు కొడుకు నాటుకొని తండ్రీ! లేదు లేదు నేను బ్రతికియే
యున్నానుగా యని యోదార్చి యంగదుండును దేరుకొనఁగా నిట్లనియె.

ఉ. అక్కట! కాననాంతమున నాడఁగఁబోయినవానిఁ బిల్లవా
డెక్కడి కేగెనం చడిగె దెప్పుడు వానిని వేయుకన్ను లం
దక్కడఁ జూచుకొందు క్షితిశాసకుఁ డౌనని వాఁడు చూడు కా
లొక్కరి కొక్కఁడు వానియందు దయఁబూనవె వానర లోకనాయకా! 331

ఉ. దోహల రాజ్యలక్ష్మియుత దోర్బలశాలివి రాజకార్య ని
ర్వాహకుఁడైన నీకుఁ బనివాఁడుగ వెన్కనె యుండిపోయె ధీ
సాహస మింత లేకయ భుజాబల విక్రమవంతుఁ డయ్యె రా
జా! హరిలోకసంపద సురాలయభూజ! యనుగ్రహింపవే. 332

క. అమ్మయ్యొ బుట్టె బిడ్డను జామ్మునఁ గట్టుకొని వనులఁ గ్రుమ్మరుదునా శా
స్త్రమ్ము బలమ్మెండియు రాజ్యమ్మున సాహసము సేఁత చాలని బిడ్డన్.

గీ. ఎవనిఁ జూచిన సర్వలోకేశ్వరత్వ మందినట్టుల సంతోష మందుచుందు
వా కుమారకు నంగదు నంతికమున శోకవార్ధినిమగ్నునిఁ జూడుమయ్య. 334

శా. ని న్నుం దాఁగుమటంచు బిల్చితిని మన్నీఁడా! సమస్తంబుగా
సన్నాహంపడి దుఃఖపున్ సుడి నధస్సంచారిణిన్ వచ్చుచో
నన్నుం దోడుకొనెన్ సుతుండు పయికిన్ నా స్వామి! నీ వెంట రా
నన్నా నంచనుకోకు ముంటె సుతరక్షార్థంబు శత్రుంజయా! 335

శా. ఓహో వీరచమూసమూహమ! ఇచావ్యుష్టాత్మయౌ తార సం
దేహింపన్ మది నెంచఁబోకుఁడు ధరిత్రీజాని పుత్త్రున్ జమూ
వ్యూహప్రాజితఁ దర్లిదంద్రులకుఁ గాకుండం గనన్ లేని మం
దేహన్ జావక నిల్చుచుంటెని జుడీ యీ నన్ను మన్నింపుఁడీ! 336

మ. ఇదిగో చూడుఁడు మీరె యెల్లరుముకొం చేడ్వ యున్నాఁడొ ఛీ
సదనల్ కౌఁగిటఁబూనినన్ నిలువరించంజాలఁగా నైనయు
ట్లదయుంబౌ విధి ప్రాణముల్ తిగుచుచో నాపత్తు నిర్మాయికం
బది చేయించును హాస్యకర్మములు దేహాధీన వృత్తంబులై. 337

గీ. అనిమిషలవారిపై వ్రాలి యంబుజాక్షి యక్షికోణంబులందు బాష్పాంబులహరి
విహరదూర్జదవశ్యాయ బిందువులుగఁ గలఁగఁజొచ్చె నుషస్తటాకంబువోలె. 338

స్రగ్విణి.

తార దుఃఖోగ్రసంతాప మీ మాత్రఁ జల్లారునం చెంచఁగా నంత కంతంత దు
ర్వారమై ఘోరమై వచ్చి వారింపఁగా నేరనట్లయ్యె నందీప్తమై యెవ్వరున్. 339

గీ. అల్ల ఖండితమైన ఛాయాలతాంగి తాను గనిపించఁగా దవ్వుదవ్వు పోవఁ
బతియు ధూర్తుండునై పైకిపైకిఁబోయి క్రమముగా లాగికోఁజొచ్చెఁగౌఁగిటికిని.

గీ. మొదలుపెట్టుచే బిట్టెండ మొదలుపెట్టె నకటమాధవుండునుగ్రీష్మునంత వెళుసు
చివురు నెఱ్ఱన మెత్తన చెప్పఁజుండె వాని కాఠిన్యమును మార్దవంబు కలిపి.

గీ. అంబుజాతాళి వికసనాధ్యాపకములు జలజహిత శిలాశౌర్య శిక్షాగురువులు
శిష్టమాఘ్యప్రసూన విశీర్ణపటువు లంతఁ జెరలాడె సూర్యబాలాతపములు.

గీ. మెట్టయైన కిష్కింధ సమీపధాత్రి సమముగానున్న యటవి వృక్షముల తలలు
చివురులం దరుణాతపశ్రీ వహించె వాలి మైనెత్తురులు జాలువాఱినట్లు. 343

గీ. చిఱుత తెలిమబ్బులచ్చట జీరువారి పశ్చిమాశాలతాంగి సంవ్యానకములు
నచట మార్తాండుఁ డుదయించినట్లుగాఁగ భాస్వదస్త్రోత్రకాంతులు ప్రస్తరించె.

గీ. దైన్యమునఁజేసి యచటియందఱును బొమల
యందుఁ జిట్లించుకొనిచూడ నాతపాధ్వ

ములను వెలుఁగుంగరములు గుమ్ములుగఁదోఁచె
యముఁడు కొనిపోవు వాలి ప్రాణములువోలె.

గీ. వాలి మైనుండి పెకలింపఁబడిన శరము దూరమున నుండ వానరస్తోమ మొకఁడు
దాని దగ్గఱకుం బోడు దాని వంక బెళుకులగు తెప్పక్రిందిచూపులు నిగుడ్చు.

గీ. ఋష్యమూకాటవీ తాళవృక్ష శేఖరములు రక్తజపాతోరణములు గాఁగ
సిత జలదపంక్తి ప్రతిబింబసిద్ధి వాలి గాయమును బ్రదర్శించెడు గతిఁదలిర్చె.

స్రగ్విణి.
తార దుఃఖోగ్రసంతాప మింతేని చల్లారు నంచెంచఁగా నంత కంతంత దు
ర్వారమై ఘోరమై వచ్చి వారింపఁగా నేరనట్లయ్యె సందీప్తమై యెవ్వరున్. 348

వ. అంతఁ బరమదీనుండైన సుగ్రీవుండు శ్రీరామచంద్రుని వెదకు కొనుచుఁ బోయి
యడవిలో నాయనను గాంచి యిట్లనియె. 349

గీ. నీ ప్రతిజ్ఞ యేమొ నీవు చెల్లించితి నా ప్రతిజ్ఞ నేను నలిననేత్ర
చిత్తవీధియందుఁ జింతింపఁ జెల్లింపఁ గలుగునంత పటిమ కానరాదు. 350

గీ. నీవు దండ్యుని దండించినావు రాజ నేను చేసినపని యేమి యీశ్వరా! మ
హానుభావునిఁ జంపించినాను సర్వ కపిజగత్పరమేశు నగ్రజుని రాజు. 3 51

ఉ. ఆడిద దుఃఖముం గనిన నక్కట! నా పొనరించు తప్పు వే
మై బహులక్షకోటిగుణమై కనిపించెడు బుద్ధిలేదు నా
యీ బవరంబుసేఁత సుజనావలిగర్హ్యము దేవనింద్య మా
హా! బహువెట్టునట్టిది కులాగత వృద్ధజనంబు విన్నచో. 352

శా. నాకున్ రాజ్యము పాడు వద్దు ప్రభువా! నామిత్రమా! రామ! పూ
ర్వైకస్థానము ఋష్యమూకగిరియం దట్లే చరింతున్, ధరి
త్రీకన్యామణి వానరుల్ కలరు మైత్రీరమ్యులు న్నాకు న
స్తోక ప్రౌఢులు వారిచేత వెదకింతున్ దిక్కు డుంగమ్ములన్. 353

ఉ. సాగి విరోధమున్ జనకజాప్రభు! హృద్గత కోపజన్య హిం
సాగుణమౌ విరోధ ఫలసంగతి కల్గకమున్న వేఱు న
న్నా! గుదుసై ఫలించిన యనంతర మింకొకఁ డాదిఁ గోపమున్
సాగిన దుఃఖమున్ హృదయశాంతియుఁ దృప్తియు రెంటదూరమై. 354

చ. కళవెళలైన దుఃఖములు క్రమ్మఁగఁ దారయు నంగదుండు ని
స్ఖలితములైన గుండియలఁ దారుగ నొచుఁ బతిన్ బితన్ శుచా
ప్రళయముపొంది చూచుటకు వచ్చిరి దుర్గమునందె యుండి క్రొ
త్తళములు లగ్గలెత్తి చలితంబుగ నిల్వరుకాక పోరికై. 355

శా. అట్లుల్ సేసిన నేమి చేయగలనయ్యా! యన్నతోపాటుగాఁ
బట్టిన్ బట్టపురాణి బంధువులనుం బట్టించి చంపింతునా

కోట్టాగ్రంబున నుంగపెట్టి వ్యవధాకూలంకష ప్రౌఢిమైఁ
జిట్టల్ రాజ్యదురాశ యే యఘములం జేయింప దాకుంచనన్. 356

క. ఆ యన్నయు నా వదినెయు క్ష్మాయధిపతి నేనటంచుఁ జాటెరి పుత్రుం
డై యంగదుండు పోయెను నాయెద వారియెద తెలిసెనా స్పష్టముగా. 357

శా. నిత్యోద్వేగిని క్రూరకర్ముఁడను మందీభూత ధీసూక్ష్మ నై
శిత్యాగూహతుఁడన్ వృథాప్రకుపితాక్షిప్రాంతరాత్ముండ సౌ
మత్యం బన్నది వర్వశాభ మగు దౌర్మత్యంబు నాదిట్లు తా
మత్యంతంబు జగంబునం దెలిసె నేనై పాపభాగిన్ ప్రభూ! 358

గీ. ఇంటిలోఁజీమ లెక్కువం జెనఁడాయువిహరించుటకుఁ గొంపమారుముట్టించెనంట
యట్టు లున్నది నా చేసినట్టి కర్మ సాధుజన శిరోమణి నన్నుఁ జంపినా... 359

శా. నాస్వామి! రఘురామ! యీయఘము నానాజన్మలన్ వచ్చునా
అస్వర్గ్యం బిది సర్వపుణ్యముల కడ్డై కట్టునా నిల్చునా
నిస్వార్థంబుగ ధాత్రిపాలనకళా నిర్ణేతగాఁ జేసె దాన్
నే స్వార్థంబున వానిఁజంపితిని దంభ్రింబోలు నన్నన్ మఱిన్. 360

చ. అతఁడు పరాక్రమాంబునిధి యుంగదుఁ డాతని కింతచేసి నే
వ్రతనుమతిన్ మఱేమొ యువరాజును జేసిన ధాత్రియందు వం
చితుఁడయి లోన విష్టవము చేయుచునుండిన నేమిచేయు? నీ
క్షితిసుత కానిపించుచుయుఁ జేయునొ, లోననెజేయునో మఱిన్.

మ. మదిలో నన్నును సాగనిచ్చినది యూ మాత్రంబునానైన నం
గదునిం జూచిమె యున్న నాయెడ మెలంగన్ నాబుజం బూనగన్
గదియన్ మోమును మోము నవ్వుకొనఁగాఁ గౌఁగిలం గ్రుచ్చు నా
నది తా నంతటి ప్రేమ వానికిని నెట్టా! యిట్లుగాఁ జేసితిన్. 362

ఉ. పాపము పుణ్య మంటని స్వభావమహేశ్వరుఁ డీవు పాపపు
ణ్యావతితోగ్ర జన్మమరణాది పరంపరుఁ డేను రామచం
ద్రా! పరమాఘ మియ్యదియు నద్ది నిజంబగు చివ్వకాదు ని
స్నీ పరు వెన్కదాచి వధియించితిఁ బాపములోనఁ బాపమై. 363

చ. మొగి నఘముం బొనర్చకయమున్న మహాంధ్య మదంతయున్నదే
తగ నఘముం బొనర్చు పయి దట్టపుఁజీకటి యింత క్రమ్ముకొం
చెగచుచు నున్నదన్న వెఱనేటికిఁ గోటి కిరాతరూపుఁడన్
సొగసగు నీ మొగంబొకటె చూచి సమస్తము నోర్చికొంటగా. 364

శా. జీవత్కాలమునందుఁ గొందఱు పరిక్షిప్తాత్ములైనట్లు క్రో
ధావిష్టుల్బలెఁ జేష్టమాన పటుకామాధీనులంబోలె స్వ

ర్భావుల్ కన్పడి మృత్యువేళఁ బరిలుప్త క్లిష్టదుర్లోకికాం
హో విస్ఫూర్తులు తోఁచుచుండెదర యందొక్కండు మాయన్నయై. 365

. శ్రీరఘురామచంద్ర! అతసీకుసుమాభశరీర! కేకికే
కా రమణీయ రావలతికా పరిహాసి మనోజ్ఞషడ్జ మా
ర్గ్వరవ! చాపసంపదురరీకృత మత్కృత జీవకర్మ మా
ర్గా! రుచిరాత్మ! మత్కృతమఘార్థ్యపు నిష్కృతి యేమి చెప్పవే! 366

. నాకున్ ధాత్రిరమా విధాత వొకఁడేనా! చిత్తసంశోధన
వ్యాకృద్దేశిక దివ్యమూర్తివిని నీవై నన్ను మన్నింపవే!
కా కీ సంశయ దుఃఖవార్నిధి తరంగమ్ముల్ ననున్ ముంచున
ట్లై కూర్చున్నవి మందహాస రుచిమాలా దీపితాత్మద్యుతీ! 367

ధ్యాక్కఅలు
మెల్లమ్ముచెడని నల్లవిసెవ్వూవు వంపున వ్రాలు నాగ
వల్లి సితానూన బాలపత్ర శోభా రమ్యభావ
ముల్లోల పరివాహ ముదరి యుదరెనో యూఁగునో యనిన
మెల్లని మందహాసముల మేలు నా మేలు నారయుత! 368

సన్నని గులకరాళ్ళిండ జరిగెడు సైకతస్థలుల
చిన్నారి సెలయేటి సన్న జీరాడు చిఱునీటిపైని
సన్నసన్నని యలల్ కదలు చాయగా సాగు నీ సెలవు
ల న్నీటు లొలికెడు నవ్వులన్ వెన్నెలల్ నాకు రక్ష. 369

అనిన శ్రీరామచంద్రుండు ససౌమిత్రి సమాదృతమైత్రి సకోదండుం డాలం
బిత సుగ్రీవ బాహాదండుండు వాలివధ దేశంబు కించిత్తి జ్ఞాతప ప్రకాశంబు
చేరిన నచటి వాలి చుట్టాలైన పెద్దలు తారను జబ్బలూని లేపిన నామె
శ్రీరామచంద్రునిఁ జూచి గుర్తించి కోపదుఃఖ గౌరవనిరాదరణ భావంబులు
నేత్రాంతమ్ముల సుద్దీప్తంబులుగా నిట్లనియె. 370

మా మా దుఃఖమ్ములు మఱి మీ మీ మృదుమందహాస మేదురవీథుల్
మా మాన ప్రాణహతిన్ మైమఱపులు మీకు కేళి మందస్మితముల్. 371

క.నీవు త్రయీమహార్థ పరినిష్ఠిత బుద్ధివి కోమలాంబుద
శ్రీవలమాన మోహన శరీరుఁడ వీవు సమస్తధాత్రి ర
క్షా విధుభార సంగత భుజానత మూర్తివి సర్వదూషితాం
హో విమృతిక్రియా విదళనోత్సుకభావ ధృతేషు రాజివిన్. 372

అల్పాల్ప కార్యధిషణా జల్పులు నల్పాల్ప కార్యచరణాలపనా
కల్పులు మఱి త్వాదృశులు ననల్పులు మీ వేదధర్మ మాకృతిఁ గొనగా. 373

సగముచేసి మఱియు సగము మానరుగదా త్వాదృశులు సమస్త దక్షులగుచు
నల్పు లేమొ యింత యంతగాఁ బొనరించి సగమునందె విడిచిచన్నయట్లు. 374

మధ్యాక్కఱలు
నీవు సమస్తధర్మములు నేర్చిన నేరువుకాఁడ
వీవు సమస్తశిక్షలును నేర్చెడు నేరువుకాఁడ
వీ వే పనియును మిగుల్చ వెత్తిన యిషువును మాన
వావిష్కృత త్రయీధర్మ! యానందహాసోర్మిమర్మ! 375

స్రగ్విణి.
నీ త్రయీవేత్తృతా నిశ్చలజ్ఞానమున్ సత్రపామూర్తినేఁ జాలనే చెప్పఁగా
గాత్రమందర్ధమున్ ఖండితంబైచనన్ పాత్రమా శిష్టసౌభాగ మిందుంచగాన్.

సీ. ధరణీసుతా పయోధర లగ్న కస్తూరికాలేప సంరూషి తాసితాంగ!
ఖరదూషణాంగనా కజ్జల నీల దూషిత బాష్పజల ఝరాసిత శరీర!
అఖిల వేదార్థ రథ్యా శారదిక చంద్రికా లవలీలతికా సుహాస!
అఖిల లోకాపదాహాకార దర్శనశ్రవణ జన్యానవాబ్జాతహాస!

గీ. సగముపానరించి మిగిలించిసగము త్వాదృశులు పౌనర్భరుగద మహాశూటంలవనిఁ
బురుషునకు నర్ధదేహంబు బూవుఁబోఁడి వేదములయందు నిర్ది చెప్పినదికాదె.

భుజంగప్రయాతము.

భవత్కీర్తిదీప్తుల్ ప్రభావంబు లాపూర్ణ విశ్వప్రతాప స్ఫురత్కార్యజాలం
బు విన్పింతు స్వర్గాదిభూమిన్ శరాంతవ్యవచ్ఛిన్నదేహన్ గృపంజేయవే నన్.

అ. అనుచు మోయలేక యట వాలి నేసిన యమ్ము తెచ్చి చూపి యనియె నిట్టు
లిన్నినాళ్ళదాఁక నే నెఱుంగను సుందరాతి సుందరుం డటంచు యముని. 379

గీ. ధనువు నక్కఱలే దల్లెత్రాడు వలదు పుచ్చుకొను మంతె పూచికముల్లువోలె
గ్రుచ్చుకొని నేనె చత్తు వికుంఠశౌర్య! తనువు నక్కరలేదు చింతయునులేదు.

చ. అని పరిదీనమూర్తియు హృదంతర దుఃఖయు గూఢకోపయున్
వనజదళాయతాక్షుఁ గని పల్కిన రాముని గూర్చి తార, యి
మ్మునఁగొని చేతిలోని శరముం బ్రభుఁ డార్ద్ర పయోదమూర్తి ప
ల్కెను గినుకం ద్యజింపు కలికీ! యది చూడుము శోకహేతువౌ. 381

మ. తొలుతన్ దుఃఖమె మోహజన్యముగదా తోరంబుగా దానిలో
పలి దీ కోపము దుఃఖ మాంధ్యమయినం బాటించి తజ్జన్య ము
జ్జ్వల మా మోహముకంటె మోహమి దియున్ సంధ్యాపయోదారుణో
జ్జ్వల నేత్రాంచల రజ్యమానసుషమా! చాలింపుమీ మోహమున్. 382

గీ. ఎవరు నెవరిని దెచ్చినదేమొ లేదు నేండ్లుగాఁ బూండ్లుగా నేడ్చి యేడ్చి యతివ!
చచ్చినన్ దుఃఖమేటికి జన్మమంది నపుడు దుఃఖింప వలయుఁగా కంబుజాక్షి!

ఉ. కాలముగాని కాలమునఁ గాలము వచ్చునె, కానివేళలోఁ
గాలము కోరి మృత్యుముఖద్వారమందునఁ జొచ్చినన్ మఱిం

గాలము నోకిలించుకొని క్రక్కును, గాలవివేక మేదు దు
శ్శీలము జంతులక్షణము శేముషిమాలిన మోహవృత్తియై. 384

చ. చచ్చిన భర్తవెంటఁబడి స్వర్గము నేగెదనన్న భర్తయై
చచ్చినవాఁడు తాను జనె స్వర్గమటన్నది నిశ్చయంబు లే
దచ్చటె నీవు పోదు వనునట్టిదీ యంతకుమున్నె లేదు స్వ
స్వోచ్చయ కర్మమార్గముల నొక్కరి కొక్కరి కెవ్వ రంగనా! 385

శా. ఆ కించిత్త్వవమాన మేగినను దేహం బుగ్రకల్మాషరే
ఖా కూలంకష దుష్టమై దహనసంస్కారేతరాయోగ్యమౌ
సీ! కామోల్బణ మోహవృత్తి హసన శ్రీభూమి జన్మాంతర
ప్రాకామ్యంబగు జీవకామమున స్త్రీత్వమ్మున్నదా నీకునున్? 386

క. తత్కాలభావరమణము సత్కార్యము, దుఃఖ మిది యసత్కార్య మ్మీ
షత్కామ వివశతన్ సదస త్కేవలభావచర్య సాగదుసుమ్మీ. 387

శా. ఆ సన్నామకమౌ పదార్థ కమనీయాభిజ్ఞకల్గన్ సదా
వ్యాసంగస్థితి మూలమై నియమ మేకారాధ్యమౌ లోకయా
త్రా సమ్యక్స్థితి సర్వమున్ నియమబద్ధం బీషదాశాలతా
భాసాభాసము దేహి సౌఖ్యము దురభ్యాసంబు దుఃఖాకృతీ! 388

గీ. నియతినియతంబు సర్వావనీభరంబు బ్రహ్మలోకాదికముగాఁగఁ బడఁతి! నియమ
రహితమైనది నరకమార్గంబు నియమ రహితమార్గాన దుఃఖంబు ప్రథమదళము.

క. అనుచున్న రామచంద్రుని వినిభృత గళరవము మేఘవిస్ఫార విఘూ
ర్ణన మంథరగర్జామోహనరావము వినుచుఁ దార యట్లేనిలచెన్. 390

క. ఆయమ కోపము దుఃఖము నాయమ సోత్ప్రాసిస మఖిల మంతర్హితమై
శ్రీయుతుని రామచంద్రుని ప్రేయః కంఠస్వరంబు వినుచు న్నిలిచెన్. 391

వ. అంత లక్ష్మణుండు తారునిం జూచి నీవు పురంబులోనికిం బోయి వలసిన
పదార్థ సంగ్రహణంబుచేసి మీ యాచారానుకూలసర్వ ప్రయత్నంబులు సిద్ధంబు
చేసి కైకొనిరమ్మని పంచి సుగ్రీవాంగదులం జూచి యిట్లనియె.

గీ. వయసుమీరినవాఁడును వయసుమీరనట్టివాఁడును నొకరీతియై మెలంగ
జరుగవలసినకార్యంబుజరుగఁగలుగునొక్కొ యిట్లుపెట్టుకొని కూర్చుందు రేమి?

ఉ. ఒలిన బోలెడంతపని యున్నది యేడ్చుచు నిట్లె యుండుచున్
జాలముచేయఁ దీక్ష్ణకరజాలమువాఁ డపరాశఁ జేరు నీ
వేళనె వచ్చుఁ దారుఁడును వెళ్ళినవాఁడు, వివేకహీన దీ
నాలపనంబు సేతు రని యన్నయుఁ దంద్రియు లేచివచ్చునా? 394

వ. అనినంతఁ దారాంగద సుగ్రీవులు లక్ష్మణునివంక బెఱుకుబెఱుకు చూపులు
చూచుచుఁ బ్రశమితదుఃఖు లన్నట్లుండఁ దారుండు సర్వసంభారములతో

నరుదెంచిన వాలికళేబరంబు వాహకులు శిబికారోహణంబు సేయించినఁ యిట్లనియె.

మధ్యాక్క_అ.

ఓ మహారాజ! యీ నీకు నొకనాటి యువిదను నాకు
స్వామి! తిరెబుణంబు నీవు చనినావు స్వర్గభూములకు
నా మనోనాథ! కాకుత్స్థనాథ దుర్నారాచశేఖ
రామేయవహ్నిదగ్ధా! మహావీర! యతిలోకశౌర్య!

వ. అంత బసిండి బొమిడికంబు కలది యష్టాపద మణిమయ స్తంభం బంతర్ని
దేవాసురయుద్ధ చిత్రణంబు శిబిక సాగి మసనంబు దరిసి సంస్కారానంతరం
వాలి దేహంబు చితారోహణంబు సేసి యగ్ని ముట్టించినఁ దార యిట్లనియె

మధ్యాక్క_అ

గోలభదుందుభిముఖులు కూళలౌ కుటిలశత్రువుల
లీలగాఁ బరిమార్చి దేహళిసుమాలిన్ హారమట్లు
హేలగా నిల్చి నాతార యే నిదె యేగుదెంచితిని
బాలా యనుచుఁ బిల్చు నా శుభము చితిపై మండిపోవు.

వ. అని బిట్టు విలాపించిన నందఱు నోదార్చినంత నంగదుండు కర్మ శేష
పూర్తిచేసి గృహాభిముఖుండైన వేళ నందే చదికిలంబడి చేతులు మొగం
నిడి యిట్లు విలపించె.

మధ్యాక్క_అ

అయనయన్నచో నా భయంబున కవధి లేదాయె
అయన కేమొ నాయందు నగు ప్రేమ కవధి లేదాయె
అయన యొక్కఁడే ప్రాభవాంభోమహారాశి యనిన
నాయన యనుకొన్నఁజాలు నావంటి నలుపైన జీవి.

వ. అట్లున్న యంగదుని నోదార్చి యోదార్చి యోదార్చలేక సుగ్రీవుం డుస్సు
తుదకుఁ దనుఁదాఁ బట్టుకొనలేక కొడుకు ప్రక్కఁ గూర్చుండి వగిలిపోవు చ
నియె.

మధ్యాక్క_అ

అయన పోయెనం చక్కటా! దుఃఖమందిన నేను
మాయురే నలువురు నవ్వుమాదిరి మలినకృత్యంబు
చేయించి చంపి యేడ్చుటను జేయుదు సిగ్గుమాలినటు
నా యీ మహోఘంబు తీఱునా వేయి నాటి లింగములు 4

వ. ఈ దృశ్యప్రవర్తమాన దుఃఖ వారి రాశి నిర్మథన జనితాప్సరఃకదంబ వియద్వీ
సంగీతకం బటు నిటు నిలిపించె

మధ్యాక్కరలు

రఘుకుల క్షీరాబ్ధిచంద్ర! రాజీవరమణీయనేత్ర!
యఘునాశిగుణరాశి! మోహనాంభోధరానీలగాత్ర!
మఘవమాణిక్యాంశు మంజుమంజుల మధురతోరణ స
రఘుమాలికారమమాణ రమ్యాంశు రథ్యాశరీర! 404

ఆనందవీధీవిహార! అఖిలలోకైక ధానుష్క!
పూని వారించెను దార పోవద్దు పోరికం చతివ
నేనె వచ్చితినయ్య! మోహనీహార నీరేజబంధు!
నా నిండుకోరిక పండినది నీదు నారాచముక్తి. 405

ఖండాంతము

గీ. ఇద్ది గజపుష్పి ఖండ మాహేయహేయభావ విదళన భూషణాభ్యాస భాస!
శ్రోతృజన సాధుమండలానీత ధవళకీర్తికాంతాతనూచ్ఛవి క్రీతవపుష! 406

చ. లివలివలాడు నుష్ణకడలింబలెనైన హ్రాషీక రాశిలో
దవశిఖ రేఁగాఁ దరిచెదన్ దయతో నిది నీవు కుత్తుకన్
సవరనఁ దాల్చకున్న యెడ స్వామి! తనూదహనంబు గల్గు నా
కవుదువొ కావొ తేల్పఁగదవయ్య! సుధాహరణాభిలాషికిన్. 407

జలదము.

ఆశ్రిత పారిజాత కుసుమాకృతి! యోగాశ్రయ చిత్తవీధి నిహితాద్భుతి!లో
కాశ్రుతపాపకార్యచరణాధమ వృత్తిశ్రమణాసితాధ్వ నికృతి ప్రతిఘా! 408

* * *

నియమపాలన ఖండము

క. శ్రీగంధవాహమూర్తీ సాగురు కస్తూరి పరిమళావధిక గళా!
పూగీవల్లీ ముగ్ధ తనూగిరితనయానుషక్త నూతనవక్షా!

శ్లో॥ నాహం చతుర్దశసమాః పరమవ్రతస్థః
గచ్ఛామ్యహో కమపి పట్టణ మగ్ర్యభోగం
అంబావరప్రకటభావ ముపేత్య తస్యాః
వాక్యే ప్రతిష్ఠిత మనాః పరిహీణ భోగః.

క. అనఁగా, స్వామి హనూమంతునితో నతఁడేమి యనియెనో పూర్తిగఁ దో
చని కపిరాణ్మంత్రులు రాముని చుట్టుం జేరి కేళ్ళు మొగిడిచి భక్తిన్.

మ. కృతదోషుండని యన్నగారి వధ సుగ్రీవుండు రాజానభి
ష్టుతవైక్లబ్యము పొందియుండెను మహాశోకంబునన్ గ్లిన్నమౌ
మతి మేమెయ్యది చెప్పినన్ వినుచునే మన్నింపఁ డీ రాజ్య ప
ద్ధతి చావంబుననప్పు డిప్పుడునుహస్తంబందు నీ వశ్యమై.

శా. క్లిష్టంబై వ్యవహార మున్నయది సుగ్రీవుండు రాజైన వి
స్పష్టంబై చని చిక్కులన్నియు విడున్ సందేహభాజంబుగాఁ
గష్టంబైనది రాజ్యపాలన విధాకార్యంబు తారేయుఁడున్
దుష్టుండౌఁ గద తండ్రికంటెను ధరా ధూర్వాహకత్వంబునన్.

శా. తేజోమూర్తియు వాలి యట్లు దివిషద్ధీధిత్యనూనుండుగా
భ్రాజిష్ణున్ నిను సన్నుతింప విని యబ్రంబంది తారేయుఁ డు
ర్వీజానిత్వ మదేమియైనసరి సుగ్రీవుండె పొందం దగుం
గా జీవాతువు పట్టుపట్టుక కడంకం గూరుచుండెం ప్రభూ!

గీ. భద్రమూనిన క్షీరసముద్రములు నభద్రమెంచినఁ బ్రళయసముద్రములును
నీవు నీతమ్ముఁడును రమణీయభావ మూని యీధర యెవరిపాలో మహాత

వ. తాను పురప్రవేశంబు చేసిన సుగ్రీవుం డనుసరించి వచ్చునని శ్రీరామచం
వానరమంత్రు లడిగించి తా మిట్లు చెప్పిన శ్రీరామచంద్రుఁడు సుగ్రీవు
నిట్లనియె.

చ. సఖ! కపిలోకరాజ్యబలశాసన! యంగదుఁడేమొ చిన్నవాఁ
డు ఖిలము కాకయుండఁగఁ గడుంగడు వానరరాజ్యలక్ష్మి నీ
తి ఖనివి నీవు ధాత్రియువతీ నవతీవ్ర వియోగహారివై
సుఖపడఁ జేయుమయ్య! రిపుసూదన! సర్వజగత్ప్రియంబుగన్.

శా. బంధుత్వంబును శత్రుభావమును విస్పష్టంబుగా నైన యీ
సంధిన్ దేహగతిప్రమాదనముగా శత్రుత్వ [illegible]

బంధుత్వం బిపుడెక్కువై తతమనోబాధా నిధానంబుగా
సంధుక్షంబగు దేహయాత్రఁ గలదా శాంతస్వభావం బయో! 9

క. సజ్యమతివి కావయ్యా రాజ్యంబును గొంచు యౌవరాజ్యమ్ము గుణ
ప్రాజ్యున కి మ్మంగదునకుఁ దా జ్యాయాంసునకు నివ్వి తప్పవుధరణిన్. 10

ఉ. ఆపదలున్ సుఖంబులును నైనెడ లొంగను బొంగఁ జిత్తవి
క్షేపము నింత పొందిన నిషేవణరమ్యుడు గాఁడు జీవుఁ డీ
యేపున జ్ఞానమార్గమున నెవ్వని కెవ్వఁడు గాఁడు లోకయా
త్రాపరమంపు ధర్మపుఁ బథంబున నందఱి కందఱో సఖా! 11

ఉ. వాఁడు వివేకశాలి గుణవంతుడు సర్వవిదాంవరుండు నె
వ్వాఁడయి తామరాకుపయి వారికణంబు విధానఁ గూడియుం
గూడకయుండు నీరములకుంబుడిసిళ్ళను ద్రావ దొన్నెయై
యోడికలైనవారి యిట నుండనె లేదను కేవలత్వమై. 12

గీ. అనుప సంహార్య మీ సృష్టి యాత్మభావ వివృతి సంవృతి రూప సంవేశ భూమి
వివృతిలోనిండియున్న సంవృతినెఱంగినడచువాఁ డాత్మయందునఁజెడనివాఁడు.

చ. వివృతి పథంబునందుఁ గలిపించిన సంవృతి భావమన్నఁ దా
నెవఁడును నాత్మధర్మపథ మింతయుఁ దప్పక సంచరించులే
యవును విషాద దుఃఖ వికలాత్ముఁడు ధర్మము సేయలేఁడు ధ
ర్మవిరహితుం డిహమ్మునఁ బరమ్మున రెంటికిఁజెడ్డ రేవఁడై. 14

క. నా పొనరించినదానికి నీ పొందిన యఘము కల్గనే మఱి పుణ్యం
బో పాపంబో కర్తది, చాపము సాధనము చాపసదృశుఁడ వీవున్. 15

వ. అంత సంతోషసూచి సముత్తాల వాల గోలాంగూలమహామాత్ర కేలీలఘు లంఘన
గమనంబుగా సుగ్రీవుండు కిష్కింధాపుర ప్రవేశంబు చేసిన. 16

క. భేరీపటహామృదంగ స్ఫార నినాదముల దిశలు బధిరితములుగాఁ
దోరణ మాలా రమ్య ద్వారము కిష్కింధ ప్రముదితంబయి యొప్పన్. 17

క. ఒక కొంతవేళకున్ మును ముకుళిత జలజాత సవిధమున సవిషాదం
బొక తేఁటి ప్రొద్దుపొడిచిన మొకరి వనంబెల్ల గీత ముగ్ధము చేసెన్. 18

సీ. ఒక కృష్ణపక్షాంత మొకశుక్లపక్షాది యునుగూడియున్నట్టులొప్పెఁ బురము
ఒక శిశిర్వంత మొకవసంతర్త్వాది తనరెఁగిష్కింధ కూడినవిధాన
గుడికట్టుచంద్రుకైవడి నొక్కయెలనాఁగ మొగమున దుఃఖానముదముతోఁచె
వెలిమబ్బులోని జాబిల్లిలోమచ్చగా ముదములో దుఃఖమ్ముపొదలె నొకట
గీ. నంతలోఁ దీసి మఱియు నల్లంతలోనఁ పోసికొను కొండసెలయేటిపోల్కిఁ గాఁగ
నంతలోనఁ గిష్కింధ శోకాంధకార మంతలోన నానందచంద్రాతపంబు. 19

ఉ. మాసినగుడ్డ యద్దకముమాదిరి నొప్పెఁ బురీప్రమోద మి
ష్వాసము వంగి మెల్ల ఋజుభావము పొందినయట్లుగా నభో
మాసము పోయి యాశ్వయుజ మాసము వచ్చినయట్లు సంగతా
శ్వాసము తానుదాన కని సొళగ మేళన యుక్తరాగమై.

క. ఊరూరంతయు ముక్తా తోరణములు ముగ్గులొకటితో నొకఁడు వియ
ద్ధారణుల విద్యుదుద్యత్స్ఫారమణుల కలిమి గూర్చి స్పర్ధల నాడెన్.

మ. ధరణీశుం గని సంతతానత కృతోత్థానుల్ కపీశాను లా
భరణ ప్రాంచిత కంఠబాహు లతికా ప్రావార హేమావృతుల్
పరమోదారు వసంతు మందపవన ప్రాకృష్టముక్తాగ ది
వ్యరమాపుష్పిత శాఖలంబలె సపర్యాధుర్య మర్యాదులై.

గీ. అంతసుగ్రీవుఁడునునేగె నన్నయంతిపురము దౌవారికులు బరాబరులు చేయ
నవనిపత్యనుభవయోగ్యమైన వస్తువితతి స్పృశియించె సాధనావీధి గాఁగ.

ఉ. విస్తృత నేత్రయుగ్మమున విస్ఫుటమైన ముదంబుగాఁ దనూ
నిస్తులవల్లియైన రుమ నిర్మల భూషణసూన రమ్యయై
ప్రస్తుతశీల తార తన బాహునఁగైకొని భర్త్రు సన్నిధిన్
స్వస్తిపురస్సరంబుగను బంపఁగఁ జేసెఁ బ్రణామ మంతటన్. 2

గీ. తిరిగివచ్చిన నవభూపతిం గపీంద్రు లెల్లరును బరివేష్టించి మొల్లముగను
దనుకు భక్తిని నతనిఁ గదర్చికొని నడచిరి పట్టాభిషేకమండపమునకును. 2

విజయభద్రము.

జయ ఋక్షరజసస్సుత! జయవానరాభినుత! కపిలోకపరమేష్ఠి! కదనభీకరముష్టి
జయజితానుగపాళి!జయప్రహితలోకాళి! వానరమహారాజవల్లభేంద్ర! జయ జయ
జయ రఘుక్షీరాబ్ధిచంద్రమఃప్రియసఖా! హనుమన్మహామంత్రి హార్దిక్యసుపరిఖా!
జయజయజయ యటంచుఁ జదివె మాగధకులము మఱి వెండిబెత్తాల మణి
కాంతులు వెలుంగ

అజితప్రతాపము.

కపిలోకమంత్రులు సుఖం బెసఁగన్ విపుల పీఠమునఁ బెట్టి యాతనిన్
కపురారతుల్ చెలఁగఁ గంజముఖీ సుపరిదీప్తకర శుభ్రకాంతులన్. 2

వ. పసిండి వెల్లగొడుగు పట్టిరి. బంగారుపిడులుగల తెల్లని చమరితోఁ గల వ్యా
నములు వీచిరి. సర్వరత్నములును సర్వబీజౌషధులును చెట్లపాలును పూలున
దెలిజరీపుట్టంబులును వెలిగందమును దావికల మెట్టతామరపూలును వన్యబహుగ
ధంబులును అష్టాపదంబును మధుగసర్పిస్సులును పెరుగు పులితోలు పందిచర్మ
పుఁబాదుకలును సుమనశ్శిలయును సంతరించిరి. పదునార్వురు వయసుకత్తెలుప
చ్చిరి. అంత యథావిధిగ బ్రాహ్మణులను రత్నవస్త్రభోజనమ్ముల సంతోషపఱచి
కుశపరిసీరమైన యుజ్జ్వలవహ్నియందు మంత్రపూతమైన హవిస్సు వేసి

ఆ. గజుఁడు గవయశరభగంధమాదనగవా క్షులును ద్వివిదమైందు లలఘుమూర్తి
హనుమ జాంబవంతుఁడును నళుండును నీల తారు లంబుకలశధార లొప్ప. 29

మంగళమహాశ్రీ.
హేమమయసౌధమున నెత్తయినకొమ్ముపయి హింగుళమ్మదుచ్ఛవుల చోటన్
హేమ విమలా స్తరణ హీర మణి మాల్యమయ హిజ్జల మనోజ్ఞ మగు పీఠిన్
శ్రీమహిత సర్వనద సింధుజల కుంభముల సీరపథరీతి నభిషేక
వ్యామిళితశేఖరుని వాలి యనుజాతు క్షితిపాలకునిగాఁగ నొనరింపన్. 30
తోఁక లెగిరించుచును దూఁకుచును వానరులు తోరముగ దంతముల హీహీ
పాకముగ నవ్వుచును బాహువుల నొక్కొకరిఁ బట్టుకొనుచున్ ముదము పట్టన్
రాక యెలగోలు జయరావములు సల్పుచును రాజ్యరమ నేఁడును సనాథ
త్వాకృతిగఁ బొల్చెనని యార్భటియు నారజము నారదముమీఁఱఁజెలరేగెన్ 31

గీ. ఇట్లు పట్టాభిషిక్తుఁడై హేళిసూతి కేళిదూతి విధా పరిష్కృత సుహాస
మంజులచ్ఛవిఁ గాంచె రుమన్ నమన్మనోజ్ఞలజ్జాముఖాబ్జ సంతోష మంది. 32

వ. మంత్రుల వంకఁజూచి యంగదునివంకఁ జూచి శ్రీరామచంద్రుని వాక్యసరణి
మనసులో నూహించి యిట్లనియె. 33

శా. ఈనా రాజుతనంబు మీ దయిన సౌహిత్యంబుచేఁ గల్గె నా
యేనోభావము విస్మరించితిరి మీ ధ్వైరాళధారాళ ధీ
స్థానంబుల్ పతి మీకుఁ గావలయు నీ తారేయుఁ డట్లైననున్
నేనైతిన్ యువరాజు కావలయుగా నేఁడంగదుండింతయే.

మ. మును పెంతున్నదొ అంతలేద యిపుడున్ భూమీశ భావంబునం
దున వాంఛాబల మొక్క హేతువున నిందున్ రాజు నైతింజుఁడీ
వనజాతాక్షుఁడు రామచంద్రున కహో వాదోడు చేదోడుగా
జనకక్ష్మాజను నెందుఁగాని వెదకించన్ స్వామిఁబొందించఁగా. 35

క. అది కాళఱంబు నే నంగదునకుఁ గాదన్న ధాత్రిఁ గైకొనఁగా నం
గదుఁ డందుచేత యువరాట్పదమందిన నాయెడంద బరువు తొలంగున్

క. ఈ యుత్సవంబులోననె యాయుత్సవముం ఘటింపుఁడన మంత్రులు మో
దాయత్తచిత్తవీథులు మాయురె యని యబ్రపడిరి మఱి యతనిదెసన్. 37

క. అంతట సుగ్రీవుండును సంతుష్టమనస్కుఁడగ్రజాత సుతునకున్
దాంతమహా శౌర్యధురా వంతునకున్ యౌవరాజ్యపట్టము కట్టెన్. 38

ఆ. ఇంకఁ బొగడినార ఢెల్లకిష్కింధయు మంచివాఁ డనంగ మంచివాఁడు
నిక్కువముగ ధాత్రి నొక్కసుగ్రీవుఁడే యంచుఁదోఁటఁదోట బంచఁ బంచ. 39

వ. తత్సంబంధ సర్వోత్సవములు పూర్తియైన నొక్కవినీత ప్రాతస్సంధ్యాసః
మున సుగ్రీవుం డపనీత రాజలాంఛనుండు నాంజనేయుండు శ్రీరామః
దర్శనంబునకు రాఁగా నందఱు నుపవిష్టులై యుండస్వామి యిట్లనియె

ఉ. ఏటికి రాజలాంఛనము లీగతి నూరక తీసివేయఁగాఁ
గోటితశోభఁ బెండ్లి కొడుకుంబలెఁ గన్పడుచుంటి విప్పుడున్
నేఁటికి సర్వభోగయుతు నిన్నును జూచి ముదంబు పొందితిన్
లోటొకయింత లేకయ తలోదరి నీవు సుఖంబుపొందుఁడీ.

క. నీరాజ్యలక్ష్మి యాశశి తారార్కముగాఁగ నుండుతన్ బ్రియసఖుఁడా!
దార పునర్లాభ నవ రమారూఢున్ నిన్ గనినను నట్లె తలఁచెదన్.

ఆ. నీకు భోగకాలమో కపిపరమేశ సతిని వెదకఁగాని జైత్రయాత్ర
పోవఁగాని కాలము నయోగ్యమియ్యది వచ్చుచున్నయదియు వర్షఋతువు.

మ. నదులుం దీవ్రతరంగ సంహతుల నైనం దాఁటఁగానీవు, భూ
మి దరస్పృక్పటు పంక కచ్చరము కంపించుం జమూరాజి శా
రదవేళంబలె సౌఖ్యయానసముదారత్వంబు దీపింపఁబో
దిదిగో నీకును క్రొత్త ధారుణియు శ్రీపాలా వరారోహయున్.

ఉ. కంపిత చిత్తవృత్తియును గానిదియెవ్వనికైన నాఁడు దుః
ఖంపడ నీకుఁ జెప్పితినిగాదె సమస్తవిధాల నేఁడు సౌ
ఖ్యంపడు వేళ నద్దియె మదాశిషమున్ హితమున్ దనంత నై
లింపము భోగ మబ్బినను లేదు సుమీ పరితోషమింతయున్.

క. ఇది భేదంబగు మైత్రి పదమందున నాకును బెఱవాని కనిష్టం
బొదవి చెడును బెఱవారికిఁ జెదరిన ధర్మమయి నాకుఁ జెడు సఖ్యంబున్.

మ. అన సుగ్రీవుఁడు మందహాసనిభృతంబౌ మోమునన్ రామచం
ద్రునిఁ గన్గొంచును నిన్ను నే నెఱుఁగనా దోషజ్ఞ చూడామణీ!
నిను లంఘించెడు నంతదాఁక గలదా నేర్పు భవద్దాస భా
వన కైకొన్నటువంటి నాకు సఖితా పర్యంత దత్తేష్టికిన్.

మ. ఒగి సింహాసనమందు నేనపుడు కూర్చున్నంతసేపున్ మఱిన్
మొగముంగట్టినయట్లు నీ విమలమౌ మో మచ్చునం గ్రుద్దిన
ట్లుగ భాసించెను నాకు వట్టి కఱుకుట్లుం దిందురే కమ్మ వేఁ
చిన యుత్తప్తశశామిష్టాన్నము పరిస్తీర్ణంబుగాఁ బొల్చియున్.

గీ. ఆకసంబునయందు వర్షాంబుదములు పలపలై యంత నంతనఁ దొలఁగిపోవ
జనకజాన్వేషణా పరిస్పందితంబు క్షితితలంబున వానరసేన నడచు.

గీ. మీరు కిష్కింధలోనికి రారు నాల్గు నెలలు ఋష్యమూకమున నా నెలవునం
దుందురా యనఁ బతి తలయూచి కాదు నా నెలవు సేతుఁబుసవణువనం

వ. తోడనువచ్చు నందఱం బంపించి యన్నదమ్ము లిద్దఱెపోయి సమీపప్రస్రవణ గిరి కందరాభాగమ్ములన్నియుఁ బరిశీలించిచూచి తుదకొక్క రమ్యగుహాదేశంబు చూచి సౌమిత్రితో నిట్లనియె.

చ. నతపరమాణురూపమ్మృదునాగరకుల్ పరమప్ప్రభావ దే
వతలు గుహావినిర్మితిని వాస్తువుచూచి మనోహరత్వ ము
న్నతముగ వాయువీచి చలనం బనుకూలముగాఁగ వెల్గు నా
గతి గలుగంగఁ జేసి రను కైవడి నున్నది వాసయోగ్యమై.

ఉ. ఆయత సర్వదోష పరిహారము గాఁగను చూడు పశ్చిమా
గ్నేయములందు నున్నతము నేలయు ముంగిట నీ విశాలమౌ
రాయి వితర్దికంబలెను భ్రాంత ధరిత్రి మహామహీరుహ
చ్ఛాయము నన్ని వీళ్ళలను సంతనపెట్టినయట్లు పొల్చెడున్. 53

ఉ. కష్టములేక యక్కఱయుఁ గల్గినయప్డె తెచ్చి కోను నీ
యిష్టమువచ్చినన్ని కుశలిచ్చట నున్నవి కోసితెచ్చుచున్
బుష్టిగ నల్లి శయ్యలుగఁ బూన్పఁగ వచ్చును పైఁ బయఃపరి
క్లిష్టత లేద పార్శ్వ విమలీకృత వాహినిఁజూడు లక్ష్మణా! 54

మ. చెలువొప్పంగను బర్వతోత్తర దిశాశృంగమ్ము నీలాంబుదో
జ్జ్వల చూడా కమనీయమై పొలుచు వర్షాలక్ష్మి యీ కొండలో
పలఁ గూర్చుండినయట్లుగా నుభయపార్శ్వస్వల్పలీలాఝురం
బులు బాహుల్ బలెనై గుహానివసనంబుం గొంగిటం బట్టెనాన్. 55

మ. విశదంబై జలజాతబంధుఁ బ్రతిబింబింపంగనై దక్షిణా
దిశఁ గన్పించెడు శృంగ మిద్ది సితదీధిత్యుజ్జ్వలామూన స
ర్వశ ఆదర్శముగాఁ గనంబడు వనీబాలా వియల్లక్ష్మల
ర్థశ ఉన్మీలితమైన స్వీయములు సౌందర్యంబులం జూచికో. 56

క. గిరిలక్ష్మి నృత్యవేళా పరిచంక్రమణంబునందుఁ బ్రావారము సుం
దర జఘనంబున యందున దిరిగెడుగతి చూడు మీ నదీవలయంబున్. 57

మ. కుహకుం దూరుపుదిక్కునం బరివహత్కూలంకష ప్రక్రియన్
తుహినాంబు ప్రవణంబుగా విమలపాథోవక్రలీలాకృతిన్
విహరించున్ లహరీ తరంగ వివహావిష్కార గోత్రాగ్ర ని
ష్కుహమై ముంగిటఁ బాఱు దేవతటినీ శుభ్రాంబు సందోహమై. 58

క. అతిశీతల మత్యుష్ణము వితతము మనదైన భూమి వింధ్యోత్తర మీ
క్షితి సమసుఖోష్ణశీతము నత పవనము వింధ్యదక్షిణాదేశమునన్. 59

చ. మన వనవాసమౌ తుదిసమల్ పది వింధ్యనగేంద్ర దక్షిణా
వనిఁ జరియించి యీ మృదులవాయుసుఖంబు నెఱింగి యెంతొయు

న్నను నివి క్రొత్త క్రొత్తపవనంబులుగాఁ గనిపించుఁ గొండ గొం
డను విమలౌషధీ గుణగణ ప్రవిభక్త తరంగసంతతిన్.

శా. ఈ యుత్తాలములైన వృక్షములు నాయీ సైకతశ్రేణులా
యీ యుగ్రోపలముల్ కపిప్రతతికై యేర్పాటుగాఁ జేసెనో
యా యబ్జాతభవుండు నూగుటకునై యందందుఁ దారాడఁగా
బాయంగా దొరలింపఁ జంచలతమః ప్రారంభసంరంభముల్.

క. భగవంతుఁడు చూపించెను సొగసగు దేశంబు నపుడు చూడనువలెఁ గ్రొ
మ్మొగిళులగమి కొండంచుల నెగచెదు రెన్నెలలనాటి నిభృతపుశోభన్.

ఉ. నా ప్రియ మాచరించుటకు నాయన! లక్ష్మణ! వానరేశుఁ డెం
తో ప్రియమొప్పఁ బంపిన వినూతన కుంభము లంటుకోక యెం
తో ప్రియమొప్ప నమ్ముల పొదుల్ జలపాత్రలుగాఁగ వాడె దీ
దీప్రపుభక్తి నీ యెడఁదఁ దెచ్చిన దెచ్చటి యచ్చసొమ్మురా!

క. నేఁడీ కాచిన యెండకు బోఁడిమి గుహ కనుక బ్రదికిపోయితి మంతః
క్రీడచ్ఛిశిరాంబువులుగఁ గూడిన చిఱునీటికుండఁ గూర్చున్నట్లై.

మ. పవళుల్ ఫెళ్ళున నెండకాఁచి విదలింపం బ్రొద్దు వాటారగా
నివతాళించిన గాలి క్రొత్తరఁగలై హేలాసరోజాత సం
భవముల్ తావులు గుమ్మగా విసరెఁ బ్రేమం బెల్లఁ బ్రొద్దుండ గా
నె వెసన్ దీపము చక్కఁబెట్టుకొనుమ స్నీతిం బ్రదర్శించుచున్.

చ. కనుగొను మీ తరుప్రతతి కాననమందున వెఱ్ఱిగాఁగ బూ
చినయది కామినీ విరహ సింధునిమగ్నుఁడ నైనఁ బైకి వ
చ్చిన బుడగల్ బలెన్ మునుఁగఁ జేయునిజాఁచి గ్రహింతురింతలో
తున వనరాజి నన్నడఁగఁద్రొక్కెడు నుక్కిరిబిక్కిరై చనన్.

చ. చివురులతోడ నెఱ్ఱవడి చిందిన యగ్నికణంబులై పువుల్
వనములు జ్వాలలై యుమియు నావన మింకను జెట్లు నిప్పులై
యివమయి పొల్చె రాతిగుహ యెప్పుడుపై మెఱుఁగుల్ కలట్టివా
రవుదురు దుష్టచిత్తు లొకఁడాడి మఱొక్కఁడుఁజేయుచున్ జనుల్.

మ. మన మిచ్చోటికి వచ్చినప్పుడు సమున్మత్తాకృతుల్ వానరుల్
కనఁగా వందలు వేలు వృక్షతతులం గన్పింపనయ్యెంగదా
కనుమీ యొక్కఁడు లేఁడు వాలివధయుంగా భీతముల్ లేచిపో
యెను దానర్థము నిట్లు చేసుకొనుసుమ్మీ లోక మే కార్యమేన్.

మ. ఇదిగో జానకి యేమి చేసినదయా యీ గాలి కా దేవి నా
యెదలో నిండిన వెచ్చనై విసరు దైత్యేంద్రున్ దశాస్యున్ మఱిన్
మదిలో నెంచినయంతఁ జల్లవడు నా మత్తుండు నీ గాలిఁ దా
నదియేదో భయపెట్టియుండుఁజుమి దౌరాత్మ్యం బనూహ్యంబుగన్.

చ. అనుదినముం బ్రభాతసమయంబుల వానరనృత్య మర్దళ
స్వనము వినంబడుం బ్రభువు వచ్చిన క్రొత్తయు నింకఁబోదు తాఁ
జనినను మాసముంబయిగ సంతసమందుటకే యతించు నెం
దనుకను జీవుఁ డచ్చపుముదంబునయందుఁ దనంత భ్రష్టుఁడై 70

శా. క్షోణీకన్యక నాకు నిక్కము లభించుం దాను రక్షఃపతి
ప్రాణంబుల్ హరియింతు నే నని తలంపన్ దక్షిణాంసంబు ని
ద్రాణంబైనది మేలుకొన్నటుల స్పందం బేచునిక్కంబుగా
క్షోణీకన్యకఁ జంపలేదుకద యా క్షుద్రుం డనాక్రాంతిమై. 71

గీ. అన్న! నిన్ను నొక్కఁ డడిగెదను బ్రదికి యున్నవారు దివికిఁ జన్నవారు
స్వప్నమందు నొక్కసారి తోతురె! నాకు జానకియును దండ్రి కానఁబడిరి. 72

మ. నిభృతాక్షంబుల సర్వకానన మృగానీకంబు వీక్షించునై
రిభమున్ వ్యాఘ్రము రోహితంబు వృకమున్ ఋక్షంబు సర్వంబు వీ
త భయాకారముగాఁగ నయ్యది మృగేంద్రం బట్టులే వానర
ప్రభులం దెవ్వడు చెప్పఁ పోల్చెడు మహారాజాధిరాజాకృతిన్. 73

శా. మేలై సీతయు నీవు వచ్చితిరి నామీఁదన్ బ్రియంబొప్పగన్
మీలో సీత హరింపఁగాఁబడియెజుమ్మీ! యద్ది నీవైనచో
నేలా నా బ్రదుకేమికావలయు నీ యీ సేయు ధారాసవ
ర్యా లాభంబున నేమి కూర్పఁగలదన్నా! సీతయున్ భీతమై. 74

గీ. గాలి కీరీతి నూరక కదలిపోదు వాఁడు కైలాస మెత్తినవాఁడు వాని
నోర్వఁగల నన నవ్విపోదో జగంబు ముగ్ధుడవు నీవగుట సరిపోయెఁగాక. 75

మ. మరియుం జూడుము మంపువెన్నెలల గ్రీష్మం బోట నీ రాళ్ళని
ర్భర తీక్ష్ణాతప తప్తముల్ పవలురే ల్తద్వహ్నులం జిమ్మెడున్
ధరణీ కన్యకతో వియోగభరమై తాపంబు కల్పింపఁబో
వరయన్ గొండను డిగ్గిచూడు శిశిరాహ్లాదంబు కల్పించునో. 76

ఉ. కార్ముక సాధ్యమైనయది క్ష్మాసుత నాకును నప్పుడిప్పుడున్
మర్మ మెఱుంగఁజాలని యమాయకుఁడన్ దొలినాఁటి శైవమౌ
కార్ముకమందె యీ కిటుకు గల్గు నెఱుంగఁగ లేకపోయితిన్
శర్మము లేదటం చిపుడు జాలి వహించిన లాభ మేమిఁకన్. 77

క. నావలనఁ జచ్చెఁ దాటక నా వలననె మంథరామన స్ఫురిసిపడెన్
రావణుభగిని యబ్బైనది స్త్రీవధదోషంబు నన్నుఁ జెందినదయ్యా! 78

చ. తన సతి విప్రయోగమునఁ దాత గతించె గతించెఁ దండ్రియున్
దనయువియోగ తాపమునఁ దాదృశనిర్భరగాఢశీలురై

చను కులమందు నాదయిన జన్మము కష్టము నేను నేనుగా
మనియెద నాకుఁ దండ్రియును మానిని యీగతి లేవు బంధముల్.

వ. ఇట్లు శ్రీరామచంద్రుండును. 80

చ. చిలగడదుంప లియ్యవియుఁ జెల్వుగఁ గుమ్మనఁబెట్టి తెచ్చితిన్
సలలితహేమవల్లు లివి సంగతముల్ మధురేక్షుఖండముల్
పొలుపుగఁ జెక్కు తీసితిని ముక్కలు చేసితిఁ దామరాకు దొ
న్నెల జలముల్ గ్రహించితిని నిర్మల మంజుల వాహినీ లఘుల్.

ఉ. నీవు వశిష్ఠశిష్యుఁడవు నీ వఖిలజ్ఞుఁడ వాత్మ వేత్తవున్
నీవు చరాచరాఖిలము నిర్వృతి కార్ముక లస్త్రకంబునన్
నీవును ముఖ్యార్తిమంతుఁడవు నిర్మలవైదికధర్మరాజికిన్
నీవు మదాత్మచంద్రుఁడవు నేఁటికి భోజన మారగింపవే. 82

మ. నదులుం గాలువ లడ్డుకొన్నటుల నన్నా! నీవు సుగ్రీవుపై
మదిలోఁ బ్రేమము కల్గినన్ గడువుగా మన్నించితీ మాసముల్
ప్రదరానేక విదారితాఖిల దిశాపర్యంత రోదోంతరా
స్పదుఁడై కాలము పొగనిచ్చెదవు భాస్వల్లోక ధర్మంబుగన్. 83

మ. ఇది రేవిచ్చటనే దిగన్వలయుస్వామీ! నా బుజంబందు నొ
ప్పిదమౌ బాహువు సాఁచవే రఘుకులాబ్ధిస్ఫారచంద్రోదయా!
కదియున్ ఛీతములై ద్రుతోచ్చలిత లంఘస్ఫాలనోద్దీన స
మ్మద ప్రస్థిత పయోవిహంగమ గరుద్వాగ్జిష్ణువుల్ నీరముల్. 84

ఉ. అగ్రజుతో విరోధమయినప్పుడు నంతును వంతులేని కో
పగ్రహణంబుగా మనినవాఁడును వారి వధాంతమందునన్
శిగ్రువువోలె మెత్తపడి చెందిన దుఃఖమదెంతకాదయా
యగ్రజుపుత్రుఁడన్న యెడఁ బ్రాణములైనను వీడునట్లుగా. 85

శా. తార్క్ష్యోలుఁడు నేఁడు చెందిన సముద్య ద్రాజభావంబునన్
మీఁదౌఁ గ్రిందగు నీదుకార్యమును విస్మృత్యర్థ్య మందించినన్_
గా దౌనంటకు వీలులే దటులనే కానిమ్ము నష్టమ్మునున్
లే దున్నాఁడొక శూరసాధువు భుజాశీలా మహాశానుఁడై. 86

సీ. నడచుచో నీవు నీనడక యందము జాన కీ దేవివోలెనగ్గించిచూచు
పలుకుచో నీవు నీపలుకునవ్వడిలోని పాఖువున భరతుఁడువోలెఁజొక్కుఁ
గనినచో నీవు నీ కనుల కాంతులయందు మునిసమూహమువోలె మునుకలాడు
నవ్వుచో నీవునీ నవ్వువెల్గులయందుఁ దాత సుమంత్రునిరీతి వెరుగు

గీ. అతఁడుపుంరూపబ్రహ్మచర్యంబు మూర్తిమంతమగుభక్తిపాండిత్యమహితమూర్తి
యతఁడుజానకివెదకుఁదానతఁడుకాక వెదుకఁగలవాఁడు వేఱొండు పృథ్విలేఁడు.

మ. అతఁడున్ నేనును గల్గ నీకును నసాధ్యంబించు లేదిద్దరన్
దితిజాతుల్ వదికోట్లమందిని సమర్థింపంగ నీ వౌదువున్
క్షితిజాతంగనిరా నతండు, గొనిరాన్ శ్రీమూర్తి వీ వున్నతో
న్నతు లింకేమిది నిద్రపోఁగదవె యన్నా! రాత్రియైపోయెడున్.

ఉ. లాలితమూర్తులై యతిబలా బలులుండిరి భోజనంబు ని
ద్రా లవమున్ దొలంగినను దానికి నేమి సుషుప్తిఁగాంచినన్
భూలలనాసుతన్ మఱచిపోదువు కొంచెము సేవు నిద్రలోఁ
గ్రాలిన నింద్రియోపరతి కాదదినీకుఁ బ్రమాప్రమాణమై. 89

ఉ. భాగ్య పుమాకృతుల్ కరుణవాదులు కర్మఫల ప్రతిక్రియా
యోగ్యములైన యాపదల నొందిరి తాతయుఁ దండ్రియున్ మనో
యుగ్యపుఁబగ్గముల్ విడిచి రూరక జాలిమెయిన్ బ్రతిక్రియా
యోగ్యము నీకు వచ్చినది యొప్పగ నీవును నాత్మవాదివిన్. 90

గీ. అంత యుపకార మందినయట్టివాఁడు అంత సంతోష మందినయట్టివాఁడు
తాఁగృతఘ్నుఁడుకాఁడు మార్తాండసూతి యాదుకొనుఁగష్టమునమనకైనవాఁడు

మ. కపిసైన్యంబు చనున్ సముద్రవిలుఠత్కల్లోల మాలాకృతిన్
విపులాశా సకలస్థలంబులను నన్వేషించు సీరధ్వజా
ధిక కన్యామణిఁ జూచివత్తురు మఱిన్ దృప్తారులైనట్టియ
ప్రపులం జంపెదు సీతఁ బొందెదు ధరా రాజ్యమ్ముకై సేతువున్. 92

చ. దశరథరాజువోలె నరుదార సహస్రములైన వర్షముల్
ప్రశమిత దుఃఖ ధాత్రి పరిపాలన సేసెదు నచ్ఛధర్మమున్
విశదముగాఁగ నింపెదవు విశ్వజగద్రమణీయ రూప స
ర్వశుభమనోజ్ఞ మూర్తివి ధరాసుత తప్పక వచ్చునీగతిన్. 93

గీ. మన మనుష్యయత్నంబున మహితనూజ కనఁబడదయేని యెల్ల లోకంబులకును
గుమ్ము వెట్టెడునట్టి నీ కోపవహ్నిఁ దాళుకొనఁగలరయ్య రుద్రాదిసురలు? 94

శా. వల్లిసక్తదళాకృతిన్ విధుతమై పాల్పంచుకొంచుండె నీ
ముల్లోకంబును నీదు దుఃఖమున నా ముమ్మూర్తులున్ శారదా
వల్లీ సాగరకన్యకా గిరిసుతాంబా విప్రయోగవ్యథా
కల్లోలాకృతులై జరింతు రిఁక దుఃఖం బేల నీ కిచ్చటన్. 95

వ. ఇట్లుగా లక్ష్మణుండును జరించుచుండ గ్రీష్మంబు ముదిరి. 96

గీ. అతితరోష్ణతాజనిత నిర్యాసకముగ ప్రస్రవణశైలగత వృక్షపంక్తి ద్రస్సె
జానకీ విప్రయోగ నిశ్వాసకముగ గండశిలలందు రామచంద్రుండు డస్సె. 97

గీ. సమద సామజ బృంహితచ్ఛటలు లేక కాననంబులు నిశ్శబ్దకంబు లయ్యె
నిశ్వసత్సుప్త భుజగరాణ్నికరమునను కందరాభూములు సశబ్దకంబు లయ్యె.

గీ. ఎచ్చటో కానకోనలో నెండిపోని వడియ డొక్కలో మృగరాజు వవ్వళించె
సిమసిమచ్చటా బాష్పవిక్షేపముగను ధూర్వహము సూర్యకాంతమ్ము నిర్వమి

గీ. పైని సలసలఁ గ్రాఁగి లోపలను శిశిర నిభృతముగ నుండె శైవాలినీర్ఝరి
లోన సలసలఁ గ్రాఁగుచుఁ బైనశిశిరచారువుగ నుండె శ్రీరామచంద్రమూ
క. ఒకచోట నుఱిమె మఱి యింకొక చోటను మబ్బుపట్టె నొకచో మెఱసెఁ
జికిలి యొకమబ్బు విరిసియెసకమేచెను వనవరాహ సంసారమనన్.

క. ఏకినవి దూదిపింజెలు నాకాశముగాఁకఁ గుప్పలయి నట్లుండెన్
మూఁకలుగ దక్షిణాశానీకాశ సుధాక సాంద్ర నీరదచయముల్.

సీ. వర్షేందిరయుఁ గేశపాశమ్మునందలి మెఱపుఁబూవులు చూపె మేదినికిని
ధారుణీసతియు నందము మెచ్చినట్లు చిక్కని కుక్కగొడుగులుగాఁగ నవ్వె
నెక్కడికక్కడి కెండించి తరురాజిఁ గానలోపలఁ గానరాని దొంగ
పసిమియంతయు నేడు బయటఁబెట్టి వియత్తు గుర్తించికొని పట్టుకొనెఁ గుభ
గీ. ఎడమొగము పెడమొగమైన యిలయుమిన్ను
లయు పునస్సమాగమము పుల్కలుగ నిలయుఁ
జాటుమంజుల వ్యాహార సరసవర్ష
ణములుగా మిన్నులయును బంధములుచెలఁగె.

సీ. గజదైత్యు పచ్చిరక్తపుఁ గళాసముకానవయ్యె సంధ్యోగ్రనాట్యములయందు
విస్పష్టముగఁ గానిపించెఁ దోమాలియ ·వలువన్నెపూ ల్విష్ణుపదమునందు
నష్టదిగ్గజరాజ హోరిఘీంకారముల్ విననయ్యె నఖిలదిగ్వీథులందు
గనులకుఁ గనిపించెఁ గదుఁ బ్రాణవిధుత మాయారజ్జువులును రోదోంతరః
గీ. వర్షఋతురాజు శిశిరసంభారములు పయోధరంబులు హరిధనుస్సురుముల
వానధారలు వేళాభవంబు లగుచు గనులకు నతీంద్రియపుశక్తి కలుగఁజేసె.

చ. తొణఁకిసలాడు నందములతో వినువీధికి వచ్చితానునున్
మిణుకుచునున్నభార్యయును మేఘుడు జంటగనున్న రామల
క్ష్మణులనుజూచి యా మెఱపుఁజక్కగఁ బ్రక్కగఁదూగిరమ్మునాన్
రణితము చేయఁగా గలసిరాదది జానకిలేని సామ్యమై.

సీ. ఆ కొండరాళ్ళును నా తాటి మొవ్వలో నాగిరిశృంగమ్మునా మ్రొయిళ్ళు
మెట్లవు మొయిళుల మీఁదుగా విద్యుత్తు కడుఁదేలికైన మార్గంబు కలుగ
నర్చిస్సహస్సు పక్షాయనంబులును సంవత్సర రవిచంద్రమసులు గాఁగఁ
గ్లిష్టమార్గంబు కల్పించిరి సాంపరాయేతరం బయ్యు బ్రహ్మోష్టిఁ గలుగ
గీ. వర్షఋతురాజు సులభసోపానపంక్తి రసమయాపరిచ్ఛిన్న సామ్రాజ్యమునకు
నవనవమ్ము విద్యుద్దర్శనంబు గలుఁగుఁదతగవాక్షంబులందున దంపతులకు.

చ. దళముగ వానపాటు గిరితట్టునఁ బట్టిన తేనెపట్టుపై
నళికుల ముదృ9మదృ9మణమై మఱి వ్రాలఁగఁబోయి వారికం

దళముల తాపుచేఁ జెదరినం జనుజుమ్మను ప్రోఁత వర్షమ
ర్దళరవయుక్త వేణునినదంబులకున్ శ్రుతిపోసె నాఁజనెన్. 107

క. అలనాఁటి స్వాతిబిందులు ములకలుగా జలధి ముత్తెములుగా నైనన్
వలి నేఁటి యార్ద్రబిందులు పులకలుగానయ్యె నడవి ముల్లలు గాఁగన్. 108

క. ఆ మిడిసిపాటు నెండల లో మిను జను వార్ధిజలములోఁ జిక్కినవో
సౌమిత్రిజటాభారము పైముత్యము లొలుకఁబోసె వారిదచయముల్. 109

ఉ. ప్రోషితభర్తృకల్ నవఝరుల్ నినమొన్న ప్రసన్నమూర్తులున్
వేష సితాంబరల్ వినయవిస్తృత భావలు సాధుగమ్యలున్
ఘోషలు వేగముల్ వికట కూలము లుగ్రకషాయరూపశై
లూషలు నేఁడు, ధూర్తమగు లోకము మంచి దినాలు వచ్చినన్. 110

ఉ. గాలికి గంధవత్త్వమును క్ష్మాకును జల్లని స్పర్శ నీటిమే
ఘాలకుఁ దేజ మా మెఱపుగా నగు నగ్నని శైత్యభావము
న్మీలితసృష్టిభూతగుణమిశ్రత కీ ఋతురాజె గౌరవో
ద్వేలుఁడు వీనితో మొదలుపెట్టియ యుండును గల్పకల్పమున్. 111

శా. కీలించెన్ బసిపచ్చపాగకొసమై గేదంగికుచ్చుల్ విడన్
లీలన్ వన్నియకాని గోర్బడము తాల్చెన్ వ్రాలు నున్నంజలన్
గ్రాలన్ దర్దురనూపురంబులును ధారాకంకణంబుల్ వనీ
కేళీ ముగ్ధకిరాతుఁడీ యెవఁడొ సాగెన్ వర్ష మాసాకృతిన్. 112

క. పవమానుఁడై యసలు పెక్కువ వాఁగులఁ నేర్చి కొనినాఁడో వా
యువు తరఁగ బురదై సివమెత్తినయట్లుగా నసేవ్యుం డయ్యెన్. 113

ఉ. గాడిన కొండపార్శ్వపు టఖాతపు బెల్లను మబ్బుగుంపులున్
బూడిచి వేయ నేలయను బుద్ధి మహాభుజగంబు వర్షపుం
దాడనబాధ మారుతద్రుతంబుగ దూఁకెను నాగలోకపున్
వాడలు చేరఁగాజనిన వర్షమహోజ్జ్వల మూలధారనాన్. 114

ఉ. భూమికి డిగ్గి యింద్రధనువుల్ పరికీర్ణములైన యట్లుగా
సామజ దంతకాంతులు ప్రసారిత సారమయూర పింఛముల్
హేమ సవర్ణమౌ పువుల నెజ్జనికాంతులపూలఁదంగెడుల్
కోమలతా నిధానములు గుంటలఁ బూచిన నీటి ప్రబ్బలుల్. 115

సీ. ఒకమబ్బు గిరిశృంగ నికటమ్ము విడిపోదు క్ష్మాధరేంద్రుని కంటఁగ్రాఁగినట్లు
ఒకమబ్బు గిరిపాద నికటాన జీరాడు మన్నింపఁ బ్రార్థించు చున్నయట్లు
ఒకమబ్బు గిరిమహేశ్వరకటిస్థ యూఁగాడు సంభోగ శృంగార చలితయట్లు
ఒకమబ్బు గిరిపంచ నూరక తిరుగు నిరాకృత యాస నల్లాడునట్లు

గీ. తానొ యేఁడాది కొకసారి కానిపించు నవ మనోజ్ఞుఁడు దక్షిణనాయకుండు
మబ్బుకన్నె లిట్లొందుట యబ్బురంబె పరమ శృంగారమూర్తియౌఁ బ్రస్రవణుఁడు.

శా. ఆకీర్ణాంబుసటాకవార్షుర మృగేంద్రారావమున్ కేకిరా
ట్కేకారావము మత్తసామజ ఘటాఘీంకారమున్ వాన హో
రేకాకారముగాఁగ మన్నతపు స్థాయిన్ రాగముం బాడున
ట్లై కన్పించెను మేఘ రంజనిని వర్షానేహ ముత్కంఠియై. 117

గీ. అన్ని తలుపులు మూసికొన్నట్టి యింట నప్పుడప్పుడు సుంత గవాక్షములను
తెఱచినట్టులు పడమటఁ దెఱపియిచ్చి యెఱ్ఱవెలుఁగులు సంజల నేగుదెంచు.

గీ. తన గుహాప్రాంగణంబునందునను నిలిచి యంచునం జారు వాన హస్తాంగుళులను
జూచిభయమున శ్రీరామచంద్రమూర్తి వెనుకకుందీసికొనెఁ జేయివెచ్చనగుట. 119

గీ. కమలినీకాంత కన్నులు కనులకలక వచ్చినట్టులు తెఱపుడు పడకపోవె
మండు టెండలు తొలినాడుమఱలినపుడె ధాత్రి నణగారినదిబ్రహ్మదండిమొక్క.

ఆ. వ్రస్సి సగము నేల రాలిన నేరేడు పండు కానిపించెఁ బాంసురాశి
మదిరచేత నూత్నమాంజిష్ఠకాంతుల కనులతోడి శబరకన్యవోలె. 121

శా. జంబూ పక్వఫలంబు లర్ధదళన శ్యామారుణంబుల్ ధరా
సంబాధంబుల మృత్స్నుశంబుల నాగిన్ సౌమిత్రి తా నేఱి శు
ద్ధాంబుప్లావితముల్ పొనర్చి కొనిరా నార్యుండు సేవించె నే
త్రంబుల్ చల్లన తియ్యనైన రుచు లందంబెల్ల దీపింపఁగన్. 122

గీ. స్వామి ప్రియముమీఱ జంబూఫలంబుల నారగించి నవ్వినంతఁ జూడ
ధరణితనయతోడఁ దాంబూలసేవనం బాచరించినట్టులయ్యె మొగము. 123

గీ. చిదికివందలు వేల్పుండ్లు చితచితలుగ ముసరుకొంచును భసలముల్ మూఁగుచుండ
ఘాసవర్షాంబుపంకంబు కలఁచ, నమృతహ్రాతమథనభూమియయ్యె నేరేళ్ళక్రింద.

ఉ. మబ్బులలోనఁ గ్రమ్మబడి క్ష్మాధరమున్ గనరాకయున్నఁదా
నబ్బురమంద ముక్కలయి యవ్వియు జంగమభావ మంది వె
ల్లుబ్బున గంధవారణమహోన్నతరూపమునం జరించు నా
మబ్బులు విచ్చిపోవలయు క్ష్మాధర మున్నదా లేదా చూడఁగా. 125

సీ. జీరాడుమట్టలు జీబులుఁగంఠదేశములందుఁ బులిగోళ్ళు చరమ్ములుగ
మౌళిభాగములందు మహిత పత్రంబులు విస్తీర్ణరమ్యముల్ పింఛములుగ
కంఠదేశములదాఁక నపత్రకములౌట ప్రావార పరిహీణ భావముగను
బండిముగ్గినయట్టి పండ్లగెలల్ గళస్థములైన గాజుపూసలునుగాఁగ 126

గీ. తాళవనములు శబరసంతానములుగ నంబుదవ్యాజ వనవరాహముల వేట
నిలిచి భావించుచున్నట్లు నెగడె వాన కాళ్ళులను బల్లెములు గ్రుచ్చి కాఁడవేసి.

మ. ప్రకటాంభోధర శైలవాహిను లభివ్యాప్తంబుగా గిర్యుప
త్యకయందొప్పిన యింద్రకార్ముకము నంతంబందు సౌమిత్రి నీ
ళ్ళకునై వాహినియందు డిగ్గి నవహేలామూర్తి భాసించె మ
స్తక రత్నాంశులు మింటిదాఁక విహరించం బొల్చు శేషాహినాన్ 127

క. ఎఱుపచ్చడంబు ముక్కులు కఱుదున వేణ్యంతములను గైసేసినటుల్
చిఱుతసెలయేఱులంచుల ముఱకముగాఁ గొండగోఁగుఁ బూవులుపూచెన్. 128

క. గిరిధాతుపార్శ్వ మేఘోదర రక్తచ్ఛవులుచూచి దావాగ్నిమతిన్
విరియించిన పింఛమ్మును మరలన్ ముడుచుక మయూర మహిపతి సొలసెన్.

మ. తమకుం గల్గిన మేలు లే దరులకుం దాపైన కీడెంచి మో
దమునుం గాంతురు కొంద ఱీ కలువ లుద్యచ్చంద్రమోదర్శనం
బమరం బోదు సరోజషండములకా నాపత్తి వీక్షించి చి
త్రముగా రేల్చువ లొక్కటే ప్రమద ధారా శ్రీవికాసంబులా. 130

ఉ. వానరభల్లుకంబులును వర్షము రోమచయంబు చొచ్చినన్
మేను విదల్చికొంచుఁ గుసుమించిన నవ్వులు సీదరింపులుం
గా నటనా మనోజ్ఞ పరికల్పిత లంఘనకుంచనంబులన్
గానల సంచరించెఁ దరుకాండములందునఁ బాయ రాచుచున్. 131

చ. అడవుల జాముక్రిందట జలాహరణార్థము వచ్చినప్డు వం
దడుగుల లోఁతునం జనెడు నా ఝరి యిప్డు కొండమట్టమై
విడివడి పాఱుచున్నయది వెక్కసమయ్యె సుమిత్రబిడ్డకున్
గడువడి నేగి పత్రపుటికల్ వెస నింపుక వచ్చు నంతలో. 132

గీ. వానజోరునఁ గురియుచోఁ బక్షులెల్లనెచటి వచటివి తమగూండ్ల నెసక మెసఁగ
గూఁడు లేనిది కాఁబోలుఁ గొమ్మకొమ్మ గాఁగ నఱచెడు నొక్క యేకాకి కాకి.

చ. అలహరిణీ వశానుగములై చను రోహిత వారణంబులన్
చలిత నతోన్న తాధర లసత్కర కామయమాన వృత్తులన్ _
మెలఁగ గుహానివాసపుసమీప ధరాస్థలిఁ బాఱఁబ్రోలు ద
వ్వులకును లక్ష్మణుండు రఘుపుంగవుఁడుం గనుసన్న భీతిచే. 134

గీ. అసలు తేనియ త్రావిన భసలచయము కామచరణమ్ము పట్టఁ బగ్గాలులేవు
కడిమిపూఁదావి చిమ్మిన గాలిచేతఁ గామ పరవశ మయ్యెను గాననంబె. 135

మ. ధరణీదేవిసుతామనోహరుఁడు ముగ్ధస్వాదుభావుండు సుం
దరుఁడౌ శ్రీరఘురామమూర్తి యసమానంబైన యోర్పానె ని
ర్భర వర్షాజలరాశి క్రమ్మకొన దుర్గప్రౌఢజీవుండు త
త్పరిచర్యాపరమార్థరూపము సుమిత్రాసూతి వప్రంబుగాన్. 136

చ. మొలచెనొ లేదొ పెల్లడవిముస్తెలు ముట్టెల దున్నిపోయఁ బం
దులు మలువానలుం గురియ నూత్న వనార్ద్రము ప్రాంత విత్తనం
బులు తలలెత్తెడుం గడిమి మోదుగు తంగెడు నన్ని వృక్షముల్
తొలి హరిపోత్రి ధాత్రివలె దోఁటల నెత్తుచు నీ వరాహముల్. 137

చ. గిరిగుహయందు బిట్టయిన గ్రీష్మమునందునఁ జల్లనై సదా
విరిసినయట్టి వర్షముల వెచ్చనయై సుఖ మయ్యె స్వామికిన్
బరమ మహాస్త్ర దేవతలు పాలితకాంతులు దివ్యలై రహిం
తురు గుహ రామచంద్రుని తనూచ్ఛవి కమ్ముడుపోయినట్టివై. 138

క. ఎంతటి మబ్బులు క్రమ్మినఁ గొంత యెచటొమిన్ను తెలుచుకొనియే యుండున్
వింతవెలుఁగైన కిష్కింధాంతఃపురి దీపకాంతులైనను జిమ్మన్. 139

గీ. అంత శబ్దరహిత మర్ధరాత్రంబుల రెండు సవ్వడులు చరించుచుండు
నుర్వియందు మేఘునుఱుముల మ్రోంతయు మింటరామునను జువింటి మ్రోంత.

వ. వర్షర్తువున శ్రీరాచంద్రుఁడు మేఘమ్ములోని మెఱుపుఁగాంచి రావణాపనీయమా
నయైన సీతయంచుఁ దరురాజి జార్చు నీటి బొట్లు సీత కన్నీరంచు నేలవ్రాలు
బలాకామాల తదపనీత ముక్తాహారమంచుఁ బ్రాదేశమాత్ర ప్రదేశ పుంజీభూత
శక్రగోపంబులు సీత తలలోని రాగిడియంచుఁ బరిపరివిధంబులఁ బ్రలపించి
సౌమిత్రి చేత స్మారయమాణ యోగవిద్యాగురుం డయి యిట్లనియె. 141

గీ. అధ్యయన కాల మియ్యది యద్రియును గుహాముఖంబులఁ జేయు వేదాధ్యయనము
రహి నుదాత్తానుదాత్తస్వరంబు లొప్ప వానధారలన్ జందెముల్ వేసుకొంచు.

క. పితృదేవతల సమభ్యర్చితులం గావించుచుండుఁ బృథ్వీపతి స
న్మతి భరతుఁడు మాతృగణార్పితుడై సమ్యక్క్రియా నిరీక్షణమందున్. 143

ఉ. కైకమ యెంతచేసె నుపకారము బ్రాహ్మణకర్మయందు న
స్తోకముగాఁగ రక్కసుల త్రొక్కిడియై చను దక్షిణాపథం
బాకులమయ్యె దైవతవిహారము సాగెడు నేఁడు నద్దియుం
గాక దివాకరాత్మజుఁడు కామినితో సఖుఁడున్ సుఖించెడున్. 144

క. మనవలన నంత యుపకృతి కనినాఁడుకదయ్య మఱలఁ గావింపఁడటం
చనియెదవా! యబ్బ! కృతఘ్నుని చనులోకములు గుత్తగొను నిరయములై.

శా. ఓయీ రావణుఁ డెంతయేనియును దుష్టోద్యోగి వాఁడెచ్చటో
యా యున్నట్టి స్థలంబునున్ దెలియఁగా నైనంత సాయంబునుం
జేయంజాలఁడొ నన్ను జానకి యదాక్షిణ్యంబునం బాయుచుం
బోయెంగాని నిజంబుగాఁ గపికులంబుం బోయి యాచింతునా! 146

గీ. న్నాల్గునెల లింత దుఃఖంబునకును సిద్ధపడితి నన నాతఁ డరుదెంచి ప్రణతుఁడైన
యపుడు చూడలేదా వాని యాస్య మద్ది చూచు చనలేకపోయితిఁజుమ్మి నేను.

గీ. అమృతమయ ప్రేయసీ తనుయష్టిమథన సులభజనితజ్వలన పరిశుష్యమాణ
శిశిరభావుండు ఋతురాజశేఖరుండు వర్షఋతు వాతనిన్ సుఖంపడగనిమ్ము.

మ. అవనీదేవి సుతాసమాగమన పర్యంతోగ్రభావుండు వీఁ
డవు వర్షర్తువు జానకీ విరహభావాంభోధి నిష్ఠుండు ఘో
ర విషాకారుఁడు రెన్నెలల్ గడచి యౌరా! యేమిసేయున్ సఖుం
డవు సుగ్రీవుఁడు నింతలోఁ బనుచు సైన్యంబుల్ దిశావీథులన్. 149

మ. వివృతాస్యుండయి లక్ష్మణుం డనియె నుర్వీరక్షణాబ్ధీ! సఖుం
డవు సుగ్రీవుఁడు నింతలోఁ బనుచు సైన్యంబుల్ దిశావీథులం
దవనీకన్యక నీవు తెత్తువు దిగంతాశార కీర్తిప్రభా
నవముగ్ధాకృతి వీవు కాదటె యనంతా! ధర్మమార్గాకృతీ. 150

మ. అనుచున్నంత మొయిళ్లు మింట నవకుల్యల్ ధాత్రియందుండమం
తన నల్పారక విచ్చిపోయెను వియన్మధ్యస్థలిం బాసి మె
ల్లన దూరాశలు చేరఁజొచ్చినవి యల్పంబుల్ పయోదాళి చి
క్కినవై యేళ్లును బంకమెల్ల దిగఁద్రొక్కెన్ దీరదృశ్యంబుగా! 151

గీ. ఉఱుమదు వినీలకాంతులు విరియదు రవి
శశుల యుదయాస్తమయములు చాఁదుకోదు
అల్పజలదంబు లుబ్బిగా నాదుకోదు
సద్దు మణఁగారినది యాకసంబు తాను. 152

ఉ. రాచిన క్రీడనోత్సవ పరంపరగా రవిచంద్రు లంత దోఁ
బూచులనాడి రంబుజ సమూహముతో నునుఁ గల్వపూలతో
వాచి మొగంబు పెక్కువగు వర్షపునాళ్ళల మోహనాతప
శ్రీ చెలువారు వెల్గుల హసించుచు సంచితకామభావులై. 153

ఆ. నదదమోఘములయు నదులయు సెలయేళ్ళ యొందువిఱిగుకామమొందువిఱుగ
సూచనంబులేక సుగ్రీవుఁడేపారె నిలయుఁగ్రొత్త కామినులును గ్రొత్త. 154

ఉ. తారకు వాలి బాహుబల దర్పమునందున నెట్టి బుద్ధియో
నీరజబంధుసూతి మతినీతిపదంబున నట్టి బుద్ధి యె
వ్వారికి జీవభావమునుబట్టి యొకానొక కోర్కియుండు నా
కోరిక రాజనీతి మదకుంజరయానయునైన తారకున్. 155

ఉ. ఆయెడ నన్నపోయిన ననంతరసోదరుఁ బొందు దేవర
న్యాయము నంత ధర్మముగ నంగదునిన్ యువరాజుసేఁత ధా
త్రీయుతనీతిపాలన కృతి ప్రవణాభిహితార్థనా సమా
చేయుత యమియుం గలసి తెచ్చిన యొపదలయో తారకున్.

క. అటు రుమయును నిటు తారయు ఘటియించినయట్టి మోహగంధమ్ము
నటియించెను సుగ్రీవుఁడు రటన మఱిన కామవాగురా మధ్యమున్.

చ. కడఁగి యతండు సేయు నుపకారము పెక్కువచే నతండు మి
త్రుఁడనిన బుద్ధి ఫెక్కువయి రోష మదెట్టుల నుండుఁ దానెఱుం
గదు రఘురామునందుఁ బ్రభుకప్రముఖాబ్జము స్నిగ్ధభావమే
కదునెఱుఁగున్ రఘూద్వహుని కార్యమునందుఁ బ్రమత్తుడౌటకున్.

చ. చెలువల కుంకుమార్ద్రముఖసీమలయందున రెండుసంధ్యలున్
లలనల వచ్చకప్పురపు లాహిరినవ్వుల రేలఁ జందనం
బుల మెయుపూఁతయందు చినముల్ గడపున్ ధరణీ భరంబు మం
త్రుల నిడి కామతంత్రవిధురుండయి నీతికళా విదూరుఁడై.

శా. ఆనీతంబులు నర్ధరాత్రములయం దాఖీలముల్ లక్ష్మణ
జ్యానిస్వానము లందఱున్ వినెద రేకాకారమోహాపగా
శ్రీనిర్మజ్జితమస్తకుం డయిన సుగ్రీవుండు తానొక్కఁడే
గానీ యంతటి యూరునందున వినంగాలేనివాఁడుండకన్.

ఉ. సమ్ముఖమందుఁ బోవుటకుఁ జాలక యాజ్ఞయు లేమిచే నల
భ్యమ్మగు రాజదర్శనకృతార్థులు మంత్రులు రామచంద్ర కా
ర్యమున వ్యగ్రబుద్ధులు భయాత్ములు రాజయినాఁడనంగ మో
దమ్మును లేకయుండెదరు తామరసాప్తసుతేద్దృశస్థితిన్.

చ. అతి కరుణాపయోనిధి యహర్పతిశిష్యుఁడు సర్వకార్య సం
గతిచతురుండు మారుతియు క్ష్మాతనయాహృదయేశ కార్యసం
గతమతి తానుగాఁ జనియె క్ష్మాపతి యంతిపురంబులోనికిన్
హతకరణప్రవృత్తిఁ బ్రతిహారులు కాదనలేక యుండఁగన్.

శా. గేహాంతస్స్మిత డోలికాగతుఁడు సుగ్రీవుండు తారా రుమా
బాహాలగ్నశరీరయష్టి మదిరాబంధూకనేత్రుండు ని
ర్వ్యాహశ్రేణిక జాఱుచుండఁగ శిరస్స్వాగించున్ నర్తకీ
నేహాగీతిక లాలకించుచును బొల్చెన్ గామదేవాకృతిన్.

వ. అంత హనుమంతుఁ గంతువైరియంతటివానిఁ గాంచి నేహాగీతికలాగిపోయి కీశ్రేణి వీఁగిపోయి తారాహస్తచాలనంబున వారాచోటు బాసిపోయిరి. రుమ నంతఃపురంబునకుఁ జనిన నాంజనేయుం డిట్లనియె.

గీ. బయటసంధ్యలుతిరిగెదుఁబక్షములునుదిరుగుచున్నవి మాసముల్ తిరుగుచుండె
వార్షుకములైన మాసముల్ వదలిపోయి కదలుచున్నవి శారదికములు నెల

చ. సతియు జయంబు తత్కృతము సౌఖ్యముకీర్తియునుం గులక్రమా
గతమగు ధాత్రి యన్నియును గల్గెను కల్గిన వే ప్రమాణసం

గతి నుపయోగ పెట్టబడఁగావలె దాని నెఱింగి సేఁత యూ
ర్జిత మధికంబు కాఁగలుగు చేఁత తదన్యము చెట్టసేఁతయై. 166

చ. కలిసిన యిద్దఱైన చెలికాండ్రు పరస్పరకార్యకారకో
జ్జ్వల సమయంబు లాడికొని వాఁడొకరుండు స్వభాగమందుఁ బ్ర
జ్వలితముగాఁగ జేయఁ బెఱవాఁడును శిష్టమునం బ్రమత్తతం
జెలఁగఁ గృతఘ్నుఁ డాతఁడని చెప్పను జేయనుగాదె యేరికిన్. 167

గీ. కడు నతీతమైన కాలంబు కలిసిరా దున్నవేళ మేలుకొన్ననైన
నొక్కొకపుడు ఫలమునుండదు తఱి నిద్రయుడిగి మేలుకనియయుండవలయు.

ఉ. ఎంతయొ దాఁటిపోయినది యిప్పటికైనను లేదు మిక్కిలిం
గాంతముగాఁగ మేలుకొను కాలము దాఁటును వాహినుల్ తట
ప్రాంతములందు గేరఁగులకై వడిఁ దెల్లవడెన్ దిగంతముల్
సుంత వినీలమేఘములు సూపెడు స్వల్పతటిద్విళక్షముల్. 169

మ. తమ చాపాంతములన్ దిగంతముల సంతాపింపఁగా జేయు దు
ర్దమ బాహాబలధుర్యులై యొకఁడు మిత్రత్వంబు నీకింత భ
ద్రముగా నీయెడఁజేసినారు తమరై తారుం బయోరాశి నీ
రము నింకింతురు ధూర్తజీవన విశీర్యన్మార్గణానర్గళుల్. 170

శా. నీయం దాయన కింత జాలి ధరయున్ నీరేజపత్రాక్షియున్
భూయోనూతనముల్ సుఖంపడఁగనీ పొమ్మంచు మిత్రత్వ రే
ఖాయత్తంబగు బుద్ధి నాల్గునెల లాహో భూసుతాయల్లక
వ్యాయామంబున డస్సిపోవుటకునే నంగీకృతిం జేయఁగా 171

ఆ. ఎవఁడు మిత్రకార్య మెగుబుజంబులఁ దాల్చు నాదిభోగి పడగ నవనింబోలె
నతఁడు పరమయోగి యతఁడె విద్వాంసుడు నతఁడె సర్వజీవనౌషధంబు. 172

ఉ. వీరులు వానరుల్ గలరు విజ్ఞులు నీ కనుసన్న వేచుచు
న్నా రఖిలావనీభరమునన్ ధరణీ తనయా గవేషణో
దార మనీష విక్రమ శతారులు వేగ వియత్థగాత్ర సం
చారులు నీరజాప్తకులచంద్ర మహః కలితాదరాంబుధుల్. 173

క. నే నుంటి కలద యష్టదిశానేక ప్రచండబాహువగు చమువు నృపా
జ్ఞా నిర్భర తీవ్రప్రతిజ్ఞా నిశితాక్షము సహస్రశఃకలితంబై. 174

ఉ. పుణ్యము నీకువచ్చు శివపుంగవు మై తెలిడాలుగా యశో
గణ్యత నీకుఁగల్గు హితకార్యము సేయుట లగ్గుగాదె యా
పుణ్యము వేల్పువీటికిని నిచ్చెనవంటిది రామచంద్రుఁడా
రణ్యకుఁ డౌచు నీకును శరణ్యుడు కావుట యెంత భాగ్యమో! 175

వ. అట్లు వినుచున్న సుగ్రీవుండు క్రమవర్ధమానశ్రద్ధాకుండయి తారా భుజ
బునమున్న హస్తాగ్రంబు తీసికంటిమంకెనవన్నె నందివర్ధని వన్నియకా నీవిష
వచ్చినవాఁడ వెప్పుడు రారా దంతకాంతంబైన మేల్కొనుకాల మ్మేల దాఁ
నిచ్చితివి. శ్రీరామచంద్రుని సఖ్యంబు నీ సేఁత తత్కార్యనిర్వాహణ
నీసేఁతకాదే. అ యన్నదమ్ముల ధనుఃకళాపాండిత్యమ్ము నే నెఱుఁగనా
యిట్లనియె.

శా. హాలాపానము, తార, శత్రుదళనం బాయన్న కీమూఁడె స్వ
ర్వేలాభోగము లీ కపీంద్ర చలితోర్వీదేశి సంగీతముల్
హేలామోహన వానరీ నటన సాహిత్యంబులుం బట్టవు
ద్వేలాకారము బూజుపట్టినది యీ విద్యాప్రపంచంబునన్.

మధ్యాక్కరలు.
అని నీలుఁ బిలిపించి చతురు నఖిలకార్యార్థములయందు
మన సేన లెన్నిదిక్కులను మసలునో మఱి యంత పాలు
రనుగూడి మన వీడు చేరరాను వారం బిద్ది గడువు
గను నొసంగితి రానివాని కంఠంబు ఖడ్గకృత్తమగు.

అని హనూమంతు నారసి మహామంత్రి! యంగదుం డీవు
చనుదెంచు సర్వసైన్యంబు సవదరించను వీళ్ళు సేయఁ
దనరార దుముదారులకును దళవాయి తండంబులకును
ననయ మనికినీపతుల కాజ్ఞగా నరయంగవలయు.

జనకరాట్కన్యామణీ లసద్గవేషణకోస మెపుడు
వినిపించు నాజ్ఞామహోగ్రభేరి వెన్వెంటనే కదలఁ
జనునట్లు వెల్లెడ సర్వసైన్యంబు శాసింపవలయు
ననుచు సుగ్రీవుండు చనియె నంతఃపురాంతస్థలంబు.

ఉ. అంతకుమున్నె శ్రీరఘు కులాంబుధిచంద్రుడు విచ్చుమబ్బులున్
బ్రాంత వళక్ష వాహినులు భాసి వికాసి సరోజ షండముల్
కాంతములైన దిక్కులను గన్గొనెఁ జీఁకటినుండి వెల్తురా
ప్రాంతము చేరినట్టులుగఁ బ్రాణము తీరిక చెందినట్టులున్.

చ. వెలయఁగ నంతకంటె మనువెన్నెల లెక్కువకాని యాతపం
బులు సుకుమారముల్ వెలుఁగు మొత్తము లచ్చని వచ్చకప్పురం
బులు పొడిచేసి దిక్కులను బోసినయట్టులఁ బొల్చె రాచయం
చలగమి మానసంబు కలుషంబయి దక్షిణదిక్కు వచ్చెనాన్.

మ. తెలిమబ్బుల్ మినువాక నుర్వులన నేతెంచెన్ మనోజ్ఞాకృతుల్
తెలియంచల్ తెలియిజ్జికానలును గుండేళ్లున్ మఱిన్ జంతువుల్
పలితంబుల్ కొనిముచ్చెరంగిడని పూర్వం బాఱఁగాఁబెట్టిన
బులు సూర్యాతపపీడులం దునిచినటుల్ పాలె నందంబులె.

మ. చలితోగ్రానిల ధూత పాతితములై స్వస్వత్వవర్ణావనం
బుల లేఁతాకులు తూలిపోయినయటుల్ పాల్పేది వర్షాదినం
బుల స్వాఃస్త్రీ ల్వలిపంబులుం దడిసిపోఁ బొల్పార బాలాతపం
బులలో వానిని నాఱఁబెట్టిరనఁగా బొల్చెన్ సితాంభోదముల్. 184

గీ. స్థూలములుబాధపెట్టునుస్థూలములుగ సూక్ష్మములుబాధపెట్టును సూక్ష్మములుగ
వర్షకాలాణువులు స్థూల భావములును శారదికములు పరమసూక్ష్మములు చూడ.

వ. అట్టిశరత్తునందుశ్రీరామచంద్రుండు ప్రతీక్షాభావతీవ్రంబులైనకన్నులతోనిట్లనియె.

క. మన మున్నామో లేమో కనుగొనుటయుఁ బట్టలేదు కపిరాజునకున్
దనదగు మనపని యేమాయెనో మన మిచ్చోటనుండి యేమైనామో. 187

ఉ. దిక్కులకేమొ తెల్వియరుదెంచెను వానికి వచ్చినట్టులే
దక్కట! భార్యతో సుఖము నందుచునుండిన యప్పుడైనఁదా
నొక్కతలంపు రాఁదగునె యుర్విజఁగూరిచి వానరోజులన్
జిక్కనికౌఁగిళుల్ విడువ సేగియ యందము నేఁటి కేమగున్. 188

గీ. నిజముగాఁ గ్రొత్త బిచ్చగానికిని బ్రొద్దు తెలియదన్నట్టు లున్నదీ తీరుచూడ
శరదృతువు సాగివచ్చె భాస్వరముగాఁగ సాగి సుగ్రీవుఁడరుదెంచు జాడలేదు. 189

క. పగ యడగించి ధరిత్రియు ముగుదయు ననుదాని కధికముగఁ జేసితి నా
కగుపడ డయగారిం జేయఁగబోయినఁ దుదకుఁ గోఁతి యైనట్లుండెన్. 190

గీ. అగ్నిసాక్షికముగఁ జేసినట్టి చెలిమి కోరి తామింతగా నార్పుకొందు రేమి
నిప్పుతోఁ జెలగాటలు నిక్కువముగఁ గొంపమీఁదుగనై తెచ్చికోలుగాక. 191

చ. భృశపరిణామదుష్టముగఁ బెద్దయు నేర్చు మనంబు తత్కృత
ఘ్నశవ మయో పిశాచములునుం జని తాఁకవు వానిచన్న క
ర్కశ నిరయంబునం జనవు కాకులు గ్రద్దలు వానికంటె బా
లిశపరముండు ధాత్రిపయి లేఁడు తనంతన మూలదైత్యుఁడై. 192

చ. కడుఁ దనకైనవారికిని గాక పురంబున నుండి తండ్రి చే
నడవుల కంపఁగాఁబడి కులాంగనఁ బాసి మతేమొ గొప్పరా
యఁడు తను నాశ్రయించితి నటంచును లోఁకువయైతి వానికిన్
నడచుచుఁ జూచి యెవ్వనిని నమ్మవలెన్ గలికాలమట్టులన్. 193

శా. వాలిం జంపిన యంపకజ్జకు సమీపంబందు నేగన్ భయం
బీలోకంబున కింతగర్వమును పై నింతైన యశ్రద్ధనే
నేలా యప్పుడు జాలిపొందవలె నీ యుప్పీ విచారంబు నే
నేలా పొందవలెన్ దయాగుణఫలం బేనాఁటి కిట్లుండునే? 194

క. నావంటి యమాయికుఁ డెవ్వఁ డీవిధమునఁజేసికొంచునే యుండును నా
యే వేధను నాయంతటఁ గోవిదమణి నేను చేసికోనో చెప్పుమా. 195

వ. ఇట్లు శ్రీరామచంద్రుండు లేఁతవెన్నెలలు ప్రావారంబునందుండి గ్రుచ్చుకొం
చున్న పూచికముల్లులుగా బాలాతపంబులు జటాభారంబున భుజంబులఁ బ్రాఁకు
చున్న యరుణపిపీలికలుగా వెక్కసంపడుచునిట్లనియె. 196

ఉ. ముక్కలుముక్కలై యమర భోగచయం బవదాత వర్ణ మే
దిక్కనయందు రాలిపడుతీరున నున్నవి రాజహంసముల్
ముక్కుల తెక్కలం దరుణముల్ మఱి చేతను లన్నయట్లుగా
నక్కట! తున్గి నవ్వుడు నవాధిక రక్తము క్రమ్మినట్లుగా. 197

మధ్యాక్కఱ.
ఓసి మదమరాళగమన! యువిదా! పయోదాసితాల
కా! సౌరకార్ముకభ్రూ! ప్రకాశితాకాశాలగ్న!
యోసి మత్ప్రాణాధికా! మహోగ్రదైత్యోర్వీనాథుండు
సాసూయుఁడై వ్యర్థకోపజడుఁడు నిన్ జంపలేదుకద! 198

మ. తనరుం బోషణఁ బుట్టినింటవలె నుద్యద్వర్షలన్ గ్రొత్తవ
చ్చినదౌ యౌవనమందునన్ గిరిసరశ్శ్రీజంఘు దఘ్నాంబులం
దున బంగారపు వన్నెయై కలమవెన్నుల్ పొల్చె కింశారుమో
హనముల్ పచ్చని సంజలన్ నలిచినూఁగారున్ వయోదేహముల్. 199

తరలము.
కలమ జంఘ ధరిత్రిసంభవ కంజలోచన మోహనో
జ్జ్వలిత చారుతనూవిలాసిని బంభరాయితవేణి నా
వలను బాసి మఱెందుఁబోయెనొ వర్ష వేళ వియోగినీ
జ్వలనవేళ మఱేమి యయ్యెనొ చండరాక్షసకోటిలో. 200

ఉ. ఈ నది తీరభూమి నసితేతర మోహన కాశ సూన సం
తానము విచ్చెఁ గాలవసుధాపతి పోయెడు జైత్రయాత్ర హే
లా నది శంబరాశ్వీక దళవ్రజ మస్తక లగ్నచామర
శ్రీనిభృతంబులై పరవశీకృత బాల నవాతపంబులై. 201

అశ్వగతి.
కాశ సుమాభ దృగంచల క్ష్మాతనయామణి నా
కాశమునందున రక్కసి కైకొని యేగెఁగదా
యీశుఁడు కాల ధరాపతి యెట్లుఁ జనున్ మిథిలా
ధీశుని కూఁతు జయించి దితివ్రజఁ దెచ్చునొకో. 202

చ. పతులకు నాఁదటన్ గుసుమపాత్రల దేవెలనింపి యిచ్చు నా
పతులును సంతసంపడఁగ బంధుర గీతిక లాలపించు గీ

శ్చతురలు సర్వమైన పరిచర్యలు చేయును దేంటికాంత లా
పతులకుం గొంపురమ్మునకు వచ్చిన క్రొత్తందనాల మక్కువన్. 203

మధ్యాక్కఱ.
మత్పరిచర్యామహోద్ధి మహిజాత మైథిలేశ్వరుని
సత్పుత్రి నా సేవలెల్ల షట్పదీ సదృశ చేసెడిని
హృత్పుటస్థితమధుకుల్య యెంతయేసీ ప్రేమమీఱ
మత్పరాకృత కర్మ నిట్లు మహిజాత మాయమైపోయె. 204

శా. వల్మీకంబుల లీనమై చనిన యీ వర్షా దినంబుల్ లతా
గుల్మా చ్ఛాదితముల్ శరద్దినములున్ గుంభీనసస్త్రీల్ కృతే
హ ల్మందానిల సంచరత్పరిమళ వ్యాసక్తలయ్యెన్ శర
ద్గుల్మవ్యాజి వినీల మేఘ విహరత్ క్షోణిస్థ సౌదామినుల్. 205

కవిరాజవిరాజితము.
అహిపతివేణిక నాననచంద్రిక హారితనూలతఁ బ్రాణపదన్
ముహురవనీతను భూమిసుతామణిఁ బొందుదు నాయసువుల్ గలుగన్
విహృతి పొనర్చెదు విస్ఫుట వహ్నిక విద్ధహృదంతర వీథులలో
బహుదినబాధలు పాసి చనంగను బ్రాణములైనను బాయవుకా. 206

చ. కహకహ నవ్వి యీ బకము క్ష్మాతనయామణి విప్రయోగసం
దహదమృతాత్ము నన్ను గగనంబున నిల్వక పొఱుచుండె నీ
విహగము దైత్యజాతి కను వే చిఱుమీనును ముక్కునన్ గ్రహిం
చి హనన బుద్ధినేగెడు విశృంఖలమై మఱి నేను చూడఁగన్ 207

రుగ్మవతి.
మీనదృశన్ నామీఁదను గోపం బూని చనన్ నే నొందుట యెట్లో
తా నవశన్ దైత్యాంబుధి మగ్నన్ గానన భగ్నన్ గాంచి వలగ్నన్. 208

ఉ. ఏ ముని సీతకున్ జనకు లెట్టులొ యట్టులు ప్రేమ గౌరవ
శ్రీమహనీయమూర్తి హితిచెందని తూణములన్ ధనుస్సు తా
నే ముని యిచ్చె నాకుఁ బరమేశ్వరుఁడేముని దక్షిణాశయం
దా మునితోఁచెదుం గలుషితాంబుచికిత్సకుఁడ ప్రమేయుఁడై 209

నారీనుతము.
ఓ సీతా! కుంభోద్భవోద్యన్మునీంద్ర వ్యాసక్తచిత్తా యిటువచ్చినావే
వే సాధ్వీ! వద్దన్న విన్నావు కాదే యాసన్నమౌ నాపద యట్లు త్రోయన్. 210

వ. వర్షర్తుభావంబు కాలంబునువదలి తన్నుఁబూనినట్లు వినీలకుటిలభ్రువు, సితదంత పంక్తియు శబలజటాభారుండునైన లక్ష్మణుండు మాటిమాటికిఁ గిష్కింధత్రోవ చూచుచుఁ దదనుకూలాస్త్రదేవతాభావనా విశేషంబున శ్రీరామచంద్ర విరహో ద్దీపక వస్తుచయంబుల నిశితత్వంబు తగ్గించుచునిట్లనియె. 211

క. త్రవ్విన కొలంది దుఃఖము త్రవ్వక లే దింతయును ధరామృత్తువలెన్
నివ్వటిలుచున్న దుఃఖము దవ్వులకును జోపవలయుఁద్వాద్భుశులు ప్రభూ! 212

గీ. చంద్రునకు వెన్నెలంబోలె జనక దుహిత నీకు ననపాయిని మహోవనీ మహేశ!
యవనియు మిథిలాయోధ్యలు నడచిదైత్యవసతియునునల్పములుతదావాసముగ.

ఉ. నీవు వశిష్ఠశిష్యుఁడవు నీవు సమస్త తపస్విరాట్తపః
సేవధి వెల్లదేవతలు చెందిరి నీమనమందు యోగవి
ద్యావధియైన సృష్టి భవదద్భుతదేహము నీకు దుఃఖరే
ఖా వివశత్వ మేమిటికి గాఢసమాధి పరిచ్యుతంబుగన్. 214

ఉ. లుంఠన మేదు యోగపద లుబ్ధకు సీతకు సేగిలేదు వై
కుంఠమునందు నున్న రమకున్ ఘటియించిననైనఁ గాని వై
కుంఠునియందు స్రంసనము, క్షోణిసుతామణి కెందు నీదెసన్
గుంఠముగాని సుస్థితికిఁ గొంచెపుఁ బాటు ఘటిల్ల దెన్నఁడున్. 215

వ. పార్వతీ పరమేశ్వరులు సీతారాములన్నవి దాఁటి సృష్టిలో నిజమైన ద్వంద్వస
మసనము లేదు. ప్రభూ! మన్నింపవే యని మఱియు నిదిచూడుము. 216

మ. పదునాల్గేండ్ల వనంబు కొన్ని నెలలన్ బర్యాప్తిరేఖా సమా
స్పద మీలోపుననే దశాస్యమథన క్ష్మాకన్యకాయోగ సం
వ దయోధ్యాగమనంబులున్ జరుగుఁ దప్పంబోదు త్వాదృఙ్మహా
స్పదన ప్రౌఢ చరిత్ర యింకొకగతిన్ సంధింపఁ బోదెన్నఁడున్. 218

ఉ. చిత్తయమంబు హ్రాసమును జెందఁగ నీయకువే సహాయ సం
పత్తియు నేర్పుమైఁ బొసఁగు మాదిరిఁ జూడుము కల్గియున్నదే
కొత్తయుఁగాఁగ నన్నియును గోఁతితనంబును గల్గెఁగాని తా
నుత్తముఁ డాతఁడేది మఱియున్ ఘటియిల్లునొ దానఁ గ్రొత్తయై 219

గీ. అన్నియును జెప్పి తనయును నన్నగారిదైన యాకృతిసామ్యంబునవసరంబు
మాట నదియొండుచెప్పటమఱచినాఁడు మఱపుమిక్కిలియంతియే మంచివాఁడె.

క. అనినన్ రాముఁడు నాస్యంబున నూతన మందహాసముల కందళముల్
కనిపింప మరల నరిమెడుఘనమై యారీతిఁ జెప్పఁగా దొరఁకొనియెన్. 221

చ. వెలయు మయూర ముక్తములఁ బింఛములన్ వనమెల్ల దోఁచు మ
చ్ఛలపురివోలెఁ గాననము సన్నగ లోఁకువ చేసె నన్ను ని
మ్ముల ధరణీజ నన్ను విడిపోయినఁ గామిని వంక చుట్టముల్
వెలఁదియు వీడిపోయినను వీరు చరింతురు కానియట్టులన్. 222

గీ. అక్కటా వనీసతుల రజోవకీర్ణ పులిన జఘనంబులందునఁ బొందియుండె
నమునువారులు మానస హంసరాజి సరఁగు కానుమునకు హద్దుపదులేదు. 223

మ. శరదౌజ్జ్వల్య విభాసి వృక్షపరితశ్శాఖా సమూలాంత భా
సుర పత్రాంతర వీథికా వినిసరత్సూర్యాతప క్రామణో
పరిశుష్కంబులు వన్యభల్లుక మహోవ్యాఘ్రాది జంతూజ్జ్వల
త్ఖుర ఘట్టానుపదాల్ప గర్తములు పాదూహీను బాధించెడున్. 224

ఉ. గవ్వలు పూని పందెములు కచ్చుటకై తొలిజామువేళ తా
రివ్వనఁ జేతిలో గలపరించినటుల్ కలవింక సంతతుల్
మవ్వముగాఁగ జంక్రమణ మండలవైఖరిఁ బర్యటించెడున్
గ్రువ్విన చిన్నసంకువుల గోలకహారము నూఁచినట్టులున్. 225

ఉ. స్నానముచేసి శుద్ధవసనంబులు తాలిచి సంజవన్నె బొ
ట్టూని విపక్వశాలివన ముజ్జ్వల మోహన పారిజాతపున్
సూనములూని కాలపురుషుండును శ్రీహరి మేలుకొంటకై
తానయి వేచియుండె సముదార సమర్చ పొనర్చ నెంచుచున్. 226

మ. ప్రకటోర్విజ సిత ప్రసూన భర సంభారోజ్జ్వలద్వేణి చం
ద్రికయన్ సన్నని తెల్లచీరను మెయిం దీర్చెన్ మనోజ్ఞంబుగా
రకమౌ చందన వాయులిప్తయు వియత్రావార శుక్లాభిసా
రిక యీ యామిని యెందుఁబోయెడిని నారీరత్న మీయత్నమై. 227

ఉ. ఈతఁడు నేను దేవతలనే పరిపోషణచేయుచుందు మ
ట్లే తనయందు నేనును మఱీతఁడు నా దెస మైత్రి పూననాఁ
జేతమునందు నాకు దయచేయఁడు చంద్రుఁడు వర్షవేళయుం
దీతనితో సమానముగనే పరితప్తుఁడనైతి నేనునున్. 228

ఉ. మ్రోఁతలుపెట్టు బంభర సమూహపుఁ దేనియజల్లువాఁడు సం
ఘాత లతాంతపున్ మెఱుపుమొత్తమువా ఁడసితాంగుఁ డుద్వహా
ద్వాత నిశాత ధారుఁడు లతాంత ధనుష్కుఁడు వీఁడౌకండు ని
ర్యాతుఁడు క్రొత్త వర్షఋతురాజువలెన్ శరదాగమంబునన్. 229

గీ. చంద్రహంసలు సితమేఘ శైవలినులు తారకాసూనములును జ్యోత్స్నావిపక్వ
శాలికాస్తంబములు నాకసంబు ధాత్రి తెల్లనై సత్త్వగుణమె సందీప్తమయ్యె. 230

శా. పరమోద్దీప్తభుజాపరాక్రమనిధుల్ వైరాయమాణుల్ పర
స్పరబద్ధస్ఫుట మత్సరుల్ నరపతుల్ సాధింపఁగా నొక్కరొ
క్కరిపైఁ బోయెడు కాలమియ్యది నదీకాండంబు తార్యంబుగా
ధరణీభాగము సైన్యఘట్టన సహత్వం బూని యేపారెడున్. 231

గీ. ఇంతవఱకును జాడలే దే మనవలె నేను చెప్పినదే మఱి నిజము కాను
వలయు లేకున్న యెడల నీపాటికైన రావలయుఁగాదె యెన్నున్న రాచపనులు.

మ. టకటాం కాతనికోసమై యెదురు చూడంజూడ నాకున్ నిమే
షకముల్ కూడ యుగంబులై చనెడు వర్షావేళయుం దే ప్రతీ
క్షకు నాలోపల నున్న యో ర్వఖిలమున్ సంప్రావణంబందె నా
యెకిమీఁ డెంతటి జాగుచేసినను దానిపాటికే రావలెన్. 233

ఉ. నిక్కముగాఁగఁ జూచినను నేఁబడు తొందరకంటె నాతఁడే
యెక్కువగా బడన్ వలయు నీతఁడు సర్వగుణాకరుండటం
చొక్కఁడువాఁడు చెప్పెమతియొప్పని ముక్కు మొగంబులేని వాఁ
డక్కట! నేను నమ్మితిన యంత వృథాచనె నాల్గు మాసముల్ 234

చ. గతము గతమ్మ వాఁడవును గా దనునట్టిది తేల్చుకోవలెన్
ద్రుతమతి నీవు పోయి యొకత్రోవకు వచ్చునొ రాఁడొ కార్యస
న్మతమతిపూఖి వెంటనె కనుంగొని రమ్ము విచిత్రమౌ పరి
స్థితి ననుఁబెట్టినాఁడు వ్యథచెందెదఁ బోయినకాలమెంచుచున్. 235

చ. ననుఁగృపఁ జూడుమంచు గపినాథునకున్ వచియింపుమయ్య నేఁ
దనకును రాజ్యమిచ్చితిని దన్విఁని గూరిచిపెట్టినాఁడ న
మ్మినఁ జెఱుపంగ నాకమును మెచ్చదు నీకును గూడిరాదు రా
మునకును గోపముం బఱచి ముందుకురాఁ డెవఁడున్ ధరిత్రిలో.

గీ. అన్నకాఁడెట్లుతానయ్యెనట్లె మఱియుఁదానుకాఁడన్నకొడుకగుదండనీతి
నదియ ధర్మమార్గంబు శిక్షార్హ మేను భరత భూపతి కార్యనిర్వాహకుఁడను.

చ. ఉపకృతిపొంది దానిఫల మూర్జిత భోగము నందుచుండి ప్ర
త్యుపకృతి చేయవచ్చుసరి కుప్పరమున్ గనుచుంట యింత న్యా
యపుఁబనికాదు నాఁడెలుపుమా! రిపుమారణచాపహస్తు ని
ష్కృపునిఁ బొనర్చికోకు మనుమీ! వినిమీలితచిత్తవృత్తివై.

క. ధర్మపరిభ్రష్టంబగు కర్మ సమస్తంబు మంటఁగలుపుటకు ధను
ష్కర్మారంభము నాదియ ధర్మము లవమైనఁ గాఁడు తానని చెపుమీ. 239

చ. సఖితకు సాక్షిగానగు నుషర్బుధుఁ జూచి క్షమించితిన్ వియో
గ ఖరవిదారణోగ్రతయుఁగా బొనరించినయట్టి దానికిన్
ముఖమును నద్ద మున్నయవి పొల్పుగఁ జూచుకొనంగవచ్చు న
ప్ప! ఖరుఁడు దూషణుండు తమ వాలియు వారిని జూడవచ్చునున్. 240

గీ. ఎదిరిపక్షమ్ము సాధువై యెసఁగెనేని వందరెట్లు సాధువులము వారికంటె
నెదిరిపక్ష మసాధువై యెసఁగెనేని వంద రెట్లసాధువులము వారికంటె. 241

వ. అదివఱకుఁ దానెన్నడెఱుంగనంతటి యీ యన్నగారి కోపంబు చూచి సౌమిత్రి
జానకీ విరహాగ్ని తీవ్రత నెఱింగి సుగ్రీవునందుఁబట్టరానంత కోపంబు రా
వానరుఁడు సాధువ్రతమునందు లేఁడు. [illegible]

బుద్ధిమాలి గ్రామ్యసుఖము లందు మరగియున్నాఁడు. ఇదిగో నేను వానిని
బోయి వధింతునని ధనుస్సుఁబూని యల్లెత్రాడు మ్రోయించి. 242

మ. కనలుం గన్నులఁ బోఁక త్రొక్కిన భుజంగంబట్లు నిల్వంగ నం
తన కాంతార నివాసదేవత లనంత ప్రౌఢకోపుం గనుం
గొని భీతాకృతులై నటుల్ పవన సంక్షుబ్ధాగ్రశాఖంబుగాఁ
జనిరా మిన్నులయందు లోనద్రుచు భాస్వత్స్వాణు ఘూర్ణంబుగా. 243

చ. కడువడి రామచంద్రు దశకంధరుపైఁజను జైత్రయాత్ర చొ
వ్పడు ననుకూలతా కలన భంగములేమి యెఱింగి వార్తవు
చ్చెడు వనిమీఁద నవ్వల వసింపఁగ నింద్రుఁడు పంచినట్టి హె
గ్గడులు తలంచి కొంతిపురిఁగల్గిన దోసమె. మేలు నామదిన్. 244

చ. ప్రభువగు రామచంద్రునకు వచ్చినఁ గోపము భూతసంతతుల్
విభుఁడు హరింపనిమ్మనుచు వెక్కసపాటొకయింత లేక శాం
త భృతమనస్కుమై చను ననంతక్రుధామతి లక్ష్మణుం గనన్
సభయతఁ గంపమందును విషణ్ణ మనస్కములౌచు భూతముల్. 245

మ. తనకున్ వచ్చిన కోపమేమొ యెఱుఁగున్ దా నంతకోపమ్ము నం
దున నీ సృష్టియెడన్ దయాగుణ సముద్యత్స్వార్జ్జలాత్ముండగున్
జనకక్ష్మాతనయా మనోహరుఁడు, శిష్టంబైన లోకంబు వ
చ్చిన కోపంబున విస్మరించెదరు సృష్టిన్ దత్సమాకృష్టులై. 246

గీ. అందుచే రామచంద్రుఁడిట్లనియె నాయనా! యదింతకోపంపడకోయి మఱియు
నేగి నిజముగాఁజంపెదవేమి? మనకుమనకుఁగలిగిన స్నేహంబుమాటచూడు.

ఉ. ఆ భరతుండు నీవును మహానియతాత్ములు సోదరుల్ ధరి
త్రీభరమందుఁ గామనిరతిం గన రెవ్వరు, చూడఁగా సతీ
లోభము చాలచెడ్డది తలోదరి దూరగమై మఱేం బున
ర్లాభముగల్గు కాలపుబలంబున కాఁగుటయంచు మన్నదే! 248

గీ. చతురుపాయంబులనుటలోఁజరమములువృథా సమస్తంబుసామసాధ్యంబెయగున
బుద్ధిపూర్వకముగ ధర్మబుద్ధి పరిహరించుటొక్కటి యది విస్మరించు టొకటి.

క. ఆ హనుమకు నాతనిపై మోహమ్మున్నది ప్లవంగ భూపతియంచున్
మోహమ్మున్నది నీకును నా హనుమవయిన్ విచిత్ర మనుబంధముగన్. 250

శా. ఈ కాంతారమునందు వానరమటం చిన్నాళ్ళుగా లేదు శా
ఖాకీర్ణమ్ముగ వ్రేలుచున్నయవి నేఁ డా భీతియున్ మానెనో
కాకిచ్చోటికిఁ గ్రొత్తవేమయిన రాఁగా నైనవో పోయిర
మ్మాకిష్కింధ యథార్థముం దెలియకేలా గుబ్బిసల్ పొందఁగన్. 251

ఉ. అంగలు వేసికొంచుఁ గుపితాకృతియైన సుమిత్రబిడ్డ సా
రంగ మృగేంద్ర భల్లుకధురా భయభాగపసర్పణంబుగా
సంగత రామకోప ఝర సారణివోలెఁ బ్రదీప్తకార్ముకో
త్తుంగభుజుండుగాఁ బురముత్రోవఁజనెన్ ధరణీ వికంపనన్. 252

ఉ. క్రూరముఖోగ్ర కార్ముకము కొప్పను గాంచి వనీభుజంగ సం
వారము వేఁడొవైరి తమపై కురగేశ్వరుఁడెత్తివచ్చు నా
దూరధరిత్రిదేశములఁ దోఁకలపై నిలుచుండి దూరముల్
చేరినయంత నూరుపులుచెందు ధరా నమితోత్తమాంగముల్. 253

వ. అంత, భూరుహప్రస్తరంబులు హస్తంబులఁగీలించి కిష్కింధాపురీ ముఖద్వారోభయపార్శ్వస్థ గిరిశేఖరంబుల మహావానరంబులు విహ్వాలించిన సాజ్యాహుత సముగ్రహవ్యవాహనుంబోలె సౌమిత్రి పులకిత జటాశేఖరుండై జ్యాప్రసారిత హస్తుండైన నవిపాటిపోయి. 254

మ. భయసంధానిత ధీకులౌచు వినిపింపంబోవ సుగ్రీవు, వి
స్మయి, మైరేయ విఘూర్ణమాన నయనచ్ఛాయాసనాథున్, మనో
హయ నిష్ప్రగ్రహవేగు, వార్త కతఁ డప్రాప్యుండుగా నద్యో న
క్షయ సంగీతక నాట్యమర్దళ మహాస్వానాబ్ధి దూరేత్యుఁడై. 255

శా. వాలిప్రాణమహో భుజంగమము చాపప్రౌఢకోట్యుత్థితా
భీలుం డుండెనె వానితమ్ముఁ డితఁ డా వీరుండు కాఁదౌను బ్ర
జ్వాలాభీలుఁడు వానికంటె విషసర్పం బేగుదెంచెన్ బురిన్
బాలస్త్రీజనవృద్ధులందఱు గుహాభాగంబులన్ దాఁగుఁడీ. 256

ఉ. గుబ్బిసలాడికొంచుఁ జిఱుగుంపులొకొక్కరిఁ జెప్పికొంచు నీ
రుబ్బిన చెర్వులోఁ దబక లూఁగిసలాడినయట్లు సర్వమున్
లిబ్బి హరింపఁగాఁబడిన లీల నితస్తత ఉద్భ్రమంతులై
కబ్బిలులట్లుగా మెలఁగఁగాఁ బురి పొల్చె విలీన మూర్తియై. 257

శా. లీలన్ వాలినిఁ జంపె నంతబలశాలిం జూడ నెట్లుండునో
శైలాభుండు పరాక్రమాబ్ధి యని యెంచన్ వాని తమ్ముండు ని
ర్వేలాశీవిషమూర్తి భ్రాత్రధికుఁ డీ వీరుండు నేతెంచె నం
చోలిన్ గొందఱు చూడవచ్చిరి బలాఢ్యుల్ వానరుల్ లక్ష్మణున్. 258

ఉ. చూచిరి రామసోదరుని సుందర కర్బుర వర్ణ దేహునిన్
జూచిరి రామసోదరుని శూర జనావళి మౌళిరత్నమున్
చూచిరి రామసోదరుని క్షుబ్ధలతాభ్రుకుటి ప్రచండునిన్
జూచినయంత శౌర్యము విశుద్ధ సముత్సుకభావ మేరుడన్. 259

ఉ. చేసిన వీనితోడ నని సేయవలెన్ మదియందు గెల్పుపై
నాసకుఁగాదు నాహవముఁనాడితి మీతనితోడ నన్న సం
తోసము కోసమై కడిమితో బరిమీఁదఁ జలించు పాముగా
నీ సుకుమార దేహఁడు వహించెడునేరుపు చూచుకోసమై. 260

క. మరి గోలాంగూల చమూ పరివృఢులు శిలామహీజ పాణులు దంతో
ద్దుర వికట హాసరేఖా పరాక్రమాభిముఖులైన వారిం గంచున్. 261

శా. అంతన్ లక్ష్మణుఁ డుజ్జ్వలద్విధుర కోపామానపాత్రై, శ్రవః
ప్రాంతాకృష్ట గుణాభిమర్శన మహాస్వానోగ్రరేఖా దిగం
తాంతస్ఫారప్రతిస్వనుండయిన భీస్వాంతంబు కల్గన్ శిలా
సంతానంబులు పాఱవేసి చని రాశ్చర్యప్రహాసాస్యులై. 262

గీ. ఒక్కఁడొక్కఁడు కపిరాజు లుగ్రబలులు కొండఱకుఁ గల్గు వందయేన్గుల బలంబు
కొండఱకుఁ గల్గు వేయియేన్గుల బలంబు వికృత దంష్ట్రాననులు మహావీర్యనిధులు

క. నానాబీభత్సముగా నైనం గిష్కింధ చూచి యంగదుఁడు భయ
స్థానమ్ము కోట వెల్వడి యానత శిరుఁడంజలించి యరుదేరంగా. 264

వ. లక్ష్మణుఁడు చూచి వత్సా! సర్వజగన్నాథుం డయిన శ్రీరామచంద్రుని
తమ్ముండు పరవీరహుండు సౌమిత్రి వచ్చి ద్వారమున వేచియున్నాఁడని నీ
తండ్రితోఁ జెప్పుమన నంగదుండు 'తండ్రితోనా' యనిన. 265

గీ. సరగ నంగదు లోచనాంచలములందుఁ బ్రోపుగాంచి కన్నీరు గిఱ్ఱుమని తిరిగె
సరగ లక్ష్మణుమానసాంచలమునందు వాలివధవార్త సూక్ష్మవిభ్రాంతిఁ దిరిగె.

ఉ. అంగదుఁడేగి తండ్రి చరణాంబుజయుగ్మపదంబునందు సా
ష్టాంగముగాఁ బ్రణామకలితాననుడై తన తల్లికిన్ నమ
స్సంగత శీర్షుఁడై రుమకుఁ జాఁగిలి మ్రొక్కి సమీపధాత్రి ని
ల్చెం గొడుకుం గనుంగొనినఁ జిన్నరికమ్ములఁ దార యాతఁడున్. 267

ఉ. ద్వారంబందున నిస్వనద్గుణ సముద్యత్కాలపాథోధిగం
భీరారావుని నిల్చియున్న యల సౌమిత్రిన్ గనుంగొంచహో
యూరెల్లన్ భయలీనమైనయది వ్యూఢోరస్కుఁడా లక్ష్మణుం
డారూఢోజ్జ్వల కోప వహ్ని నను నిట్లాడెన్ శితాక్షంబుగన్. 268

క. నీ తండ్రి తోడఁ జెప్పుము సీతాపతి పంప ద్వార సీమన్నిలుచున్
దూతాకృతి లక్ష్మణుఁడన వే తెలుపగ వచ్చినాఁడఁ బృథ్వీపతితో. 269

క. కుణుకింకిణీక నవమధు కణ గణ సంపాత రావకంబులు గీతా
చణ గళ మర్దళ దళ నిక్వణములు వేణుస్వరారవంబులు తిరుగన్. 270

గీ. సకల పశుభావ సామ్రాజ్యచక్రవర్తి యమిత మైరేయ పానవిహ్వల ముఖుండు
సర్వపుష్పశరుండు దించని ధనువున నెడతెగని నారిమ్రోంత మ్రోయించుచుండె.

క. అంతటిరోద సుగ్రీవున కింతయు వినిపింపలేద యేమనెనో పద
ప్రాంతస్థుఁ డంగదుఁడు తా నంతటఁ గనిపింపలేద యక్షుల కచటన్.

గీ. కిలకిలారావములు చేసెఁ గీశ వితతి సొరిది హర్షాన సౌమిత్రి చుట్టు చే
తన్మహోధ్యానమును వియత్తలము చేరి గుమ్మికొనివచ్చె నంతఃపురమ్మునం

వ. అమ్మహోధ్యానంబునకు సుగ్రీవునకు మెలఁకువ కలిగి కనులలోఁ దెలివి
చెదరిన హారంబులు సవరించుకొన నయ్యెదను చూచి యంగదుండు చె
మాటలు విని ప్లక్షప్రభావులను నిద్దఱు మంత్రులు సుగ్రీవున కిష్టులు
నిర్ణేతలు రాజుతో.

ఉ. నీ యెదుటన్ నిలంబడియె నీ ప్రియపుత్త్రుఁడు దీప్రభక్తి రే
ఖాయుతుఁ డంగదుండు కడకన్నులఁ జూడుము సుప్రసన్న రే
ఖాయతి నేదొ చెప్పటకుఁగా జనుదెంచిన యట్టులుండెఁ దా
నై యువరాజు రాజ్యవిషయంబునఁ దొందర యేమికల్గెనో.

క. ఏదో రాజ్యభయం బుత్పాదిల్లినయట్లుగాఁగఁ బలికెడు సఖుఁడా
కోదండితమ్ముఁ డుగ్రుడు కోదండముపూని నిలచుఁ గోటముఖమునన్.

వ. మఱి వినీతుఁడై సుషేణుం డిట్లనియె.

ఉ. త్రావిన యొమ్మె గ్రుద్దిన విధంబునఁ జేయుట లగ్గుగాదు నీ
భూవలయాధిపత్యమును బొందిన కారణమున్ నిరాదృతి
శ్రీ వెలయంగఁజేయుట నిషిద్ధపుఁగార్యము వేల్పుపిండు లె
స్సై వినుతింపరానిది సురాధికసేవన దుష్టమై చనున్.

వ. మరి నలుం డిట్లనియె.

క. నీచేతఁ బంపఁబడి బాహాచతురుని రామచంద్రు నంగదుతోడన్
వాచించితి మప్పుడు నీకై చెప్పించుకొనుట తగునా! యీవేళన్.

వ. అంత నీలుండు శ్రీఘ్రంబుగా నిట్లు చెప్పె.

మ. నలుఁడున్ నేనును దారుఁడున్ హనుమ భూనాథుండు నీవొట మి
క్కిలిగాఁ గోరితి మా మహోమహునితోఁ గిలించి నేస్తంబు తా
నలఘుం డాయన మాటపై నిలుచు బ్రహ్మాండంబు క్రిందైనఁ దా
నలఘుం డాయన వింటిపై నిలుచు బ్రహ్మాండంబు మీఁదైననున్.

వ. మఱియుఁ బులకిత తనూమంతుండైన హనూమంతుం డిట్లనియె.

మధ్యాక్కఱ.
పరమ ధర్మాత్ములు సత్యభాషులు బద్ధసఖ్యులును
ధరణి మహాభార వహన దక్షులు దళితాఘచయులు
నరరె! తండ్రి యెవండు ధాత్రి త్యజియింపుమన్నఁ ద్యజించు
నరయంగ నెవఁడన్నవెంట నడవిలో ననుగమించెదును.

శా. ఔదార్యాభినవాభిరామగుణ మర్యాదాస్వరూపుల్ మహో
మోదాచ్ఛాంబు సరస్సరోజ వదనుల్ పుంభావ సంవిత్తు లో
హో! దీవ్యన్మధురావలోకనులు ధర్మోదార వాగ్గుంఫనుల్
సౌదర్యోజ్జ్వలతా నిధానులు భవత్సఖ్యప్రసందీపితుల్. 285

క. ని న్నాశ్రయించి రగ్గిరి నున్నప్పుడు మనము, వేచియుండిరి నీకై
యన్నట్టిమాట నిలుపుకొన న్నీకును నేఁటి కాఁగినది కపిరాజా! 286

గీ. వారిలోఁదమ్ముఁ డొకరుండు ద్వారసీమనిలిచియున్నాఁడునేఁడు జ్యానిస్వనమున
నిఖిల దిక్కటాహముల ఘూర్ణిల్లఁజేయు చిన్నినాళ్ళుగ మనకోస మెదురుచూచి.

మ. కడకన్ నేనును బోయి యా ప్రభులకున్ గాన్పించుకోలేద నా
యొడయండౌ భవదాజ్ఞలేక మఱి తానొక్కండు దుర్వారుఁడై
గుడుసౌ విల్లును బూని వచ్చి నిలిచెన్ గోట్టాగ్రభాగంబునన్
వడిగాఁ గాయయొ పండొ తేల్చుకొని పోవన్ వచ్చియుండుంజుమీ. 288

మ. భ్రుకుటిజ్వాలల రోదసీ కుహరమున్ ముట్టించునో యన్నటుల్
వికటాస్యుండును విస్ఫురద్వదనుఁడున్ విస్ఫారకోపోగ్ర వ
హ్నిక దిక్కర్ణకుటీర నీప్రములు మండించున్ ధనుర్జ్యా నినా
దక వల్లీ మయ వాగురానిపతితుల్ తారాడఁగా వానరుల్. 289

క. తనకుం దెలిసిన విషయము జననాథునకున్ వచింపఁజను మంత్రులు, ల
క్ష్మణు కోపతాపములు రాముని యవి సౌమిత్రి సహజముగ యోగి యగున్.

గీ. తనకుఁగలిగిన కోపంబు జనుఁడు తనకుఁ దానె యుపసంహృతిం జేసికోనువచ్చు
పరుని కోపప్రభావంబుఁ బడయనగు జనమ్మునకును నాత్మాధికారమ్ము లేదు.

గీ. మూలభూతునిదగు కోపమునకు హేతువపనయింపంగఁబడుటయే యవధి దాని
కద్దమునయందుఁగిరణంబులక్షులందుఁబొడుచుగతి సూర్యకిరణముల్ పొడువలేవు.

ఉ. క్రమ్మిన కోపమొప్ప యువరాజును జెప్పెను దానువచ్చి ద్వా
రమ్మునయందు నుంటినని రాజునకున్ వచియింపుమంచు నీ
సమ్ముఖమందునన్ మనవిసల్పెడు నీ ప్రియసూనుఁడంగదుం
డిమ్ముగఁ గన్నువిప్పి కనుమీ! వినయాన్వితునిం గపీశ్వరా. 293

వ. చని తలతోఁ బ్రణామమును సల్పి సుమిత్రసుతున్ బ్రసాద భా
వ నిభృతుఁ జేసి నీ వనిన వాక్యము నిల్పుకొనంగఁ జూడు రా
మునిదెస వాక్యపాలన మమోఘ ఫలంబగు వేఱువాక్య పా
లనమునఁ గల్గనైనది ఫలంబున కిబ్బడి ముబ్బడై చనున్. 294

. అనిన సుగ్రీవుం డంగదునివంకఁ జూచిన నంగదుం డిట్లనియె. 295

శా. ద్వారంబందున నిప్పనద్గుణ సముద్యత్కాల పాథోధిగం
భీరారావుని నిల్చియున్న యల సౌమిత్రిం గనుంగొం చహో
యూరెల్లన్ భయలీనమైనయది వ్యాఘోరస్ఫూర్జై లక్ష్మణుం
డారూఢోజ్జ్వల కోపవహ్ని నను నిట్లాడెం బ్రచండాక్షుఁడై. 296

క. నీ తండ్రితోడఁ జెప్పుము సీతాపతి పంప ద్వారసీమను నిలుచున్
దూతాకృతిలక్ష్మణుఁడని వే తెలుపంగ వచ్చినాఁడఁ బృథ్వీపతితో. 297

వ. అది విని సుగ్రీవుండు తన యాసనంబు డిగ్గి హనుమయొద్దకుఁ బోయి యాతని చేతులు పూని యిట్లనియె. 298

క. అచ్చముగ నంతకోపము వచ్చుటకును సూర్యసూతి వలనను దోషం బచ్చుపడ నుండ వలెనా వచ్చినదన వచ్చెననుట వాక్యపుందగవా? 299

గీ. దున్నపోతీనిన దనంగ దూడఁగట్టి వేయుమన్నట్టు లున్న దీ విధము చూడ నొక్కమాట నేనన్నదియున్నదా! యొకంత చెడుమాహకూడ రానట్టివాఁడ.

ఉ. తమ్ముఁడుకాక రాఘవ పద ద్వితయంబునయందు భక్తి భా
వమ్మున నాకు నెక్కుడె సదప్రమితాత్ముఁడు లక్ష్మణుండు నా
తమ్మునియందు గౌరవము తక్కువకాదది నాకు నింతకో
పమ్మునతండు నాదెసను బట్టుట యర్థముకాదు నాకిటన్. 301

గీ. ఏరా నేనన్నఁ గిట్టనివారుపోయి నాపయిన నేమిచెప్పిరో నాథుతోడ నాపయినిఁగోపమునువచ్చునా!రఘుపతికకట!స్నేహమ్ము నమ్మటయనుచులేదె.

శా. నాయం దింతగఁ గోపమందుటకు నేనా! సీతఁ గొంపోయి యెం
దో యేరాళపు దాఁపుడుంచితిని? దా నుర్వీజ నాయింటిలో
నాయెందున్నదొ చూచుకొమ్మనుము భూషాళుల్ మఱిన్ మున్నె య
న్నా యిందంచును చేతఁబెట్టితిని నేనై దాఁచుకొన్నానయా! 303

ఆ. అతఁడు వచ్చి నన్ను నాశ్రయించెనగాని యతని నేను పోయి యాశ్రయింప నతఁడు చూచిన జగదధికుఁడు గావచ్చు దానధర్మ మంత ధర్మమగునె. 304

క. రాముఁడు కావచ్చును మఱి సౌమిత్రియుఁ గానువచ్చుఁ జలియింప భయం బేమీ నాకును జెప్పిన యామాటకు వెనుకఁబోయి నప్పుడుకాకన్. 305

ఆ. మనసు చంచలంబు మైత్రి నిల్చునె యెందు నగ్నిసాక్షిగాఁగ నయ్యుఁ గూడ వారి పనిన ముందుఁ దీరిచి యాపైని జూచికొంద మాత్మశుద్ధి మాట. 306

వ. అనిన మంత్రకుశలుండైన సుగ్రీవునకు వాక్కుశలుండైన హనుమ. 37

శా. నీ వాగ్దానము విస్మరింపవనుటే నీయాత్మసౌభాగ్య రే
ఖా విస్తారత చాటిచెప్పెడును నీకంటెన్సుహృన్మౌళియున్
సేవాదక్షుఁడు సజ్జనోత్తముఁడు దాక్షిణ్యంపుఁబ్రో వుండఁ డీ
భావం బచ్చపుఁబెండి ధర్మధిషణాపారీణ! కీశేశ్వరా. 308

క. తా వ్రాతవాఁడు, వర్షానేహంబులు మేఘవాహిని దుస్సహముల్
స్నేహ పురస్సర కోప వ్యాపారము లాడియుండ వచ్చును బ్రభువై. 309

చ. తెలుపులు కట్టెఁ జొక్కపు నదీ సతు, లంచల వూల చీర ది
క్కాంతలు సవరించె, తెల్లులు మొగుళ్ళుఁ బరస్పరమౌ జిగీషచేఁ
బడె హిమవాలి చామర విభా రమణీయ శిఖావతక్రమం
బలత వహించె, నీవు దయచూడవు రాముఁడు నిద్రపోయెనే? 310

చ. కుడువక నామముల్ కుటిల గుల్మకముల్ ఫరిణామ దీపనాం
తరరుణ వర్ణముల్ తెలి నవల్ కుహనాకృతి విచ్చెఁ, దెల్ల నె
త్తురు చిలుచుక్కలై యుబికి తోఁచెడుపోలిక సాగివచ్చె నీ
శరదృతు వీవు నేనఁగాని సాగవు కోపమురాదె స్వామికిన్? 311

ఆ. తెలవ యున్న యునికి తెలిసి జీవితము భద్రమ్మటంచు నెఱిఁగి తత్ప్రయత్న
మందు జాగుసైన నగుఁగాక యిట్లు నిశ్చయమునందుఁ జాలు స్వామి యొకఁడె.

ఉ. నాలుగు మాసముల్ నిలిచినాఁడు కృపారస మూర్తి లిప్తయుం
జాలఁడెవండు నంత జలజంబులు విచ్చి లతాంగి కన్ను లం
దాలు స్మరించి విస్మృతి వదంబున సాగిన మాతపాశర
ద్వేళకుఁ గోపమందుటయు వెక్కసమౌ నటవే కపీశ్వరా!

క. దానికి నీవేమియు నను కోనేరా దాయనకును గోపము కలుగున్
బైనిని గోపము మిత్రుని పైనింగా కెవరిపైని వచ్చును జెపుమా. 314

శా. మరియుం గోపమువచ్చి పంపెను సమున్మత్తారి కుంభస్థలీ
ప్రరుదద్దారణ దంష్ట్రికా నఖ సటా పంచాస్య మా స్వామి యు
ద్ధురుఁడౌ తమ్ముని మంచివాఁడుగనుకన్ దోసంబు విస్పష్టమై
వరఁగుండో మనయందు స్వామికిని గోపంబెంతయున్ న్యాయమై. 315

శా. మాల్కొ నీవు కృతజ్ఞలోకమునయందున్ శేఖరీభూతుఁడౌ
దల్కంబొందిన స్వామి యల్క నిముసంబై పోవుఁబో దీర్ఘకో
పుల్కౌ రుత్తములైన తాదృశులు పాపుల్కారమా త్యాదృశుల్
మేల్కొ స్నేహ మదెంత యుత్తమము మీమీ మధ్యఁ గీశేశ్వరా. 316

ఉ. ఆతలివాఁడు తాఁబెరిఁగినప్పుడు తగ్గవలెన్ సఖిత్వ వి
ఖ్యాతపు లక్షణంబుగ మహాత్ములు వా ప్పెరుగం దలంచినన్
భూతలమున్ దివంబు మఱి భోగి జగత్తును నిండిపోదు రే
నీతి యొకండుగా నెదురునిల్చును దాదృశులైన వారితో. 317

ఉ. అగ్గవలెం గవాటమునయందున నున్న సుమిత్రవిద్దమున్
డగ్గరి యంజలించుచు విడంబన మాలి సఖిత్వరీతికిం
దగ్గ సపర్యచేసి యరుదారఁగ సాధు వధంబు చూపుమీ
సిగ్గు నాకెంతయుం దలపవేకద! తోడవు మంచిమాటలున్. 318

వ. అంతఁ బ్రతివీరహంతమైన లక్ష్మణుండు ప్రతి సమాదిష్టుండై కిష్కింధాపురంబు ప్రవేశించిన ద్వారస్థులయిన మహావానరులు ప్రాంజలులై నిలిచి [illegible] యతనిం గాంచి భీతులై దూరమునంద నిలిచిరి. 319

హయప్రచారము.

రాజతంబు రత్నమయము భ్రాజితంబు ప్రసవమయము
రాజగృహ విరాగమూర్తి తేజువెలుంగ దిశలఁ జొచ్చె. 320

తురగవల్గనంబు.

రెండు దెసల సౌధరాజి శ్రీనిధాన హోమదీప్తి
రెండు దెసల నాపణములు శ్రీనిధాన రత్నఖనులు
రెండుదెసల పుష్పితాగ్ర వృక్షసమితి వీథివ్రాలి
నిండుచల్లఁదన మొసంగు నిబిడ పత్ర మధురరేఖ. 321

విజయమంగళము.

దేవయోనులైన కీశ దివ్యమూర్తు లేగు వీథి
పూవుదండ లొప్పువారు భూరిభుజులు కామరూపు
లావితేరు గంధపూఁత లంగములను బొంగువారు
శ్రీవిలాస గంధి మాధురీ సురా విలోచనులును. 322

ద్విరదగతి.

పథమెల్ల మైరేయ బహుళ ప్రసూనాత్త మధువాసనా సమున్మాదకంబై యొప్ప
పథమెల్లఁ బటవాసపరిమళ శ్లథమాన పృథులవాయుతరంగ విధుతమై యేపార.

విజయభద్రము.

దారిప్రక్కన ధరాధరకోణఘనశిలాత్తవితర్దికా పరిస్తరణ రమ్యంబైన
దారిమధ్యన ధరాధర ఝరీ సారణీ దరనీల పరిలఘూత్తమ వారి మృదువైన.

మధురగతి.

గవయుని యంగదు గజశరభులయును ద్వివిదుని మైందుని ధృతమతిఁ దాటుని
యవసథములు మణిహర్మ్యములం గను చవిరత కోపుఁడునై చను రఘుమణి.

హరిగతి.

హనుమజ్జాంబవ దవసథములు సూర్యాక్షుని సౌధము విద్యున్మాలిది
యు నలునిది సుబాహునిదియు కుముదునియు సుషేణుని తారుని గేహంబులు
కనుచున్ లక్ష్మణుఁ డరిగెన్ దచ్ఛ్రీ కాంతి ఝళంఝళితాక్షుం డగుచున్
వినమత్కీశేశ్వర పరిగణనా పేత దృశాంతుఁడు రక్తాక్షుండై. 326

హరిణగతి.

ప్రతిగృహమందు బహుమణిసుషమ ప్రతిదేహళి సుబంధురకాంతి
ప్రతితోరణము పచ్చల మెఱుఁగు తళతళలు ధగధగంబ 327

వృషభగతి.

పాండురాభ్ర ప్రకాశములును ప్రభూత ధనధాన్యములు, లక్ష్మి
భాండారములు కనుంగొంచును బ్రసవమాల్య యుతములు నేగి
పాండు ౘాల వృక్షక లతా పరిక్షిప్తము దురాసదమును
మండితవానరేంద్ర గృహమును మహేంద్ర సదనోపమము గాంచె. 328

క. నవకనక సదన భవన, యనవరత జలఝర పరివహన కమన, సలతాం
త విమలఫల నతపాదప రవణ పటహ, ప్లవగపటల రాజస్థానిన్. 329

క. అసిపాణి కపికులేశ్వర విస్ఫుత్వర భుజాభిగుప్తవివృత ద్వారా
భ్యసనాష్టాపద తోరణ విస్ఫురర కాంతిచ్ఛటా నవీకృత శోభన్. 330

క. కమలా నివసన, ప్రవసన కమలాప్తాతప సమృద్ధ కమనీయకుజన్
విమలామధురక ధూపిత విమలానిలవాయు మధుర వీచీపూర్ణన్. 331

వ. అంత లక్ష్మణుండు సింహద్వారమ్ము సొచ్చి నానాజన సమాకులమ్ములయిన సప్తకక్ష్యలు కడచి యష్టాపద పర్యంతంబు సువర్ణాసనము మహాస్తరణోపేతమైన యంతఃపురంబు ప్రవేశించి. 332

మత్తమయూరము.

నానాభూషామంజులనారీచయమంతన్ రానుంబోమన్ నూపురరావంబులు కాంచీ
స్థానాలోలత్కింకిణి సంరావము గాఁగన్ గానంగా నైనంగని కన్నుల్ చలితంబై.

మదనదర్పణము.

కోమలకలనాగళాగ్ర సంకుచద్రవంబుగా ప్రేమమెయి విపంచికా విమర్ది యంగుళిచ్ఛటన్
గామదివరణోగ్రగీతికాకలస్వనంబులన్ గ్రామవివృతిఁబాడవించునే కలంగిగుండెలో.

మణిరంగము.

పూలతావులు ముక్కుల లోనన్ గాలువల్గొని క్రమ్మిన యంతన్
పేల కంతని యెంచఁగరాకన్ బాలిక ల్నడువన్ దనముందున్. 335

పృథ్వి.

తన సిలిచిన విధంబు గనుంగొనరు జడలు వికుంఠ ప్రవ
ర్తనలని కనలు రా నెద లక్ష్మణుండు ధనువును గైకొనెన్ దాన్. 336

వ. లక్ష్మణుండు జ్యానిస్వానంబు చేసిన వింజమాఁకిడిన తెఱంగై నవ భూషా కనకగిరి కాంతిమణి సూర్యాంశు ప్రసారంబున వెలుఁగ దయ్యె నాట్యవేదంబులు మాసె, హేలా గమనకర్మ లడంగె మన్మథస్వాహాకారంబులు మాటుమడంగె. 337

వృషభగతి.

సౌమిత్రికిఁ గోపము వచ్చిన సంగతి తెలిసెన్ సుగ్రీవున
కేమో చెప్పలేద యంగదు డిది నిజమే యని మదిలోపల

గోమల మతి రాఘవునకు మఱిం గోపమువచ్చిన జగమేమిటి
యేమైత్రినిలువంగా నేర్చున యీమైత్రియె యిట్టిలైన యెడ.

ఆ. అసనంబు డిగ్గి యంత సుగ్రీవుండు తారవంకంగని యుదారమూర్తి
నీవు పోయి రాముని సహోదరుని కోప మపనయించునట్టు లాడవలయు.

ఉ. ఇంతులయందుం గోపము వహింపరు నిష్ఠురముల్ వచింప రే
కాంత మనస్కులైన మహితాత్ములు తాదృశులైన వీరు లీ
యింతటిదైన కోపమును హేతువులేనిది కల్గె శాంత మొ
క్కింత ఘటించిపెట్టవలె హేతువు లేదనునట్టి వేళకున్.

గీ. మిత్రునందునం గోపమ్ము మిళిత పంక వర్షనది కచ్చరము దాంట వలనుపడ
అపహతమ్మైన కోపమ్ము నపుడు సితశరన్నది విధాన నతిసుకరంబు దాంట

శా. మాంజిష్ఠంబగు కోపభావము రచింపం బట్టునే హేతు సా
మంజస్యంబు విశిష్టభావ మిదియున్ మన్నించి నీవేగి ముం
దంజన్ మంచిగ నచ్చెంజెప్పుము సకృత్తౌ దోసమున్ సఖ్యమున్
సంజాతంబగు కోప మీదృశ ముదంచన్మార్గమా యంచనన్.

బంధురము.

వడివడిందడంబడు నడుగులు మదిరా బంధుర లోచనకాంతులతో
నడుమున గుడుసగు కనకపు రశనా నాద మనోహర కింకిణితో
నొడికపు మెలపున నొఱగిన మెడతో నుజ్జ్వలహాస రదచ్ఛవితోం
బడంతుక చనియెను రఘుకులపతి యొప్పంగను నిల్చిన చోటునకున్.

శా. తారం గాంచినయంత లక్ష్మణునకున్ దవ్వయ్యెం గోపంబు నె
వ్వారున్ భార్యలం బంప రాంచికొనినన్ వైరంబు మాటాడంగా
ధీరుం డంత మొగంబు వాల్చికొనియెన్ దీప్తాప్సరఃకామినీ
పారాభోగ మనోజ్ఞమూర్తినిం బురస్థున్ దారనుం గాంచుచున్.

గీ. చెలంగి భర్తకు జీవికాజీవియైన పురుషునకుం గానిపింతురు పొలంతు లెందు
స్వాంతనిశ్చలల్ శుద్ధాంతకాంతలైన నన్ననో తండ్రినో చూచునట్లుగాంగ.

వ. మఱియుం దార యిట్లనియె.

క. మీ మాట యెవరు కాదని రేమీ! వాగ్దానభంగ మెవరాడిరి నీ
వేమో! యంతఃపూర్వా స్వామిప్యమునందు వచ్చి జ్యా మ్రోయింపన్.

క. చెలికాండవును సమర్థుండ వలఘుండవునువచ్చి యంతిపురము ముం
గిలి నిలిచి నారి లాగితి చెలికారమునం దెదైనం జెల్లునుగాదే.

వ. అంత లక్ష్మణుం డిట్లనియె.

గీ. అంత నిష్ఠుర మాడెద వంతెగాని మఱియు నేమందు వాతని మాట నీః
హరి సుషుప్తిం జాతుర్మాస్య లవధరించె మహితమైరేయ పానాతి మత్తుండగు

ఉ. [illegible] త్రివర్గమున్ ఫలముపూనుఁ జతుస్తమమందు మూఁడుగాఁ
[illegible] పోయి పాపమగు దేనికదే యయిపోయి ధర్మ బా
[illegible] త్రోవ యయ్యదియ యెక్కిన మైకము దించుకోని యీ
[illegible] వేగు[illegible]చినది సాగిన దాశలు దూరమై చనన్. 351

మ. [illegible] [illegible]డెద వాఁటదాన వగుటన్ నాయన్నతో నేమి యా
[illegible], నిద్రాలసుఁడౌట నేమియని యాడెన్ వానికిన్ జ్ఞాపకం
[illegible] యున్[illegible]లేదు, భోగపరమై సామాత్యసంపత్తు ని
[illegible]న్, రఘురాముఁడొక్కఁడుఁడె నిద్రాదూరగుండై చనున్. 352

మ. [illegible] [illegible]వాఁడు పల్కఁడు, ప్రయత్నం బింతయున్ లేదు, దు
[illegible]మై [illegible]శ్రితుఁడైన వానికిని గోపచ్ఛాయయుం గూడ, దు
[illegible] [illegible]వు వెందుకోసమని? పౌర్వాపర్య మూహింపనున్
[illegible] వన్నంతటి సౌకుమార్యము స్వభావంబౌటకుం గామినీ. 353

మ. [illegible] [illegible]త్వముచేత నర్థమును ధర్మంబుం బ్రపాల్యంబు, లా
[illegible] [illegible]త్వము పాడుచేయునది పో మైరేయ పానంబు, సం
[illegible] [illegible]ము దాన, నీ క్రమమునన్ గండాడుఁబో యవ్యవ
[illegible]త్వముకంటె వేఱుకలదే చెందింప సంఘాతమున్. 354

ఉ. [illegible] పాడుచేసికొనఁ దానొకఁ డయ్యది వానికర్మ, మా
[illegible] [illegible]యించుకొను దట్టుల నిర్మలినార్థధర్మముల్
[illegible] పాడుచేయుట యఘంబును మించు నఘంబు, దీని కే
[illegible] [illegible] చెప్పఁగదవమ్మ! యుదార విచార వార్నిధీ! 355

ఉ. [illegible] చేసివెట్టెదను నిక్కముగా నని వానిచేత నే
[illegible] [illegible] [illegible] నొందితి వానికిఁ జేసిపెట్టవే
[illegible] [illegible]కార్య పరిపాకము కాదని చెప్పుచున్నదే
[illegible] [illegible] కేమి పచియింతువు శాతవచోనిగుంఫనా! 356

ఉ. [illegible] [illegible] [illegible] గోమలి యున్నదటంచు సుంత సం
[illegible] [illegible] వచనంబులు పల్కుటెకాని యన్న యు
[illegible] [illegible] తార కనుల్ తెలిచుక్కలై ప్రవి
[illegible] [illegible] చిక్కనిగాళ్ళుఁ బసిండిడాళ్ళుగా. 357

ఉ. [illegible] [illegible] [illegible]యాధిక కార్యగత ప్రయత్న వి
[illegible] [illegible] [illegible] సంపద, గోమల మందహాస రే
[illegible] [illegible] [illegible] కంజ వికస్వర హేమ నూపుర
[illegible] [illegible] [illegible] ధైర్యము నాడుచుండఁగన్. 358

మ. [illegible] మృదుదంత సౌంధ్యసుషమా వాల్లభ్యరేఖా మరి
[illegible] [illegible] నయప్రియోక్తుల, సమాలోచింపవే, ధారుణీ

విచరద్దైవతముల్ భవాదృశులు సావిష్కార కోపచ్ఛటా
రుచిరాత్మల్, మముబోంట్ల కామవశతఁ రూపంబు భ్రాంతయ్యెనే.

చ. మరియును మీకు మీకుఁ గలమైత్రికి సుంత ప్రమాద భావ వి
స్ఫురణము నోర్చి కోలుఁదే! భూమిని మీరుగఁ జేసిపెట్టి త
త్పరమ ప్రభూతమౌ ననుభవభ్రమదంబున దోసమెన్న ట
బ్బురము కదయ్య మీరనిఁ బూరుష సత్తము లాశ్రితావనుల్.

ఉ. ఎవ్వరు నిన్నెఱుంగరిట యెవ్వరు నిన్నిట రాలఁజెట్లతో
రువ్వగ నెంచిరో నిను నెఱుంగరు వారిట నిన్నెరుంగరా
దెవ్వరి కా కపుల్ మఱియు నెవ్వరొ క్రొత్తల యేల వచ్చినా
రివ్వసుధా తలంబునకు నింత ప్రయత్నములేక యుంటిమా?

క. తనకైనవారు క్షమియించనిచోఁ బరులౌ యెడంద క్షమియింతురు వ
ప్పనె కోప మధికసత్త్వులకు నల్పబలులవయి ప్రీతికూటమునందున్.

ఆ. అల్పబలుఁలమీఁద నలరినఁ బ్రేమంబు ముద్దు జాలి నవ్వు పుట్టుచుండు
వింటికొప్పువైకి వెళ్ళదు మన సంతవినువ్వుగలిగెనేని వెక్కసింత్రు.

మ. జగదేకోజ్జ్వల కార్ముకుల్ నవ కపిక్ష్మా కంటమైనారు, వె
న్నుగ నీ నేలకు లోకకంటకుని యున్మూలించు నీడు నాదైన రా
జగ నా రావణుకోవ మీను పెరిఁగెన్ శూరుల్ భవద్దేశ్య మూ
నంగఁ, జావంబును బూని వచ్చితివి యున్నా! నీవు మా యింటికే!

ఆ. ఇంతదవ్వు వచ్చి యేటికి నాకకే పోవ రాజుఁ జూచి పోడుగాని
దప్పటప్పు తొర, రాముని తమ్ముండు తాఁట తెలిసి నవ్వుతంపడుచును.

మ. మది న్వస్తిపూనఁ జూచునప్పటికి నీమాత్రంబు కోపంబు ని
ల్పనో యిఁకా వేచువ్వవాని మెత్తపడిపోవన్ బోయి యారాజుతో
నది వివ్వట్లగ మాటలాడకయు కార్యప్రోన్ముఖత్వంబు క
ల్గెద మునవ్వంచును లక్ష్మణుం డరిగె బాలంబట్టి యంతఃపురిన్.

గీ. మను ముఖపార్శ్వములను దోద్యగను మెఱయ
కంకణంబులు హారముల్ కరములందు
గళమునందున నవమణికాంతి విరియ
నునుపుపిడి మణుల్ బొద్దునఁ దుఱఁగలింప.

శా. స్వర్గాంతఃపురవీథికా శితమణీ సమ్యాక్షిదీపకా
బోర్ధుంబున్సాని కంకణాభరణసందోహ ప్రియస్వానసం
పద్గన్స్వయ మనోనుకూల నయనహ్లాదాత్రియుం భావుక
స్వర్గాప్తింబలె నానరేక్షణుండు భావసమ్మూర్తి దీపించఁగా.

క. అవనతముఖాబ్జలై గీతవాద్యములు వదలిపెట్టి తన్వంగులు వె
ళ్ళ విమలితకుడ్యలేఖా సవర్ణచిత్రములలీల సందీపింపన్. 369

ఆ. పరమశివుని కోపవహ్నిఁ బుష్పశరుండు భస్మమైనవార్త వచ్చినప్పు
డింద్రు నంతిపురము నెట్లయ్యెనో యట్టు లయ్యె వానరేశు నంతిపురము. 370

వ. అంత సుగ్రీవుండు తనచేతులు రుమమెడనుండి సడలించి యాసనంబు డిగ్గి లక్ష్మణుని సమీపించి యంజలించి యవాఙ్ముఖుండై నిలిచిన సౌమిత్రి ముకుపుటంబు వడగవిప్పఁ బ్రయత్నించు పసిత్రాఁచువలె నద్రువ, విశాలారుణోన్నత వక్షస్థలంబు నడిమి భాగంబునఁ గదలుచున్న వేత్రనాళంబులు కనిపించి, కటిస్థ వామహస్తుండు బుజ ప్రకోష్ఠ దక్షిణహస్త సంగృహీత సశరకార్ముక లస్తకుండు దక్షిణపాదంబు నిబ్బరముగా నిలిచి యిట్లనియె. 371

చ. కనఁబడినప్డు భక్తిమెయిఁ గైజత మోడిచి మిత్రభావ మె
ల్లను దనమూర్తితాలిచిన లాగున సర్వ సపర్య సేఁతయున్
గనఁబడనట్టివేళకును గానల నుండిరొ యూడిరో కనుం
గొనఁడయునన్ దలంపమియుగా ననమర్థప్రభుత్వవైఖరుల్. 372

చ. [illegible] ధర్మమును నర్థము కామము తూఁచి పాళ్ళసం
గతి [illegible] మంజులముగా నసుఖాతికిఁ దెచ్చు ధారుణీ
పతి [illegible] సమభాగ నిషేవణ సాధుభోగియౌ
[illegible] నేకదేశమున నెంతయుఁ బుచ్చిన వృక్షమైచనున్. 373

శా. సానుక్రోశుండును జితేంద్రియుండు భాస్వత్సత్యసంధుండు ప్ర
జ్ఞానిష్ఠుండును [illegible] ధరాస్వర్గంబుల న్వంటచే
లానందోజ్జ్వల సస్యదాయుల సమభ్యాసంబు భోగించు శ్ర
ద్ధా [illegible] స్వర్గధామము మహేంద్రస్వామి యెట్లట్టులన్. 374

మ. కిష్కింధాపుర [illegible] నాంతలం [illegible] క్ష్మాభారమున్ మంత్రులన్
[illegible] కంతిపురిలోఁ బూఁబోండ్ల సంగీతముల్
[illegible] భోగనిరతిన్ సంఘేత్తయౌ నీతి వీ
[illegible] కాలమున విద్రోహాత్ముఁడై యన్నిటన్. 375

క. [illegible] నిలిచిన మనుజుఁడు సురలోకభోగమండలి నిలుచున్
[illegible] శతేంద్రనిలయమున నట్టయడుగునన్ గుడుసువడున్. 376

ఉ. శ్రీ [illegible] చిత్తము నందు దయా రసార్ద్రివాః
పూ [illegible] పోవును కార్ముక లస్తకోగ్రవి
స్ఫా [illegible] ధర్మదేవతో
[illegible] వచన దండన మండన నిత్యకర్మతన్. 377

ఆ. వాలిఁజంపి మిసిలె వచ్చిన దేమియు లేదు నీవు నంగుళీ ప్రమృష్ట
బాష్పజల నినాద సాంద్యాతికతము కంటె మను ప్రాణగమున మెలఁగ.

ఉ. బంధువు లైననుం గొడుకు భార్యయు నన్నలుఁ దమ్ములైననున్
బంధుర సాధుశీల గుణవంతులు కావలె వారి వారి సం
బంధము నిల్వఁగా మఱియు మైత్రి గుణక్రియలన్ ఘటిల్లు శీ
లాంధుఁడు మిత్రతా విఘటనాంధువునం బడుఁబోయి నష్టుఁడై. 379

మ. మొదలన్ మిత్రునియందుఁ దా నుపకృతిం బొందున్ దురాలోచనా
స్పదుఁడై ప్రత్యుపకార మించుక పొనర్పంబోని దుష్టుండు భూ
త దయాదూరుఁడు వధ్యుఁడంచు నుడివెన్ దాబ్రహ్మముఁన్ వాఁడు ను
ర్మదుఁడున్ సర్వకృతఘ్నుఁడున్ గులటుఁడున్ మత్తుండు దుశ్చింతుఁడున్. 380

ఆ. హయమునందు గోవునందు మృషావాది వందమంది వేయిమందిఁ జంపు
పురుషునందునన్నృతము వచించునాతఁడు నాత్మహంత స్వజనహంతయగును. 381

చ. నెగులును బొందియున్ బ్రభువు నీవు మొహము మానలేదు పూ
ర్తిగఁ జెడఁగొట్టుకోకు వనితోరి యొకించుక గోప్యమున్ గడిం
దిగఁ బ్రభు దుఃఖ మించుకయు నేరన యోర్వఁగ నేను దాల్తినా
యెగచిన కోపమైన యెడ నీవఱకే వధించియుండెదన్. 382

క. నీ మంత్రులలో నొక్కఁడు శ్రీ మద్భిక్షరాయుపహాణశేముషీ యుతఁడున్
దా మృదువు నీయెడన్ నే నా మంత్రిని జూచి యింత యూఁగుట యుచ్యేన్.

గీ. అన్నమాటపై నిల్తువో యుంప నిష్ఠ సెగలయందున నర్వకేష్టఁ యింధ బూది
బుగ్గిగాఁ జూతువో చెప్పుము శితశరము తాళియున్నది నీ సమాధానమునకు.

ఆ. అణఁగియున్నది వహ్ని యాజ్యసంస్పర్శచే మరల ప్రజ్వరించు మ్రాఁదిగాఁగ
శాంతపడినయట్టి సౌమిత్రి సుగ్రీవ దర్శనమునఁ జండతన్ ఘటించె. 385

వ. రుమాదు లొదిఁగిపోయిరి. మంత్రు లధోముఖులైరి. సుగ్రీవుండు నిశ్చ
లుండై నిలిచినఁ దార యిట్లనియె. 386

గీ. అంతయంత ఘోరంబుగా నాడనేల కట్టెవిరిచి పొయ్యిని బెట్టినట్టు లాడ
వలెనె! విషయము విషయమువలె వచింపగాను ధర్మము ధర్మముకాని చనునె.

ఉ. తాను ప్రమత్తుడైనయది తప్ప మఱేమియు లేదు దోస మ
జ్ఞానుఁడు కాఁడు మూర్ఖుఁడును గాఁడు కృతఘ్నుఁడు కాఁ డలజ్జుఁడా
జ్ఞా నిరపేక్షభావుఁడును గాఁడు నమిత్రుఁడు కాఁడు మీకు, తే
జోనిధి సాధుశీలుఁడును శూరుఁడు సూర్యసుతుండు రాఘవా! 388

క. నీ యిట్టి మాటలకు నబ్బాయని మదిలోనఁ గష్టపడవచ్చుఁ గదా
న్యాయమగు నూహవెంబడి పోయెడువాని మది కష్టముం బెట్టుటయా. 389

క. ఈసృష్టి కితఁడె మొదలా భాసురముగఁ గామభావ పరతంత్రుఁడుగా
...శీ నను పేతులు యోగులు మానసమున కామబావ మహిమానతుల్. 390

ఆ. గాధిసుతుండు మేనకాస్పృహామోహమునకి ముక్కు బసులు కనులుమూంతలుపడెం
బట్టుమంచు నొక్క పదియేండ్లు సుగ్రీవు డెంతవాండు దేని కంతగోదు. 3

మ. అతిసూక్ష్మంబులు తర్క వాక్యములచే నాకార్యమున్ వ్యాయసం
గతముంగాంగ విడూపితం బోయునటునాసైన క్షీణింపుచు బ
ద్ధతి సుగ్రీవుని రాజుచేసికొని చింతాకంత దోసంబు న
ల్పతకై చంపితివేని సర్వము పునఃశోకప్రయుక్తంబగున్. 39

ఉ. ఆతని కన్నుబం దెలిసినట్టిండు లేండు తదర్థమిందు వి
జ్ఞాతము వాలికిన్ మునుపు నాకు వచించెను క్రూరదైత్య సే
నా తమసోగ్రనిర్భర ఘనాఘన ధూర్జటకాళరాత్రి సం
జాతుండు రావణుండ కతండు సహ్యుండు వానరసేనకున్ మఱిన్ 39

క. సుగ్రీవునకు నటుం బా సుగ్రీవునింజెలుపుండొకు సుఖతరమార్గ
వ్యగ్రమ్ము రామకార్య మసగ్రీవము చేయం జాలుపదకు కుమారా! 39

మ. ప్రియ యుష్మద్ఘన కార్యలగ్నమతి సుగ్రీవుండు గీశేశ్వరా
నయనార్థంబుగ సైన్యనాదులను నానాదిక్కులం బంపె న
త్యయమాపుల్ [illegible] దేవా! [illegible] లో
ప్ప [illegible] మాటాడగన్. 39

హ. ఇదివరకే [illegible] గొండకొమ్ములన్
గడచెదునారు [illegible]
మ్మదము [illegible] మూర్తి [illegible]
ప్పదములం [illegible] వృద్ధులయ్యును. 396

క. మధువనమున్ [illegible] దధిముఖోక్తులునున్
బుధమతివి [illegible] ప్లవగాకులునించేదుండొకు బద్ధుతనూజున్. 397

ఉ. ఎంతటి చెల్మి గల్గిన నదెంతటి కోపము వచ్చినన్ ధరా
కాంతుండ డితండు నంతిప్పుడ కాంతలు నేపకు లే ద్వయంబునం
దింతయు మాట లాడుదురె యూర్జ [illegible] దు
ర్దాంత భుజాబలుండ [illegible]. 398

ఉ. ఆ ప్రభుడైన రాఘవుని [illegible]
బ్రతిమాన మీ [illegible] ప్రియ [illegible] శా
ఖా ప్రణుతంబు [illegible] నాదెనే [illegible] నవ్యుమి
మీ ప్రియమిత్రుండున్ [illegible] సాకృతింబుమున్. 399

వ. అనిన మాటలకు లక్ష్మణుం డప్రతిభుండై [illegible] ప్రసన్న రేఖా
వదనుండైన సుగ్రీవుం [illegible] ఆలింగనంబుల
సుగ్రీవుండు. 400

ఉ. దర్పములేదు నా కవిరత ప్రభుభావన సేతు మీదెసన్
సర్పణ శీలమౌ హృదయజాత ముపేత సమస్తభావనా
దర్పణమందునం బ్రముదిత ప్రభురాఘవమూర్తియొప్పు రా
మార్పణమయ్యె నాదు బ్రదుకంతయు సేవని లేకయుండగా.

ఉ. అప్పుడు కామమేచినది యప్పుడు దుఃఖముపుట్టెం గామమున్
జొప్పడె నప్పుడేదియు విశుద్ధముకాదిది రామచంద్రుండె
ల్లప్పుడుశాంతభావ నిభృతాకృతి వానిసిఁబట్టి సీకునా
కొప్పు వికారముల్ రఘుకులోదధి రత్న పకీర్ణకాంతులై.

ఉ. నా తనువెల్ల మీయదియు నాదగు రాజ్యము కీర్తి తేజమున్
బ్రీతియు దుఃఖ మన్నియును శ్రీ రఘురామపదార్పితంబు ల
న్నా! తెలివేది నేను కలుషాకృతినై క్షమింపలేఁడె తాఁ
జేతిని గోసివేయుదురె చెట్టి నొకించుక కేదినంతటన్.

ఉ. వారము పెట్టితిన్ గడువు వారము సేవటితోడఁ బూర్తియౌ
వారిధులున్ వనంబులును వానరసేన గవేషణక్రియా
స్ఫారమనంబు తా వెదకి జానకిఁ గాంచి పునర్నివృత్తయౌ
ధారణిజాతఁ గన్గొనక తా బ్రదుకం దెవఁడిందు వచ్చినన్.

వ. అని సుగ్రీవుండు మెడలోని కాంచనహారంబు త్రెంచి పారవేసి యిట్లనియె

మ. క్షితినాథుండను నాకు రాముని వాసెరుండ నే భారుణే
సుత కన్పించినదాఁక భాషణేషులన్ నూరుండు రాముండు తె
చ్చితి నన్నంతటిదాఁక భోగము విసర్జింపంబడెన్ జానకీ
పతి దుఃఖంబది మెట్టిదో తెలియ దప్పా! సీకు నాకున్ బలెన్.

గీ. ఒక్కఁడొక్కఁడువార్నిధుల్పుక్కిలింప నొక్కఁడొక్కఁడుభూధ్రముల్ద్రక్కి
వానరులు సర్వదేవతామానులుగ్రరూపులు కులాద్రులను గోటుమర్పఁగలరు.

మ. స్థిర మీ సైన్యముచేత రావణుని సాధింతున్ ధరాగర్భ
హ్వారమున్ దాఁగినవైన ఘోరభుజగున్ వల్మీకరంధ్రంబునం
గరముం దోసి బలాన లాగిన వడింగాఁ దెచ్చి ముందుంచెదన్
శరవిద్యాపరముండు రాఘవుని తేజస్స్ఫూర్తి సీతైననన్.

వ. అనినంగన్నులుచెమ్మగిల్ల సుగ్రీవునింగౌగిలించుకొనిసౌమిత్రియిట్లనియె.

గీ. మఱియును సమర్థునకునసమర్థునకును భేద మిట్లుండునయ్య కపిప్రవీర!
నీనుతాకంబు...మునా నేనునరకోపమూనెద రఘుపతికుతిలపడఁగ.

ఉ. ఆ గుహుఁడైననున్ భరతుఁడైనను నీవయినన్ సమార్ద్ర చే
తో గురుమూర్తు లూర్జిత పథుల్ ప్రభురామ కథావతార ధా
రా గురుఘట్ట ఘాతులు ధురాక్రుధ పొందిన వేనుగాని నీ
చేగ మెఱుంగ కాడినది చిత్తమునన్ క్షమియింపవే సఖా. 411

ఉ. అన్నయు నీవు నిద్దఱె మహాత్ములు ధారుణిమీఁద నోట మా
టన్నను పద్మబంధుఁ డపరాచలమం దుదయించినన్ సరే
చన్నదిలేదు వెన్కకును సాధు శిరోమణు లుగ్రశౌర్యవా
రాన్నిధు లద్భుత క్రియులు రాజపద వ్యవహార యోగ్యులున్. 412

ఖం డాం త ము

సీ. నియమపాలన[illegible]మన్వితము చంద్రమౌళి భూపాల శ్రోతృతామహిత విద్ధ
యుద్ధిలేని రస[illegible]హోల్బణమ్ము సుద్దిలోని సమస్త భాసుర గుణమ్ము. 413

ఉ. యుష్మదనంతలాస్య విభవోజ్జ్వల కింకిణీ రావ మైహికా
ముష్మికభావసాంధ్య నవమోహనవేళ వినంగ నెంచెదన్
శుష్మదృశాశిఖాశమిత సూనశరాసన! తీవ్రబాధ మీ
గ్రీష్మమునందు నన్ను నుడికింపకువే! శశిఖండలాంఛనా! 414

మాలిని.

అమృతకిరణ చూడాహట్ట విక్రీతపాప భ్రమణ విమలపూజా బంధురోదారసూనా!
అమర నది తరంగ వ్యాకిరచ్ఛీకరాసేక మిలదలికనేత్ర క్లాంతి రేఖాభిగమ్యా!

స మీ క ర ణ ఖం డ ము

క. శ్రీ మౌనిరాజ మానసతామరసోపరి తనూకృత శరత్కాలా!
హైమగిరీంద్రసుతా లజ్జా మధురోహ కృత మానసచలద్దోలా!

ఉ. వృత్రవధాదులౌ మఘవవృత్తము లుజ్జ్వలవర్ణ రేఖికా
చిత్రము లొప్పఁ బార్శ్వముల శేఖరమందున హేమకింకిణుల్
ఛత్రము రాజదండమును చామరయుగ్మము పట్టుకుచ్చులున్
జిత్రమనోజ్ఞమౌ శిబిక చేరిన లక్ష్మణుఁ డెక్కెఁ బ్రీతుఁడై

మ. కపిరా జెక్కెను వెంట రాఘవ దిదృక్షాలగ్న చిత్తాత్ముఁడై
కపిరాడ్వాహకు లంతఁ బల్లకి భుజాస్కంధంబులం దూఁపఁగా
నిపుణుల్ మేనులు తూఁగకుండగను వెన్వెంటం బ్రగచ్ఛచ్చమూ
విపులారావముచేఁ బరస్పర వచో విస్పష్టతల్ కల్గకన్.

వ. అంత నమ్మహారామమ్మునకు శ్రీరామచంద్రుండు గుహాముఖంబునకు వచ్చి
చిన సర్వసేనాసమూహంబు రాఘవ దిదృక్షావ్యగ్రంబు సమప్రదేశము వెనుక గ
వృక్షస్కంధంబులు శాఖలు శేఖరంబులు పర్వతశృంగంబులు నిండి మెట్ల
గాలపురుషతూలికా రచిత మహారమ్యవర్ణ చిత్రంబువోలె నొప్పె.

హరిగతి.

వీరులు పంచ గిరీంద్రనివాసులు వింధ్యహిమాచల మందర రాజిత
భూరి మహేంద్రధరాధరపాండుర మోహనశేఖర ప్రస్తరవాసులు
వారుణదిగ్గిలరాశి సమీపగ బాలసరోజ హితారుణ వర్ణక
ధారుణిభృచ్ఛిఖరాగ్రనివాసులు దర్పితబాహుమహాపరిఘుల్ మఱి.

మఱి సంధ్యాజలవాహ ధరాధర మండన మంబుజ మిత్రుని భవనము
హరిపుంగవు లచ్చటివారలును భయంకరపద్మకతాళవనాశ్రితు
లురుతర కుంజరదేహులు నీలమహాగ్రపయోధరదేహులు నంజన
గిరివర వాసులు శాత్రవమర్దనకేళిపాళీ కాళిమూర్తులు.

హేమాంగులును నమ్మేలయున్నహా సెనకమెసంగు వానరవీరులు దీ
ప్తామేయభుజాబలులును మేరుమహాగిరి పార్శ్వగు లుజ్జ్వలధూమ్రక
నామక పర్వతవాసులును నరుణనగవాసులు సంధ్యాసమదేహులు
భీమబలుల్ మధుమైరేయవివశ విశ్రుతవేగులు విస్తృతబాహులు.

ఎట నస్తంగతుఁ డర్కుం డచ్చటి హేమమహాభాసుర దశకోటులు
ఎట శివదేవుని నివసన మచ్చటి మృగపతి కేసరవర్చసు లందఱు
పటుతరబాహులు హిమగిరివాసులు ఫలమూలాశులు కోటిసహస్రలు
చటులాకారులు వింధ్యమహాగిరి సంవసనుల్ పదికోటులు మేటులు.

క్షీరాంబుధివేలానిలయుల్ పతిసేవానమ్రతనూవలయుల్ సం
ధ్యారమ్యాంశూజ్జ్వల దేహులు బాహాపరిఘాగత పటుయమదండులు

పిరాసికశిరోమణిభూషలు విద్యుదుదార తనూచ్ఛవిరమ్యులు
హారాంగదభూషాగళబాహులు హారివిశాలోన్నత ఘనవక్షులు. 9

క. ప్రభూ! వీరందఱు త్వత్కృపారస సముద్రస్నానపానాతురుల్
ప్రభూ! సుగ్రీవుడు త్వత్కృపారస సముద్రస్నానపానాతురుం
డభయము డెయ్యది యెట్లు సేయుమన నీ యానంబడిం బోవు వ
ల్లభువాక్యంబు ప్రతీక్ష సేసెదరు గోలాంగూలయూధోత్తముల్. 10

వ. అని సుగ్రీవుండు సైన్యంబు వర్ణించిచెప్పిన ననంతకపిరాట్చమూ పిశంగదృ
క్సమూహా పరివేష్టనశబలితమూర్తి శ్రీరామచంద్రుం డనంతవిద్యుత్సమావృత
నీలాకాశంబువడువున నై యానందహాస విస్తారితనయనుండై సుగ్రీవు గాఢపరి
ష్వంగంబునం బట్టె. 11

మ. కపు లన్వేషణ కెంతయోగ్యులు పురీకాంతారదేశాంతరా
ళపు గేహాంతరసీమలం దయిన హేలాచారులై యొప్పా దం
త పటాక్షేపముగాంగ నల్పజనసంతానంబు భీకొల్పి కా
ర్యపు మార్గంబును సానుకూలపడు ధుర్యత్వంబు దీపించుచున్! 12

వ. అని శ్రీరామచంద్రుం డనుకొనుచుండ సుగ్రీవుండు. 13

సీ. వీరు నాదేయులు వీరు సాముద్రులు పార్వతేయులు వీరు ప్లవగపతులు
వీరి సంచాలన విధము సశైలకానన భూతధాత్రి సంధానవధము
వీరల తేజఃప్రసారము సారసహిత కరాచ్ఛాదనాహిండనంబు
వీరెల్లవారు పృథ్వీవ్యోమ సంపూర్ణతేజోనిధాను విభ్రాజమాను
గీ. సర్వలోకైకధానుష్క జలజబంధు వితత కులదీపు నిన్ను సేవింపనుండి
రవనితనయా గవేషణార్థాగతులయి వీరు నీదయ వేచియున్నారు స్వామి! 14

వ. అనినంతం గపిసేనం గాంచి సముద్రతీరంబున్న నిలచినట్లు రామలక్ష్మణులు
తెప్పలార్చుచు శ్రీరామచంద్రుండిట్లనియె. 15

చ. అనిలుండు గాలి వీచుం గమలాప్తుండు ధారుణి నెల్ల పాకముం
బొనరుచు వాన లిచ్చును నమోఘుండు మేఘుండు నిన్నువంటి స
జ్జనులును మిత్రసత్కృతివశంవదు లౌదురు భూతధాత్రి ని
ల్పను దమ రెల్ల ధర్మశబలంబగు త్రోవలు పట్టిపోవుచున్. 16

గీ. ఇంతయైన సేనాపతు లెవ్వరెవ్వ రంచు నడుగంగంబోవంగ నబ్జహిత త
నయుండదే చెప్పంబోవుచున్నానుస్వామి!యనిచమూప్రాంగణంబుననరుగుచుండి.

మ.

ఇతండు శతసహస్రేడితానీకినీపతి సురపతిసాపత్యభోగుండుమన్
శతవలియునంగా శౌర్యనారాయణుండితండు హరిచమూహీర మార్గోంశనగా! 18

జలదము.

ఈయన తార తండ్రి దుహితృస్థితిచేసియున కామెయంత తెలివేమనయా
యీయన కుగ్రవానర మహేంద్రసహస్రాయుత కోటి సేన వశమై తనరున్.

వనమయూరము.

ఈయన రుమాజనకుఁడేనసిన వెంతో ప్రేయముగఁ జాముఁ దనరిక్ష యునినట్లు
శ్రీయుతుఁడు కోటిశతసేన కధినాధుండీయన యొకండు లయహేళిరణకేళి.

కమలనగీతి.

మేనివన్నె తమ్మిపూవులోని దుమ్మువోలు
నాననంబు బాలసూర్య సంశుజాలరుచియు
ధీనిధాన మితఁడు శౌర్యదీప్తి హనుమతండ్రి
తాను కేసరి యనునేత దానవ గజ హంత.

ఆ. వెలుఁగు బహుసహస్ర సేనాసమన్వితుం డఖిలదేవతా సమీపబుద్ధి
పరమపూజ్యుఁ డితఁడు ప్లవగసైన్యములకు నంజనాఖ్య సాధ్వి కాత్మభర్త.

కుసుమవిచిత్రము.

ఇతఁడు గవాక్షుండెలమి మహోరా జతిశతకోట్యాయుత కపిసేనా
పతి, రణవేలాపతి, పతిసేవామతి పటుశక్తి మహితుఁడు రామా!

వితానము.

ఇతండు యుక్తోద్యత్సేనాప్రతాన కోటీంద్రుండేమన్
జితారి ధూమ్రుం డాదిత్యస్తుతప్రభావుం డెందైనన్.

మధుమతి.

పనసుఁ డితఁడు ఘోరనిశాచరి మనుం
దను జక్రికోటివమూ పతికీర్తి ప్రభూ!

మదలేఖ.

హేలాదోర్బలగోలాంగూలేశుఁ డితఁ డవ్వన్
పిలుకన్ దుముహార్ద్రై వేలాంతం బరికంధిన్.

హాలముఖి.

చండివీరుఁడు గవయునా, ముందు వీఁడు సముదిత మా
ర్తాండవంశశశి! కపిమార్తాండుఁ డుగ్రభుజబలుఁడై!

ప్రమాణి.

దరీముఖుండు నైకకోటి ఋక్షవానరావళీ
ధురావహుండు వీఁడు నిర్భరాహవోగ్రమూర్తియై.

భుజంగశిశురుతము.

ప్రతిపులమతులు మైంద ద్వివిదులు కవలు వీరల్
గాని గుణకపిగణాల్ గ్రదిమాచలదహిమాంశుల్.

నారాచము.

ఇతండు రాఘవా! గజుండేతెంచు శత్రునిం గరా
ఘాతంబుచే వధించు నిర్ఘాతంబునా మహాజిలో. 30

చ. ఈయన జాంబవంతుఁడు మహాత్రిదివాహజగన్నిమేషయా
త్రాయువరేఖికా పరిణత స్థిరతేజుఁడు వృద్ధమూర్తి బు
ప్రాయుతకోటిసైన్యపతి యాగ్రపదీన రిపూజ్జ్వలద్భుజా
శ్రీయుతుఁ డప్పశిలి చిరజీవి మహాత్ముఁడు జానకీపతీ! 31

కౌముగ.

తాడై రుమణ్వాంతు డీతండు నెక్కుడు రిపుశ్రీ కుజోన్మీలనో
గ్రుండు భుజోద్యద్రుహాస్ఫోటనోగ్రుండు సమిద్ధిరుండున్ శ్రీపతీ! 32

ప్రహర్షి.

గంధమాదనుండు గంధబాహాసింధురం డితండు ఛిన్నశత్రు
స్కంధమూలుండు చకచ్చకద్భ్యూహసంధి ఘాత రిపు చంక్రముండున్. 33

మత్తవతి.

అంగదుఁ డీతం డాయతబాహం డంగదశత్రుప్రాంగణ నాట్యో
త్తుంగభుజాశ్రీ ధూర్వహు డుద్యద్భంగ పయోధిప్రాభవుఁ డీశా! 34

ప్రమాణ.

వడిఁ దారుం డీతండు వాయుస్ఫా
రుండు సంస్ఫోటోగ్రుండు ధీస్తుత్యా! 35

ఇంద్రవజ్రము.

హేలాభుజాశ్రీకుండు నింద్రజానుండే లావరిన్ శత్రువు లెంచిరేనిం
గాలాహి స్వప్నంబునఁ గాంచినట్లెయాలిన్ యముం డీతండు యుద్ధభూమిన్.

మనోరమ.

ఇతడు రంభుఁ డాహితోగ్రదోఃప్లుతి విదారితాంబుదావళీ
కృత పరాక్రమక్రియా వియద్గతియు వీని చేగ యెన్నఁగా. 37

పంక్తి.

దుర్ముఖుఁ డీతండు తూఁగి సమిత్కర్మప్రచండుఁడు కాహళరా
వోర్మిచలద్రవుఁ డుత్త భుజాకర్మఠుఁ డాహవకాలుఁ డయా! 38

వ. ఈయన హనుమంతుండు. 39

భద్రకము.

ఇతండు నలు డహీనమూర్తి యాయతన మఖిలమైన శూరక
ర్మతతికి సరిరాడు వీనికిన్ క్షితి శతశత సేన యైననున్. 40

వృంత.

ఇతఁడు శరభుఁడు సహస్రాఢిన్‌బృతన మొగదలఁ జరించున్ సం
గత ప్రళయసమయ కాలుండై వితత భుజ పరిమ వీరుండై. 41

ఇతడు కుముదుఁడు సహస్రాఢిన్‌పృతన మొగదలఁ జరించున్ పై
ద్యుతసుషమ రిపువిధూతిన్ నిర్గతవిలయభయదకాలుండై. 42

నాగరిము.

ఈతని పేరు వహ్ని సం జాత రుషాచ్ఛటాప్రచం
డాతపనేత్రవహ్ని విద్యోతితశౌర్యవార్ధియై. 43

ఈతని పేరు రంహుఁ డాయాత మహా సమిద్ధరా
ధూత మృదుగ్రుఁడై పయోదాతి ప్రచండుఁడా చనున్. 44

శా. వీరేకాక పరాక్రమాంబుధులు వేల్వే లుండి రీ వాహినీ
స్వారాంభోనిధియందుఁ ద్వచ్చరణ సేవాభావ పర్యాప్తులై
ఘోరాకారులు దైత్యనిర్మథన దోఃక్రూరుల్ మహాయుద్ధ వాం
ఛా రూక్షేక్షణ మాలికా పరిచితాశా కల్పితోషర్బుధుల్. 45

శా. తానెచ్చోటను దాఁచినన్ ధరణిజాతన్ జాతరోషచ్ఛటా
నూనాన్వేషణ తీవ్రరేఖఁ గపి సందోహంబు దేహంబు లిం
తైనం దాఁచకయే శ్రమింత్రు భవదీయంబైన సంయోగ రే
ఖా నిష్ణాతము మేనియందము కనంగా నెంచు కోర్కింబడిన్. 46

శా. నిన్నుం జూచిన మీఁదఁ బూరుషులలో నీ వెట్లొ త్రిలోకమం
దెన్నన్ జానకియట్లటం చెఱఁగి నీ రెందేఁగనుంగొందు రు
ద్య న్నవ్యాంబుజ లోచనన్ గగనమధ్యామూర్తినిన్ దేవతా
సన్నాకార, బహిశ్చచాంతరిత పశ్చాదాత్మదీప్తిచ్ఛటన్. 47

శా. సైన్యం బీ యఖిలంబు దోఃపటువు నీ స్వాధీనమందుంచితిన్
వన్యావాసము సర్వపర్వతదరీ వాసంబు నంభోధి తీ
రన్యస్తంబును గామరూపమును శౌర్యప్రక్రియాఖండమున్
నాన్యప్రాభవ మాక్షిపద్గిరి వితానానేకదోః కేళియున్. 48

గీ. ఖ్యాతకర్మావదానము కలిత భీమ విక్రమము జితక్లమము పృథ్వీపయోధి
భయదసంచారసహ మార్యనయవిశారదమును బద్మార్బుదన్యర్బుదపరిమితము.

క. నీ వేది చేయుమన్నను నీ వెప్పుడు చేయుమన్న నిలిచినపాటన్
నీ వేసులై పొనర్తురు నీవే గురుమూర్తి వీ యనీకిని కెల్లన్. 50

వ. నా యెఱింగిన యర్థమైనను భవదాజ్ఞాప్రతిపాలనంబుఁ జేయుదునన. 51

ఉ. క్రేవల గన్నుదోయిపులకించిన కాంతులు చెంగలింప సు
శ్రీనుతిఁ గౌఁగిలించుకొని శ్రీరఘునాయకుఁ డిట్లనున్ మఱిన్

నీ వాకరుండ వీ యఖిలనీతికిఁ జాలుదు వేను లక్ష్మణుం
డీ వెది చెప్పె దట్ల చరియింతుము చింతితకార్యపద్ధతిన్. 52

క. ఆ సీత బ్రతికియున్నదొ ఆ సీతయు బ్రదికిలేదొ ఆ ఘోరప్రచం
డాసురుఁడెచ్చట నునిచెనొ నీ సైన్యము నీవుగాని నేర్తురు సఖుఁడా! 53

ఉ. ఈవు సరామలక్ష్మణుఁడ వీ వధినేతవు సర్వసేనకున్
నీ వఖిలార్థవేత్తవును నిన్నడి వత్తుము మేము నీదు నా
జ్ఞావశవర్తులై తొలుత జానకియున్కి యెఱుంగనైనచో
నావల యుక్తకాలమున నాడెదఁ గార్యపథంబు నెచ్చెలీ. 54

వ. అంత శ్రీరామలక్ష్మణు లొక్కదెసను పావని మఱొక్క దెసను నిలుచుండ
సుగ్రీవుం డొక్క మహోన్నత శిలాతలంబున నాసీనుండై తన చమూసమూ
హంబుఁ గాంచి యిట్లనియె. 55

మ. కపిలోకప్రళయంబు వచ్చెను ధరాకాంతా సమన్వీక్షణో
గ్రపు కార్యంబున మీరు నేను గృతులై గట్టెక్కకుండన్ ధరా
ధిపుఁడౌ రాముని దౌ ఋణానఁబడిపో దీరంగరా దెల్ల పై
నృపతుల్ దీనిఁ దలంపఁగావలె స్వకార్యం బట్లు శ్రద్ధాళువుల్. 56

గీ. ఋక్షరజసుని కార్యముల్ ఋషభకోటిచేయుచుండిరి, దోశ్శక్తి చేత వాలి తన
పనుల్ తాన చేసికొంచును వహించె, నేను మీరెల్ల రాధారమైనవాఁడ. 57

చ. నలువుగ జానకీ విచయనంబున నల్దెస లంపెదన్ మిమున్
దెలిసి ధరాత్మజాత నరుదేరిన మీకును నాకుఁ బ్రాణముల్
నిలుచును చూడకుండ నవనీసుత వచ్చితిరేని మిమ్ము నే
నలుఁగులఁ గ్రుమ్మెదన్, శిలల నార్చెద శాపములం దహించెదన్. 58

మ. కితవశ్రేష్ఠులలోన శ్రేష్ఠుఁడుసుఁడీ కిగ్గాడి దైత్యుండు భూ
సుత నా దిక్కునయందె యుంచు ననిపించున్ నమ్మకం బేది? ది
క్షితులన్వేషణ చేయుగావలె ధరాస్థానిన్ మదజ్ఞాత ధా
త్రితలం బుండదు పోయి దాఁచుటకు ధాత్రీకన్య నర్దిక్కులన్. 59

గీ. నే నెఱుఁగని యంటుకమైన నేల లేదు ధాత్రితలంబునఁ బాదలి కొని
చని, ధరాసుతనెందుదాఁచునో కనుంగొనెదను,దుర్జాతిమాయ పూనితిని జేత.

వ. అని వినతుఁడన్న యూథపతిం బిలిచి యిట్లనియె. 61

మధ్యాక్కరలు.

శతసహస్రయూథపతి సముద్యోగ్రజలధి నిర్ఘోష !
క్షితిభృన్మహాదేహ! వినయశేఖర! సిగ దేశకా...

తతనీతివేది! నీ వేగి ధరణీసుతాస్థితి కనుము
దితిజు డుంచెనొయేమొ తూర్పుదెస యెఱ్ఱతిర్లికదాఁక. 62

ఒక కొండగుహయంచుఁగాదు నొక యేటియురవలోఁ గాదు
జకితుఁడై దైత్యుండు ధరణిజాత నెచ్చట దాఁచరాదు
ఒక చోటు విడువక కన్నులుంచుక యొక వేయెడల వె
దుకగావలయు ధారుణీసుత దూరపుత్రోవల నెల్ల. 63

శివు మింటివాకలో నచట శిశిరాంబుశీకరయు సర
యువులోనఁ గౌశికిలోన నుల్లయై యున్నట్టి యమునఁ
గవిసి యేళ్ళులు కోయునట్టి కయ్యల కడుపులలోన
నవయక వెదకుఁడు యామున గిరీంద్ర నవశేఖరమున. 64

అకుపచ్చని సరస్వతిని నరుణ నీరాంబుధి శోణఁ
గోకవన్నియ మాటుగాఁగఁ గోపద్రుక్కులును మాటుగను
జేకొని దాచు మాయావి క్షితిజ నిశితదృష్టిఁ జూచి
కాక నేర్వరు కనుంగొనఁగ గళ్యాణ కంధిఁ గన్గొనఁగ. 65

అపైని గాలమహిమ యను నవనిభాగాభోగకాన
నాపీడశైలశోభితము నందమైనట్టి దేశంబు
తేవకు బ్రహ్మమూలము విదేహము దీప్తమాళవము
కాపున్న పుండ్ర నంగములు కాశి మాగధ కోసలములు. 66

జనపదంబులయందు సర్వజన మభిజ్ఞాతంబు వెలయు
నని శిల్పులున్న పత్తనములందు హేమాకరములుగఁ
జనుచోట్లఁ గోశాకార నివసనముల క్ష్మాజాత దాఁచు
వెనుకాడ కాందోళికలును వెదకుఁడు వెస శిబికలును. 67

జలధులలో నున్నయట్టి శైలముల్ జనపదంబులును
గలియఁ బెట్టి కనంగవలయుఁ గాదని కాదు త్యజింప
నల మందరాద్రికొమ్మునం దతివిశాలావని యందుఁ
గలరు కర్ణప్రావరణులు కడు నోష్ఠకర్ణకుల్ జనులు. 68

మసిబొగ్గు మొగములవారు మహితులు మఱి యొంటికాల
వెస నేగువారును నగ్నవేషులు భీకరాకృతులు
మసలి యసహ్యంబుగాఁగ మానవమాంసఖాదులును
విసరద్భుజాబలుల్ పోయి వెదకుఁడు పృథివీతనూజ. 69

ఏడనో యచటనే కలరు హేమాంగు వేపారు కర్ణ
చూడులు మత్స్యభోజనులు చూడభాసురదేహు లగుచుఁ
గూడి కిరాతు లా ద్వీప కోటి దిక్కుల వసించెదరు
వేడుక నచోట సీతఁ బెటునో వేషంబునారి. 70

అటువంటి జలచరాళి కలవవి నరవ్యాఘ్రంబులందు
రెటుపోయి తప్పించుకో నదెంతయేని కష్టమగును
చటులతరవారాశి ఘోర వారుగ్రబంధంబులందుఁ
జటులజలస్తంభన విద్య వైదేహి వాఁడుంచుఁ గనుఁడు. 71

అట యవద్వీప మున్నది మహోన్నతమైన రత్నములు
ఘటియించు దేశంబు వేలు గనులును గలవందు సప్త
ఘటితరాజ్యము లందుఁ గలవు ఘనభోగకలితమై హేమ
ఘటితనిష్కము లందు జననికాయ మక్కజముగా వాఁడు. 72

అదిదాఁటు శిశిరాఖ్యమైనయట్టి మహాద్రి శృంగముల
ను దివము తాఁకు రక్కసులనున్ సురలు నూల్కొనియుంద్రు
కదలి తద్గిరి దుర్గములను గడుకొని కాంతారములను
వెదకుఁడు జనకరాడ్దుహితఁ వెదకుఁడు వేత్రపాతముల. 73

క్ష్మాయందు జీవించు సర్వజంతువుల్ స్వగతధర్మముల
మాయురే! పాలించు గాని మానవ మహిత ధర్మంబు
లా యున్న స్వర్గదేశమున కతిసమీపాత్త మార్గంబు
లా యుత్తముని రాముభార్య నరిగి యుందందుఁ గన్గొనుఁడు. 74

అచట రక్తజలంబు శోణ మత్స్యాగాధాఢిల వేగి
పిచయుసక్షిప్తంబు కలదు వేలావనీయంబు జలధి
యచట సిద్ధుల చారణుల సహస్ర సంఖ్యాకుల వసతి
యచటి మనోజ్ఞ తీర్థములయందు రమ్యవనంబులందు. 75

వైదేహితోడ రావణుఁడు వర్తిల వచ్చు నచ్చోట
లాహారములు త్రవ్వు నాగముశైల బుగులువాసనల
లో పటల్ గల మేటిపొదలలో నేళ్ళలోఁ బోయి చూడుఁ
డా దితికొడుకు దుష్టాత్ముఁ డనుకోనివగు చోట్ల దాఁచు. 76

పలుదీవు లాయబ్ధిఁ గలవు భయదముల్ పర్వతగుహలు
లట మార్పురానిదా గతి లతావేల్లిత తరుప్రతాన
ములు గల్గునందు వృక్షాగ్రముల గేహములు కట్టియుందు
రలఘులైన నిషాదు లతిభయంకరు లందుఁ గనుఁడు. 77

పూని యచ్చో మహాజలధి బోరన మొరయుచునుండు
దానవు లష్టటివారు ధాతచేతను దత్తవరులు
నీ నీడ వారిపై నుంత నిలచిన నీల్గిలాగెదరు
కాన బుభుక్షితుల్ దీర్ఘకాలంబు గ్రసనార్థులగుచు. 78

అవ్వైని లోహిత మన్న యంబుధి యతిభయంకరము
కపిల మేఘసామ్యమ్ము వృత్తివర్ధిత మహోరగము

కోపితాసుర మహోకంఠకుహరాతి ఘోరరావమ్ము
నాపైని కూటశాల్మలి బృహన్మహితాభోగభూమి.

ఏవాఁడు మా హనుమవలె నిలఁబెల్ల నెఱకలఁ దాల్చు
నా వైనతేయుఁడు విద్యుదాభోగ హరితాంశుమూర్తి
యావాసమై యుండు నచట నానంద సారోప సాంధ్య
హేవాకపాథోదమూర్తి హేలా మహేశానమూర్తి. 80

కోరి యా ప్రభువైన గరుడికోసమై కొని విశ్వకర్మ
యారూఢి నానామణీవిహార రమ్యగృహంబు నిర్మించె
శ్రీరాజతాద్రి శృంగోరు శేఖరశ్రీకమ్ము తోచు
దూరాన కది లేఁతయరఁటితోఁటల తుంపెసలట్లు. 81

అట్టిచోటఁ గబోది వక్షులట్టుల నద్రిశృంగములఁ
బట్టుక వ్రేలాడుచుంద్రు భ్రంశనభ్రంకషవాంఛఁ
బట్టె మందేహాభిధులు దివాకర బద్ధవైరు లుద
యాట్టహాసులు రాక్షసులు దురంతసద్యః ప్రాప్తజనులు. 82

అది యొక నెత్తురుముద్ద యంతంత నాకాశవీధి
నుదయవేళల లేచి భూసురార్ఘ్యమహాంబు పటంబు
కదిసిన విఱిగిపోయెదును గంధిసంఘట్టితవారి
నుదయదంబుజమిత్రుతోడ నుడుగక యూను వైరమును. 83

అంతఁ దెల్లనిమొయిలేమొ యనఁగఁ దివ్యాని పాలకడలి
గంతులువెట్టు కరళ్ళఁ గలితముక్తాహారమూర్తి
యెంతొ యా జలరాశినడుమ బుద్బుధముం బెనలారుఁగొండ
కాంతిచే నందినద్ధనుబు కదుఁ దెల్లగన్పరుపూలు. 84

ఆ చుట్టుపట్టులయందు నల్పమ్ము లద్రులనుండి
వీచు సుగంధమారుతము విహ్వల విధృత నాసికము
తోఁచు సుదర్శనంబన్న లోయములె తొలకాడుచెఱువు
పోచలా పూవు దారాల పొందమ్మిపూల యంగడిగ. 85

అంబుధి గాలిఁ దపతపలాడు చేలాంచలహేమ
సంబద్ధహేలావిలాస శారదాప్సరసలు వచ్చి
యంబువులాడి శ్రీ మత్తటాకంబునందుఁ బోవుదురు
కంబుకంధరలు దృష్టివహకాంతిసంక్రాంత నీరజలు. 86

కలశమహోదధిం దాఁటి కన్పించుఁ కమ్మని తియ్య
జలములకడలి యా నడుమ జలములు సలసల క్రాగి
నిలఁబడి గోడిగవాయి నిప్పు మండినమంటగాఁగ
జ్వలియించు యాదోనికాయ సంత్రాససంబంధకముగ. 87

బాడబాగ్ని శిఖావిరావ బాడసంబాధ ఘోషమ్ము
కూడి తజ్జలజంతు కంఠ కుహర నిర్ఘోషంబు కలిసి
యేడుచు విన్నార లెవరో యిచ్చోట యిచ్చోట ననుచు
నీడఁబోయి చరింపకుండు మహీజాతయేడుపు కాదు. 88

కదలి యా కడలి యుత్తరపుఁగడఁదప్త కనకకాంతులను
బదుమూఁడు యోజనంబులనుఁ బైనిఁ గన్పడు మేరు వేమొ
యది నాఁగ జాతరూపశిల యున్న మహాద్రిరాజమ్ము
త్రిదివ నమస్కృతియోగ్యదేశమ్ము ధీశమ్ము కలుగ. 89

తన్నగశేఖరంబందుఁ దప్తకార్తస్వరకేతు
వున్నది ముమ్మొనవాలు నరవైన యొక తాడిచెట్టు
నున్నది యా తాడి మొదట నుజ్జ్వల మొక రత్నవేది
కన్నులపైకుంర మర్ది కడలి పుల్కాల నీటిదొప్ప. 90

కన్నుల మిఱుమిట్లుకలుగుఁ గాంచఁగా గళవళంపడక
చిన్నగా నరిగి యామహాశిఖరి నాసీనుడై యున్న
పన్నగస్వామికి పేయుప్రణతు లర్పణము గావించుఁ
డన్నాగలోకేశు కరుణ యయినచో నవనీజ దొరకు. 91

ఒక పేయుతలలతో నచట నుప్పరం బూను నాస్వామి
యకట! యా ధారుణి శిరసునం దెట్టు లవధరించెదునో
చకితాక్షులము కాక తెలియఁజాలము స్వామి యనంతుఁ
డొక చంద్రకాంతపుబొమ్మ యొగి నల్లయుడుపులు తాల్చు. 92

అరుణకేతుక రూపుఁడైనట్టి యాదికూర్మంబు
కోరి యుదిష్టకములను గూరిచి కొండగాఁ జేసె
దూరపుదెసఁ బుట్టి వాని దోసిలి తొలివేళ్ళ చివరఁ
దూరుపుగిరి యబ్జాకార తోఁచు నదూరదేశమున. 93

మందేహరాక్షస రక్త మాంజిష్ఠ మహితకాంతులను
సందేహపడవద్దు శైలసంగత జాతరూప మని
సందీపితచ్ఛవి గగనసంస్పర్శ శతయోజనాయు
తేందుకాంతోపలవేది యేచు భూభృద్రాజు కొమ్ము 94

కానుగుల్ మద్దులు తాళ్ళు గాయత్రి కర్ణికారములు
పూనిక మెల్ల వేళలను బొడిచెడి ప్రొద్దువన్నియలఁ
గానవో హేమమయములుగా నెత్తగాను మందేహ
దానవ నిరతార్ద్రరక్తతరుణ సంధ్యారోచి రాప్తి. 95

ఆ కొండ నింకొక్క కొమ్ము నధిక యొప్పైనది సౌమనస
మాకాస మాపైని లేద యన్నంత యౌన్నత్యఁ మది. హా

షీ కేశుఁ డా మున్ను గుజ్జుచిన్నారి చెలువంబు తాల్చి
యీ కొమ్ముపై నొక్కకాలు, హేమాద్రి నితరంబు నుంచె. 96

ఒవర జంబూద్వీపమునకు నొడ్డుక యుత్తరదిశకుఁ
జనినచో వరమాల శంఖచక్రభాస్వరకిరీటాంగ
ద నిబిడమూర్తి స్పష్టముగఁ దనరారు తరణిబింబంబు
కనిపించు ననిపించు దేశకాలముల్ కడముట్టె ననుచు. 97

ద్వోలంబమాన శిఖరము తోఁచు నందుజ్జ్వలం బగుచు
వాలఖిల్యులు మహర్షులు తపస్వులు వైఖానసు లట
బాలసూర్యప్రభుల్ కాంతి పరిణాహ పర్యాప్తు లగుచుఁ
గ్రాలుదు రచ్చోట దిశలు కనరాని కడమైన చోట. 98

అద్ది సుదర్శనద్వీప మట నొప్పు నా రాజధాని
యద్ది నేత్రము తేజమైనయట్టిది యఖిలప్రాణులకుఁ
దద్దీప్తశృంగంబులందు దరుల కందరములయందు
ముద్దియల తలమానికము భూసుతఁ బోయి వెదకుండు. 99

మేరువు మృదుకాంతి నెనసి మిహికాంశు మృదుకాంతి బొరసి
యారక్తబాలసంధ్యా నవారుణహారియౌ సుషమ
లారూఢమై యుండు నచట నద్దియే యది తూర్పుదిక్కు
ధారుణికే భువనమునకు ద్వార మాస్థలము నిర్ణీతి. 100

కోటిదేశమునందు బొడుపుగుబ్బలి గుహలందు నచటి
యేటికయ్యలయందు వల్లులెత్తిన యీరమ్ములందు
మాటుంచెనేమొ దైత్యుండు మహిజాత, మహిబాత ధర్మ
పాటన దుర్బుద్ధి పోయి వైదేహి వార్త తేవలయు. 101

ఆపై నచంద్రమస్సూర్య మంధకారావృతదేశ
మాపైని వానరాగమ్యమై పొల్చు, నందాక వెదకు
డాపైని నేమున్నదౌ తెలియదు మీర లవనీతనూజ
యే పుంత నున్నదో చూచి యేతేరుఁడిది వెక్కసముగ. 102

చ. ఒక నెలలోపలన్ దిరిగి యుండవలెంజుడి యిందుఁ బ్రాగ్దిశా
సకలపదంబులన్ నెమకి జానకి, కానక వత్తురేని ప్రా
ణకములు మీకు నిల్వవని నమ్ముఁడు ప్రస్రవణాద్రి దేశముల్
కుకపిశవ ప్రలంబులగు కూటములై కనిపించు నెల్లెడన్. 103

చ. తనరఁగ మీ రొకొక్కరుఁను ధాత్రిని చేతులయందు బూరె లో
త్రిని బోలి నొత్తఁగల్గుదురు ధీరులు భూసుతఁ గాంచి రండు, నం
తన సమ నొత్తినిల్లి కపిధాత్రి సమస్తము మీ కొసంగు మ
న్ననను మఱి బ్రాయకున్న యెడ నన్నడుగుండు చనుండు వానరుల్. 104

వ. అంతఁ దూర్పుదెసకు వారినిఁ బంపించి దక్షిణదిశోపదేశార్థము హుతాశనసుతు
లైన నీలానంగోల్కాముఖులను వాయుసుతుడైన హనుమంతుని బ్రహ్మపుత్రుడైన
జాంబవంతుని నశ్వినీ దేవతల తనూజులైన మైందద్వివిదులను దదితరదేవతాంశ
సంభూతులను సుహోత్రుని శరారిని శరగుల్మని గజుని గవయుని సుషే
ణుని ఋషభుని విజయుని గంధమాదనుని సర్వసేనాపతిని వాలితనూజుని
నంగదునిఁ దిలకించి యిట్లనియె. 105

ఉ. మీ రతివేగవిక్రములు మీ రతిలోకమహత్త్వసంయుతుల్
మీరు సమస్తదానవ సమీకసముత్థ భుజాబలైక వి
స్తార పరాక్రమాంబుధులు సాధు శిరోమణు లీర దక్షిణా
స్ఫార దిశాగవేషణకుఁ జాలుదు రుగ్రమతిప్రగల్భులై. 106

చ. తెలియఁగ దక్షిణాదిగుపదేశము చేసెద మీకుఁ జానకిం
దెలిసి యెవండు వచ్చు నతిదేశము వానిదెసన్ బ్లవంగభూ
తల సకలాభిషేక సముదార మహావిభవంబు వాఁడునుం
గెలుచుఁ గృతాపరాధుఁడయి కాఁడు మదాత్మసమానమూర్తియై. 107

మధురాక్కరలు.
లవలీవల్లిక పొతంబులం దగుల్కొనిన దుప్పి
పుష్ప సహస్రశృంగము నర్మదాపగాకలితమూల
మనఘటించెడు వింధ్యాద్రి యతిలోకభయద జంతు
విసరాకరం బగస్త్యసాన్నిధ్య నతశిరసంబు. 108

అది బ్రహ్మ నిర్మించినదగు సౌధ మనఁగ నొప్పు
నాది యీ ఖండ మీ వింధ్య మొక ద్వారదేశ మెసఁగు
గాదికి సరస్వతియు ముందుగడవల విడిన ప్రముగ్గు
నా దొరయుఁ గృష్ణ గోదయుఁ గావేరి మధురవారి. 109

మొఱయు వరద మహానది మేఖల యుత్కలయును
పరదశైత్తి పకల్ ముంచు వాహినుల్ తరఁగలెత్తి
కరుణాపై బుభుక్షార్తి కావించు వాహినుల్ త
దుదు పమోవేణికలయందు నుర్వీజ వెదకఁ బొండు. 110

అలదశార్ణనగరములు నశ్వపంతియు నవంతి
మలయము ఋషిక విదర్భలు మాహిష్కాంగ వంగ
ములు కళింగముల్ కౌశికంబులు జనపదము లొప్పు
వెలయు పల్లెలలోఁ బోయి వెదకుడు పృథ్వికన్య. 111

దండకారణ్యదేశంబు తరులతాసాంద్రభూమి
గండశైల ప్రచండంబు ఘనఝరీతరణదుష్ప్ర
మండజాతమృగానేక హల్లీసకోగ్రదృశ్య
ముండసురెయు లసాధ్యంబు లుగ్రజంతువులు వనిని. 112

మెఱయు కిన్నెరసాని దామెరతోఁగు శబరి మొదలు
ఝరులు శాఖానదుల్ కలిసి క్ష్మాగ్రాలు నీటి తరువు
సరస గోదావరీనది సాలిని యల్లు పటువు
కరణి నేపారు వెదకుండు ఘనకబంధములలోన. 113

గుహలలోపలనుండి నిష్కుటములలోననుండి
కహకహధ్వని స్రవియించుఁ గాంతారపు సెలయేళ్ళు
విహరదమరయోషిచ్ఛటా విట పరస్పరహాస్య
విహసితం బని విడువక వెదకుండా చాటుచోట్లు. 114

కెలన నాంధ్రముల్ పుండ్రముల్ కేరళ పాండ్య చోళ
ములు మహాజనపదములు పొలుపొందు వెదకవలె
అలఘుదైత్యునకు నిషాదు లందఱు భయపడి జన
కులబిడ్డ దాచవచ్చునుజాఁడీ గూడెంబులందు నెందు. 115

అచటు దాఁటి యయోముఖ మన్న పర్వతము ధాతు
నిచయ నిత్యసంధ్యారమణీయమ్ము తుంగశిఖర
కచమహాగురుచందనకాలాహిపుష్పమాల
మచటు దైతేయసంవాస మద్ది గాలింపవలయు. 116

సువరిలఘువారి కావేరి శుద్ధవారి కనిపించు
నపరిమితమోద లప్సరలటఁ గ్రుంకు లిడుచుసుంద్రు
కపురపుందావి మేనులఁ గస్తురితావి చనుల
నపనయం బొందకయ స్నాన మాడుదు రప్సర లట. 117

ఉదధిదేవేరి కావేరి యొద్దనఁ గుంభసూతి
త్రిదివమస్తకమాణిక్యదీధితిమ త్పదనఖుఁ
డుదితతేజోమహోరాశి యుండు నా పరమమౌని
పదజలేజ కేసరమౌళిభాగులై చనుఁడు పైని. 118

మిఱుకడలి మూఁడు పుడిసిళ్ల మేరలోఁగలదు మునికి
తఱుసలుల్ రక్కసుల్ గలరు తపసికిఁ బంటక్రింద
వెఱసరిన్ మౌని గని ధరణీధరంబుల శిరములు
పిఱుతివియుఁ గాలిగోళ్ళుల విద్రిచిపోవు నను భీతి. 119

అచటఁ దామ్రపర్ణి పయోధియతివఁ దీరవృక్ష
నిచయశాఖాసమాదృతనీర యగురునిషక్త

క చికురయు నసూర్యంపశ్యఁ గానము తాదృగ్వేణి
ప్రచురముక్తాకలాప మరకతమాణిక్యగూఢ. 120

తాము కృష్ణాభిసారికల్ దక్షిణ దేశనదులు
వే మొయిళ్ళు క్రమ్ము నిరుల విభులకై వెడలఁదాల్చి
యామెయి న్నీలిచీరల, నందులోఁ దామ్రపర్ణి
యామె సిగ్గులబరణి రహస్సమాగమరసాబ్ధి. 121

బాలసూర్యుని వెల్గుల పసిఁడిడోలలు సముద్ర
లోల వీచులు చిందులలోననే పాండ్యనృపుల
లోలముక్తాకలాపంబు లోభనీయకనకమయ
మౌళిఁ దోఁచుఁ గవాటంబు నోషధీశసమణిభూష. 122

అద్ది పొలిమేర పాండ్యులదౌ రాజ్యసీమ కచట
ప్రొద్దుమింట బ్రస్థానమ్ము పోవు వేళఁ దన పైఁడి
ముద్ద యెఱువు నుంకువ లుంచిపోవుఁ గవాటకాంతు
లుద్దవిడి సముద్రసుషమ లుయ్యాల లూచు నచట. 123

ఆ సముద్రతీరంబున నర్థనిర్ణయము చేసి
భాసమానపయోరాశి భయదవీచీఘటాళి
కేసరంబుల గ్రహియించుకేళిఁ జరింపవలె
త్రాసకరము సాగరవారి దాఁటు యత్నంబుచేసి. 124

మత్తసామజంబు సరస్సుమధ్యమ్మునందు జొచ్చి
యత్తమిల్లుగతి మహేంద్రమన్న పర్వతము జలధి
తత్తరంపడు నీళ్ళలో దాగెఁబో కలశసూతి
హత్తె దాని సముద్రాంతరాభీలవారిలోన. 125

కుసుమసితలతాప్రావార, కుండలిరత్నభూష
విసరదంభోవిహార యుర్వీధరభాగ్యలక్ష్మి
మసలి క్రొత్తకోడలివోలె మజ్జనఁ దల తడుపదు
కొసలఁ జూడానిబంధముల్ కొమ్మలు కానిపింప. 126

వేలుపులరాణివాసమ్ము విచ్చేసికొండ పరువు
లాళిశతసహస్రంబుల నాటలాడెదరు సతము
కోలక్రోఁతులు దూరనఁగోలలు కుంది కాళ్లు
వేలుపుందేవిడీ కన్నెపిందు వెసనాడుచుందు రచట. 127

పరవడిదినాల వేలుపుపతి వచ్చి దక్షిణాది
గురుశరధి స్నానమాడి చూడోజ్జ్వలచంద్రశకలి
పరశివున్ బూజ సవరించు పరమవ్రతంబు పూను
నరయ నుత్తాల వాశ్చుంబితాకాశ మచటి జలధి. 128

అటకు వందయామడల దవ్వైనట్టి లంకయందుఁ
గుటిల రాక్షసకోటుల కూటమౌ లంకయందుఁ
జటులవారాశి యగడిత చాయయౌ లంకయందు
గడఁగి మానవకోటి కగమ్యమౌ లంకయందు. 129

అదియ రావణునేల సహస్రాక్షు చేతిలోని
ముదుకఁడౌ మౌని వెన్నెమ్ము మునిఁగిన యసుర
చదురు నుక్కివ మీ రెండు జతకూడు వాని
పొదరుటిల్లది వెదుకనోఁ బొందు మీ ర్లంకయందు. 130

ఒక్కచోఁ జూపికొట్టు నింకొక్కచోఁ గలుచ యసుర
యెక్కడో దాఁచు ననుకొన నింటనే దాచవచ్చు
మొక్కలీఁడు ధరాకన్య మూర్ఖును భయరహితుఁడు
నొక్క కొణిదెఁడు మేరైన యుజ్జగింపక వెదకుఁడు. 131

కటిక రాక్షసుల్ లంకలోఁ గలరు చేతికిని జిక్కఁ
జిటిక వ్రేళ్ళుల నడుమను జిదిపెద రుగ్రజనులు
ఘటితకామరూపమురలతోఁ గడలఁ గ్రుమ్మఱుదు వారి
నిటలదృష్టులు మిఱుమిట్లు నెగడు నెగడులవోలె. 132

జనకరాట్కన్య వెదకఁగాఁ జనుదెంచి రన్న యలుకె
మనసులోఁ బుట్ట దసురులమందకుఁ బండ్లు కాయ
లు నెమకుచు వచ్చె నివి కోతులు భయంబు లేద యంచు
ననుకొనకన్ మీరు వెదకుఁడీ యంతిపురాననైన. 133

నెగడు శరధి నట్టనడుమ నీడపట్టుకుని లాగి
యగడు క్షుధ తీర్చుకొను దయ్యు మంగారక యనుపేరి
దెగసిపాటుది మీనీడ యెంతయు దాని కెడగ
బగళముంజేసి చనవలెఁ బరమ రక్షోనివసము. 134

మిసిమి తొలుకారు క్రొమ్మొయిల్ మేని వన్నియలవాని
విసరదాశా నిపీడ మౌర్వీ మహాధ్వనులవాని
మసృణకకాశ్మీరకాంతి దృఙ్మధు కృపాచ్ఛవుల వాని
సునఖునిలతాంగి మీరేగి చూచిరం డసురవీట. 135

లేదు వానితోఁ బనిపట్ట లేదాయె మున్ను మనకు
పాదుతోఁ బెల్లగించనౌ పనిపట్టె నిపుడు మనకు
నా దితిప్రభవుని నేల నాశాశలందు రాము
గాదిలిలతాంగి వెదకుఁడు కాంచినన్ జెప్పరండు. 136

ఎవఁడు భూజాత సంజాతహావాకుఁడై కనుగొను
నెవఁడు రాముభార్య ప్రవృత్తి నెనసి తా నేగుదెంచు

చిప్పరుకంటికాంతుల నభిషేకంబు పొందుఁజూడి మ
పువశిలామణో సుషమాపఘను రామునందు వాఁడు. 137

మఱియు నాపైని వందయామడమేర శైలమున్న
దరయఁ బుష్పితకాఖ్యమ హైమశృంగోన్నతంబు
ధరణిధరశృంగముల్ రెండు తనరారు నొకటి హైమ
సరసిజాభము కహ్లారసదృశంబు నింక నొకండు. 138

తమ్మిపువువంటి కొమ్ముపై తరణి తా నత్తమిల్లు
నమ్మతిఁ గల్వకొమ్ముపై జాబిల్లి యత్తమిల్లు
నమ్మి యేఁడాది కార్నెలల్ నరి దక్షిణాయనమున
క్రమ్ము చీఁకట్లయడవుల కార్చిచ్చులై యిరువురు. 139

నాస్తికుల్ నృశంసులు కృతఘ్నపుజాతి కానలేదు
నిస్తులపవిత్ర మగ్గిరి నీరంధ్రగగనపూర్ణ
మస్తకకృతసువినయ నమస్కృతుల్ గిరిసపర్యఁ
బ్రస్తుతమహస్కు శేగుడు ప్రభవిష్ణువులు మహితులు. 140

ఎఱ్ఱనవు తమ్మిమొగ్గ బీటిచ్చిన పైఁడివెలుగు
నఱ్ఱుగా నైన సూర్యుఁడు ప్రాలెడు కొమ్ముమీఁద
ముఱ్ఱుబాల్గున్నుకట్టెడు ప్రొద్దులగు తొలియీఁత
కుఱ్ఱవన్నియ రెండవకొమ్ముపైఁ గూడ వెదకె. 141

దాని దాటిన సూర్యవంత మనెడు పర్వతంబు
దానిసైతము దాఁటిన తరువాత వైద్యుతాఖ్య
మైన శైలము పదునాలుగైన యోజనములందుఁ
బూని వైద్యుతగిరి ఫలపుష్పసంభరితమూర్తి. 142

నాటుకొను నిప్పపూవు లనంతము లారగించి
తాటిరేకలదొన్నెలఁ దత్సుర యాని యాని
మేటి యీఁతగుంజు భుజించి మిసరేఁగుపండ్లు తిని
కోటి కెక్కిన సౌఖ్యంబు కూర్చికొండు గిరిమీఁద. 143

కనులకెంతో యందమ్ముగాఁగల దన్న మాటలోని
పనిత మర్థ మ్మదేమి? తద్వస్తుసౌందర్య మెల్ల
మనసునకును నచ్చిన దన్నమాట, యామాట యర్థ,
మునకు లక్ష్యమ్ము నట నొప్పు భూభృత్తు కుంజరము. 144

కుంజరముపై నగస్త్యర్షి కొఱకుగా విశ్వకర్మ
మంజుమణిరత్న శిల్పసంపద యెల్ల నవధిగాఁగ
రంజితమ్ము సౌధమ్ము నిర్మాణమ్ము మొదలి
[illegible] 145

యోజనము మేర నొకపడియోజనంబు లగు నెత్తు
రాజిత నానామణీహేమరత్న భూషితము గాఁగ
తేజపుంగూఁడు భోగవతీనామ పురి భుజగ
రాజవాసంబు కాంతిధారాపుంజ మొప్పు నటు. 146

వితత బహుకక్ష్య, దుర్ధర్ష, విష్వగ్భట పరిరక్షి
త, తరుణ భుజంగసేనావితాన దుశ్శత్రుభయద
తత సపత్నుల యలికిడీ తగిలినఁ జాలు భోగ
వతి జ్వలించు దర్వీకరప్రభుమహోగ్రపు విషాగ్ని. 147

పరమ విజ్ఞాని వాసుకి పాలించు భోగవతిఁ
దిరుగఁగా మున్ను నా కది తెలిసినయంతవఱకు
ధరణిజాతను దైత్యుఁడు దాఁచెడుచోటు కాదు
కొఱఁతపెట్టక జాగ్రత్తకోసము వెదకు డంతె. 148

పైన నవి యేవొ రాజ్యముల్ స్వల్పంబు లున్నవటఁ
గానవొ నని తోచినఁ గాంచు డచ్చటికిఁ బోయి
పైన మున్నది వెదకఁగావలసినయట్టి చోటు
కానిపించు దూరానకుఁ గకుదుత్తనందివోలె. 149

చందనపుఁ బద్మకపు హరిశ్యామగోశీర్షకముల
స్యంది వాసనల్ మందమందానిల నీయమాన
సుందరంబుగఁ గుమ్మమంచును గొట్టు ముకుతుదల
వెందు రమ్యాతిరమ్యంబు ఋషభ మన్నట్టిది గిరి. 150

జోగి నిప్పైనఁదాక వచ్చును బొరపాటు పొంది
చేగ తావి కాకృష్టులై చేరి చందనము తాఁక
సేగియౌను గంధర్వు లక్షీణతేజస్కులు మిళి
తాగురుద్రు రక్షాసుసంధామహస్కులు గల రటు. 151

శిగ్రు గ్రామణి శైలూషచిహ్నితుల్ శుభ్రబభ్రు
లుగ్రనాము లైదుగురు మహోగ్రగంధర్వు లందుఁ
బ్రాగ్రసరులు కాపుందురు రవిశశివహ్నిసములు
నిగ్రహసమర్థు లతితీవ్రనిస్త్రింశపాణు లయి. 152

తలఁప నచ్చోటె యా దరాస్థలికి దక్షిణపుటెల్ల
నిలిచియున్న గంధర్వుల సీరంధ్ర నిబిడమూర్తి
యలఘుజీవులు పోరాని దాపైని యమునిపురము
నలువుగా నది దాఁటె ప్రాణాలతోఁ బోవరెవరు. 153

కటికిచీఁకట్ల యిండ్లులు ఘనరోదనారవద్వి
కటుకజీవలోక నిరంతగాఢాంధకారవసతు

లటకుఁ బోరాదు నరవానరాళికి దక్షిణా ది
గుటజవాసంబు యముఁడన్న యుగ్రభోగి దగు నేల. 154

పరమభర్తృవ్రతాచార వైదేహిఁ జూచిరండు
పరము భార్యఁ దపస్విని వైదేహిఁ జూచిరండు
పరమురాలిని శ్రీమూర్తి వైదేహిఁ జూచిరండు.
మెఱయు నా యాశలన్నియు మీమీఁదఁ బెట్టుకొంటి. 155

శా. మాసాంతమ్మున కింద యుండవలె రామస్వామి యాయల్లకా
యాసం బిక్కడఁ గూరుచుండి యొక నేనై చూడఁగా లేను, మా
యీ సౌమిత్రియు నన్ను దుఃఖపడఁ దానేమో క్రుధాంభోధి వీ
చీసాంయాత్రికుఁడౌను మీ కొఱకు వేచెన్ రాజు రండీ వెసన్. 156

ఉ. వచ్చెదరంచుఁ గన్నులకు వత్తులువేసుక కూరుచుందు నే
పచ్చనికాంతి కన్పడిన బారుగ మిన్నున నాదు సైనికుల్
వచ్చిరటన్న యాశఁ గని వచ్చినవానికిఁ బూరుషార్థముల్
క్రొచ్చిననేలలో దొరకికోలుగ లంకెలబిందెలై చనన్. 157

చ. రమణ సదన్వవాయ జలరాశిశశాంకులు వారు వానరో
త్తములు మహాగుణాంబుధులు, ధారుణియందున జన్మ యెత్తి న
ట్టి మహితమౌ ఫలంబు ప్రకటీకృతమైచను కార్యమిద్ధి య
గ్గము పొనరించినన్ యుగయుగంబుల మీ చరితల్ వినంబడున్. 158

వ. అంత వారిని దక్షిణదిశకుఁ బంపించి పశ్చిమాదిశాప్రేషణార్థ మర్చిర్మాలా మహా
బలులను మారీచులను జూచి తదధిపతియుఁ దారాజనకుండును భీమవిక్రముం
డును వైనతేయసమద్యుతియు బుద్ధి విక్రమసంపన్నుండును నర్చిష్మంతుడును
నైన సుషేణుని మరీచి మహర్షి యపత్యంబును బ్రదక్షిణించి నమస్కరించి
యిట్లనియె. 159

చ. ద్విశతసహస్రసంఖ్యయును దెప్పరమైచను సేనమీది మీ
విశదపరాక్రమంబు నతివేలము పశ్చిమదిగ్గవేషణా
నిశితమనస్కుఁడై చనిన నీ వది నా కభివాంఛనీయ మే
ను శరణుచొచ్చెదం జుమి నినున్ రఘురాముని కార్యసిద్ధికై. 160

ఉ. తీరుచు నేర్పుమై వరుణదేవుని దూరధరిత్రి ముద్దమం
దారపుఁ బూలతోట రఘునాయకు భామిని సాధ్వి లోకమం
దారము దాచెనో యసుర దట్టులు వానరసేనఁ గూడి సం
చారముచేయు పశ్చిమదిశాగ్రహణైకమతిప్రగల్భతన్. 161

అల్పాక్కఱములు.
ఓ సైన్యపతులార! యుర్విజాత, భాసురగాత్ర ప్రభావైకదీ
ప్తాసమమూర్తి నెందైనగాని శ్రీ సముపేతనర్తింపజూడగా. 162

శ్రీసుషేణులు మీరు శ్రీరామకార్యాసక్తి వరుణదిశాంతవీధి
ఆ సురాష్ట్రంబులయందు శూరదేశంబు బాహ్లికదేశంబునన్. 163

భీమాఖ్యమగు నేల స్ఫీతజనపదామేయదేశంబులందుఁ బోయి
భూమికన్యావార్త పొలుపు తెలిసి యీ మాసపుంగడ కిటకురండు. 164

పున్నాగకాంతారముల్ పొన్నలున్ పొన్నారిగేదంగిపూదోటలున్
సన్నని వకుళాగ్రసంతానముల్ గ్రన్న గవేషించి కాంచి రండు. 165

పడమటికొండల పరువులై కదువులలోపల గ్రమ్ముపొదల
ముడుఁగుల చలినీట మత్తికాఁడు పడఁతుక నుంచెనో పాలింపుడీ! 166

ఎదురుపాతెడు నీళ్ళయేళ్ళలోన ముదియెఱ్ఱనీళ్ళల పొదలలోనఁ
గదియు కొమ్ములతోడికాంతారముల్ వెదకుఁడీసతి దాచిపెట్టవచ్చు. 167

కొండలఁ బొడుచుక గ్రుచ్చుకొను దండిశిలల పర్వతంబులందుఁ
గొండరాలకు మధ్యగుహలదాఁచియుంచెనో రాక్షసుఁడుర్వీసుతన్. 168

ఒకమొక్క మొలవని యూషరక్షితికి బొమ్మలై యుంద్రుదీప్తాసులై
యొకజాతితబిసులం దుంచెనేమొ యొకరిరక్కసుఁ డందుబోయికనుఁడు. 169

ఏ కల్పములవారొ యింత మనిసులా కొండకొమ్మలయట్లు నిలిచి
వే కాంచునట్లు కన్పింత్రు భయదాకార మొప్ప మీ రటుకనుఁడు. 170

ఆవ్వ్యమన్ గాలి నారికెడంబు తలలు జవ్వజవ్వన నూఁపె సాగరంబు
నవ్వుల నురువుల నర్తింపఁగా దవ్వులఁ గనిపించుఁ దక్షిణజలధి. 171

అంతరాక్కులు.

మొగలిడొంకల కాన్గుపొదలఁ గపీంద్రు లగవిహారులు వత్తు రాహారవాంఛఁ
జిగురుకన్నులవారు క్షితిజనందుంచునిగరణార్థము దైత్యనీచుఁడు కనుఁడు. 172

జలధివేలానివిష్ట శైలాంతగుహలఁ జలితతాళీవనాంత జాంగలభూమిని
చలువ సరకుచెట్లున్న సైకతస్థలానఁగలదొ భూజాత పోయి కనవలె మీరు. 173

మురచిపత్తన మొందు పోవఁబో నవంతిమరి జటిపురమొందు మఱియంగలోప
పురమునందునఁగనుఁడు భూజాతఁ బంక్తిశిరుఁడుదాఁచనువచ్చు జీవాంతకుండు.

మహితసాగరసంగమస్థలంబునందుమహీధరం బుండె మహీమహితాఖ్యమొందు
విహితమౌ శతశృంగవిభువును నుత్తాలమహిజరమ్యంబు రత్నమణిప్రస్తరంబు. 175

చెలువురెక్కలతోడి సింహముల్ చరించువలయమూర్తి హేమగిరిప్రస్థంబులందు
జలధిలోపలి మత్స్యసామజతిమిరాజివెలచి తమగూండ్లలోనఁబెట్టు సింహరాజి. 176

చెట్లపై గూండ్లలోన సింహముల్ వసింపఁగట్లపైఁ గొమ్ములందుఁ గరులు చరింపఁ
జిట్లు కుంభములందు జీర్వారు నెత్రుబొట్లుగా ధాత్రి తోఁచు బోక్కాణ మన.

సోల యాకొండ జలధిచొచ్చి వందయోజనాలదూరానఁ దేలి నాయంకరంబు
గ్రాలఁ బారియాత్రగిరిగాఁ గానిపించు నేలపై దానికొమ్మునిక్కుఁ గాంచనంబు.

నడుమ శతయోజనంబుల నాగేంద్రపాళికడఁగి చరియించు మేఘఘటలోయనంగఁ
బుడమికన్యక. నీటి ముడుతలయందుజెడుగురక్కసి దాఁచు జీకాకుపొంది.

అదిఁ గాంచన శృంగమందు వృక్షరాజిపొదులం గొమ్మలందుఁ బారీంద్రరాజి
పొఁదు నీడంబులందుఁ జార్చిక్యకాంతులూఁదు కందరములను నుర్వీజ తోఁచు.

అంత దుర్దర్శపారియాత్రంపుఁ గొమ్మువింత యష్టాపదచ్ఛవియు శతయోజ
నాంతముం గాంచుఁడచట నాశంసితార్థచింతులై చూడవలయు సీతమ్మయున్కి.

కర్ణాటక చతుష్పదలు.

చతుర్వింశత్కోటి సంఖ్యాకు లనల ప్రభీకాశులు భీమబాహులున్ ఘోర
గతుల్ కామరూపులు గంధర్వు లచటవితతముగను రక్షావేశులై యుంద్రు. 182

అచటఁ గించిత్కా మాహార మాహారవిచయనార్థంబు మీ ర్వెట్టికోరాదు
నిచితనాదేయంబు నిర్మిమీష యట విచర్లిక మొదలైనవి పత్రములు తిని. 183

నాకేమి యంచు గంధర్వాళిపైనదూఁకబోకుఁడు సమిద్ధార్వహుల్ వారు
మీకు సాధ్యులుకారు మీరు వానరులజోకగా నున్న మీ జోలికే రారు. 184

సముద్రాంతరావర్జనాపోరమ్ము వమద్వహ్నిగంధర్వమాలాకమ్ము
నమచ్ఛత్రుసంతానరక్షాకమ్ము సముదితోగ్ర బాహాశక్తి రక్షించు. 185

మీఁద వజ్రాఖ్యభూమిధరలక్ష్మి వైదూర్యవర్ణాభ వజ్రసంస్థాన
మేదినీజానేకమృదులమారకత చోదనచ్ఛాయావిశుద్ధైకధాత్రి. 186

తదవనీభృద్గుహా తాపింఛకాంతి మదాంధ్యధరాంతశ్చమల్లేఖవోలె
విదితశంపాదేహ విభుధర్మపత్ని యొదిగియున్నదొయేమొ యుర్వీజకనుఁడు. 187

ప్రావేలు పుర్వీధరశేఖరమందు శ్రీవిదేహ పతిదుహితృమణి నట నెందొ
మే విగాహితమైన యిరుల గుహలోన నో వెట్టుఁ బెట్టునా యొగిఁ బశ్చిమదిశ.

శతయోజనాయామ శైలాగ్రగుహలు శతధృతిసృజనాధిషణా చిత్రములు
క్షితిధరరమ స్నానమ్ముసేయుచో నాభి గతవారి జాఱునాఁ గనిపించుఁ గడలి.

అంతఁ గడలిలో నాల్గవపాలు మేర కాంతవార్బంధమ్ము కడచన్న చక్ర
వంత మన్గిరి తోఁచు వాఁడి వేయంచుసంతన సుదర్శనము సంతరించె నట.

మును విశ్వకర్మ, వేమొన వాలు పూని దనుజుని హయగ్రీవు దండించె స్వామి
కొని శంఖచక్రముల్ కోరింద చెట్టు మను బంకవలె నోట నుచ్చిళ్ళు క్రక్క.

హృషీకేశుఁడన్నన్ హేరాళకోపి తృషావేగి యసుర వైదేహి నచ్చోట
ముషితబుద్ధి త్రివిక్రమునిదెస నిరాదరషాడ్గుణ్యకారి నెఱపి దాఁచవచ్చు.

శిలోచ్చయసానువుల్ చిత్రముల్ రమ్యములు విశాలములు పరిమూఢనాసాగ్ర
బిల పరిమళములు నట వెదకుండీ సీత జ్వలితరత్న క్షితిసుషమ మెఱుంగుబోణి.

అఱువదియు యోజనా లాపైని కలదువరాహ మను ఘనపర్వతమ్ము సువర్ణ
భరశృంగము నగాధభయదాంబుధి యనుమురువుకంబము కాకిబొడ్డు పట్టెనన.

అందుండుఁ బ్రాగ్జ్యోతిషాఖ్య పట్టణముసందీపితోర్జితాష్టాపదోజ్జ్వలము
నందుండు నరకుఁ డన్నట్టిదానవుడుచిందిపోయిన మట్టె క్షితి నెత్తువేళ. 195

ఏధితైనోనిరాకృతి సేయఁడంచు సాధింపంగా భూమి జలరాశి మునుంగ
స్వాధీనపతిక యొయ్యారంపుఁ బోత్రి ప్రోథమ్ముతా నెత్తిపూను నవ్వేళ. 196

ఆ మట్టిముద్దకును బ్రాణప్రతిష్ఠ స్వామి చేసెను నేలచాన నోదార్చి
నా మసటు నసుర యేడవు కంచుకోటలా మీదఁ గట్టె రోదోంతరం బాఁచు.

వడిఁ గశ్యపప్రజాపతికూతుఁ గొనియెఁబడఁతుకఁ జతుర్దశిని వానిచావామె
పిడికిటంగల దసురవీటిలో నెల్లఁబుడమికూతును జూడఁబొం డెల్లగుహల. 198

మేఘవంత మనియెడి మేదినీధరము ఓఘధారాప్రస్రవోరుకందరము
మాఘమాఃప్రాతస్స్నమల్లీ రుచి, విధుతాఘంబు సర్వకార్తస్వరంబు గిరి. 199

విరచితోదన్వ త్కృపీటతాడనరు దురుఘోషగిరి కందరోరుప్రతి స్వ
న రీణామతి మృగేంద్రవ్యాఘ్రగర్జ లొరపిళ్లు పెట్టు నట నుప్పరంబెల్ల. 200

తురాసాహునకు నిందు నభిషేకంబు సురానీకముల్ భాసురంబుల్ చేసె
గిరీంద్రంబు పూజాకృత్స్నమూర్తి కపి వరుల్ సపర్యాసవంబుగ వెదకుడు.201

జాతరూపమయంబు క్ష్మాజసంతతియు వే తరుణమార్తాండవిభ్రమావహము
నాతతగిరిసహస్ర మంతఁ గన్పించు శ్రీ తావి మునరు పుష్పితకాననముల.202

ఉన్న దా గిరులలో నుత్తరపు మేరు వన్నాడు మార్తాండు డతిప్రసన్నుఁడయి
మున్నా మహాశైలముం గాంచి నేఁ బ్రసన్నుడనైనాడ నిశ్చయము నీయందు.203

వగలు రేల్ నీకు లోపములేదు పైడి జిగులవెల్గుల కోయి క్షితిభృన్మహేశ!
తగులు నీ శృంగసంతతి వసించెదు సుర గంధర్వుల శరీరముల పసిఁడిజిగి.204

దివౌకులును విశ్వేదేవతల్ సురలును వసువులు నుదీచీనూత్నసంధ్యా వి
భవదర్శనార్థంబు వచ్చి యీ మేరునవధరింతురు తరణి యర్చానిరూఢి. 205

ముహూర్తార్ధమందున్ మొగి శతసహస్రమహాహా!యోజనములఁగటాక్షించు దరణి
రహోమూర్తియట్టుల్ రాజత్క్ష్మాభృ దహోపురుషిక కనుల కస్తంగమించు. 206

అచ్చోట విశ్వకర్మాభినిర్మితము పచ్చలును నీలముల్ ప్రాసాదపరిఖ
లచ్చుపడఁ గట్టినది యలరారు వరుణు నుచ్ఛ్రస్థలీసౌధ మూటాడె మిన్ను. 207

అస్తగిరిమేరువుల యంతరమునందు నిస్తులము మణివేది నిట్టలము పొందు
ప్రస్తరము కొలువుండు వరుణదేవుండు విస్తార మిరమ్మదవేశంతమూర్తి. 208

తపస్సుఁ దా భావించు తత్త్వజ్ఞమౌళి సాన్నాయ్యనిధి మేరుసావర్ణి కొండ
కన్నా కవరబ్రహ్మాయుఁ గమలాప్తతేజుడున్నాఁడు కొండపై యోగీశ్వరుండు. 209

చరణమూర్ధులు మేరుసావర్ణిఁ గాంచి ధరణిజాత ప్రవృత్తి తగును బ్రశ్నింపఁ
బరమమౌనిని జూచి ప్రశ్నించు ఫలము ధరణిజాత ప్రవృత్తి తనయంతఁ దెలియు.

జీవలోకమున కా శిలోచ్చయవేది కావల మఱేమున్న దవగతము కాదు
దేవుఁడా సూర్యుం డదేవుండు పైనిఁ గావిరులుచీకట్లు క్రమ్ము దేశమున. 211

మహాక్కర.
మిగిలి యచ్చోట జీవలోకాక్షినిమీలనం బంబుజాప్తు తుదివెల్గు
తగిలి చీఁకట్లు కృష్ణసర్పముల మొత్తము లుండు లోతైన పెద్దగుహా
ప్రగతజానువు లూర్ధ్వజానులు దైత్యపతులెవ్వరో కాని యిరుల మొత్త
ముగఁ జరింతు రసూర్యుల చంద్రముల్ మూర్తిమదజ్ఞానపుంజములు. 212

వరుణదేవుని పూఁదోటలోఁ బూలుప్రాలుసంజల నెఱ్ఱవెలుఁగులొప్పి
మరుసటిదినంబు ప్రొద్దుట నల్లనై మఱి తెల్లనై పవల్లెల్ల నవి
యరయ నచ్చటనున్నవారికిఁ దెలియదు వస్తురూపంబు తెలిసికోను
ధరణిజాతవియోగభావముచేతఁ దగు నెఱుంగను స్పష్టమార్గమున. 213

చ. వెసఁ బరిపూర్తికాకమునుపే నెల యిచ్చట నుండఁగావలెన్
మసలినవాఁడు వధ్యశిల మధ్యమునందున నుండు మీరు ధా
త్రిసుత గవేషణాధిగతదేశులు చూచియ రండు నీలర
క్తసితవిధా దినప్రళయకాలము కల్గెడు చోటు దాఁకనున్. 214

ఉ. ఏను కపీశ్వరుండగుట యెంతయు నిష్టమయేని మీకు నీ
వేను కపీశ్వరుండగుట నిక్కము రామునిసేఁత, తాను ప్రా
ణానికిఁ బ్రాణమొడ్డి యవునా మఱి నన్ను సముద్ధరించె నిం
తైనను జేయజాలమొ గుణాబ్ధికి బ్రత్యుపకారలేశమున్. 215

ఉ. ఎప్పటి కేది కావలయు నెప్పటి కేది పొనర్పఁగావలెం
జెప్పఁగఁజాలు మామయు సుషేణుఁడు భీమపరాక్రమాబ్ధి మీ
కొప్పఁగ వెంటవచ్చు వరుణోపలపశ్చిమవార్ధి దాఁక నా
కెప్పుడు మీరు కన్పడుదు రిచ్చటఁ జూచుచునుందు మీకునై. 216

చ. ఉదయములందు రండు మరియున్ మలుసంజల యెఱ్ఱ వెల్గులున్
గదలిన మీ నవారుణితకాంతిదృగంశు చకచ్చకద్విధా
ఛిదురముగాఁగఁ గన్పడదు పృథ్వితనూజయుఁ గానిపించిన
ట్టిది పొడ యున్న దాని ప్రకటీకృతి మున్నుగ గోచరింపఁగన్. 217

పట్టిన యెఱ్ఱజేగుఱుల పశ్చిమదిగ్గిరి దుమ్ముకొట్టుకొ
న్నట్టి శరీరధారులకు నాయువు మిక్కిలి యిచ్చుఁ దమ్మిపూఁ
జుట్టము నచ్యుతంబు తన శోభకు నా ప్రళయాచ్ఛముల్ ఛవుల్
నట్టువ కీ గతిన్ దినదినప్రళయంబగుఁ గోప మూనుచున్. 218

అంత వారి నందఱఁ బశ్చిమదిశకుఁ బంపించి యుత్తరదిశాప్రేషణార్థంబు సర్వ
వానరసేనా ప్రథమయూథపతిని శతవలిని శతసహస్రవానర వీరప్రాజితఁ గాంచి
యిట్లనియె. 219

బంధులము మీరు నేను వైవస్వతులము నీవు నీతోడి సదృశంబు నీ చమువును
మొగి మనోవాయువేగాములు తలంపఁ బ్రథమదుర్గములరు కపిరాజ్యమునకు.

ఇమ్మగ నుత్తరాశను మహీస్థలి మిక్కుట మొప్పు మార్గిత
వ్యమ్ము నెలన్ సమస్తమునయందునఁ జూడఁగ మీర నేర్తు రు
గ్రమ్మగు దోర్బలంబు నధికంబగు వేగము సూక్ష్మబుద్ధి మీ
సొమ్ములు రాముభార్యఁ జని చూడుఁడు మత్ప్రియమాచరింపఁగన్. 221

ఉపకారంబును బొంది ప్రత్యుపకృతి వ్యాఘాత్ముఁ డెవ్వాఁడు కా
డపరాధం బని యంతకంటెఁ గలదా యా పాపమున్ నారకా
స్రవుఁ గుల్యాక్రిమితన్ ఘటించుఁదను దూరంబైన యామాటకా
దిపు డీ నెచ్చెలికాని కార్యకరణం బేలాగు కాదందుమో! 222

మన మింత యింత వారము మనతోఁ బనిలేదు మనకు మైత్రీఫలమై
చనుఁగాక మన పరాక్రమ మనితరసంస్థానరమ్య మాశ్చర్యదమున్. 223

అవనిని జూడగా వలసి నట్టివి సర్వ ముదీచియంద యు
న్నవి హిమవన్నగంబు కనినన్ మఱి చాలు నదొక్కఁడే మదిన్
బవి యన నెట్టియాయుధము పర్వత మెంతది దాని ఱెక్క లె
ట్టివి సురరాజు కీదృశుఁడు డెప్పర మౌను దలంచినంతటన్. 224

సీక్కలు.

మొదట నిచ్చోట నున్న నదీవనంబులు గిరికందరములను జూచి
పిదప మ్లేచ్ఛముల్ శూరసేనపుళిందపృథువులు ప్రస్థలమద్రకము
లుదితకాంభోజయవనకురుభరత లుర్విభాగములును శకధరిత్రి
వెదకి బాహ్లిక టంకణపౌరవ వీథులన్ ఋషికముల్ చూడవలె. 225

పరమచీనముల్ చీనముల్ నీహారపటుధాత్రిదరదములు హిమవంత
మరసి శివజటాజూటికాభోగ సీమంతశైవాలినీ నీరముల
సరగ లోధ్రపద్మకషండపున్నాగ సల్లకీ దేవదారు వనరాజి
ధరణికన్యక దూషితాత్ముండైన దైత్యుండు దాచెనో చూడవలె. 226

అంత సోమాశ్రయం బున్న దర్పాసమాయాత దేవగంధర్వయక్ష
కాంతల పునఁగు జవ్వాజి పరిమళాక్రాంతదిగ్దేశాంతభాస్వరము
వింతసేయునొ వేల్పువల్వలు కట్టివెస లొద్దుగుల పూవుదుమ్ముతలకు
చెంతలన్ రాచి విస్మయానిమిషదృక్సిద్ధి జానకియక్షి యన్నటుల. 227

అట మహాసానువు మహాద్రికాళమన్నాఖ్యది మంత్రించినట్టులుండు
అట మహోష్ఠాపదపదంబు హేమగర్భాఖ్యమ్ము శైలరాజమ్ము కల
దట సుదర్శనభూధరము లతాంతకాంతార ధాళధళిపటువు
నట మహాక్షేత్ర మగు గిరిదేవసఖాఖ్యమ్ము దేవతాగేహకము. 228

ఉరక దిక్కులుతెలియక యాడాడ నూఁగాడుచుండంగ విరిసిపోక
మఱియుఁగార్తస్వరాశావికృష్టులై మహిమంబుచెడక మీరెల్లరును
గుఱుతుగా లుప్తదుష్టులయి సౌందర్యగూఢభావ పరిహీనమతి లేక
మెఱయు దేవతాకన్యా కనకచేలమృదుతాసమూహాలు కాకయును. 229

కాళహేమగర్భ సుదర్శనములందుఁ గనువడి దేవసఖగిరియందు
హేళికాంతులు తగ్గకముందు మహిసుతపాడ యున్నఁ జూచుచును
గేళిదీర్ఘికలందు డోలలయందుఁ గేతకీ వకుళక వనములందు
హేళి దేవతాకాంతలు చరియించు నాయాయి కందరభూములను. 230

ముసలితొండలు బహువర్ణచిత్రితామోఘ కాంతిచ్ఛటాతనువులొప్ప
మసలు బహువర్ష కాలపతితములు మాఁగి నీళ్ళ గిరిదరీస్థలుల
మొసళులున్ బయోగ్రస్తార్ధ దేహముల్ మొద్దులై ప్రస్తరపల్వలముల
నెసఁగువాని దారుభ్రాంతి సామీప్య మెనయక ధాత్రిజఁ జూడవలె. 231

ఎటులఁజూచిన శతయోజన మెడారియేచు నచ్చోనిర్వృక్షకంబు
ఘటిత మిథ్యాజలాసార, సనిదాఘ, కాలిదారియునైన ఁగన్పడదు
పటుమహాలంఘనంబుల నది దాఁటి పరమ విశాల మాకసము దాని
కుటజముల్ వృక్షముల్ ఫలంబులు నదీకుల్య లేనిదాని నంతటను. 232

అటనె కైలాసమున్నది శివనంది యమ్మవారును భృంగిరిటుఁడు డుంఠి
యుటజవాసి మహాపరమేశుండు యోగీంద్రులకుఁ గాని కన్పడరు
ఘటితమౌ మహాశ్వేతభావమున నాకారమ్ము లేర్పరింపఁగను రాక
పటువులు పరమహంసలు స్వచ్ఛమౌళితమహస్సు లోఁగాంచెదరు. 233

మింటిమెఱపుల వెలుగైనది వళక్షమేఘ సన్నిభమైనదియును బైడి
బంటి సుషమామనోజ్ఞమైనది మణివైదూర్య మరకతశ్లిష్టమును
కంటికిం జారితార్థ్యము కలిగించు కలుముల తుదియెల్ల యనఁగనైన
దంటమోములదేవర జిగులసౌధము కుబేరునిది కన్పించు నట. 234

చెలిమికాఁడైన ముక్కంటి తలమీఁది శివనది రత్ననిర్మితము నేల
వెలసి ప్రతిబింబరూపమ్ము పొందినవిధముగా నొక తటాకమ్ము కల

దలఘుకారండవాకీర్ణ మష్టాపదాంభోజరమ్యంబు చెఱువునొడ్డు
జలము వనరాజి కొలుపుచున్న లచ్చరలవిహారదేశంబు నది. 235

పరమభక్తుడు నిజముగాఁ జెలికానిభావమ్ము పడయు టనాదిమతము
ధరణిజాపతికేను మిత్రుఁడ నైనదారిఁ దాను పినాకపాణికిని
బరమమిత్రుఁడు వైశ్రవణుడు యక్షపతిసర్వభూతవంద్యుడునుబొల్చు
బరమవీరశైవాచారపరుఁడు దిక్పతి యలకాపురాధీశుఁడయి. 236

జ్ఞాతిశత్రుత్వ మది పరాకాష్ఠ నెసంగు రావణవైశ్రవణులమధ్య
సీత నచ్చోట వైశ్రవణుఁడెఱుంగు చెలు వేర్పడకయుండ దాచినను
చేతను లయినవారికి ననుమాన చిహ్నంబుగలుగదు మఱియునిద్ది
హేతువై దాఁచనువచ్చును వెదకుఁడీ హేరాళచంక్రమప్రాభవులు. 237

పైడిమేడలలో ముందువెనుకలు వచ్చునట్లుగ గట్టినవియునైన
గోడలందున మూలలందున మణికుట్టిమస్థల రత్నపుత్రికల
నీడ లాఱని వెలుఁగులచోటుల నిర్వ్యూహగిరికందరములఁ దరులఁ
బైఁడికంటుల బావురాలయు గూండ్లవలభులందున రత్న దేశముల. 238

ఇవతళించిన నీళ్ళ చెర్వులయందు హేమాంబుజాతసంతతియుఁ జిత్ర
మవును రేకులంచుల పైఁడిచాఱలు నాదిమ్మ నంటుచో నందముగ
నవనిధుల్ సూచితంబుగ మఱియునానావర్ణములుగాగ జిలుఁగుజిల్గు
ఛవుల చుక్కలు చుక్కలు పరిమళాభ్యాసంబు నాసాగ్రతర్పణము. 239

అంతటిమనోజ్ఞమైననెడఁ బరమమనోజ్ఞాకార భూజాత నెచటనైనఁ
గాంత మందమ్ములోపల నందమ్ము కలసిపోయెడునట్లు దాఁచనగు
సంతసమ్ము వివిచ్యమానంబుగా సంగతహేతుసంచయ విమర్శ
పొంతనలబెట్టుమీరు సౌందర్యంబు పొరలుతీసి కనుండుభూమిసుత. 240

క్రౌంచగిరియున్నదా పైఁ గనుపపులుకాంతారజంబైన వెలుఁగురేక
చించు బెజ్జమ్ము కన్పించుఁగొండలోఁ జేరఁగావలె నప్రమాదముగ
బ్రాంచితుల్ దేవరూపులు సూర్యప్రభావంతులు మహర్షులచటనుండు
రంచులంచులఁబడి పోవు డాయాస మనక యుదీచీదిగంతములు. 241

గురునితంబయు వరగుహయును క్రౌంచకుధరేందిరయు దానిసొగసు చూచి
యరుగుడా పైన వృక్షము కామశైలాఖ్యము విహగాలయంబునకు
సురలు యక్షులు గంధర్వసమితియుఁ జొరరాద యాప్రదేశమ్ము దైత్య
వరులు పోరాని వాచోట్లు వెదకుఁడా పరమదేశమ్ము భూకన్యకయి. 242

ఇదియు మానససరమును క్రౌంచభూభృత్కోటిదేశసంస్థములు వాని
వెదకి మైనాకనామకగిరిరాజు వెదకుఁడు దానవశిల్పి గృహ
పదము మయునిది మైనాకగిరి యశ్వవదనలు గిరిమీఁద నచ్చటచట
సదనముల్ కట్టి వసియింత్రు గగనమ్ము సంగీతభంగీతరంగముగ. 243

పైన వైఖానససరస్సు నపరంజివన్నె యంచల విహారములచోటు
చానలంగూడియట సార్వభౌమంబు చనుదెంచును గుబేరుసామజము
పూనివైఖానసుల్ వీతకల్మషుల్ పురుషవంద్యులు మహర్షులు వసింతు
రానెలవులందుఁ దలతోఁ బ్రణామంబులాచరించి యడుగుండీ లతాంగి. 244

ృక్కఅలు.
ఆ చెర్వు దాఁటినమీఁద నర్కచంద్రాంశు ప్రసార
పీచీదరిద్రమ్ము మొయిలు పిసరు కన్పింపనిచోటు
పోఁచగానైన నక్షత్రముల వెల్గు పుట్టనినేల
ప్రాచీనమగు చోటు విగతప్రాణి నిష్పక్షికంబు. 245

దేవకల్పులు తపస్సిద్ధదీధితి దివ్యకాంతులను
దేవతామూర్తులు ఋషులు దేశమ్ము దేశమ్ము సూర్య
దేవుండు వెలుఁగుల పిండు తీర్చిన తీరుగాఁ జేతు
రా వెగ్గలంబైనచోటు నవసరవ్యాహతంబుగను. 246

ఆ పైని శైలోద యను మహానది యంగదట్టముగ
నేపు పొందిన కీచకములు నిరుతీర మిమ్మడింపఁగను
జాపర్వు వెట్టుచునుండు సవరిల్లు సన్న వేణువులు
గీ పెట్టు నావర్తతీవ్రకీలిత కేళివాయువుల. 247

అచ్చోటి ఋషుల వెదుళ్ళు నవియుఁ దమంతటఁ పడవ
లచ్చుపడంగ నీయొడ్డు నాయొడ్డు నరుగుచుఁ జేర్చు
విచ్చిన పొదుగైనయట్టి వెదురెక్క వెస వాల్చినంతఁ
జెచ్చెర నవతలియొడ్డు చేర్చు మూసినకంటిలోన. 248

పొలుపుగ నట నుత్తర కురుభూములు పుణ్య దేశములు
నెలవులు విమలశైవాలినీ సుధానీరములకును
గలితమనోహరసస్య కాండైక కాంతారములును
జెలువొప్పఁ నాత్యుష్ణ నాతిశీత మశీతాంశు వెలుఁగు. 249

ంరాక్కఅలు.
ఎఱ్ఱతామరపూఁదోట లిందిరానివసభూము
లిఱ్ఱికన్నులవోనివి యిఱ్ఱిగోరజము తావు
లుఱ్ఱుకట్టువిధాన సముద్భూతమధురసమ్ము
లెఱ్ఱవారిన మలుసంజ లెత్తిపోసిన విధాన. 250

నల్లకల్వపూఁదోటలు ననుపువెంచు సునుఁదావు
లల్లలాడు తరంగాలి నాకుపొత్తి యుదుపములు
తల్లడంపడు నవషట్పదప్రియు వేగదర్శ
నోల్లసన్మందహాస కృతోన్మీలన ప్రణయినులు. 251

చెఱువు లుల్లలదూర్మికాశృంగాటకములు నొద్దు
నిఱకటంబైన మనుపూవుటీరంబులను మరుఁడు
తఱిమెనంబెట్టు సంకేతిత నిమేష మనభియాత
గఱకు దేరు వృషస్యంతికై భుజంగతతి యార్తి. 252

అచటి సెలయేళ్ళిసుకతిన్నె లందంబు చిందుకొంచుఁ
బ్రచలితప్రతీపదర్శని వరువెత్తజఘనభాగ
సిచయ మది జారినట్టులఁ జెలువొందు నిట్టిగిరిజ
లెచటు వొందు నచ్చటు ప్రియాహితనఖక్షతము లన. 253

అంతరాక్కాఱలు.

భూమిధరములు నిత్య పుష్పితము లొప్ప
భూమిపరిమళభరితములు స్పృహ. లీను
భూమిజంబులు వస్త్రములు సమర్పించుఁ
గామధేనువు నేయు కైసేతలట్లు. 254

మొగిని సర్వర్తుసేవ్యముల ఫలరాజి
నగము లిచ్చు సమర్పణాయత్తబుద్ధి
మగువలకుఁ బూరుషులకు మంద్రాట లేని
నగలు రత్నముల్ మణికనకము లొసంగు. 255

ఇద్ది కావలెనన్న యూహ కల్గుటొండు
యిద్ది లభియించె నన్నతృప్తికనుటొండు
తద్ద రెం డవికావు తత్ క్షణోత్తమతులు
నుద్దిలే దా తరులకు నుపద లర్పింప. 256

అల్పాక్కాఱలు.

కలుగును వస్తునికాంచు మూహ కలిగిన సమకాలికం బైనదై
యుల కోర్కి కలుగ లేదన్నట్లుగా నిలచిన యానందసీరధిగ. 257

నెమ్మిఁడు సంకేతపోటాన్వసం బుప్పరం బుమియు వాయువు చలించుఁ
జప్పలించిన తాళపోసరవము మప్పితమవు నాట్యమందిర మన. 258

మహాక్కాఱలు.

అల నకల్పాగసంభూత దివ్యభూషావళీ లలితావయవలు నంగ
నలును పూరుషుల తపస్సమాత్త మహాసిద్ధమహిమలు భోగులును
నలఘు లముదితుఁడని లే డసత్ప్రియుఁడని లేఁడు నవ్వినజనులనవ్వు
లొలయు వీణాగ్రశబ్దానమత్తంత్రికోత్పన్న తీవ్ర స్వరస్వనము. 259

కుసుమశరచాప శింజినీ మంజుల ఘుమఘుమారావాంకురములు రమ్య
కుసుమపరిమళ ఘూర్ణిత తరువల్లి గుల్మసంతానమ్ము నిత్యమును
విసరదోంకార మశ్యామ బంభరావిర్భూత సంరావ సువరిణాహ
మెసఁగు నచోటి [illegible]

నాగకన్యల గంధర్వసిద్ధకిన్నర కన్యకలయు విద్యాధరాంగ
నాగురుసమూహములయు చేలాంచలనాట్య రేఖాహాతు లర్కసమ
భాగ తేజోనిధానులు కృతపుణ్యభాగధేయులు పూరుషులు చరింత్రు
మాగగుండెల యందుఁ దేగా కత్తిమోపినట్లున్నవా కోరికల. 261

ఉత్తరకురుభూములమధ్య కనకమయోర్వీధరం బున్న దచటనింద్ర
పత్తనీసమాయాతులు శతధృతి పత్తనాయాతులు నుండుదురు
పుత్తడి వెలుంగు నెండలు కాయు నా భూధరమందు నది విసూర్య
మాత్తదేషేక్షణాకాంతి సంయోగమై సోమగిరి దాని పేరు మణి. 262

అట ననస్తంగతుండైన శీతాంశునంశుల ననుమేయతఁగను సూర్యు
డటదపించు సూర్యునిచేత ననుమేయ మమ్మృతాంశుమౌళి యేకాదశ ని
కటమూర్తులు శతధృతిబ్రహ్మర్షిఘటలచేఁ బరివృతుండయి వసించు
నట నచటుదాఁటి మీకును నఖిలభూతముల కగమ్యమగు. 263

సోమగిరి చూచి వెనుకకుఁ దిరుగుడు సోమగిరి వెనుక నది యసూర్య
మాము కవిసి మీ రేగినఁ దిరిగిరా రాచో టమర్యాద మంధతమ
సామయాస్థానియు నచంద్రమసము భూతాజ్ఞాత మెవ్వరుచనిన గుర్తు
హోమధూమమ్ము పొలసిన గుర్తులే దుచ్ఛ్వాస మాడినగుర్తయిన. 264

క. నెల కాకమున్న రావలె సలలితగుణుఁడైన రామచంద్రు దిదృక్షా
వలితాపాంగచ్ఛవులల్లల నరుణితమైన రేక లాఱకమున్నన్. 265

క. ఒకవంద దిక్కులైనను నికరంబుగ లేవు భక్తి నిండినదగు పొం
గుకుఁదగినయట్లు వెదకించి కపిసమూహంబు పంపు చిత్తముచాలన్. 266

క. జలజాప్త వెలుఁగుపిండులు చలించుపర్యంతమైన క్ష్మా వెదకుటమై
వెలి నెచట నుంచు జానకి ములుచయుఁ దా నంధతమసమునఁ జొచ్చిననున్.

క. మొదల ధరాకన్యకదగు మెదలిక తెలియంగ నగుట మేల్కాక మరీ
కదలిక కదలిక, శాత్రవ విదళన గమనార్థవిజయభేరి పొనర్తున్. 268

క. ఆ మాట యిప్పు డెందుకు భూమీజను వెదకిరండు పోయి వినతసూ
గ్రామాణ్య తేజు లాపయి వ్యోమసమాపూర్ణ శితశరోదధి యగుతన్. 269

మ. మహనీయంబు రఘుప్రవీరుని కృపామౌగ్ధ్యంబు శాఖామృగా
ళి హరం బెట్టిదొ స్వామికార్యమతికేళీవైభవం బెట్టిదో
ద్రుహిణాండంబునఁ దెల్లమైచను రవీందుజ్యోతి ముక్కాలమున్
విహరద్వానర శౌర్య చంచల దిశావీథుల్ ద్విపీత్యంబులై. 270

వ. అంతవారి నుత్తరదిశకుఁ బంపించి సుగ్రీవుండుమనంబున నిట్లని వితర్కించె. 271

క. అతి నిర్భయుండు దైత్యుఁడు క్షితిజాతను దనపురంబు చేర్చును గడుసై
శతయోజనముల జలధియు నతార్యమన్యులకు నాకు హనుమకు దక్కన్. 272

గీ. జాంబవంతుఁడు దానికిఁ జాలుఁగాని నాకఁజాలదు మోకాలు నొప్పివట్టి
నాకు హనుమంతుఁడొక్కఁడున్నాఁడుగాక యీ మహాకార్యభారము నెత్తలేను.

వ. అని వాయుదేవతాపత్యంబు హనుమంతుం జూచి యిట్లనియె. 274

క. అదియేమి క్రిందిచెక్కిలి మొదలింటి శతారఘాతమున నగు మచ్చన్
మెదలుననుచుఁ జేఁ దాఁకుచు నది యేమియు లేదటంచు హసితాననుఁడై.

మ. అవనీదేశము సర్వ మెంత పరిణాహం బొప్పు నాకాశ మెం
తవు నీ రెండును వైనతేయుఁడొకఁడాహా! ఱెక్కలం బట్టుఁబ్రో
డవు బాహాయుగళంబునందునను గూడల్ వేయుదున్ నీవు, వి
ష్ణువు శ్రీరాముఁడు దీటుగాఁగలరు నిన్నున్ వైనతేయుం గనన్. 276

చ. తలపయిఁదా ననంతుఁడును ధాత్రిని దాల్చు నతండు భారమున్
దొలఁచిన నీధరావహనధూర్వహుఁ డెవ్వఁడు వైనతేయుఁడు
జ్జ్వలచలపక్ష చంచలుఁడు పట్టినభారము నాల్గునాల్గు ది
క్కులకును ద్రిప్పు నీదు భుజకోటి యనంతఫణాప్రమాణమై. 277

చ. మతికలిమిన్ వచించెదరు మానక వేల్పుల యొజ్జయౌ బృహ
స్పతి నతినాస్తికం బయిన భావపరంపరచేత వక్రమౌ
నతని మతిప్రగల్భతయు నర్థవినిర్ణయ రూపమైనదే
మతి యొకనిన్ను వీడి హనుమా! యనుమానము లేదు లేదటన్. 278

మ. సురగంధర్వభుజంగదైత్యఖగయక్షుల్ లేరు దక్షుల్ నినుం
దొరయన్ లంఘనచాతురిన్ జలధి గండూషింతు దూషింతు ని
ర్జరదైతేయచమూసమూహము నఖచ్ఛాయాప్రమీతంబుగా
స్థిరయుష్మన్మతివిక్రమంబులు జగత్ క్షేమంకరంబుల్ సఖా! 279

క. ఒకవేయి గండములనుండి కాచితివి తెచ్చి తెచ్చి నేఁడే నను ముం
పకు రామకార్యపాథోధి కృపీటోన్నత తరంగదృప్త భ్రమిలో 280

శా. నేర్పొప్పంగను నాకు రాఘవునకున్ నేస్తంబు గావించి తా
నేర్పొప్పంగను భూమికన్యఁ గని యా నేస్తంబు నిల్పందగున్
సర్పిష్మద్దవిసున్ బలెన్ గృతభవత్సంస్పర్శ గార్యంబు లెం
దర్పించున్ ఫలితంబు మింటి కొసలందౌ స్వర్గచూడంబునన్. 281

వ. అంత వినయావనత హసితాననుండైన హనుమంతునిఁ గాంచుచు శ్రీరామ
చంద్రుఁడు సుగ్రీవుని ప్రశ్రయం బెఱింగి తత్పూర్వహనూ మద్గత సద్భావస్ఫుర
ణరేఖ స్పష్టంబుగా నిట్లని వితర్కించె. 282

.ఇమ్మగ నింత ప్రాభవము నింతటి దర్పము సూర్యసూతి ధై
ర్య మ్మితఁ డన్నమాట యితఁడం చనుకొన్నదియే సమగ్ర శౌ
ర్యమ్మను బుద్ధిమత్తయును బ్రాభవయుక్తము భక్తిభావమున్
గ్రమ్మిన యింతయా వినయ గౌరవ మెయ్యెడ లేని హంతనల్. 283

.ఈతనియందు నుంచి విధియేనియు సర్వము సృష్టికార్య సం
జాతము నిద్రపోఁగలఁడు కార్యవినిర్వహణైక దక్షతా
శ్రీతను వొందినట్టిఁడు నిరీక్షణమంజుల హాసత స్సమా
ఖ్యాతనిజాతిలోక మహిమాఢ్యుఁడు సుందరమూర్తి యెంతయున్. 284

.వ్యవసాయోత్తరుండని నిర్ణయించి రహస్యంబున నతనిఁ బిలిచి స్వనామాంకింత
మైన యంగుళీయం బతని కిచ్చి 285

.నీ వెవ్వఁడవో తెలి...డు నీ వియ్యది చూపు తెలియు నీరజదృశ నీ
కై వేచియుండుఁ గన్నులు నీవచ్చినదాఁక విచ్చు నీరజములుగా. 286

హనుమ స్వామి యిచ్చు నంగుళీయకమును అంజలిన్ గ్రహించి యాత్మమూర్ధ
మందు నునిచి యెత్తినట్టి యాస్యంబునఁ దళతళమ్మె హరిశతారరేఖ. 287

అంత హనుమ దక్షిణదిగ్దేశగమనార్థనిర్ది ష్టేతరవానరయూథ పతులం బోయి
కలిసికొని 288

వరమయజమానివేల్చిన ప్రాణమయమహవిసు మోయుచున్న క్రత్వగ్నివోలె
శ్రీసమర్పితమై ప్రావృషేణ్యజలద వారిధారలు వహియించు వాయువువలె. 289

సారరూపమౌ ఛందోవతారుఁడగుచుఁ గడఁగి యమృతంబువహియించు గరుడివోలె.
సరగ స్తోభాధిదేవతాజ్ఞాతమైన మహితుఁ డుద్గాత తాల్చు సామమ్మువోలె. 290

అంతట నాంజనేయు హృదయంబున మ్రోఁగుచునుండె నోహనూ
మంత! నరేశ కార్యప్రథమాన వినిర్వహణైకదీక్ష! ధీ
మంత! వరిష్టకార్యసుకుమారపథాభిమతానుయాయి! శ్రీ
మంత! సురారిలోక వినిమారణఘోరభుజాది భారతుల్. 291

అంత రాముండు ప్రస్రవణాద్రిమీఁద చేరుకొని ససౌమిత్రి వేంచేసియుండె
గుళికలై సూర్యనికరాంగుళులు మదయభూమిధరసానువులఁ బాలువుణుకుచుండ.

బహుకోటి వానరచమూ విహారమగు నచటి నేల విప్పెడు చీఁక
ట్లు హాలాహలవున్ మొదలి ప్రవహముంబోలి విను వీధి వెడలిన గుమ్ములై. 293

పో నొకవెంట మింట నొక ముద్దగఁ గన్పడి నాల్గుభాగముల్
గా నయి నాల్గుదిక్కులకుఁగాఁ జని దిక్కులు రూపమందెనో
నా నెగడెం జలచ్ఛలఘనాఘనముల్ వెనుజివ్వ మ్రోతలుం
గానయి సర్వవానర నికాయము ప్రస్థితమయ్యెఁ గ్రమ్మమై. 294

మధ్యాక్కఱ.
శతవలి యుత్తర దిశకు సాగె ఝుంఝూమరుత్తువలె
ధ్రువమతి వినతుండు తూర్పుదెస కేగె దీప్తార్చివోలె
క్షితిభృత్తు వలె సుషేణుండు చేరెఁ బశ్చిమదిశావీథి
క్షతిలేక దక్షిణ దిశకుఁ గాలసాగరపయోవిధృతి. 295

గీ. హనుమదాదులు బాహుపర్యంతలంబమాన వియదధ్వులై, సమున్నతసింహ
నాగ బధిరితాశామహా నాగరాట్ఛ్రి వశ్చలిత రంధ్రులై కపిపతులు, చనిరి. 296

మధ్యాక్కఱలు
దిగ్గజదంతముల్ వెఱికి తెత్తుము తేమేని సీత
దిగ్గురు మన గుండె యసురఁ దెత్తుము తేమేని సీత
వగ్గెలాడుచు నిట్లు చనంగ వానరపతులు దిక్కులకు
గగ్గురుపాటయ్యె నొడలు కమలినీకాంతాత్మజునకు. 297

అఱతురు కుప్పించి యెగసి యార్తురు హాసంబు సేతు
రఱకడ చేతులు చేర్చి యంతంత యరిగి వచ్చెదరు
నుఱుగొట్టుదురు గాలిఁ జూచి యుగ్రులై యురవడించెదరు
పఱివోవ శత్రుల ధైర్యభావంబు పరవళ్ళు ద్రొక్కి. 298

గోళ్ళతోఁ బాతాళలోకగుహ లెల్ల గ్రొచ్చఁ గల్గుదును
వేళ్ళతో దానవలోకవృక్షముల్ పెల్లగించెదను.
నీళ్ళతో సాగరం బెల్ల నేలపై విండింపఁగలను
గ్రేళ్లువాఱి ధరిత్రియెల్లఁ గెరకొట్టి కేడింపఁగలను. 299

సీ. శతయోజనమ్ముల జలధి దాఁటెద దాఁటకున్న మార్వ్వేరున నన్నుఁ బిలుము
నాది సమాధాన మూఁది దానవభర్త దంతమున్ వగులంగఁ దన్నుటకును
ననుఁ జెప్పవలయు మానక నిట్టిపనికి ధరాత్మజ వెదకెదునట్టిపనికి
నసుర నేనొక్కఁడ నరిగి చెవుల్ పట్టి తెత్తు నాకేమి యిత్తు చెపుమ.
గీ. యనుచు నాత్మపరాక్రమాహంక్రియాభియాతి మారణకరణ సంయమనవాక్కు
లగుచు దిక్కులకేగి రంతంత దూర గగనములఁ జిన్ని మిణుగురులుగాఁగఁ దోచి.

మధ్యాక్కఱ.
శ్రీరామచంద్రుండు హనుమ చేతి కిచ్చిన యుంగరంబు
వీరుండు సౌమిత్రి ప్లవగవీరుల విక్రమోల్బణము
కోరి సుగ్రీవుండు ధాత్రి కూఁతురు కొసఁ గనంబడుట
నారేయి యూహించుచుండి రాలోచనాధీనమతులు. 301

క. తన దర్శనానికై వచ్చిన సుగ్రీవునిఁ గనుఁగొని శ్రీరాముం డి
ట్లనె నీపాటికి దిక్కుల మన సేనలు చూడవచ్చు మహిజాత. సఖా! 302

చ. కకవికలై కదున్ నిజముగా వెదకంగను నైనచోటు నే
రక చకితాస్యులై తిరిగిరాకయుఁ గల్గెడి దప్పుడైన, నా

ద్దిక నిపుడైన నీదు నుపదేశముపొంటె మతెందునెందు జొ
నక్కెఁ గనాగావలెం దెలిసినా రటనచ్చటఁ జూచివత్తురున్. 303

మ. మఱియున్ నాకును జిత్రమైనయది సుమ్మా, యాదిగంతంబు భూ
ధర నానాస్థితటాక సన్నగర కాంతారోగ్రశైవాలినీ
భరమై యీగతి సర్వధాత్రి యెవఁ డప్పా నేర్చుఁ జెప్పంగ ని
ర్భర మీజ్ఞానము నీకు నేగతి లభింపం గల్గెనో చిత్రమో. 304

మధ్యాక్కఱ.
అనినంత సుగ్రీవుఁ డనియె నంబుధు లద్రులు నదులు
వనములు దేశముల్ వాలిభయమునఁ బర్యటించితిని
గనులు మూసిన వాలి తెలివఁగా ముందుఁ గన్పడు వాలి
వెనుకవచ్చును వాలి పార్శ్వవీథుల వెస వాలి గాఁగ. 305

చంద్రరేఖ.
మాయావి వెంటడిన్ భీమప్రౌఢి నవ్వాలి యేగన్
నాయన్న భూమిభృచ్చండక్ష్మాగుహాస్యంబు రక్త
వ్యాయత్తవాహినుల్ ఘోరాకార మేపారఁ బాఱన్
మాయన్న మృత్యువాతం బడ్డాఁ డిఁకేమున్నదంచున్. 306

సుగంధి.
అందుకోసమే దురాత్ముఁ డద్రికందరంబునన్
విందుగాఁగఁ దూఱినాఁడు వేలమంది బందుగుల్
క్రందుగాను గూడి చంపగా నటంచు దుఃఖినై
కందరాముఖంబు ఱాతఁ గప్పియింటి కేగఁగా. 307

చంద్రరేఖ.
ఆ మంత్రు లెల్లరున్ న న్నారీతి భూజానిఁ జేయన్
నే మొక్కవెట్టితిన్ దండ్రీ! బాబు వద్దండి యంచున్
నామాట విన్నచో నీ నాఁడిట్టులే లౌను గాఁగా
నామీఁద నేడు పోఁగా నవ్వాలియే యెంచి యట్టుల్. 308

శిఖరిణి.
హఠాన్నిర్భిన్నాద్రిప్రకట కుధరాహంకృతిఁ గ్రుధా
హరప్రౌఢిన్ నన్నున్ జరజర ధరాహర్త ననుచున్
శరుం డౌచున్ సింహాసనమునను గేశాహృతి శిరో
ఋరన్యాంసత్వగ్రక్తముగను గృపాలుప్తి విద్రిచెన్. 309

మనోజ్ఞ.
అరయు నదే మొద లన్నమంచు జలంబటం
చెఱుఁగ దిశాప్రతతిన్ విశీర్ణలతాకృతిన్

విరియు మహానిలరాజి వెక్కసమై యసుల్
మెరయుచు గుప్పిటంబూని పోయిన పోకగా. 310

ఫలసదనము.

అచటి కరిగి యిచటి కరిగి యెటుచూడన్
విచయనపటు వగుచు విఱిగి చను వాలిన్
సిచయపుంగొన మలచుచెలు వఱియ చూతున్
గచము విరియ దెసలు కలంగి పరువెత్తన్. 311

తరళము.

అపుడు పోయితిం బ్రాగ్దిశాంతము నద్రిం జూచితి వాస్తరం
గ పటుమూర్తి వియత్తలంబున గ్రమ్ము నుర్వ్యలనవ్వ్యలన్
గపియు నన్బడి వచ్చుచుండఁగఁ గాలికొద్దిగ దూసితిన్
గపిశకాంతులఁ దూర్పుకొండను గాంచితిన్ రవి పుట్టుచో. 312

హారనర్తనము.

ప్రొద్దుబెట్టని కాంతిగుంపులు ధాత్రిశ్రీపురుహూతుఁడా!
తద్ద తోఁచిన యంత నాతఁడు నా వెంటన్ దరుణార్కుఁడై
యుద్దిగా నిరువైపులం దానరన్ బ్రాణం బురి గోలగా
సుద్దులేకయ పాఱితిన్ సుడిగొట్టున్ భాసురవేగినై. 313

మద్రకము.

దక్షిణదిక్కు పోయితిని చంపనాగభుజంగ విషానల ఝురీ
కుక్షి గిరీంద్ర మెక్కితిని దిక్కుడుంగవితాన నిరూషిత మతిన్
దీక్ష నగస్త్యవాసము హసంతి దివ్యతపశ్చటఁ గాంచితి విరూ
పాక్షుని వాలి నందుఁ గని దీర్యదాశ భయానఁ బలాయితుఁడనై. 314

స్రగ్ధర.

మేనెల్లన్ ముండ్లుగాఁగన్ మిళితభయమతిన్ మేరుసావర్ణి దాకన్
నే నౌచుం బశ్చిమాశా నిఖిలగిరి దరీ సీవ్రవిన్యస్తపాదుం
డై నేలన్ నింగిఁగాకన్ హతుఁడయితిరుగన్ హాస్య రేఖానిరూఢిన్
గానంగానైన వాలింగని భయపడినా కాళ్ళు వేత్రిప్పికొంచున్. 315

కరిబృంహితము.

ఉత్తర దిశకుఁబోయితి హిమవదుర్వీధరమున వాలియై
కత్తళ మనుచుఁ బోయి పరుగునఁ గ్రౌంచగిరిపయి వాలియై
జొత్తిల నడుగుదోయి తుదికొస సోమగిరిపయి వాలియై
తత్తరపడుచు వేరుదెస మది తట్టక ముడుఁగుచుండఁగా. 316

క. ఆ బుద్ధిమదగ్రణికిని ధీ బంధురునకును నిన్ని తిరిగినమీఁదం
గాఁబోలుఁ దోచె రిపుమృగయాబద్ధుఁడు తోచనిచ్చునా వాలి వెసన్. 317

ఉ.తూలు మతంగ శాపపవితో నభితో వినికృత్తపక్షుఁడై
వ్రాలఁడు ఋష్యమూకమున వాలి మఱప్పటిదాఁక నిద్రయున్
జాలదు త్వత్పరాక్రమ వశంవదమై కపిధాత్రి పొల్చెడున్
వేళకుమాత్రమే కునుకువెట్టితి ముట్టితిఁ ద్వత్పతాబ్జముల్. 318

క.అప్పుడు చూచితి నాల్గు కకుప్పులు తత్తత్పయోధి ఘోషలు పొదలుం
దిప్పలు నెల్లలు గుంటలు నప్పటికిప్పటికి నాకు ననుకూలముగా. 319

క.ఒకచెడ్డ యొక్కమంచికిఁ బ్రకటితముగ జరుగు నన్న పలుకది నిజమై
యకటకట వాలి చేసిన నికార మదియున్ ఫలించె నే డుపకృతియై. 320

క.తెలిసిన లోఁతుల నీఁదుట చులకన కపిసేన తిరిగిచూతురు నెలలో
పల నిది యిది యని తెలియక తలమే బ్రహ్మకును ధాత్రిఁ దట్టాడంగన్. 321

ఉ.ఇన్ని పయోధులున్ గిరులు నిన్ని నదీనదముల్ చరింపఁగా
నెన్నఁడు నేర్వ డెవ్వఁడు మఱెవ్వడు ప్రాగ్గిరిపశ్చిమాద్రులన్
గ్రొన్నన యెఱ్ఱగన్నెరుల కుప్పలు కోసిన తోఁటలోపలం
గన్నుల చారితార్థ్యకృతిగాఁ గనఁజాలెడువాఁడు ధాత్రిలో. 322

వ.అంత నింటికిఁ బోవు సుగ్రీవుండు శ్రీరామచంద్రు ప్రశంస నిట్లని వితర్కించె.

ఉ.మెచ్చెను మెచ్చలేదెపుడు మెచ్చుట యాయన చూడలేద యీ
మెచ్చినమెప్పు వస్తుగుణ మిశ్రిత మశ్రమమైన బుద్ధియై
యచ్చెరువంచుఁ గన్పడద యక్కట పండిన బుద్ధిశాలికిన్
దచ్చవుకంబు దిక్కులకుఁ దారిన యీ వెఱఁగెల్ల నల్పమై. 324

మ.పదునేసీకలు కల్గు ఱెక్కకుదియింపన్ జంటఱెక్కన్ మఱిం
బదియో నీకలు ముడ్చు చాశ్వయుజమ న్మాసాఖ్యమో షక్షి నే
ల దిగంబోయెడు నంత మేఘ మన నేలం దూఁకి యేతేరఁ దూ
ర్పు దెసం జన్న కపుల్ ధరారజము మున్ ముంగామురంబై చనన్. 325

వ.ప్రథమ కక్ష్యాగత ప్రతిహార దత్తదర్శనుండైన సుగ్రీవునితోఁ గలిసి ప్రస్రవణాద్రికిం
బోయి శ్రీరామచంద్ర సన్నిధానంబున వినతుం డిట్లనియె. 326

మధ్యాక్కఱలు.

అమ్మ యిట్లుండు నిట్లుండు నంచు నా యాత్మలోఁగలద
యమ్మకన్పడెనేని యెఱుఁగ నంతటి యల్పుండఁగాన
యమ్మఁ దూరుపు దెసయందు నసుర కొంచరుగఁడు లేద
యిమ్ముగాఁ దూర్పుదెసను మఱెందు నేనే ప్రమాణమ్ము. 327

శతసహస్రంబు నాదు కపిసేన యక్షిశతసహస్ర
వితతంబుగాఁ జూచె గిరుల వివరముల్ వివరంబుగాను
నతవారు లగు నదుల్ సర్వనగరముల్ నగరులు శబర
తతుల గూడెమ్ములును నరుదారఁ గాంతారదేశములు. 328

ఈ దేశములు దాఁటి యడవులేగి వార్ధింద్రులఁ జూచి
యా దేశవర్తుల మౌచు నాశాసమన్వీక్షణముగ
నే దివ్వెపుడి చూడకుండ నేతేర మేవెల్గు సీత
యో దొసంగో నంచు సేనయును నాకు నురవడించినది. 329

వైకుంఠసదనంబు మొదలి వాకిటవఱలు దీవముల
వేకంబముల చాలువోలె వెలుఁగు దర్వీకరరాజు
నాకాశ మంటిన మౌళు లందు రత్నాంశుసంతతులు
నాకల్పముగ నున్న ప్రాగ్దిశాబ్జాప్తు నర్చి చూచితిమి. 330

క.అని చెప్పినంత సుగ్రీవునకును బ్రాగ్దిక్కునందు భూమీసుత లే
దనిపించె నంత వినతుఁడు వినతుండై కన్నుకొనలు వివృతంబులుగా. 331

ఉ.ఇక్కటినంపుఁ గార్యకృతి యెవ్వఁడు నేరఁడు చేయఁగా నతం
డొక్కఁడు దక్క బాహుయుగళోగ్రపరాక్రమ వహ్నిమాలికా
ధిక్కృతదిగ్విజయ త్సకలదేశుఁ డధీశుఁడు సర్వకార్యపున్
ఫక్కికలందు నంచుఁ బెడఁబాసెను రామపదాబ్జనమ్రుఁడై. 332.

మ.పరితోవృక్షకపత్రధూనన నభస్వద్వేగమై వచ్చె ని
ర్భరమై యా మఱునాఁడు పశ్చిమదిశా వ్యాకోచమై చన్న వా
నరయూథంబు తదుగ్రవేగకృతమంథానాకృతిన్ ధూళి యు
ర్వర నల్పాతపమార్గముల్ చిలుకఁగా స్వల్పీకృతాభ్రంబుగన్. 333

వ.శ్రీరామచంద్ర పదాంభోజ ధూళిమిళిత మస్తకమౌళియై సుషేణుం డిట్లనియె.

అంతరాక్కఱలు.

నేను జూచిన మేర నీరజాతనేత్రకానగారాదు రామ! కల్హారనేత్ర!
నేను చూడని చోటు నిజముగాఁ బశ్చిమాన నంగుళమైన మహియును లేదు.

ఏగి ప్రాగ్జ్యోతిషమున నిన్నగోడలందువీఁగు కన్నులుగాఁగ వెదకితి నేఢ
లోగు నసురులకనులలో దుమ్ముకొట్టి సాగిచూడని నదియు శైలమొండు లేదు.

ఉర్వినాసేన నేను నుప్పళించినాము పర్వి పశ్చిమదిక్కు ప్రథితగుణాంక!
గర్వమింతయుఁగాదు కడుమముమించి ధూర్వహుఁడు లేఁడు సీత దూపిల్లి చూడ.

స్వర్ణమూర్తియౌ మేరుసావర్ణి మౌళి వర్ణధర్మముల్ రూపవంతముల్ చలింప
వర్ణవారుణకాంతు లమరఁ దత్కాంతి గీర్ణయగుట కని తిరిగితిమి యిల్వైపు.

క.అని చెప్పినంత సుగ్రీవునకును బశ్చిమపుదెసను భూమీసుత లే
దనివెంచె నట సుషేణుఁడు ఘనసేనుఁడు వివృతవదనగహ్వరుఁ డగుచున్.

ఉ.ఇక్కటినంపుఁ గార్యకృతి యెవ్వడు నేరఁడు చేయగా నతం
డొక్కఁడు దక్క బాహుయుగళోగ్రపరాక్రమ వహ్నిమాలికా

ధిక్కృత దిగ్వియద్వలయదేశుఁ డధీశుఁడు సర్వకార్యపుం
ఫక్కికలందు నంచు నెడఁబాసి చనెన్ వినయాక్షివీథియై. 340

మ. ధ్రువతేజుండు సపక్షధావదచలేంద్రుండై యుదీచీపరీ
క్షివిధిం బంచిన యోధుఁ డంతఁ జనుదెంచెన్ బ్రాలు నున్నంజలం
దవనీభాగము డిగ్గి వానరపురీహర్మ్యాభిముఖ్యంబు చెం
దౌవతోటల్ బలె వచ్చిరిం గపిమహేంద్రుల్ సూర్యసూతిం గనన్. 341

వ. అంతఁ బ్రస్రవణ నివాసగుహాముఖంబున నిలుచున్న శ్రీరామచంద్రుని కాభి
ముఖ్యంబు దీపించి దివ్వెటీలవెలుతురున శతవలి నిలు చుండి సుగ్రీవునిలో
నిట్లనియె. 342

మహాక్కఱలు.

నేను చన్నట్టి దిక్కునఁ దా నవనీజాత లేకున్కి సిగ్గుపడెదఁ
బూని మర్యాద పాటించెనేకాని భూసుత యున్నట్టి దిక్కునకుఁ
దాను పంపింపలేదు నా రాజు నన్ దగ నుత్తరాశాసముదితవీధి
కానలున్ గిరుల్ నదులును పల్లెలు కాంచినా మేను నా సేనయును. 343

అల్ల నీహారపర్వతోపత్యక లాపైని కైలాస శృంగములుఁ
దెల్లనైన మొగాలు వేసినవి ధాత్రీసుత మేము నెఱుంగ మని
యల్లనెదురుపడి మహేశునడుగుదమనుకొంటి స్వామికిఁదెలియదంచు
నెల్ల ప్రమథులు చెప్పిరి భూజాత హిమగిరి చాయల లేదు మఱి. 344

పోయి చూచితి మెల్లనుత్తరకురుభూములు భోగాయతనములందు
మాయురే మహిజాత రక్కసికొన్నమాటయే యెఱుఁగరు శ్రీనిధులు
పోయి శిశిరాంబువేశంతసీమలు పున్నాగముఖ్యభూజముల పూలు
దోయిలించిన తేనెలు భూసుత దొరకునో యంచు గాలించితిమి. 345

సోమగిరి చూచితిమి బ్రహ్మకొలువున్నచోట నారసితిమి పదియునొండు
గా మెలఁగు రుద్రాకృతి శోధించి కాంచలేము ధరిత్రికన్యకను
మేము చెప్పనువలె నింక రక్కసి మేదినీకన్య దొంగిలె నటంచు
నా మహాత్ముల కేల దుఃఖము కల్గుటని చెప్పకుండనే వచ్చితిమి. 346

క. మతి సుగ్రీవున కప్పుడు దితిసుతుఁ డతఁ డుత్తరంపుదిశ సతి నిడఁడం
చతివిశదమయ్యె శతవలి శతవలితాననుఁడు నవరసప్లుతిగాఁగన్. 347

ఉ. ఇక్కతినంపుఁగార్య మిది యెవ్వఁడు నేరఁడు చేయఁగా నతం
డొక్కఁడు దక్క బాహుయుగళోగ్ర పరాక్రమవహ్నిమాలికా
ధిక్కృతదిగ్వియత్సకలదేశుఁ డధీశుఁడు సర్వకార్యపుం
ఫక్కికలందు వాఁడొకఁడు వానరలోక విధాతృమూర్తియై. 348

క. అనినంత నాంజనేయుఁడు జనకజఁ గని వచ్చినట్లె సంతోషం బ
య్యెను నాల్గు దెసలు దక్షిణమున ముడివడియున్న భావమున నంకురమై. 349

ఉ.అంతట రాజయుగ్మక హృదంతరమందున మ్రోఁగె నో హనూ
మంత! నరేశకార్యప్రథమానవినిర్వహణైకదీక్ష! ధీ
మంత! పరీప్సికార్య సుకుమారపథాభిమతానుయాయి! శ్రీ
మంత! సురారిలోకవినిమారణ ఘోరభుజాదిభారతుల్.

ఖండాంతము

గీ.అల్ల ముక్తీలపతి శ్రవణాభిలాషమిద్ది వానరసేనల నెల్ల ప్రోవు
చేసికొనునట్టి ఖండంబు, శివ! శివామృదూహసంగ్రహణక్రియా దోహలాత్మ.

ఉ.ఐహికవాంఛ లెల్ల వెనుకాడెడునట్లు సదా ప్రయత్నమై.
యూహకొలందిఁ జేసితిఁ బ్రభూ! భవదాకృతియైన వెల్గహో
యూహ కసాధ్యమైనదయి యున్నది నీదయ లేని భావమై
సోహమటంచు నీ నడిమి శూన్యమునందున విహ్వాలించెదన్.

సుగంధి.
నందమూర్నివాస! శోభానాద్రిసాధుభావనా
మందిరా! హిమాద్రిరాట్కుమారికాత్మసుందరా!
మందిరాయమాన శోభమాన రాజతాచలో
త్కందరా! నతార్తపాప కంధిలగ్న మందరా!

* * *

అన్వేషణ ఖండము

క. శ్రీశోభనాద్రికృత గేహాశయ! గంగాన్నపూర్ణకాంబా సహితా!
పేశల ప్రాణమయాదిక కోశాంతర సూత్రనాళ కోమలమూర్తీ! 1

చ. సకలజగత్తు సీతఁ గనఁజాలిన దిట్టతనంబు సర్వమే
యొకనికి నున్నదంచు ననుచున్నదొ యాయన దీనమూర్తియై
యొక పెనుజెట్టునీడ నిలుచుండె ధరాత్మజఁ గానలేని దా
నికి దిగులొంది వింధ్యగిరినెత్తములం దదియేదొ చోటునన్. 2

ఉ. జాంబవదంగదుల్ మిగుల సైన్యపతుల్ పరిదీనవక్త్రులై లా
లంబనలేక కార్యపు విలంబన మోర్వనులేక యశ్వమా
సంబును బూర్తికానగుట జానకి యెచ్చటొ యోజనాల దూ
రంబున నున్కియున్ దెలియరాకయుఁ జేతుల నప్పళించుచున్. 3

ఉ. అంతకుమున్ను వారముగ నన్నములేకయు నీళ్ళు లేకయున్
వింతయెడారి గుజ్జయిన వృక్షములేకయుఁ జిన్నతుప్ప యొ
క్కింతగ మండుటెండఁబడి యేర్పగు కాళ్ళులు పెట్టు నీడయుం
బొంతనలేని యూషరపుభూమిఁ జరించుచునున్కి యొక్కఁడై. 4

ఉ. జొత్తిలి కందు మౌని తన షోడశ వర్షుఁడు పుత్త్రికుండునున్
మిత్తినిబొందఁ గోపమున మేదినిఁ దా శపియించె, క్షామము
వ్యేత్తుగనయ్యె, నాక్షితినివీరులు వానరసేన దప్పియుం
గత్తెరవెట్టనాల్కలకుఁ గాళ్ళులు నీడుచుకొంచు నీగుచున్. 5

మ. అసితాంభోధరరూపుఁ డొక్కరుఁడు రౌద్రాకారుఁడై చెట్టర
క్కసి మిమ్మెల్లరఁ దిందునంచుఁ బయిదూఁకన్ వాఁడెయౌ రావణుం
డసురాధీశుఁ డటంచు నంగదుఁడు బిట్టా ముష్టిఘాతంబునన్
వెస ద్రుమందించెను వాని నాఁకలి బలావేశంబు కల్పింపఁగన్. 6

చ. కనపడి వాఁడు రావణుఁడు కాకయపోవుటయన్ నిరాశయై
జనకజ వల్లి వత్తన రసాధరవాహిను లెన్నిచూచినన్
గనపడకున్కి ధైర్యమను కత్తళ మూడిన చిత్తరూపులై
వనచరవీరు లుత్తములు వట్రువ కన్బొమలన్ గలంగుచున్. 7

ఉ. చెట్టులఁ దుప్పలన్ వెదకి సీతను గానఁగ లేక, కొండలన్
గుట్టలనన్నిటన్ వెదకి క్షోణిజఁ గానఁగ లేక, సింధువా
రట్టములందుఁ జూచి జనకాత్మజ గానఁగ లేక, ధారుణీ
కుట్టకులయ్యు దుఃఖములకున్ బెనుదీవులుగాఁగ నెంచుచున్. 8

మ. అశనాయాపరిపీడితుల్ ఘనపిపాసాయత్తులై భావక
ర్కశులౌ వానరవీరులంగని దివాకస్స్వామిపౌత్రుండు నం

త శనైర్వాక్కుల నిట్లు చెప్పె గిరిమంతంబైన యీ ధాత్రి మీ
రుశనోబుద్ధులు చూడుడీ తిరిగి యింకొక్కండు పర్యాయమున్.

మ. ప్రియసుగ్రీవులు మీర లెల్లరు ననిర్వేదంబు చేతోపరా
జయమున్ దాక్ష్యము గల్గువారలకు భాస్వత్కార్యసిద్ధుల్ ఘటి
ల్లు యథార్థంబుగ వింధ్యధాత్రి యిది పెన్ లోకంబు దీనిన్ దృశా
మయులై యింకొకసారి చూడుఁడు మఱిన్ క్ష్మాకన్య కన్పించునో.

శా. పశ్చాత్తాపము చెందినట్లు కనిపింపన్ వచ్చు నా పైని చే
తశ్చండుండు మహోగ్రశాసనుఁడు సంతప్తారి సుగ్రీవుఁడా
యుశ్చైతన్యము కోఁతి దేహముల నిండూఁగాడఁగాఁ గోర్కెయే
ఆశ్చర్యంబుగ లేచిరండు మఱి వింధ్యక్ష్మా గవేషింపగన్.

ఉ. పాళముకానిబర్వు తలపై నెవఁడెత్తికొనెన్ మనాగతం
ద్రాళువుగాఁగ నుండవలె నాతఁ డనిద్రుఁ డశోకుఁడై యనీ
ర్ష్యాళువు నొచు సర్వము యథార్థముగాఁబొనరించి లెండు కాం
తాళము మాని వింధ్య వసుధాధర మార్గణ మార్గణంబులై.

ఉ. అవలఁ దీక్ష్ణదండుఁ డిసుమంతయు వ్యత్యయ మొప్పెనేని సు
గ్రీవుఁడు కోపనుండయిన లేఁడు, మఱిన్ రఘురామమూర్తి యా
దేవికి దూరగుం డయిన దేవుఁడు సత్కరుణాబ్ధి, మీరు చే
తోవిభులై శ్రమన్ విడిచి తూఁగుడు దేవి గవేషణార్థులై.

శా. ఈతంద్రాళుత నీరువట్టుగొని చావే మేలొ! వింధ్యాద్రి నా
నా తామిస్రగుహాగవేషణ నిలీనన్ ధాత్రికన్యన్ బుభు
క్షాతీవ్రాకృతు లౌచుఁ జూచు కృతిఁలోఁ జావౌట మేలో! మఱిం
జేతోవీధిని మీరె చూడుఁడు మతిం జింతించి వాక్రుచ్చితిన్.

ఉ. అంగదుఁడిట్లు పల్కఁ దడియాఱిన నాలుకతోడ బిట్టుగా
నంగద గంధమాదనుఁ డహంతయు నేర్పడ నిట్లు వల్కె నీ
యంగదుఁ డెట్లుచెప్పె నదియంతయు తథ్యము నిష్క్రియా పయో
భంగము పొందనేల తుదిప్రాణము కల్గినదాఁక నీఁదకన్.

మ. వమదూర్జస్వలశౌర్య లౌచును బునఃపర్యేషణావ్యగ్రు లౌ
దము, శైలోన్నత కందరా నదనదీ ద్రాఘిష్ఠకాంతార దే
శము లెల్లన్ దిరుగంగఁ బోసినగతిన్ శ్రాంతాకృతిం జచ్చి స్వ
ర్గము రా,దుజ్జ్వలకార్యమగ్ను మృతి శూరత్వంబు దీపించెడున్.

శా. అంతన్ సర్వకపుల్ పునర్విచయన వ్యగ్రాత్ములై లేచి ర
త్యంత మ్మబ్దము క్రమ్మిపాయఁ బునరుద్వాంతార్కపాషాణవున్
సంతానమ్ములువోలె వింధ్యగిరిరాజప్రస్థకూట ప్రపా

చ.సవసవలాచు భూతతతి సల్పిన ప్రార్థనఁ జేసి కుంభసం
భవముని వింధ్యపర్వత కవాటము తీసిన నాటనుండి యీ
యవని సమస్తమున్ బఱపులై ముదివింజము సాచుకొన్న ద
బ్ధివసన దక్షిణావని కుభృత్కరినీకృతపాద దేశయై. 18

గీ.సపరివారంబుగా వింధ్యశైలరాజు విడిదిచేసెను దక్షిణావీథియందుఁ
బ్రథితకూటస్థుఁ డా సాగరంబు వెదకి వెదకి తఱుఁగని కొండలై వీరులెల్ల.

చ.కడు నిది యల్పమైన గిరికందర మిచ్చట దాఁచవచ్చెనా
యుడుగను వచ్చునంచు మతి నూహ పొనర్పగరాదు, కొండలం
దడుగడుగన్ బ్రయాసపడు చల్లల నాడుచు వీగికొంచుఁ ది
మ్మడిపడు చుస్సురంచు మితిమీఱిన వెక్కసపాటు నందుచున్. 20

చ.పవడపుఁదీవ యాడిన దుపత్యక పార్శ్వగుహాముఖంబునన్
జివురుల జొంప మూఁగినది చిన్నగఁ బ్రస్రవణార్ద్రిమౌ తటిన్
సవిధ నగేంద్ర శేఖరవుఁ జాయ మలంగెను బ్రొద్దుపొడ్పు పూ
వవనిజ యంచుఁ బోదురు మహోకపు లల్లలనాడు గుండెలన్. 21

చ.రజతనగం బొకండు కనరాఁ గనరాని గుహాంతరంబులన్
రజత నగాభిమాని యగు రక్కసి యక్కడ దాఁచెనేమొ భూ
మిజ నని పోయి కన్గొనిరి మిట్టలఁ జట్టుపలెత్తు పక్షిరా
జ జవమునన్ జరించెద రసాధ్యులు సిద్ధులు సాధ్యులున్ బలెన్. 22

సీ.శీతాంబుధృత్తత్ప్రపాత నిర్ఝర సతీ దత్తార్ఘ్యములఁజేసి తనిసి తనిసి
యుత్తాల తచ్ఛేఖరోపాయనీభూత కాంతార ఫలమూలికములు మెసవి
యరుణాంశుమత్తన్మహో నితంబస్థలీ మృదు దేశముల విశ్రమించి మించి
పరిణద్ధ తద్గుహా ప్రతిరావముల భూమి జాతఁ గాంచమి సానుభూతి పడిసి
గీ.అచటి దేవమాతృకలైన యాళ్ళమడుల కంకులను ద్రుంచి కరతల ఘట్టనముల
నలిపి యూది భుజించి వానరులు దిగిరి తద్ధరాధరరాజ ప్రస్థములనుండి. 23

క.మఱి వెదకిరి మఱి వెదకిరి వెఱవక వానరులు సర్వవింధ్యమునందున్
మఱి వెదకఁగ మఱి వెదకఁగ వెఱవక వానరులు సర్వవింధ్యమునందున్. 24

ఉ.పండినచేను కోయనగు పద్ధతి ముమ్మలుపెట్టి యొక్కఁడొ
క్కండును యూథనాథు లిరుకంధులమధ్య ధరిత్రి తూర్పునం
దుండి ప్రతీచిదాఁక నియతోర్విగ ముక్కల నేర్పరించి బ్ర
హ్మాండము కొల్చునంత ధృతి నందిరి దక్షిణసాగరాంతమున్. 25

వ.గజ గవయ గవాక్షులు శరభగంధమాదనులు మైందద్వివిదులు జాంబవ దంగ
దులు నల తార సుషేణులు హనుమంతుండును దక్షిణాపథము పనలు పెట్టి
గాలించి చివర కంద ఒక్క గుహా ముఖంబుఁ జేరి. 26

గీ. ఋక్షబిల మన్న పెద్ద పేరిటి సారంగ ముగ్రదానవ రక్షితం బురులతావ
కీర్ణముఖము దంష్ట్రాసమాగిళితలోక యమవదన మట్లు వారిముం దవతరించె

గీ. క్షుత్పిపాసాపరిశ్రాంతి జొత్తు కనులఁ దుత్తిమేనుల నాల్కలు తోడుకొనుచ
నమ్మహాబిలమునఁజొచ్చుటా! పిపాసఁజచ్చుటాయన్న ప్రశ్నయై సైన్యపతులు.

శా. దైత్యాభీల నివాసమన్నప్రథ నేతద్గహ్వరాస్యంబు నా
దిత్యుల్ పోవని. త్రోవ కంటకలతాధిష్ఠాన మజ్ఞాత ని
ర్గత్యుచ్చండము క్రూర వన్యమృగ రక్తప్లావితక్ష్మాక మ
స్తుత్యం బచ్చట నిల్చి వారలు సమర్థుల్ క్షుత్పిపాసాతురుల్. 2

శా. నిర్భీకుల్ త్రిదివేశశౌర్యులు- సమానీతోరుబాహా జగత్
స్వర్భానుల్ బహుభూధ్ర పర్యటన విభ్రాంతుల్ మహారాక్షసా
యురోచ్ఛేత్తల్ సురలోక కార్యఘటనా యుంజానమూర్తుల్ వృథా
విర్భూతోగ్రరుషుల్ ఋషీశ్వర కృపావిష్కార కార్యజ్ఞులున్.

చ. అపహృతయైన శాబక కృతాధిక మార్గణ రుష్టమై క్షుధా
నుపమ మహాగ్ని గ్రక్కుదరి నూల్కొను యత్ననిరర్థకత్వమై
విపులిత గర్జలన్ దెసలు విహ్వలితంబుగఁ జేయుచున్న వె
ర్దపులి విధాన నొక్కొకఁడు దాత్రనిభ భ్రుకుటీ నిటాలుఁడై.

ఆ. అంతఁ బర్వతాభుఁడైన హనూమంతుఁడా బిలాస్యమందు నార్ద్రసస్య
మరసి మిన్నునందు నరిగెడు క్రౌంచాళి నరసి యిట్టు లనియె వెజపుతోఁప.

మ. నలినీఖండ విలగ్న చంచులు బిలాంతర్దేశమందుండి హం
సలు పక్షాంచల కీర్ణ వాఃపృషదుదంచన్మూర్తు లేతెంచి మి
న్నులకై యేగెడు లోననున్నవ నవేందుస్ఫార వీచీ సర
స్సులౌ వాపీ నివహంబులో కుముదినీ శుద్ధాంతరమ్యాకృతుల్

చ. అనుచునె లోని కేగఁగ మహాకపు లందఱు వెంటనేగి రే
గను వెలివెల్గు సన్నగిలఁగా బెనుజీకటి కారుముద్దయై
కను కను పొడ్చుకొన్నఁ గనుఁగానక యందఱు నుండిరన్న గు
ర్తునకును వార లొక్కరొకరున్ జనుచుండిరి చేతు లూనుచున్.

చ. ఎవరును నీకుఁ గన్పడరు నేరికి నీవును గానిపించ విం
తవు తిమిరంబు దేహికిఁ దనంతట నిర్భయహేతు వయ్యుఁ బ్రా
ణి వెలివెలుంగు కోసమయి నిర్భర తాపమునందు లోనివె
ల్గు వెలయకుండినన్ వెలివెలుంగులకోసము నావటించుచున్.

మ. అవి యెందుండి వినిర్గమించెడునొ ఘోరాభీలశార్దూల సిం
హ విరావంబులు వీనులం బడెడు సీమాంతమ్ము కన్పింప దాం

ధ్యవిమూఢాక్షి పథంబుగాఁ గపి సమూహం బేగు దుర్దాంత శౌ
ర్యవిశేషాఢ్యులు నీటిబొట్టు కనరా కాఁ గండుచీఁకట్లలో. 36

ఆ. రాత్రినుండి పగలు రా నెంత పరిణామ వీధి వెలయు వెల్గుపిండులకును
కొద్దిలోన నంత కూడివచ్చెను గుహాంతర్ధరిత్రి తుదకుఁ దారువేళ. 37

శా. నానాపుష్ప ఫలస్రజంబుల ననంత ప్రౌఢమాణిక్యభూ
షానిర్వ్యాజ మనోజ్ఞముల్ త్రిదివయోషామూర్తులౌ భూజముల్
కానంగా నయి యొక్కస్వర్గ మనఁగాఁ గన్పింపఁగా వానరుల్
సానందాత్ము లొకళ్ళొకళ్ళను బరిష్వంగమ్ములం బట్టుచున్. 38

ఉ. అమడదవ్వు పోయిరి తృషార్దితు లాగతి కాలుతీసి కా
ల్బామిని బెట్టజాలక విమూఢహృషీకచయుల్ తదాస్థితిన్
భూమిజ లేదు మానవ విభుండును లేడు కపిప్రభుండు లేఁ
డేమి మనస్సొ యాడని దదేమి మనస్సు దృశాంత లగ్నమై. 39

ఉ. కానఁగనయ్యె నంతటను గాంచన వృక్షవనంబు దీప్తవై
శ్వానర కాంతిమంతమయి చంపకవంజుళనాగ వృక్షకా
నూన రసాలసాల సుమనో రమణీయ మణీయధాస్వసం
స్థానికకర్ణికార పనసంగతమై తటతాళబృందమై. 40

చ. భసలపు తెక్కనీడగమి వాతినయంతన పిందె లయ్యెడుం
గుసుమచయంబు యౌవనలఘుత్వము పొంది కిసాల వారుణీ
ప్రసృత దృశా విలోకన భరంబుగ నెంత తపించి పోవునో
మసలదు తేఁటిప్రోడ యణుమాత్రము కాలిడి లేచిపోవుచున్. 41

ఉ. ఎచ్చట చూచినన్ లతిక లింటరమై పయిరాలు పూవులం
బచ్చని రాతివేదికను బ్రధ్నమరీచి విశారదంబులై
పచ్చని వింటివాఁ డురలవైచిన వ్యర్థశరంబు లట్లుగాఁ
దచ్చనలాడు వెచ్చపువుఁదావుల తావులయందు దట్టమై. 42

చ. విహగగరుత్పరిచాలిత కృపీట వినిర్గత మత్స్యశాబకో
పహిత నఖాగ్రసంగ్రహణ బంధురవారిచల త్తరంగ సం
వహన సరస్సులున్ దట విభాసుర మాసర వృక్షసంహతుల్
మహిత సితాంబుజాత సుకుమార తనూచ్ఛవిమత్ప్రథాకముల్. 43

ఉ. అచ్చటి తమ్మిపూలు తమయంత నవే యుదయార్కరమ్యముల్
వెచ్చని వెల్గువాని కయి విచ్చగనేల తమంతఁదాముగా
విచ్చెడు గంధవాహపదవీ మద వీచికలన్ భరించుచున్
దెచ్చిన తావిచే నపచితి ప్రతిపత్తి దిగంత రమ్యమై. 44

చ. పసిడి హొరంగులీనెడు గవాక్షము లుజ్జ్వల రత్నఖండ సా
రస నవశిల్ప చాతురి భరంబులు ద్వారము లచ్చ కుడ్యముల్

మస్పృణ శశాంకప్రస్తర సమావృతములట్టివి సౌధముల్ కనుల్
మసలిన యంతమేరఁ గపిమండలి కాంచుచు నేగె నంతటన్. 45

చ. గృహములలోని కేగినను గేవల మెవ్వరికోసమో స్పృహో
విహ్వతుల కోసమై విగత విఘ్నము గాఁగను సిద్ధపెట్టిన
ట్లు హిమిక వారిపూరములు లోలిత పానకముల్ పసిండి గిం
డ్ల హరువుగాఁగ భోజ్యము లనంతవిధంబులు పూలవీవనల్. 46

చ. కనకపుఁ బట్టెమంచములు గంధపుగిన్నెలు పావకోళ్ళు భో
జన హిత భాజనంబులును సర్వము రత్నమయంబులై చనెన్
గనఁబడె భక్ష్యభోజ్యములు క్రమ శలాటు వినిర్మితంబులై
వినత మరీచి గంధములు పిచ్ఛిలముల్ దధి కూర్చికా తతుల్. 47

గీ. అప్సరఃస్త్రీలు తాల్చెడునట్టి యుడుపు లగురు కస్తూరికా చందనాదిద్రవ్య
ములును బన్నీరు లత్తరుల్ భోగ సకల సాధనంబులు కనుల కాశ్చర్యములుగ.

చ. బయటికి నన్నిటిన్ బలెనె పర్వతమం చనిపించె నీగుహా
లయమునఁ బ్రాణ మింత మెదలన్ జగదండ మొకండు రాతి డి
ప్పయుఁ బయి నొప్పనా నెసఁగు ప్రాణము వెల్గునఁజేసి యీగుహా
లయము నసూర్యచంద్రము తళత్తళలాడు మనోవిచిత్రమై. 49

చ. అవిదితమైన గహ్వరమునందునఁ గంటికి నింత రమ్యమై
పనివలె నేదొ వచ్చిపడవచ్చును మూర్ధమునందు దాన దా
నవ సుర యక్ష దైత్య ఖగ నాగజగద్యుగప త్రపమాథనో
త్సవ భుజకేళి ముందు నిడి సాగిరి ధీశవతాతి మారుతిన్. 50

సీ. స్వతనూ వినిర్గత చ్ఛవి మత్కారణమాలికాబద్ధయగుట గాయత్రి యేమొ
సంస్కృతేతర శిరోజ యయి ప్రోషితభర్తృ కాకార యగుట గాయత్రికాదొ
మహితశార్దూలచర్మమహోగ్రపరిధాన ధృతిఁజేసె పార్వతీదేవి యేమొ
చూడా మనోహర సురవాహినీ చంద్ర ధృతిలేమిఁ బార్వతీదేవి కాదొ
గీ. ఒక్కవేళ నే తల్లికై యుర్వి యెల్లఁ బర్యటింతుమొ యాతల్లి ప్రభు వియోగ
భావపరిదీన యోగినీపరమమూర్తి యిచట వేంచేసియుండెనో యేమొ వచ్చి. 51

చ. మణినికరాయమాన ప్రథమాన తనూచ్ఛవి నేతదూహకా
రణ మగునట్టిదై యువతిరత్న మొకానొక దేవి హేమ కిం
కిణీ మృదురావ సంహనన కృత్కలనాధరసన్నివేశ స
ద్గుణ నికురుంబ కార్తికిక తోయదమూర్తిని గాంచి వానరుల్. 52

ఉ. ఆయమ యెవ్వరో తెలియనాడఁగ నాలుక యాడ కందఱున్
శ్రీయుతమూర్తియౌ హనుమచెంత నిలంబడ నా మహాత్ముఁడా
ర్యాయతబుద్ధి భూధర మహోపఘనుండును నుంత చెంతకుం
బోయి వినీత దేహుఁడు నమోఘవచస్కుఁడు పల్కె నీగతిన్. 53

క. అవ్వా! యీ మణిసౌధం బెవ్వరి దీ పూవుఁదేట లెవరివి వెలుఁగుల్
క్రువ్వెదు సితాంబుదచ్ఛవి నివ్వసుధాధరగుహాంత రేచ్ఛామూర్తీ! 54

క. మఱియు ననె హనూమంతుఁడు మఱి వింధ్యాటవీ సమస్తక్షితి ని
ర్భర మనువులు నసురుసురుగ దిరిగి తిరిగి యిట్లు తిండి త్రిప్పలు లేకన్. 55

చ. కడువడి నాలుకల్ పిడుచకట్టఁగ నీ రెచటన్ లభింపదో
యొడలునఁ బ్రాణముల్ నిలువవో యని యీ గిరిగహ్వరాస్య మే
ర్పడఁ గని రెండుసార్లుగను రాదది మృత్యువటంచుఁ గన్ను క
ప్పడని మహాంధకారమున వచ్చితి మిచ్చటి కేమి చెప్పదున్. 56

చ. ఇచటికి వచ్చి మా మనసు లేమియు నాడ విదేమి యద్భుత
ప్రచలన మింత దృశ్యము నబద్ధమొ నిక్కువమో మహామణీ
ప్రచయ వినిర్మితంబయిన భావవివర్త మిదెల్ల నేరి భో
గిచరణవీధి యెవ్వరిది కాంచనహర్మ్యములుం దటాకముల్. 57

సీ. ఎవని తేజో వివర్తము లివ్వి యెల్ల నచ్చ జాంబూనదమయంబులైన తరులు
పచ్చఁజాకట్టడములైన భవనములును మచ్చలేనట్టి శశిశిలా మండపములు. 58

మ. నవతామోహనముల్ ప్రకృష్ట శుచిమంతంబుల్ విపాకంబు ల
భ్యవహారంబులు కందమూలఫల సంపన్నంబు కుస్తుంబురూ
త్సవ సంధాయకవాసనా మిళితముల్ శాకాదిపాకంబు లీ
యెవరో యింతటి దేవభోగులు మనోహ్లాప్రపంచాధిపుల్. 59

మ. అవి కార్తస్వరకల్పవంబులును మత్స్యాళుల్ తటాకంబులం
దవి మాణిక్యఫలంబులున్ గనకపత్రాళుల్ కుజవ్రాతమం
దవి పాటంబులు శ్రీసుధాపతిముఖవ్యాకృష్ట నాసాగ్రముల్
[illegible] తెలుపవే సీమాంత యోగవ్రతా. 60

[illegible] యింత దస్సియుఁ దటాకోపాత్తమున్ వారి, నీ
[illegible] ఫలములున్ బ్రాత్తాద్భుతోహన్ మఱి
[illegible] చేసెద, గుహాసంపత్తి దెవ్వారిదో
[illegible] విదళితక్రీడా పవిత్రాకృతీ! 61

[illegible] సునిశితంబుగాఁ జూచి యాతని మహాను
[illegible] కపిరూపపరమేశ్వరుం బోలెఁ గన్పించునని
[illegible] నిట్లని సమాధానంబుచెప్పె. 62

[illegible] మాయావి తా నీ హిర
[illegible] మదాంతిమద్వాస్సుధా
[illegible] మత్స్యాళి జాంబూనదో
[illegible] దళ్ళైన రత్నాంశులన్. 63

ఉ. ఆవయి విశ్వకర్మయు సహస్రసమల్ విధి గూర్చి సత్తప
స్స్థానము పొంది యబ్జభవదత్తవరుండయి దివ్యరత్న సం
దీపితమున్ మహోధనము దివ్యము సౌధచయంబు సేసె నా
నా వరమోపభోగకలనా నవనూతన భావ రమ్యమున్. 64

ఆ. హేమగర్భసృష్టి హేమాశ. మొదటిది హేమజపము సేతు రెల్లవారు
నకట! హేమ యన్న యక్షరా లవి రెండె హత్తుకొందు రెడఁదలందు జనము.

ఆ. ఇంత మోహ మంది హేమాఖ్యమైన యప్సరసఁ దెచ్చి యింద్రుపురమునుండి
ఋక్షబిలమునందు నిట నుంచెఁ బైఁడితో హేమ మేనివెలుఁగు లెన్నుకొంచు.

ఆ. మఱి శతారపాణి మన్నించునా యది రాగి కలియు పైఁడిరంగు కలుగఁ
గలికునేత్రుచార గ్రైవేయకంబుగా నంధతమసమునకు ననిచె వాని. 67

క. ఈ యాస్తి హేమపేరిటి దాయెను హేమకును నాకుఁ బ్రాణము, నన్నిం
దే యుండుమనియె నాయమ నా యునికిని దీని రక్షణంబగు ననుచున్. 68

గీ. మేరుసావర్ణి నా తండ్రి మీరు చాల బడలి యున్నారు వెను క్షుత్పిపాసలఁబడి
యచ్చెరువు మిమ్ము రక్షించె నద్ది యిద్ది త్రావి తిన్నారుకా రాపదల్ ఘటిల్ల.

వ. ఇవి యెల్ల నారగింపుఁడన వారిముందు బహువిధఫలంబులు భక్ష్య భోజ్యములు
సుధానీరంబులు ప్రసన్నమయిన వారందఱు క్షుత్పి పాసాపనోదంబు సేసి సొలసి
యతివక్తవ్యతామూఢులయియున్నంత నా యోగిని మఱియుఁ బ్రసన్నురాలై. 70

గీ. మేరుసావర్ణి యన్నట్టి పేరు వినుచుఁ గపిచయం బవనత మస్తకంబు నగుచు
గౌరవంబున దేవి వాక్యములు వినుచు గౌరవంబున నొక్కరొక్కరిని గనుచు.

గీ. దేవి యిట్లనె మీశ్రమ తీరెనేని యెవ్వరికిఁ గానిపింపని యీ గుహాస్య
మెట్లు కన్పించె మీకు మీ రెచటి కేగ చిట్లు చనుదెంచితిరొ చెప్పుఁడీ యనంగ. 72

మ. దుముదారున్డముఁడా ర్కరాగ్రమునయందుం గ్రుచ్చియుంచెన్ ద్రిలో
కముఁ దమ్ముండును నంతవాఁడు తనతోఁ గాంతారముల్ వచ్చె, దే
వి మఱిన్ ద్వాద్వశ కానఁ జేరెఁ బళిచెన్వెంటన్, మహారాక్షసుం
డు మఱిన్ రావణుఁడామె దొంగిలిచనెన్ మూల్కొన్న వైరంబునన్. 73

మ. రణబుద్ధిన్ బవి దాఁటినట్టి వ్యవహారంబిద్ది, సీతమ్మ కా
రణమై యింకొక దేవదానవ రణ ప్రారంభ బీజంబుగా
నణుమధ్యన్ దితిజాతుఁ డెందునిచెనో యాతల్లిఁ గన్గొను మా
ర్గణబుద్ధిన్ జరియించుచుంటిమి కడంకన్ దక్షిణావీధికన్. 74

శా. సుగ్రీవుం డని వాలిసోదరుఁడు రాజుంగాఁగ వర్షాపయో
ముగ్రావాకృతులైన వానరచమూ ముఖ్యుల్ చతుర్దిగ్గతుల్
నిగ్రాహ్యుం డగు దైత్యుఁ డెం దునిచెనో, నేమీ దిశావీధియం

శా.ఆ సుగ్రీవుని యన్నగారి కొడు కీ యంభోధిగంబీరుఁడున్
దా సుగ్రీవుని రాజుచేసె రఘునాధస్వామి తా నర్యమ
స్సూ సుగ్రీవుఁడు నన్నబిడ్డ యువరాజుం జేసె వారిద్దఱున్
వే సఖ్యంపడినారు తా రుభయతఃపృధ్వీసతీభ్రష్టులై. 76

ఉ.ఇంకొక తమ్ముఁ డాయనకు నీశ్వరుఁడే యను వానికై ధరా
కింకరి వానితల్లి యవకీరితి మోసెను, రామపాదశం
ఖాంకితపాదుకల్ శిరసునందునఁ దాలిచి యేగెఁ దమ్ముఁ, డా
వంకను దండ్రిమాట నిలుపం జనుదెంచెను స్వామి కానకున్. 77

చ.ఒక నెల యిచ్చె మాకు నదియున్ గడువైనది వానరేశ్వరుం
డిక వెదుకంగనైనయది యించుకలేదు, సమస్తవింధ్యధా
త్రికి మొలనూలు చుట్టితిమి, తెచ్చి మమున్ భగవంతుఁ డీ గుహో
స్యకమున దించె నీవ పరమార్ధమయైన సమస్యలోపలన్. 78

శా.కాల్సేతుల్ కదుపంగలేక తతశోక ప్రౌఢపాథోధి బా
ర ల్సాచంగను లేక యూరక వివర్ణంబైన యాస్యంబులన్
వే ల్సిమల్ గని వేధరాధరములన్ వీక్షించి పెన్ రాతిగూఁ
డి ల్సేరంగను నయ్యె నీయది మఱీవే మత్ప్రమాణంబుగన్. 79

ఉ.అక్కడ గహ్వరాస్యమునయందునఁ దామరతూఁటిఖండముల్
ముక్కులఁ బూని హంసములు పోవఁగ లోన జనంబు కల్గునం
చిక్కడి కేగుదెంచితిమి యేగతి వచ్చితిమో యెఱుంగలే
మక్కడ నట్టెమూసికొను నక్షుల నిక్కడ విప్పినట్టులై. 80

మ.ఎవరో రాక్షసు లుందురంచు నది యింకేమౌనా యంచున్సహా
స్రవిధాలం దలబోయ నిచ్చట నజస్రప్రాణమూర్తీ! భవ
త్సవిధక్ష్మాతలి చేరినార మిఁక నస్మత్ క్షుత్పిపాసల్ తొలం
చి వెసం బ్రాణము నిల్పబెట్టితివి నీ సేమంబు వాంఛింపఁగా. 81

క.ఉపకృతికిం బ్రాణులు ప్రత్యుపకృతి సేయంగఁ గనుట యొక పుణ్యము ప్ర
త్యుపకృతి యని పచరింపఁగఁ గృపాజలధి యానతీయవే మా కనినన్. 82

చ.హనుమ మహార్ధసంగ్రహణమైన వచోవిభవంపుఁ బ్రౌఢియున్
వెనుకను దోఁచు శౌర్యరమ విస్ఫురితాద్భుతవృత్తి సేయ యో
గిని నిభృతాక్షి సంకలిత కేవలభావముగాఁగఁ బల్కె మె
ల్లనఁ గృతపుణ్యబుద్ధియు ఫలంబునఁ బొందుట వంటిదే మఱిన్. 83

ఆ.కనులఁ బసిమివన్నె కాంతులూగునొ యన హనుమ సుంత మసలినట్లు మసలి
యురక యనియెనంత నొకమాటయనఁబోయి యొక్కమాట జారెనో యనంగ.

క. ఏ గడు విడెనో కపిపతి యీ గడువును దాఁటిపోయె నన్నట్లే మే
మీ గహ్వరము విడి చనం గాఁ గల్గుట యెట్లొ నిజముగాఁ గన్పడదే. 85

ఉ. ఇచ్చటనుండి పోవు టది యెట్లను చింతయెకాని పోయి మే
మచ్చట నేమి చేయవలె నంతకు ముందె యెఱుంగరాదు మ
మ్మచ్చట వానరేశ్వరుఁడు నందఱఁ జంపినఁ జంపవచ్చు మీ
ఱ్ముచ్చుమొగాలు మీరు చన భూమిజ కన్పడునా యటంచొగిన్. 86

క. వ్యానిన కార్యవుగౌరవ మూనిన వాచోమహత్త్వ ముద్దిగ నాడున్
దాను గపీశానం డాహో నిర్భర వృత్తియంచు నామె యిటులనెన్. 87

ఉ. ఈ గుహయందుఁ జొచ్చుటకు నిబ్బడికష్టము నిర్గమించు, టా
యీ గుహఁ జొచ్చు వారెవరు నేగినజాడ కనంగరాదు, మి
మ్మీ గుహనుండి పంచెదన యెల్లరు గన్నులు మూసికొండు, నా
దౌ గురుశక్తిచేత నియమాత్తముచేత వెలార్తు మిమ్మనన్. 88

చ. కాకిదికిర్వేళ్ళ కా కనులకున్ సరిపోయెను, గన్ను లింత మూ
యకయును మూసినట్లుగనె యైనది, కన్నులు మూయుటెంత వి
ప్పు కలుగు టెంత, వానరసమూహము కన్నులు గిఱ్ఱుమంచనన్
జకిత చకచ్చకత్స్ఫురణగా రవివెల్గుల నాడె నేత్రముల్. 89

క. ఇది వింధ్యధరాధరమును నిది ప్రస్రవణాద్రిరాజ మిది సాగర మ
న్నది యంతలోనఁ గనిపింపదు చూచుచునే స్వయంప్రభాదేవి మఱిన్. 90

క. ఆ లిప్తలోన గర్జా ఖీలంబుగ నెవుడు మున్ను విననిది రావం
బాలింగిత రోదోంతర హేలాధారావిచిత్ర మేదో వినుచున్. 91

సీ. చెట్లసందునను వీక్షించినయంత నీలాకాశ మనఁగ బాహాటమైన
ధృతిమై నిదానించి తిలకించినను ననంతాంభోదమనఁగఁ జర్యాప్తమైన
నిబిడ విహ్వలిత డిండీరమై యొడ్డునన్ బర్వు లెత్తెడు మహోశ్వం బనఁగఁ
బఱపులై యొఱగుచుఁ బ్రవహించుఁ గెరటాల నూఁగాడు భూమీధరోర్వియనఁగ
గీ. నది యదే సముద్రంబన నఖిలకపులు మస్తకంబుల విన్యస్తహస్తులగుచు
నింతగా గొంతుకూర్చుండి యెగువ తెప్ప లలవరింపక చూచి రభ్యర్థు లగుచు.

క. బ్రదకునఁ బరమార్థం బన నదేయదే చూడఁదొడఁగి రంభోధిని నా
ల్గుదెసలు లేని యఖండాస్పదము స్ఫురింపించు భైరవ వ్యవహితమున్. 93

ఆ. పరమయోగులైనవారలే యాత్మదర్శనము చేసి దృష్టి జగతిఁ ద్రిప్ప
నచట నిచట రెండు నాభాస మైనచో దృష్టి తిరిగెననుట దెప్పరంబె. 94

చ. మరలిన దృష్టిఁ దత్కపిసమాజము వింధ్యగిరీంద్రపాద వి
స్ఫురత విశాలకాననపు సొంపుల పచ్చని వన్నెఁ గాంచుచున్

మెరమెరలాడఁ గన్నుఁగవ మించిన హాయనవేళ సంస్మృతిన్
విరవిరలాడె గుండియలు విచ్చిన గండము చొచ్చు గండమై. 95

చ.వనరమ స్నానమాడినది వాసకసజ్జికవోలె గ్రొత్త చీ
రను మెయిఁదాల్చుకొన్న దవురా! యొక మాధవమూర్తి సిగ్గులే
కను దనుఁ బొందవచ్చు ననఁగా వినిగాహిత సర్వవింధ్యకా
నన గిరికందరాళుల మనన్ జనకాత్మజఁ గానమైతిమే. 96

చ.కపిపరమేశ కోపవినిఘట్టిత దంతపటాత్కృతిన్ సమీ
పపుఁ దరుశాఖలన్ జిలుక భైరవ నాదముచేసెడిన్ ధరా
ధ్రపు గుహలన్ భజించి ఖగరాజుల నీడములం జరించి స
ర్వపతి శిఖల్ భ్రమించి కనరాదు ధరాత్మజ మా మనోరుజన్. 97

మ.చివురుంగేలుల హేలగా వనలతాసీమంతినుల్ మందవా
యువు రమ్మంచును సైగ చేయు రఘురాడ్యోషా నిసీషా మృషా
వ్యవసాయంబున వింధ్యభూధర నిరంతారణ్యమా దక్షిణా
భువియుం బాతరలాడి కానము సుఖాంభోరాశి వీచీధుతిన్. 98

ఉ.కొమ్మన నెందునేన్ దుసలఁ గోమల పత్రములుండవచ్చు నీ
కొమ్మ మొదల్ మొదల్ తొడిగికొన్నది పావడవోలికం గిసా
లమ్ములు నాట్యకత్తెవలె లాస్యముసేయగ వానరేంద్రు కో
పమ్మను నృత్యతాండవము భావి విపత్తును జెప్పసంచనన్. 99

చ.జలజహితుండు వత్సరప్రచారము చేయుచునుండుఁ గాని యా
నెల నగ మట్లునిట్లు గమనించి వచించు నెలన్ నెలైనదం
చులుకుచునుండ నెన్ని నెలలో పరిభుక్తములైనవంచు నీ
నెల తొలికట్టు క్రొంచవ్వరు నిప్పాతి మారి వచింపజొచ్చెడున్. 100

ఉ.ఈ మధుమాసమింత చెలియించిన నెత్తురుముద్దలై కిసా
లామిషఖండముల్ తరులతాగ్రములందున జొంపముల్ బలెన్
దీమములయ్యె దక్షిణపతిప్రథితోగ్రనిషాద దత్తముల్
రాముని జూచి మమ్ముఁ గపిరాజు క్షమింపఁడు రిక్తబుద్ధులన్. 101

వ.గుండెజారిపోయి మహానుభావులయిన యీవానరవీరులు గిరిసాను దేశంబునఁ
జతికిలంబడియున్న సింహవృషస్కంధుండు తద్వానర సేనాప్రాజిత బుద్ధిమద
గ్రేసరుండయిన యంగదుండు వారినిట్లనియె. 102

గీ.ఎంత సేయవలయు నంతయుఁజేసితి మింతమిగిలి సేఁత యెవఁడు సేయుఁ
నాలశిఖరమందుఁ గపిరాజు కూర్చుండెఁ జివురుకనుల మనలఁ జెక్కికొంచు. 103

క.మనమొదలు దాఁచమైతిమి తిని త్రావుచుఁ బ్రాలుమాలితిమొ క్షితిజాతన్
గనరామి యొకఁడు మన తెలియనిదాఁకను సన్నిధత్తమై యొప్పారెన్. 104

క.మీ రొక్కరొకరు చతురంభోరాసులు పుక్కిలించు మొనగాండ్రు దిశా
ధారుణి కొనగోటికిరా దేరిది దోసమ్ము చెప్పడీ మనయందున్. 105

మ.మనయం దించుక లేదు దోసము మరిన్ క్ష్మాజాత కన్పించకుం
డిన దోసంబిది దైవకారణముగా నెక్కొన్న దీ మిమ్ము న
న్నును బ్రాణాత్యయకాలవుం బ్రణిధికిన్ నూల్కొన్న వైరమ్ము నీ
మనయం దేటికిఁ గల్గెనో విధికి సంసారాంధ్యనిర్మాతకున్. 106

చ.కపిశవ లంబమాన తరుకాండము ప్రస్రవణంబు చేతునం
చపుడె వచించె నింతయును నా సమయంబున నూహచేసి, గుం
డె పగిలె నాకు నెంతగ ఘటించునొ వానరరాజు సూర్యసూ
తి, పరమదైవ మిట్లనుమతించెన యంత ఘటింపఁజేయగన్. 107

ఉ.తాఁ జనుదెంచియున్ వెదకి ధాత్రిజ కన్పడునే చెదారముల్
గాఁ జదలున్ లతాతరు లెగాదిగ త్రవ్వి ధరాధరావనిం
జాజర లేక దోఁగితిమి క్ష్మాసుత తోచని భాగధేయమై
రా జతఁ డేను భృత్యుఁడను భ్రాతృసమానము భృత్యభావమున్. 108

చ.ముసరెడు రామచంద్రు మొగమోటమిచే యువరాజుఁ జేసె న
న్నసువులయందుఁ దండ్రి కధికాధికుఁడౌదున కామభావపు
ల్కసుఁడయి తల్లిఁ గైకొనియెఁ గావున నాకది రక్షయౌనటే
ప్రస్పృతజగత్తునందు స్మరభావము మిక్కిలియెల్ల దానికిన్. 109

క.అప్పుడు నను యువరాజును దప్పక సేయమియు నది యధర్మం బిపుడో
కుప్పించి నన్నుఁ జంపుట యొప్పెడు ధర్మంబు నీతియును మర్మంబై. 110

శా.నాతో మీకును తప్ప దీ విలయసంధ్యానృత్య మే నందు రా
నీతాత్పర్యము మీ రెఱింగికొని మీ రేగుండు కిష్కింధకున్
నాతోఁ బెట్టికొనంగ రా దిపుడు నానా గూఢకాంతార ర
థ్యాతృష్ణాక్షుధ లార్చుకోనయ్యిన ప్రాణాకృష్టి మీ కేటికిన్. 111

ఉ.ఆ రఘురామచంద్రుఁ డొక యద్భుతశీలుఁడు సీతలేకయున్
మీరట కేగినన్ ద్రుత నిమీలితనేత్రుఁడు మాటలేనివాఁ
డౌ, రుమభర్త సేయు సమయ మ్మకృతమ్మగు నేను రాన యా
ఘోరము చూడలేక కనుగోసల నాడుచున్న మృత్యువున్. 112

మ.ఇకఁ బాతాళము త్రవ్విచూడవలెనా యెవ్వారొ యీ యువ్వనీ
ళ్ళకు వింధ్యాచల పాదదేశమున ప్రేలంజోటు కల్పించి రిం
తకు వింధ్యాచలధాత్రియంతయు సముద్రంబౌను గాదన్న పూ
నికకైనన్ నెలతప్పె మృత్యువునకున్ నిర్వ్యాజ దుష్టాత్మకున్. 113

మ.బహుమార్గంబుల నెంతచూచి యొకఁడే ప్రాయోపవేశంబు సం
గ్రహకార్యంబుగ నాకుఁ గన్పడెడు మీరా! రాజబంధుల్ ప్రతి

గ్రహయోగ్యుల్ కపిరాజ్యధూర్వహులు పోగా నేను కిష్కింధకా
గ్రహమో లేకయువగ్రహంబో యదిమీకార్యంబు మీయోజనల్. 114

ఉ. జేగుఱుచుక్కలౌ కనుఁ జిందెడు బాష్పచయంబుగాఁగ దా
రాగురు వైనయట్టి యువరాజు వచించిన మాట లన్నియున్
మూఁగలవోలికన్ గపిసమూహము వించు యథార్థమన్న యా
గూగణనంబు చేసిరతికోవిదు లంగదబద్ధచేతసుల్ 115

గీ. తిరిగి కిష్కింధ కేగుట తెచ్చుకొనుటె నిక్కముగ మృత్యుదేవత నెత్తిపైకి
దానికంటె మఱి సముద్రంబునందు దిగుట యుత్తమ మెంత చింతించియైన.

క. వెదకించునంచు జానకి వెదకింపఁగఁ జాలఁడయ్యె వీఁడని రాముం
డదయుండగు సుగ్రీవున కది యిది మనమీఁది కే సమస్తము వచ్చున్. 117

ఉ. ఆ పురమేగి దోషులము యందు నికృష్టపుఁ జావు చచ్చుటే
లా! పరమంబుగా నిది స్వరవ్యయసౌఖ్యము కల్గునేమొ ప్రా
యోపవిశక్రియన్ మరణమొందట మేల్యువరాజ వాక్యసం
దీపిత మార్గ మిం దనుమతించిన భృత్యత లోప ముండదున్. 118

వ. అని సర్వవానరసమూహం బంగీకరించినట్లున్నఁ దారుం డిట్లనియె. 119

మ. మఱి యుచ్చోటనె యున్నచో మృతి వరింపం జెట్టయోఁ జావ న
క్కఱయే లేదు స్వయంప్రభాగుహ యనంగా దేవ దైతేయులున్
వెఱఁగై రారట యోగినీమణి కృపావిర్భూతచేతస్క యు
క్కఱగాఁ గాయలు బండ్లొసంగదె తినంగా నెట్టులో మన్కికై. 120

క. ఆయనరాజై మనకు మఱీయన కాడేమి యీయనే రాజు నిజం
బీయన పిత లేకున్కి మఱాయన రాజయ్యె లేమి యది యెట్లయ్యెన్. 121

ఉ. ఇంతకు దేవి కన్పడిన నియ్యది యేమియు లేదు, కాలసం
క్రాంతముగాఁగనై గడువు రాజ క్రుధాపరిదీప్తవహ్నిలోఁ
జింతయు లేక చచ్చుటది చెట్టతనంబు నబుద్ధిమత్త, వి
క్రాంతికిఁగాక వట్టి బ్రదుకం గను టెందుకు చచ్చినట్టులై. 122

ఉ. ఈ వెడగౌ గుహాయతన మెవ్వ రెఱుంగ రెఱింగెనేని సు
గ్రీవుఁడు చెప్పియుండు నుతకీర్తి నుతించి దిశోపదేశ వే
ళావిపులంబుగా నృపతి లక్ష్మణు లిద్దఱెఱుంగలేరు నా
చావును లేదుపో మనకుఁ జాలినయంత గుహానివాసమై. 123

వ. అనిన నంద ఱాలోచనాధీన మనస్కులై యంగీకృత్యభిముఖులై యొకరి మొగ
మొక్కరు చూచుచుండ వ్యవహారము చెడిపోవు చున్నదని యెఱింగి హనుమంతుం
డిట్లనియె. 124

క.మీరన్నది యోగులకును వీరులకును గాదు మీరు వీరు లుదార
స్ఫార భుజావంతుల రిది యోరిమి యెటు కల్గు నూరకుండుట కలదే? 125

గీ.మనకు నామెకు నేమి సంబంధముండెఁ జెలఁగి కూర్చుండఁబెట్టి పోషించుటకును
ఆమె సొమ్మా గుహాలక్ష్మి యప్సరసది యెవరి సొమ్ము మతెవ్వరో యిత్తురేమి!

శా.నన్నున్ నిన్నును జూచి పంపదు గృహాంతర్భాగమందుండి శ్రీ
మన్నామంబది రామ యంచు వినిపింపం బంచె నందేగి మీ
రన్నంబంచును దేహి యంచడుగఁగా నాదేవి యోగప్రభా
సన్నాగ్నేయ శిఖాళులన్ మిము దహించన్ వచ్చు దుష్టాత్ములన్. 127

ఉ.ఇద్ది యగమ్యమంచు మరి యెవ్వరు చెప్పిరి మీకు లక్ష్మణో
ద్య ద్దళనక్రియాచణ శరాలి కగమ్యమటన్న నేల లే
దుద్దవిడిన్ త్రిలోకమున నూరక ఋక్షబిలంబునం దెదో
ప్రొద్దుటఁ గ్రోఁతినెత్తురుల ముద్దగఁ జేయకుఁ డార్తబుద్ధులై 128

ఉ.ఉత్తముఁ డైనవాఁడు తల యూనిన కార్యపథాన కడ్డమౌ
మిత్తిని లెక్కసేయ డొక మేదకుఁడెవ్వఁడొ పేదయౌచుఁ దా
నొత్తిగిలున్ జగత్త్రితయ మూరక బాహుల నవ్వలించు మీ
రుత్తములో నిరర్థకులొ యూహపొనర్పుఁడు మీరె మీ యెదన్. 129

ఉ.తక్కిన మూఁడుదిక్కులకుఁ దారిన వానరయూథనాథులున్
మిక్కిలి యూహచేసెదరు మీవలెనే యికఁ దిర్గిరారు తా
నొక్కఁడు సూర్యసూతి ప్రభువో భటుఁడో రఘురామకార్యముం
జిక్కఁగఁ జేయు నల్దెసల సైన్యము నల్దెసలందు దాఁగఁగన్. 130

ఉ.సాహసి తాను చేసికొనఁజాలక కాదు స్వకార్యమందు స
న్నాహాలఁ జేయుటల్ సఖిజనంబు పరుల్ మృదురీతి పూనఁగా
ద్రోహము పుట్ట దెచ్చటను ద్రోహముపుట్టుఁ దనంతఁ జేసినన్
సాహసి కోపభావమున సాగుట చేత స్వకార్యమందునన్. 131

క.మీరందఱు ఘోరభుజా పారీణు లటంచు జెప్పఁబట్టి కపీంద్రుం
డా రాముఁడు నమ్మెను మీర్యారు లనుచుఁ దెలిసి యాడె సుగ్రీవుండున్.

వ.అనినఁ గపివీరు లెల్ల రవనతవదను లైనంత హనుమంతుం డంగదునిఁగాంచి
యిట్లనియె. 133

వ.విఱిచెద వేల నీవు కపివీరుల బిడ్డగ నిన్నుఁజూచి నీ
యఱకడఁ బెట్టెఁ బెద్దపనియంతయు నీ దెసఁ బిన్నతండ్రికిం
గొఱకొఱ లేదు నీ వెఱపుగుండియ వాని కెఱుంగరాద యే
డ్తెఱ రఘురాముకార్యము గడించెదు వీరుఁడ వీవు కావుటన్. 134

న్నాళ్లు సీతకన్పడ దన్నాళ్లును పోనెపోను యుప్పుడు చనినన్
న్నేమను మఱి భయమేమున్నది చిఱుమొయిలు లేని యుఱుములనుఱుమున్

ర్వీజయెల్లదిక్కులను నుండునొ యేయొకదిక్కు నందునే
ముర్వీజయుండు దక్కుదిశలూనిన వానరరాజి కుత్తుకల్
ర్వపణోగ్రకారియయి నీ పినతండ్రి యురుల్ బిగించు నీ
ర్వీన బుద్ధి దిక్కులను బట్టదు లోకములైన బట్టదున్. 136

ాదు నీ మీఁద నతనికిఁ గసియెసంగఁ గసిమసంగఁ జూచు నకారణముగ
ారణము మత్తమని చంపుకోరు కోరుయుద్ధ మది సిద్ధమై వచ్చుచున్న వేళ

రుని నిన్ను నింతపనిపెట్టుక ముందఱ సంహరించునా
నేరని నీతిశాలియగు నీ పినతండ్రి మఱిన్ హరింపఁగాఁ
ారయు నీదు తల్లి కపిధారుణిఁ జక్రము త్రిప్ప చుండెనొ
ార! యదెంత చెప్పినను నంతకదా మఱి తార యాతఁడున్. 13

నేనును జాంబవంతుఁడును నీలసుహోత్రులు మేము, మమ్ము నీ
శాన పదాశయున్ విఱువఁజాలఁడు నీ పినతండ్రి యర్యమ
సూనుఁడినుండి, యింతకును సూర్యసుతుండును నేమి చేసిన
న్లైనను లేదు నీకుఁ, దదనంతర వానరధాత్రినేతకున్. 13

కలిమిన్ వాలికి బాహుయుద్ధ మొకటన్ గాఁడుద్ది బాహాబలో
గ్రుఁడు సుగ్రీవుఁడు వాలి నొక్కని భుజోగ్రున్ బూన లోకాన నె
వ్వఁడులే డాతనిముందు సూర్యజుఁడు నిల్వంజాలఁ డన్నట్టి దే
ర్పడఁగా దక్కువకాదు తక్కిన సహస్రాధ్వంబులన్ మిన్నయై. 14

తన కధికుండు శాత్రవుఁడు, తా నొకవేళఁ బ్రమత్తుఁడైన నా
తనిఁ గికురింపఁబోయి యలఁతన్ బలహీనుఁడు సర్వనాశనం
బును తనుదానఁ జేసికొను, బొమ్మరవోక యతండు తన్నుఁ దా
ను నిలువుకోఁబ్రయత్నమున నూల్కొనియుండఁదగున్ వివేకియై. 14

ఈవగిదిం గవుల్ విఱుగ రింతకు నంతకు నింటివిందులై
పాపము వారి కిండ్లకడ భార్యలు పిల్లలు వీరికోస ము
త్తాపితచిత్తులై చనినదారి యెఱుంగక పల్లటిల్లఁగా
నీ పరిచర్య చేయుచు వనిం జరియింతురు భృత్యభావులై. 1

ఆ చరియించు టెందనుక నందనుకన్ మఱియెంతదాఁక విం
ధ్యాచలకాననాఖిల గుహా పరిమార్గణ దహ్యమాన నా
రాచ పరంపరా కలన రామసహోదర చాప నిర్గతం
బూఁచిన ఝుంఝుగా నసువు లుంకువకై కొనవో ముసుండులై. 1

ఆ స్వయంప్రభ గుహ సుంతయైన రక్ష కాదు కాదయ్య సౌమిత్రి కాండచయః
ముందు హరిపవి తృణకాండమును నిజంబుకాదు, మీకద్దియేమిరక్షాబిలంబు.

శా. ఈ మీ దాఁగినచోటు నా కెఱుఁగనాయెన్ గోపనం బున్నదే
నే మోసంబును జేసి రాజును జలన్నిర్ఘోషసంఘాత ధా
త్రీమాంజిష్ఠకయాతనాపఘనధూతిన్ బొందఁగా లేన, దో
ష్ప్రేమన్ జంపినఁ జంపుఁ బోయెదను గిష్కింధాపురం బింతటన్. 145

చ. అలఘుఁడు రాజు నే నెఱిఁగినంతకు, నన్నును మించి యెవ్వఁడుం
దెలియఁడు, ధర్మకాముఁడు పితృవ్యుఁడు సాధువు ప్రీతికాముఁడున్
దెలియ దృఢవ్రతుండు శుచిదీపిత సత్యవచస్కుఁ డెన్న ని
న్నిల యువరాజుచేసి వధియించెడు బుద్ధిని బూన్పఁ డెన్నడున్. 46

శా. వాలిం జంపితి నంచు నీదెస నదిన్ వాత్సల్యభంగ మ్మటం
చాలీఢోగ్రశుచావిదీర్ణహృదయుండై యుండు, మీ తల్లి న
ట్లాలుంగొఁ గయికొంట నీ కవనియం దర్హత్వ మర్పింపగా
బాలుండై పితృభావ మీ చెఱుఁగ వప్పా! గుండెలో నీసుచే. 147

క. అతఁడు నిరపత్యకుం డీ వతనికిఁ జిననాఁటనుండి యనుఁగువు చేతో
ధృతి స్వీకరించె దప్పక క్షితి నీవును నంత యింత చిన్నవుగానన్. 148

ఉ. ఏదిశయందు రక్కసి మహీసుతఁ దప్పక దాఁచియుంచునో
యాదిశ కన్చె నిన్ను, మము నందఱ నీ దుముదార్ల జేయుచున్
నీ దెస వాని వ్రశ్రయము నీవకనుంగొను మెంతొ, నేత్రతన్
గాదని జాంబవంతునకు గాని యెసంగెనొ యంతవానికిన్. 149

వ. అనిన మున్నే కపివీరులందఱు తిరిగిపోవుటయు నాంజనేయునివలని భయమునను దారేయుం డవరోహించి తన యువరాజ పదంపు దండితనమున నిట్లనియె. 150

ఆ. నీవు లక్ష్మ చెప్ప నిజముగా సుగ్రీవు నందు శౌచభావ మాన్యశంస్య
మధికమైన యట్టి యార్జవంబును లేవు నీవుపొగడవచ్చు నీకుఁగూర్చి. 151

ఉ. ఒప్పఁగ నాడినన్ మొదటనుండియు నాతని సర్వవృత్తియున్
దప్పుడుదారి పట్టినది తాతను వీరుని లోననుంచి పైఁ
గప్పెను పెద్దఱాత గిరిగహ్వరవక్త్రము దాని కేదియో
చెప్పెదరాయె మీరు గుణశేఖరుఁడంచును విశ్వసించుటన్. 152

మ. తన భార్యన్ రుమఁ దండ్రి గైకొన నదిన్ దప్పయ్యెఁ, దానిప్పు త
ల్లిని గైకొంటయుఁ దప్పకాదు, రణకేళీచండసాహోయ్యుఁ డా
తని ధర్మాధిరతిం బరాక్రమమునుం ద్వాదృగ్విపశ్చిన్మణుల్
వినుతింపన్ వినుచున్న లోకమునఁ గన్పించున్ నిజం బన్నటుల్. 153

క. తన కుపకారంబును జేసిన రాముని మఱచిపోయి స్త్రీలోలుం డౌ
చును నడుమంతరపున్ సిరిపెనుచు గుణములింతకంటెంబెనుచునెయచటన్.

ఉ. ఆ ప్రళయాంతకాకృతి మహాత్ముండు లక్ష్మణుఁ డుగ్రమూర్తియై
దీప్రశరాసకోటికుస్పృతిం జనఁ గాళ్ళ వణంకు పుట్టి యీ
క్షిప్రత పుట్టె సర్వకపిసేనఁ జతుర్దిశలందుఁ బంపఁగా
గప్రపుఁగీర్తి కల్గు ననఁగా వచియింతురు దీనినందఱున్. 155

చ. అదియును నే నెరుంగుదున యాయనకున్ మమకారమైన ను
న్నది యని నావయిన్ మఱియు నాజనకున్ బరిమార్చు హేతువై
మది బెదరుండె, రెండును సమానమ యయ్యును రాజ్యకాంక్ష పె
ద్దది, ప్రకటించి చూపియొక తప్పును పెద్దది నన్ను c జంపెడున్. 156

క. ఇటు కొడుకను సుగ్రీవున కటు కొడుకగు రామభద్రుండా కైకకుఁ, దా
నటవికిఁ బంచిన దాయమ యిట యమపురి కంపునన్నునీయన యంతే. 157

క. ఆ యదియుఁ గల్ల కిష్కిం ధాయతదేశమ్ము నేను నరుగు టనునదిన్
ప్రాయోపవేశ మూనుచు నాయసువుల నిచట విడచినా ననుకొనుడీ. 158

ఉ. ఆ కరుణాపయోనిధికి నాశ్రిత రక్షనకున్ నవాంబుద
శ్రీకమనీయదేహునకు శ్రీరఘురాముని కంజలించెదన్
జేకొని నా నమస్కృతులు చెప్పుడు వేఱొక జన్మనైన న
స్తోక తదీయ సత్కరుణ చూచెదనంచుఁ బితృప్రియాచ్ఛమున్. 159

ఉ. షక్ష్మము లార్చి యచ్చెరువు భావమునం గనుచుందు నెప్పుడున్
సూక్ష్మమతి ప్రగల్భుని విశుద్ధమహోగ్రహదండశూకునిన్
లక్ష్మణదేవునిన్ వినతులన్ వచియింపుడు శౌర్యభావపుం
లక్ష్మ నపేతకామవిమలాయిత శుద్ధమనస్స్వరూపునిన్. 160

చ. వరమమనోజ్ఞ రాఘవకృపా బహుసూక్ష్మకళానివేదితో
ద్ధురతరధర్మశీలునకు దోసిలియొగ్గి నమస్కరించెదన్
గురునకు వానరేశ్వరునకుం బినతండ్రికి సూర్యసూతికిన్
గరములు నాదు దోషములు కొంచి క్షమింపు మటంచుఁ జెప్పుడీ. 161

ఉ. తల్లియటన్న నెల్లపుడు తల్లియె, ద్వేషము నింద మోహ మీ
యెల్ల మనోవికారముల కేమియు స్థానముకాని మూర్తి, యా
తల్లికిఁ దారకున్ జరణతామరసంబునఁ గేలుమోడ్చెదన్
మెల్లనఁ జెప్పుడేను ప్రణమిల్లితి నంచు దయార్ద్రచిత్తులై. 162

ఉ. తా నొక పిచ్చితల్లి రుమ, తాల్చిన కైజతఫాలమందు మో
డ్పునతి చేసినాఁడ నని యాడుఁడి, యంగదుఁ డొక్క పెద్దతో
డైనను చచ్చినా డనిన నన్నియునొక్కటె తీవ్రసౌఖ్యదుః
ఖానుభవంబు లేని జనుపై చను నామెకు బాలభావకున్. 163

వ. అని దర్భాస్తరణంబు సేసి యంగదుండు ప్రాయోపవేశంబుసేసిన గపు లెల్లరు మేము నీ తోడివారమే యని కుశాస్తరణంబు లేర్పఱచి యుపవసించిన నాంజ నేయుం డిట్లనుకొంచు నుండె. 164

క. ఒక తప్పు చేసి బాలుఁడు ప్రకటితముగఁ దల్లి కోపపడినం దప్పొ
ప్పికొనక నా కన్నంబే యకటా! వలదంచు బిగిసినట్లుగ నుండెన్. 165

క. తననీతి చెఱచినా నని మనమున నాగ్రహమును నభిమానము కలుగన్
నను సాధించుటకును బట్టును బట్టె విదెంతసే పిటుల్ చేసెడునో. 166

మ. నెఱి నీ సంగతి తల్లకం దెలిపెనేనిం దన్ను కోపించు, ని
ర్భరవృత్తిన్ సకలంబు తా నభినయింపంగావలెన్, నేను ని
ష్ఠురరీతిన్ వచియించినా ననుచు నీసున్ రోసమున్ గల్గె, నం
దఱముందున్ యువరాజుఁ దన్నిటుల నన్నన్ శీవికిం దక్కువై. 167

మ. చిననాఁటన్ బినతండ్రియం దెటులనో చెల్లించు నాయందు న
ట్లనె గారాబము, నేను నా బిగువు చిట్లన్ సర్ది చీవాట్లు పె
ట్టినఁ దూష్ణీంకృతి పూనియుండుఁ, దనుపొంకెన్ నేననున్ నీతి వి
ర్చిన బాలుండయి తల్లక్రిందులయి పేర్చెన్ సాహసాధ్వంబునన్. 168

మ. ఇపు డేదన్నను నేను బిఱ్ఱబిగియున్ హ్రీధూర్తుఁడై, నేను న
బ్రవుఁ గోపం బరుదెంచినట్టుల నటింపన్ బల్కరించున్, మనో
ల్పవు ధైర్యంబున జారివచ్చు, నవబాలత్వంబు నానావిధం
బువఁలోధింపఁగఁరాదు సాగఁగలడే యోరంత ప్రొద్దై చనన్. 169

చ. ఇది యొక తిక్క, యెప్పుడు పితృవ్యుని నిట్లనుటేమొ లేద, యే
హృదయములోపలం గలవొ యీదృశభావము, లుండకుండ నుం
డదుగదు యెంత ధర్మ మయినన్ జనకుండు గతించె నన్నయ
ట్టిది, యొకవేళ యందుఁ బ్రకటీకృతకోపముగాఁ జెలంగెడున్. 170

క. తన తండ్రులిద్దఱును పూనిన వైర మ్మన్నినాళ్ళు నే నెఱుఁగను, బా
లున కెంత తెలివి వచ్చెను వినిగూఢవ్యంగ్య వాక్యవిభవము నేర్చెన్. 171

వ. అని హనుమంతుండు తనలో దాను చిఱునవ్వు నవ్వుకొంచుఁ గూర్చుండఁ దక్కిన కపులంద ఱంగదునిచుట్టుకూర్చుండి యిట్లు పేవిధంబుల నాడుచుండిరి.

క. అసురులు గుహలో నన్నను గసిమసఁగినఁ దనకుఁ జేతకాదా శౌర్యం
బెసఁగఁగ దాఁ జని చంపెడు నసురుల మఱియెవ్వఁడైన మైగుణమున్నన్. 173

ఉ. ఆజ్యము పోసినట్టులయి యన్నయు మండె నటన్న మండఁడా
ప్రాజ్య భుజా బలుండయినవాఁ డెవుడైన మఱిట్లు చేయునా

పూజ్యుని యన్నగారి సరిపొందెడు నూహయె లేకయున్నచో
రాజ్యవుగద్దె యెక్కఁడు సరాసరి పోయి ధరాధినాథుఁడై. 174

అయన యెక్కడ మఱిమఱి యీాయన యెక్కడ భుజామహేశ్వరుఁడతఁడున్
బోయిన దైపోయెను కానీ యిల మనదే యటంచు నెంచిన దితఁడున్. 175

తనకున్ మించిన శత్రువున్ గెలువఁగా ధర్మం బధర్మం బటం
చును లేకన్ మఱి యెవ్వఁడిట్లు తలఁచున్ శూరుండె వాఁడేమి చే
సిన రాజాన్వయమంచు వానరపతుల్ సేవింత్రుగా కా మహా
త్ముని వాలిం బతియన్నబుద్ధి యిచటన్ బుట్టించుకోనయ్యెడిన్. 176

రాజన దోర్బ్యాధిక పరాక్రముఁడై యధికుండు కావలెన్
గా జొకఁడొప్పి వెన్క మణి కొసెడు వెల్గులచేత రత్నమౌ
నా! జగ మాది మోహపడినన్ దుదిఁ గుప్పగ నుండిపోవు, శ్రీ
రాజితమూర్తియైన రఘురాముఁడు వెళ్ళినఁ దాను తానెయౌ. 177

పారిపోరిఁ దా భయంబునకు బుట్టయి యంగదుఁ డన్నయట్లుగా
బరబర ఋష్యమూకమునఁ బ్రాకెను నాటికి నేటికిన్ మఱిన్
బఱబఱ రామచాపమునఁ బ్రాఁకెను బ్రాఁకుటయందుఁ బెద్దనే
ర్పరి పరికాఁడు తానె గజరాజును నోలమునందుఁ ద్రోయుచున్. 178

ఊరక పోల్చి చెప్పుటయు నొప్పని చెప్పుట సామ్యమే, నిరా
ధారము స్వర్గమున్ నరకధామము పోల్చినఁ బోల్చుకున్ననున్
దీరని జంట మూఁడవయదిన్ గనిపింపదు వాలియున్నచో
ధారుణి యిట్టులుండెడిదె ధర్మముశౌర్యముమాసియుండునే! 179

ప్రజయొక మంద, రాజనిన రాజొక యెవ్వఁడొ బుద్ధిమంతుఁడౌ
రజ గళరావ మొప్పఁ గుహరస్థితి చెప్పిన వాఁడుగా జఘ
న్యజుఁడగు బుద్ధిలేని జగమందున నెవ్వడు నిట్లె యుండు నీ
ప్రజకును నిట్లె కావలయు రాజపదంబున జాగిలంబులై. 180

సుగుడిం దారుగఁ జుట్టుచేరి యువరాజుం బిట్టు సంతోష పె
ట్టఁగ వాలిన్ మఱియున్ బ్లవంగ శిపివిష్ట ప్రోన్నతుంగాఁగ నా
డఁగఁ దా రేయుఁడు వారి పల్కులు లఘిష్ఠంబుల్ మదిందాల్పఁడే
మిగ నూహించునొ యాంజనేయుఁడని సామీరిన్ విలోకించుచున్. 181

నాయన చిన్నవాఁడ విది న్యాయము కాదని చేయి పూనినన్
రా యన నేను రానొ పెఱరాజుగ నన్నును జూచి పల్కినా
డీయన నాకు రాజ్యమది యేటికి మంత్రులుగాఁగ దల్లి లే
కీయన లేక మంత్రులుగ నిద్దఱు కల్గినవాఁడె రాజగున్. 182

ధన్యతలేమి యెంత పినతండ్రిదిదోస మటన్నఁ దండ్రి కా
దిన్యము కాదనంగఁ బ్రకటీకృతి కల్గదు, చిత్తమం దసా

మాన్యపుఁ గర్మశత్వమును మానస ముండినవార లోర్వలే
రన్యులెయైన వేఱువిధమయ్యది సూర్యసుతుండు తమ్ముఁడై. 18

ఉ. నే నిటులైనచో వికచనీలసరోరుహ ముగ్ధకాంతి మా
లా నికురుంబ కేసరకలాప మనోహర రామచంద్ర శో
భా నవనూతనాధరశుభాస్యము భాస్యము చూచుటెట్లు నా
యీ నవబుద్ధి తా నెఱుగు నీయన యద్దియ పూను ధైర్యమున్. 18

మ. ఇఁక మాటాడఁడు కావలెన్ మొగమునం దేదో బిగింపై నుడుఁ
చుక కూర్చుండెను, నేనునుం బలుక నంచున్ దీరి తారేయుఁడూ
రకయున్నన్, గపివీరు లిద్దఱ మనోరాజీవకింజల్క తాం
బక కాంతుల్ కని కానరే రచటి తాత్పర్యంబు శ్రీధుర్యమున్. 18

సీ. రే నల్లచీర మార్చెడు దినాంగన యూడిచిన పండు చెంగావి చీర యనఁగ
నృత్యదుద్యన్మహో నీలలోహిత కటి భాసియౌ పచ్చికళాస మనఁగ
యామినీ మదసామజాననంబున యందు పెట్టిన సిందూర వృత్తమనఁగ
నాకాశ తరు పశ్చిమాశా మహాశాఖ సొంపారు చివురాకు సొంపు ననఁగ
గీ. నేడ్చుచుండిన సంజకు నెఱ్ఱనావి పేసి యొజనీళ్ళలను డిపి పోసె ననఁగ
సురలు పశ్చిమ దిక్ప్రాంత్తి సుందరముగఁ బఱచుకొన్నట్టి యొఱ్ఱ జేపురులు తోఁచె

శా. సంధ్యారాగము లాజినన్ గిరిపుడే సంధానముల్ వాళ్ళలా
వంధ్యశ్రీసుషమాభిరామములు పొల్పారెన్ గిరీశాన సం
బంధ్యాజ్ఞాకృతవేళ దాఁటడసు నప్పాటన్ విహార కుసా
కంధ్యున్మజ్జన భావతోవిముఖతన్ సల్పించుచున్ వారిజన్. 18

మ. కలహంసీ శిత చంచు పాటవ వ్యక్తంబుల్ పయోజాత సం
క్తులు సంధ్యారుణకాంతిభల్లములు దాఁ దోడ్తోమజేన్ మిడ్చుకో
నలవింగాకయు పల్లటిల్లుచును వింధ్యాధిత్యకాంతస్సర
స్సుల శైవాలపు నీలిదుప్పటులఁ జొచ్చున్ విచ్చుకచ్చుల్ సెడన్.

ఉ. దుర్గమమై వియత్పదము తూఁటెను మున్ దన కేళిలోచ్చయం
బర్గళమౌచు దానిఁ గినకాంచితకాంతిని జేయు మేరుసం
సర్గము కల్గగా నుభయసంధ్యలయందున వేవెలుంగు స
న్మార్గగులైనవారి చరణంబులె రమ్యము లెంత చూచినన్. 18

క. మలుసంజ యొఱ్ఱదనములు నలఘులు ప్రాయోపవిష్టులౌ వానరవీ
రుల వృత్తదేహయష్టులు పులుముచుఁ బెనుమాంసఖండములుగాఁ దోఁచెన్.

క. చలిగాలి తిరిగి వింధ్యాచలగహ్వర వాసి మేరుశైలాభుఁడు చం
చలపాటల చంద్రతోటిలాలసాక్షుడు మహోపటిష్ఠుఁడు జటియున్. 19

మ. క్షితిధూస్సంవహనాతిదక్షుడును వర్షీయాంసుఁడున్ ఛిన్నప
క్షతి తానొక్క మహాఖగేశ్వరుఁడు దృక్చండుండు వచ్చెన్ గపి
ప్రతతిం గాంచె నధోగిరిస్థల గుహాభాగంబునందుండి య
ర్థితులన్ దర్భలపై శయాను లగువారిన్ వారిముజ్జేత్రులన్. 192

క. మొగ మెత్తిచూచి క్షుధ యెంతగఁ దీతెడు మంచివేళ దైవము తెచ్చెన్
దెగిన గరుత్తుల దిశలం దెగురఁగ లేనట్టి నాకు నీ వృద్ధునకున్. 193

ఉ. కొండలమంద కీ పడుచు కోతులు చచ్చినఁ జచ్చినట్లుగాఁ
దిందును మత్ప్రియాచరణ ధీకము దైవము నా వసించు ని
కందర భూమికాజిర విగాహితులం గొని తెచ్చె నెందుఁజా
వం దలపోసి యిచ్చటికి వచ్చియు చచ్చుట యంచు నున్నదే. 194

ఉ. చిత్తములందున న్నిలువఁజేసిన ధాన్యము చూచి యెంతగా
మెత్తురొ లోకపున్ జనులు మిమ్ముటమై దొరకొన్న తిండియై
హత్తిన సంతసం బెఱకలాడని నాకుఁ బయోధిమీఁద ను
వ్వెత్తుగఁ బాఱినట్లు వెలయించెను వించిన మోదవార్తనాన్.

మ. అకటా! చాలియుఁ జాలనట్టి కబళంబై యున్నినాళ్ళొక్క దిం
చుక పోవున్ దినమైనతిండి కనుగొంచున్ జిత్త ముత్తేజ మౌ
టకుఁ బూర్వక్షుధతోడి బాధ యది గాటం బెంతగా నైనదో
వికటాస్యంబగు వానరవ్రజము కన్పించున్ సుధావర్తమై. 196

క. అనిన ఖగరాజు నుడుల న్వినుచును వానరులు నిలువు నీరైరి మఱిన్
గనులను ఖగరాడ్రూపము గనుచును వానరులు గగ్గుగగ్గులకాడై. 197

చ. దనుజులకున్ శిరోజముల మాదిరిఁ బక్షులకున్ గరుద్ద్వయం
బు నిశితమూర్తిమత్త్వమును బాల్పును దెచ్చును లేకయున్నఁ గ
న్గొనఁగ వికారభావమునకున్ నిధిగాఁ గననౌ నసహ్యతా
ఖనియయి వాఁడు భూధ్రనిభకాయము కల్గిన భీతి గొల్పెడున్. 198

మ. అటఁ గిష్కింధకు నేగ దుష్టమగు చావౌనంచు శైలాగ్రమం
దిటఁ బ్రాయోపవిశక్రియన్ మరణ మూహింపంగఁ జిచ్చారు పె
న్పటకారై కనవచ్చె ముందర మహాపక్షీంద్రు పెన్ త్రోటి, దు
ర్ఘటమౌ మృత్యువు వ్రాసియుండవలె, స్వర్గం బేగినన్ బ్రాప్తమౌ. 199

ఆ. భక్ష్యలుబ్ధుఁడైన పక్షిరాజును గాంచి యంగదుండు నిర్వేదిత్తైన కనుల
నంకములను బెద్ద యాయాస మొప్పంగ నిట్టు లనియె హనుమ తట్టు చూచి

మ. కనవయ్యా కను మేగుదెంచి యెదుటన్ గాలుండు కూర్చుండెఁ బే
ర్చిన పక్షీంద్ర మహోగ్రరూపధరుఁడై, సీతాపదేశంబునన్
వనికిన్ రాముని బంపుటన్నయది యావాపంబుగాఁ గైక వి
త్తిన యీ వృక్షమునం గపిప్రళయ మేతెంచెన్ ఫలావాప్తిగా.

ఉ. కావలులై యురుల్ బిగియఁ గంఠములందున నంత ఘోరవుం
జావును జావలేమనుచు శైలవుఁ గొమ్మున గూరుచుండగా
గేవల మిట్లు వచ్చెను నికృష్టవుఁ జావులు వేయి చచ్చిన
ట్లై విలయంవుఁ జావు వదనాంగణమందున నృత్యమాడుచున్. 202

శా. చచ్చి చావని సాము పీనుఁగుల చంచచ్చంచదాశుక్రియో
ద్యచ్చంచూగ్ర విధూననంబులు వియద్వ్యావల్గనంబుల్ మఱిం
జిచ్చుం జావుగ నేమి చెప్పవలె నీ సంధాన వైచిత్రి తా
నచ్చో రాఘవ కార్యమున్ గపిచయ వ్యాపాదన ప్రౌఢమై. 203

శా. ప్రాగ్జన్మార్జిత పాపకర్మఫలమై రామోగ్రకార్యంబు తి
ర్యగ్జంతూగ్రవిచిత్రచిత్ర మృతిధారాస్యూతమై యొప్పఁ దా
దృగ్జీవుండు జటాయు వప్పగిదిసంధించెన్ గపివ్రాత మీ
దృగ్జీవాళిని నేఁటి కిప్పగిది సంధించున్ ధురాక్లిప్తమై. 204

చ. మఱి రఘురామచంద్రు ముఖమండలదీధితి యాత్మలోపలన్
గుఱుతుగ నిర్చియుండుట యొకొండు నిజంబు పరిత్యజించినన్
వెఱఁగగుఁ దత్కథావిభవ వీథిక నాతని సొంటు కల్గినన్
తఱుగని దుఃఖసంతతులు తప్పవు చూడు మయోధ్యగా మొదల్. 205

ఉ. అరయ నుత్తమోత్తమ మహాపురుషాళి చరిత్రముల్ నిజం
బేరికి సౌఖ్య మంత వెలయింపవు, ధర్మపుసూక్ష్మతల్ పరి
ష్కారము చేయుఁ దత్పురుషసత్తమవృత్త సహాయులందు సం
థా రతి దుఃఖభాజనత తప్పదు తచ్చరితానుబంధియై. 206

చ. విధియును దొడ్డకాఁడు కపివీరుల ప్రాణములన్న ముద్ద వీ
వధమును జంకఁబెట్టి చని పక్షికులేశ్వరు కుక్షిలోపలం
గ్రథితము చేయఁబోయెడిని రామకథాపటుసంప్రయోగ వీ
వధమున రాక్షసుల్ కపులు పక్షులు లేళ్ళు హరించపోవఁగన్:

చ. మఱియును నిందులోన గపిమండలి పక్షిచయంబు మిత్రులై
మెఱయగ, రాము చాటుగను మిత్తికి నగ్గముగాఁగ నాటయున్
మెఱవడి రామచంద్రుకథమేలిమి మాలిమి శాస్త్రవైఖరిన్

చ. చనియెడు ప్రాణమెట్టులును జన్నది శ్రీరఘురామచంద్ర ద
ర్శన సుకుమార బంధముగ సన్నిధినైనను గొంతసేపు, నా
జనకున కద్దిమాత్రము సుసంగతమైనది నాకుఁ జూడు మా
తని కొడుకై రఘూద్వహు నదర్శన వేళ హరించిపోవుటల్. 209

చ. అది యొక నేను లెక్కసెయ, జటాయువు రావణునంత నంత కా
ల్కడపక నిల్వఁద్రొక్కిన హలాయితపక్షతి విక్షతిం గనెన్
ఇదురు జటాయు సామ్యమునఁ జచ్చెద మేము జటాయువెందు బ
ల్లిదుఁ డయిపోయె మేము నవలీలగఁ జేరెద మాఖగేశ్వరున్. 210

గీ. ఆజటాయువుచచ్చినయదియు మేలె యుదిరి సుగ్రీవుభయములేకుండఁ జచ్చె
భయముతోఁజచ్చుచున్న యీప్రాణ మేమిలోకములకేగునో మదిలోనెఱుంగ.

వ. అంత హనుమంతుండు తార యంగదుని నీతిమతి విభవునింజేసినదని శ్రీరామ
చంద్రున కితండు వట్టి బంటేకాఁడు రాజకార్యనిపుణుండయిన రాయబారియుఁ
గూడనగునని తలంచుచుండ నా పక్షిరాజు వానరవీరులంగాంచి యిట్లనియె.

మ. అవు మీ మాటలయందు విన్పడెడునయ్యా నిక్కమా! మాజటా
యువు ప్రస్తావన, మీర లెవ్వరు? చిరాయుష్కుండు తమ్ముండు మీ
కవునా మిత్రము, రావణుం డనెద రేలా! వాఁడు కుజ్జన్ జటా
యువుఁదా నేమి పొనర్చె? వే పలుకుఁడీ యుల్లంబు పల్లంబగున్ 213

చ. విశదపరాక్రముండయిన వీరుఁడు రాముఁడు వేల్పునేస్తమా
దశరథుబిడ్డ యాతఁడు, శతారికి నాతఁడు మా జటాయువున్
వశచరణుల్ సఖుల్ త్రిదివబంధులు, తమ్ముని నేమి చేసెఁగ
ర్కశనఖచంచువున్ సమరకాలునిఁ బక్షతియామ్యదండునిన్. 214

క. ఎన్నాళ్ళకు వినిపించిన దన్నా! నా యనుజుమాట యద్రిగుహాస్థున్
నన్నున్ గ్రిందికి దింపుడు విన్నది స్పష్టముగ నాకు వినిపింపంగన్. 215

మ. లలితాకారుఁడు శౌర్యవార్నిధి గుణశ్లాఘ్యుండు నాతమ్ముఁడు
—ఉయ్యెలలో నూఁచినయట్టు లూచితిని మున్నీ కోలుగా నాదు ఱె
క్కలపై, వాని వధించినాఁడనిన రక్షస్సున్ శిరోరక్తపి
చ్ఛిలమచ్చంచువుగాఁగ జంప నెఱకల్ చిల్లాణముల్ లేవుపో. 216

శా. ఏరీ మీఱును సుంతదగ్గఱకు రండీ! స్థావిరం బొక్కఁడే
కా దుద్వేష్టన పక్షసంపాతియు లేకన్ నేను రాలేను, తా
నా దైతేయుఁడు వానితో సమరమేలా చేసెఁ? జేసేత నే
నై దాదుంగను బెట్టి చెక్కైదనుగాదా యుందు నేనున్నచో. 217

ఉ. ఐనది పాతికేండ్లయిన దప్పుడు చూచితిఁ దమ్ముని జన
స్థానమునందు వాఁడనికషాతన దేశమునన్ వసించు ము

న్నీ నను@ జూడవచ్చు@ దన యెల్ల పరాక్రమమున్ వచించు నే
మైనది వాఁడు నేనెఱుఁగనైతిని మీరిది చెప్పనంతకున్. 21

శా. అయ్యో! మీరిట నాత్మబంధువు లటం చజ్ఞాతమై ముక్కునన్
వ్రయ్యన్ బెన్ క్షుధతీర్పఁగా దలఁచితిన్ వార్ధక్యచిహ్నంబుగా
దయ్యంబం చనుకోకుడీ యిటకు మత్సాన్నిధ్యమేతెంచి ధీ
క్రియ్యంబాటుగఁ జెప్పు డీ యతని వార్తాయోగ సర్వస్వమున్. 219

క. అన నంగదుండు తన తలఁచిన సర్వమ్మాదిముఖ్య శివతాతి వధం
బున కొగ్గిన, నుద్గ్రాహంబునఁ బట్టిన నీతిఫలము పొందించుటకున్. 220

శా. సంతోషించుచు వృద్ధపక్షియును మోసం బెంచునో యంచునున్
జింతించెం, గపులెల్ల రప్పగిదినే చింతించి, రీ పక్షి రా
జింతం బోవునె యంచినాఁ బలికి భక్షింపగ వాంఛించు న
న్నాంతర్యంబున భీతి బ్రుగ్గిరి మహామస్తాన్తికోణంబులన్. 221

ఉ. విస్తరిలోన వడ్డ నను వీఁడొకఁడేమి పరిత్యజించువాఁ
డస్తమితంబులైన వని ప్రాణము లింకఁ దలంపవచ్చు నా
గూస్తవనీయబుద్ధి కయికోలుఁ. నాడెనయేన్ గుభ్రున్నిదే
శ్యస్తనయిత్ను మేఘపరిసృత్తులమై చనవచ్చు ముంచుకున్. 222

క. ఒక యాపదవచ్చి కుటుంబక కలహము లంతనంత మాపి చనెడు, నీ
వికృతిం గడచిన నంగద్యూ డింక మారుతి మాటవెంట నేగుట జరుగున్. 223

చ. నిజముగఁ బక్షిమోసము గణించిన పిర్బుణ ముష్టిపాత మా
రజరవ మొప్పఁ దూల్చెద, ధుమామతి మారుతి వెన్కనుండి యం
డజపతి కంఠనాళదళనంబున దూఁకి ముటించు గొంతు బే
రజమది లేకయున్న రఘురాముని కార్యము చక్కనైనదే 22

వ. అని యంగదుండు గిరిశృంగముననుండి యవతరించి తనచాలనంబున జూ
త్తయుఁ బ్రశయంబు తోఁపమి లేకున్కి యుంగా సమీపించి యయ్యా నీవెవ్వరు
నతండు నాపేరు సంపాతి. జటాయువు నా తమ్ముఁడు. నాయనా వీ
రెవ్వరు వినవలతు నతనివార్త సవిస్తరంబుగా నుడివెదరే యన. 22

గీ. ఋక్షరజసుం డనంగ దోర్వీర్యశాలి పంట కపిలోక పరమేశ్వరుండు కలఁడు
వాలి సుగ్రీవులిద్దఱు వాని సుతులు వాల త్రిభువనవిదిత దోశ్శాలి రాజు. 22

గీ. ఇపుడురాజయ్యెసుగ్రీవుఁ, డిద్దఱకును పడక చంపించెఁదమ్ముఁడు వాలినొకఁడు
రాముఁడరుదెంచె నీ కపిరాజ్యగురుతచెంది సుగ్రీవునాజ్ఞ వచ్చితిమి మేము. 2

చ. అఱువదివేల దైత్యచమ వర్గముపార్థపు మాత్రలోన నే
డైఱ రఘురాముఁ డూడ్చిన వడిన్ ఖరదూషణనాయకంబు రూ
పఱ నొక వింటిమీఁద నుఱుమాడెనుబో, పినతల్లిబిడ్డ లి

చ. దొర భరతుండు కావలయుఁ దోయజనేత్రకుఁగైక కెప్పుడో
వరము లొసంగె రాజు ననిఁ బంపెను రాముని, స్వామితోడ వ
చ్చిరి యనుజుండు లక్ష్మణుఁడు సీతయు, నామె గవేషణార్థమై
వర కపియూథనాథులను బంచె దెసల్ కపిరాజు మైత్రికిన్.

ఉ. ఆ మహనీయపక్షబలుఁ డద్భుతవృత్తుఁడు మీ జటాయువున్
బ్రేమను రామచంద్రు నొక బిడ్డవలెం గనుచుండఁ గానలో
నా ముది వెఱ్ఱి రక్కసి ధరాత్మజఁ గొంచును బోవఁ జూచి సం
గ్రామ మహోర్బటిం బ్రళయకాండము చేసెను జూడ రెవ్వరున్. 23

వ. అచట నా రాక్షసుని రథంబు చెక్కచెక్కలై వానివర్మంబు ముక్కముక్కలై
వానికిరీటాంగదంబులు వానియొక్క మణికంకణాభరణహస్తంబు వాని వీపుఁ
ర్మంబు దిక్కుదిక్కులై కనంబడె. శ్రీరామచంద్రుం డమ్మహానుభావునకు
బరకర్మలం జేసె. 23

క. నా తండ్రి వాలికంటెను మీ తమ్ముని జన్మ యెంత మేలో రాముం
డే తండ్రికిఁ జేయని యవి చేతులతోఁ జేసె ముక్తిసీమలు సేరన్. 23

గీ. రామ శరకృత్తవక్షుఁడై వ్రాలె వాలి వాలికృతధర్మపక్షుఁడై వఱలె సూర్య
సుతుఁడు సుగ్రీవుఁడున్ గపిక్షోణినేత నలినదృగ్గిశాపర్యేషణా విధాత. 23

గీ. నాల్గుదిక్కులు కపియూథనాథు లేగ మేము దక్షిణావని వచ్చినాము తాత!
యేము వెదుకని రెండు వ్రేళ్ళిడములేదు వింధ్యగిరి శిలాకాంతార వీథి నెచట

చ. నెల గడు విచ్చె నా గడువు నీకడకుం జనుదెంచు నంతలో
పల నయిపోయె నొక్క గుహపట్టితి మచ్చటఁ బట్టె మాసమున్
దెలియక సీతయున్కి నరుదెంచిన మాదెసఁ గంటె యెఱ్ఱ చా
అలుగను మండిపోవుఁ గపిరా, జిటఁ జచ్చుటమేలు దానికిన్. 23

శా. క్ష్మాకన్యం గన దక్షిణాపథ ధరన్ గాలించినా మెందు నే
లోకంబందున దాఁచెనో యసుర ముల్లోకంబు తచ్చార్య రే
ఖాకల్లోలిత మింకఁ జత్త మనుచుం గాయంబు ప్రాయంబుగా
నై కూర్చుంటిమి నీవు కన్పడితి కాలాకారమిత్రంబవై. 23

క. కాలికిఁ గాదేన్ దప్పదు వ్రేలి కనినయట్లు నిన్ను భీతిం గనుచున్
మాలో మేము జటాయువు కాలగతుండౌట మొదలుగాఁ జెప్పికొనన్. 23

వ. అవునవును నేను విని మిమ్ము పలుకరించితినని సంపాతి నాయనా! నీ పేరేమి
యనిన నంగదుఁ డంగదుఁ డనిన సంపాతి దుఃఖ సంపాతియై యంగదా
యని పిలిచి యిట్లనియె. 23

ఉ. అప్పుడు వృత్రుఁడున్ మఘవుఁ డాహవముం బొనరించువేళలం
దప్పుడు పూర్వపు[illegible] మనువు నాదియుగంబునయందు, విన్మ మే

మిప్పటివారమా, చెలఁగి యిద్ధఱ మొక్కర మొక్కరంచు పై
యుప్పర మంటఁగా నెగురుచుంటిమి దీర్ఘగరుత్ప్రఙాదినా. 24

ఉ. ఒక్కరిమించి యొక్కర మహో త్రిదివంబును ముట్టుకొందు మం
చొక్కరిమించి యొక్కర మహో దిశలంతము లందుకొందు మం
చెక్కడలేని వేగమున నేగఁగ నూగుల తోచరాని మా
తెక్కలుకావు తెక్కలు వఱిన్ మిను దున్న యుగాతివేలముల్.

మ. నడిమింటన్ హరిదశ్వమూర్తి హుతభుఙ్నాడీ పిచండార్చిరు
గ్రుండు నిప్పల్ వడిఁగ్రుమ్మరింపఁగ మహోగ్రుండౌచుఁ, దమ్ముండు మి
న్నడుమన్ జాఱుచు సీలయూడిన విమానం బట్లునా నైన నే
గొడుగుం బట్టితి వానికిన్ జ్వలనసంక్షోభంబు వారింపఁగన్. 24

క. తగ నగ్ని మండలంబును దిగు వేళకు తెక్కదోయి తెకతెకమై యు
గ్గి గురుసు మలంగి పొనుపడి యెగచిన ప్రాణముల నేన యెఱుఁగను నన్నున్

శా. ఇచ్చోటం బడినాడ, నన్ వెదకికొం చెన్నాళ్ళకో తమ్ముఁడున్
వచ్చెన్ నన్నును జూచి దుఃఖపడియెన్ వాఁ, డేను వానిం గనన్
విచ్చున్ తెక్కలతో ముదంపడితి, నీవృత్తాంత మే నాఁటిదో
యచ్చై కన్నుల గ్రుడ్డిన ల్లైపుడు నా కానందముం గూర్చెడిన్.

క. నా కంతటి మమకారం బా కోమల హృదయుమీఁద నవు నవు నాతం
డా! కొంచుఁబోవ రక్కసి భూకన్యకఁ జూచి యడ్డుపోవక యుండున్. 24

ఉ. నా విధ మీరె చూడు డొకనాఁటికి జేనెఁడుమేర మింటికిన్
లేవఁగ లేను రక్కసి మలీమస కృత్యము విన్లె గుండెలో
నే విలయంబు పొందవలె నిట్టుల చేసినవాని గుండెలోఁ
బ్రేవులు తీసియుందు నురరీకృత కోపముచేత రక్కసిన్. 24

క. తుడుచుకొను నెరవు కానని కడుకొను బాష్పములు గార్పగా సంపాతిన్
దుడుముకొని వానరేశ్వరు లడుగడుగున వచ్చి చుట్టె రాప్యాయితులై. 24

ఉ. క్రీతమనుల్ జటాయుగుణకీర్తన చేసిరి వానరాళి, సం
పాతికిఁ దమ్మునందు గల మక్కువ మెచ్చిరి వానరాళి, దీ
ర్ఘాతతకాలజీవుల యుగాంతర పూరుషులన్ గపీశ్వరుల్
చేతము మెచ్చుపుట్టఁగను జెప్పిరి తేరుకొనన్ ఖగేంద్రుఁడున్. 24

శా. అన్నాదమ్ములప్రేమఁ గూర్చిన నుతివ్యాహార పారీణులై
యున్నన్ వానరకోటి యంగదుఁడు లో నూహించె సుగ్రీవుపై
మున్నా చేసినచేఁత వాలి మదిలోఁ బుట్టంగ నేవమ్ము, స
వన్నంబైనది బుద్ధి సూర్యసుత సంబంధాభిమానంబునా. 24

ఉ. అంగదుఁ డిట్లు చెప్పెను ఖగాధిపుతోడను నీవు రక్కసిన్
ముం గొనముక్కునన్ విద్రిచి పుట్టిన కోపము తీర్పరామికిన్
బ్రుంగఁగనేల రావణుఁడు పొల్చిన యిక్క యెఱింగితేని మే
ముం గల మేగి తీర్చెదము మూదలికన్ వచియింపు మింతటన్. 250

మ. అన సం ్ యుఁ గంఠగద్గదిక నిట్లాడెన్ వచస్సాహ్యమం
దున క్ష్మః లధూమ కేతు పగ నార్తున్ జూడుఁ, డేనన్న నే
మని, నే వారుణమైన లోకములు కన్నారన్ విలోకించితిన్
మును త్రైవిక్రమమైన విష్ణుచరణంబుం జూచితిం గన్నులన్. 251

ఆ. నే నెఱుఁ నద్రిమంథానమథిత దుగ్ధ పాథోధి నిందిరతోడి విష్ణు,
దేవుకళ్యా. ి ఁగుదు, దేవతలయసురుల కృతయుగాది రణంబు చూచినాఁడ.

క. అంతటి వ ది వగ్గను నా కింతటి యపకృతిని జేసి యీ రక్కసి తా
నెంతగను బాగుపడునో చింతితసాహాయ్య మేన జేసెద మీకున్. 253

క. నావంటివాని కన్నుం గ్రోవులఁ గన్నీరు తెచ్చి కొఱ ప్రాణముతో
నీ వెంగలి విత్తుండునె నా వాక్యమె మొదలు రావణ క్షణనమునన్. 254

మ. అసితాంభోదముతోడ నిల్చి చనునో యైరావతీ వల్లి యం
చు సితాకాశమునందుఁ జూడఁగ భుజాక్షోదంబుగా మిన్నుర
క్కసి యీదంగను చూచితిన్ సుమలతా కల్పంబుగా నొక్కసా
రసనేత్రన్ హ్రియమాణ నొక్కతెను శారచ్ఛాయ దీపింపఁగన్. 255

చ. మెయినగ లెల్లఁ దీయుచును మేదినియందు విదల్చుచున్ శుచా
మయమగు మూర్తి రామ యనుమాట యనన్ విసువైన లేక య
వ్యయమగు మింటిత్రోవఁ గనన్నైనది, యాయమ సీత కావలెన్
దయయుగ నుండియుండి యొకతాలిమి లక్ష్మణయన్న పిల్పుగా. 256

శా. రక్షోనాథుని యున్కి చెప్పెదఁ బునఃప్రాయోపవేశంబులున్
పక్షిప్రార్థనముల్ పొనర్పకుఁడు, మత్పక్షంబులే యున్నచో
దక్షుండై మిము తెక్కలం దిడి సముద్రంబింతయుం దాఁటి త
ద్రూక్షప్రాణకవాటమందు నిడియుందున్ లేవునా షక్షముల్. 257

చ. ఇచటికి సూటిగా నెగుర నీ జలరాశికి వందయోజనా
లచటను లంక యున్నయది యయ్యది వాని నివాసభూమి ది
గ్విచయున మన్న నొక్కఁడగు వింధ్యముతోడనె పూర్తియైన దా
ప్రచురబలాఢ్యుఁడౌ నసురపట్టణ మాతల నెంతయున్నదో. 25

క. మీ పని తేలికయైనది ప్రాపింపఁగ నొక్క రోజుపని లంక నిరా
క్షేపముగ వెదకఁగల బాహాపటువులు మీరు లంఘనాయాసుల్. 25

ఉ. సత్తముఁడౌ కుబేరు ననుజన్ముఁడు దుష్టుఁడు వీఁడొకండు సా
క్షాత్తుగ విశ్రవస్సుతుఁడు శ్వాపదశీలుఁడు వాని కుత్తుకన్
లత్తుక మెత్తుమిత్తి పదలాంఛనమౌ రఘురామబాణ సం
పత్తులు నూపురంబులుగ సర్వము నాకెఱుగంగ వచ్చెడిన్. 260

చ. కుతుకపుఁ బాలరాతి యరుగుల్ రతనంబు పసిండి వాకిళుల్
ప్రతతము సూర్యవర్ణకము వప్రము పూర్వము విశ్వకర్మని
ర్మితమవు పట్టణంబున నరిందముఁ డాదనుజుండు నిల్చుదో
రతితర గర్వనిర్గత మహాంకృతి పట్టణమెల్ల నిండఁగా. 261

చ. తన యొక పట్టుచీర మెయి దాలిచి బోసిగ నున్న మేనితోఁ
గనులను బాష్పబిందువులు కాల్వలు కట్టఁగఁ జుట్టు రాక్షసాం
గనలు ఫెళాఫెళా వికవికా నగుచున్ బెదరింప నీటి యొ
డ్డునఁబడియున్న బేడిసల డస్సిన చూపుల సీత యుండెడిన్. 262

చ. కళపెళలాడు నీరముల కంధి వియద్వ్యలభి ప్రకోష్ఠకా
హళ రవ చండ కంధి పరిఖావరణంబుగ దుష్ప్రవేశమై
హాలిహాలిసేయ శత్రువుల కందను బొందను రాని యూర ని
ర్దళిత పరాక్రముండయిన రావణు నూర వసించు దీనయై. 263

శా. మీ రచ్చోటికిఁ బోవఁగావలె భుజామేయప్రథా కంధి ధా
రా రూక్షోజ్జ్వల బాడబాకృతులు మీ కచ్చోటఁ గన్పించెడున్
శ్రీరామాంగన, మీరు చూచి యిట విచ్చేయుండు, క్ష్మాకన్యకన్
మీరుంజూతురు తిర్గివత్తురు కుటుంబిన్ రాముదర్శింతురున్. 264

క. ఆ సంగతి నే నెఱుఁగుదు మీ సంగతి కలిగె స్వామి మిథిలాకన్యా
శ్రీసంగతి కన సత్పురుషాసంగము కార్యనిర్వహణ దక్షంబౌ. 265

వ. అనిన వానరులు తాతా! సీత యెందున్నదని యెట్లు తెలియునన సంపాతి ధాన్యజీవులైన కులింగుల పథము ప్రథమము వృక్షాఫలాశులైన బలిభుక్కులది ద్వితీయము క్రౌంచ కురరములది తృతీయము శ్యేనములది చతుర్థము గృధ్రము లయది పంచమము బలవీర్యోపపన్నములు రూపయౌవనశాలులైన హంసములది షష్ఠము పరమేశ్వరవాహనంబయిన వైనతేయునిది పరమంబైన గతి. 266

క. స్వామియగు గరుడి సంతతి మే మే నిచ్చోటి నుండి మిథిలాకన్యా
శ్రీమంతము సీమంతజటా మాంజిష్ఠచ్ఛవిచ్ఛటన్ గనుగొందున్. 267

క. మా నియతాహారంబును మా నైసర్గికగుణంబు మఱిమఱి యిరునూ
ఱైనామడ పైచిలుకుగఁ గానంగల శక్తి నిచ్చుఁ, గపివరమేశుల్. 268

క. కుటిల నఖాకుంచన పటు ఘటిత కరండమున మాంసఖాదుల మది క
ర్కటవృత్తి వ్రాసెఁగానీ నిటాలమున బ్రహ్మ మేము నిస్తుషితులమే. 269

మ. నిగుడున్ సోదర పింఛ వైరకలనా నిర్యాతనంబున్ బొన
ర్పఁగ వాంఛింతును మిమ్ము దైత్యుఁబరిమార్పంగల్గు రాముండు ము
న్నుగ నా విన్నది మీకుఁ జెప్పితిని మిన్నుంబట్టి యంభోధి దాఁ
టగ యత్నంబున నుండుఁడీ యిఁకఁ గ్రుపీటశ్రేణికాగ్రంథికన్. 270

వ. నన్ను దయయుంచి సముద్రముకడకుఁ దీసికొనిపోదురా! తమ్మునకు నివాప వారి వదలెనంతు నన వానరు లంతకు మున్ను దేవాసురులు మందరపర్వతము దెచ్చినట్లు సంపాతిని మోసి స్నానాదులైన తరువాత మఱల నాయనను దెచ్చి గిరికందరామూలంబున నుంచిన మైనీరు విదలించుకొన ఱెక్కలులేక యట్లే సూర్యాతపంబుల నెండుచున్న యతనిఁ జుట్టు చేరియున్నవేళ జాంబ వంతుఁ డిట్లనియె. 271

శా. ఆ మైనాకుఁడు మింట నొక్క యపు డింద్రాయస్తుఁడై చాటుగా
నేమో పోవునటంచు నెంచితిని గానీ! నీకుఁ దమ్ముండె యా
శ్రీమన్మూర్తి జటాయు వంచెఱుగ నీ ప్రేమమ్ము లోకోత్తరం
బీమైఁ దర్పణమిచ్చి ధన్యులరు మీరిర్వు ర్వరిజ్ఞాతలై. 272

ఉ. చింతయు శోక మివ్వి యశుచిత్వము లిచ్చట సాంపరాయక
ర్మాంతమునందు క్షాళితములై చనుఁ, దమ్ముని దుఃఖమాఁగి ము
న్నింతగ విన్నదంటి వది యెవ్వఁడు చూచె నెవండు చెప్పె, మా
కంతయు నీవు చెప్పఁగదవయ్య గరుత్మదుదారబంధువా! 273

ఉ. ఆ రఘురాముఁ జూడక దురాత్ములు పల్కుటకాదు చూచి యా
శ్రీరఘురామమూర్తిఁ బయిఁ జెప్పవలెన్ మృదుచండసర్వ క
ర్మారభమాణ సక్రియ దనంతజగ ద్భియమాణజూర్ణి తే
జోరుచికోటి పాటిత నిశుం డతఁడొక్కఁడె వింటికాఁడునున్. 274

మ. ఎవడా స్వామి శరాస నిర్గత పృషత్కేచ్ఛా పురస్తాద్గతుం
డెవఁడా యాయువు తీరినట్టిఁ డెవడో యింతంత నీలీకృతి
వ్యవసాయుం డతఁ డిట్లుకొంచుఁ జనఁ దా నెవ్వాఁడు వీక్షించె జె
ప్పవుగా మాకును మాకృతార్థత వచింపం గల్గె నే సాధువో. 275

గీ. అనినఁ గనులు విప్పి యనియెను ఖగరాజు మఱి యెఱుంగఁగలను మా జటాయు
వంత చేసినప్పు డాతని ఱెక్కలు లేని నేను కనులు లేనివాఁడ. 276

ఉ. సర్వము చెప్పెదన్ వినుఁడు సార మహోగ్నుల నాగతిన్ గరు
ద్గర్వము మాలి వింధ్యగిరి కందర దేశమునందు రాలినన్
గుర్వనుయాయి నా కొడుకుకూడి సుపార్శ్వుఁడు వచ్చి మత్క్షుధా
నిర్వహణంబు సల్పు గమనించుచు వేళయుఁ బాళయున్ నమన్. 277

చ. మునలితనంబు క్రూర మిది భోజనవేళ యతిక్రమించుచో
ననువులు నిష్క్రమించు ననునట్టుల యుండును గోపమింత వె

క్కసమయి పోవు నల్పమగుఁ గారణమైనను నిల్వలేమియున్
గసకసలాడుచుండుటయు గల్గను బోషణ చేయువారిపై. 278

ఉ. ఆస్యము వెల్వెలై యసువు లాఁగ విఁకం చనుకొన్న యంత యా
లస్యముగాఁగ వచ్చె ఖవిలాసి సుపార్శ్వుఁడు వానిజూచి నే
నాస్యము బిట్టుగాఁ దెఱచి యూములు ధూములు చేయు చో యువి
శ్వాస్యుడ! నేను చావవలె నంచుఁదలంచుచు నుంటి వాదిగా. 279

క. పడకుము తొందర పీడయు నడగునులె యంచు నేను నాలాపింపన్
గొడుకిట్లనె నయ్యయ్యో కడు జాగగుటకును నేడు కారణ ముండెన్. 280

మ. తొగమూతం గని నీడ సన్నిధి ఝరీతోయంబునన్ బ్రొద్దుమ
న్నుగఁ బ్రాగంబర కర్షణార్థిమతినై నూల్కొన్న వాంఛన్ మహేం
ద్రగగిరిద్వారమునందు నిర్భర పృషత్సంతానవార్బంధతన్
తగు రాజీవ సమూహ సంగ్రహణ బద్ధస్వాంతుఁడై యేగినన్. 281

మ. గుహలో ఘూర్ణన ధూర్వహంబగుచు వాఁగుల్ చుట్టు కొల్లారు ని
గ్రహ డిండీర విమర్ద వార్లహరికాగ్రంబందు దండాభ సం
గ్రహ షక్షద్వితయంబుగా నుపరిభాగస్థేమమూర్తిన్ దనూ
రుహసంస్పృష్టజలంబుగాఁ దెఱచు నోరుంగాగ నేనున్నచో. 282

ఉ. వనచయ ధూళిధూసరిత భల్లుకరోమచయాభకాంతితో
మునుపటి వృత్రుఁడో యనిన బొద్దగు దేహముతో నొకండు న
న్ను నడిగె నిద్ది త్రోవ యగునో యని సంగతదక్షిణాదిశా
వనధిని గల్గు ద్వీపములవంకకు నేఁదలయెత్తిచూచినన్. 283

ఉ. వాడిన పూలమాలవలె వాల్చిన కన్ను నొసంటఁ దట్టుము
ట్టాడిన ముంగురుల్ కఱు నిటాలముగా నొకచాన వానిదోః
పీడిత యుండెనా మనసు విద్రుతముద్గరపాళి నుండె న
న్నాడిన మాటకున్ దెలియనంతటి కోపము పచ్చె నా యెదన్. 284

చ. మివులఁ జిరాకు పుట్టును జుమీ! ఝుషరాణ్మృగయా సమాధి వే
ళ విరియు మాటలన్ దెలియు లాగున దీనతఁ బల్కరింప నే
నవునని పంపితిన్ బఱియు నంగన యామినివేళ వింజపుం
గవి విహరించి పోదురనిగా మఱి వారును దూరమేగఁగా. 285

ఉ. ఖేచరులందుఁ గన్పడినఁ గేవల సిద్ధులు వారి గూర్చి నే
నా చనినట్టివార లెవరంచన వారలు స్వస్తివాక్కులై
యేచి యదృష్టవంతుఁడవు నిట్టులమై విసుగూనలేదు దు
ష్టాచరణుండు వాని కదియైనను గోపము తెచ్చి యుండెడిన్. 286

ఉ. వాఁడు గరాసు దాశరథిభార్యను రాముని భార్యఁ దద్దఁ బూ
బోఁడిని బట్టి దొంగిలిచుఁ బోయెడు రామవచో నిబంధనన్

వేఁడిన రిత్తకోరికగ వేఁదుఱు నెత్తిన యామె రక్కసుల్
గూఁడగు లంకలోపలికిఁ గొంచును బోవునటంచుఁ జెప్పఁగా. 287

ఉ. పుక్కిలియందు బొత్తులుగఁ బూన్చిన చేఁపలతోడ నీకుఁ బ్రౌ
ద్దెక్కునటంచు వచ్చితిన యియ్యది కారణమంచు నాడఁగా
నక్కట! యేమిచేయవలె నయ్య! యపాకృతపక్షుఁడన్ వృథా
ముక్కిడి యుండియుండనిదె పుట్టిన కోపము తాపమై చనన్.

శా. మీర్మీరేగతి పౌరుష ప్రకటనామేయప్రభా రూక్ష దోః
కర్మం జేయగఁజాలుటల్ కలుగు వక్కాణింతు నా సర్వమున్
గిర్మీరీకృత దిక్పతివసన శాఖిశ్రేణి పత్రాంచలాం
తర్మగ్నాక్షిమృదుచ్ఛవిన్ రఘుపతిన్ దాల్తున్ రిపూన్మాథనున్. 289

శా. మీమీ బాహులు నంసముల్ నయనముల్ మీకంఠముల్ దీప్తతే
జోమర్యాదలు కన్న నా యొకఁడు రక్షోభర్త లెక్కా! యథే
చ్ఛామౌర్వీరవ దిక్కటాహకృతమూర్ఛామూర్తి రాముండు హి
క్కాముండుం బొనరించు రావణుని దిక్కాలాద్యతీతప్రభన్. 290

ఉ. ఇంతటి నిశ్చయార్థముగ నేటికిఁ జెప్పెదనో వినుండు నే
శాంతగరుత్ప్రచారముగ సౌరమహోగ్నుల మాడిపోయి నే
నంతట నా యొడల్ తెలియ కంగము బిమ్మిటిపోయి కూలినా
నంతము నాదియుం దెలియనట్టి యొకానొక కొండకొమ్ముపై. 291

గీ. అంత స్మృతిలేనియప్పుడు నాత్మరక్షభావ మెచ్చటనో యుండుఁ బడెదు వేళఁ
దల యెగచి పట్టుకొంటిఁ గావలయు ముక్కులైన జాడలే దది తదనంతరమున.

గీ. ఆఱుపవళులు నిశలును నట్టులుండి నా యొడలు నగ్నిగోళ మన్నదిగ నుండె
నామనసునందుఁదిరిగెను నాల్గు జలధులేడుకులగిరుల్ దిక్కులునెన్మిదియును.

గీ. అవి కొఱప్రాణమెప్పుడు పోవునంచుఁబక్షిజంబుకములు చూడ నక్షులకును
బరి చితంబైన వింధ్యపర్వతము తోఁచెఁ గంధరాప్రస్థ సానూత్సకములతోడ.

గీ. అట్టిస్థితిలోనఁ దెలిసినయట్టిచోటు ధైర్యమును దెచ్చెనన్నచో ధైర్య మనెడు
దినుస దెట్టిదో నిజముగాఁ దెలియలేన వచ్చెఁ గ్రమముగ నోపిక వచ్చెనాకు.

మ. పరిగత్యంతర మేమికావలెఁ బునఃపక్ష ప్రరోహంబు శ
క్వరిగా దుప్పటిగాఁగఁ గల్గవలె భావం బిద్ది సైరించుకో
వెరవుం గానక పల్లటిల్లితిన యాశాస్యంబు నే రీతి సు
స్థిరమౌ నవ్వ డొకంతటన్ స్మృతికి వచ్చెన్ మార్గశీర్షంబదిన్. 296

ఉ. నేనును మాజటాయువును నిత్యము వింధ్యగిరీంద్రదూర భూ
మీ నిభృతేంద్రియుండయిన మిత్రవదాచరితున్ నిశాకరా

ఖ్యానుతు మౌనిరాజు చరణాంబుజ దర్శన మాచరింతు మా
మౌని యొకండు నన్ను దయమన్నిన మన్నునటన్న కోర్కి మై. 297

చ. ఎనుబదివేల యేండ్లయిన దిప్పటి కాముని నేనెఱింగి మౌ
నిని గను కోర్కి శైల ధరణింబడి నూరక డొల్లుకొంచు గ్రు
మ్మినదగు కత్తిగడ్డి వనిమీదుగ ఆళ్లలు డొక్కలందు గ్రు
చ్చినవగు సాను దేశముల జేరితి మౌని నివాస భూమికిన్ 298

ఉ. ఆ పొలిమేర చేరుకొనినంత సుగంధులు పిల్లగాలు లా
హో పుప్పొందావి మొత్తముల నశ్వతరంబుల మీంద వర్తకుల్
ప్రోవు సుగంధి వస్తువులు పూనిచి యేగెడునట్లు వచ్చెనా
తాపసి యున్నచోట స్తిమితంబులు వాయువు లెప్పుడట్టులై. 299

గీ. పూవులేని రెమ్మ ముగ్గినపండు లేనట్టి కొమ్మ లేదయాశ్రమమున
నెడదంజెమ్మకాద ఋషి నిల్చునా సీమ యతడు మూటకట్టినట్టి కరుణ. 300

మ. భగవంతుండు నిశాకరుండును జటాభారస్రవత్స్నాత పా
రిగ సర్వాంగ సమార్ద్రమూర్తి వన ధాత్రీ జంతు సంతాన మె
త్తుగ నల్వంకలం జుట్టిరా నచటికిం దోతెంచె భూతప్రజా
నుగుండై వచ్చెడు కృత్తివాససువలెన్ దూటాడుచుం బాపముల్. 301

మ. స్సమర వ్యాఘ్ర సరీసృపోగ్రమృగరాడ్పక్షంబులున్ బక్షు లా
శ్రమముం జేరిన మౌనిరాజు విడి యుచ్చంబోయెనచ్చంపుం బ్రే
మమునన్ నాదెస చూచి యప్పరమహంసస్వామి లో నేంగి యుం
త మఱిన్ వచ్చెను స్వామి పాదముల చెంతన్ మొక్కి నేనుంచగా. 302

మ. ఇది యేమీ మఱి యిట్టులైతి వవి యేవీ తొంటి నీ జెక్కలుం
గదలున్ మావిచివుళ్ళుపోనియవి నిక్కం బీవు నీ తమ్ముడున్
బొదిగొన్నత్తిని వచ్చి నాపదములన్ మూర్ధంబునన్ మున్ను తాం
కుదు రీ వొక్కండ వేల వచ్చితివి నాకుం జెప్పుమీ సర్వమున్. 303

క. ఆతని పేరు జటాయువు శాత గరుత్కుండు నీవు సంపాతివి కా
దా! తమ్ముండేమి యయ్యెను ప్రీత మహావేగ మాతరిశ్వులు మీరల్. 304

ఉ. వారము పైన నైనయది వాండును నీవును వచ్చి, పక్షిసం
భారము మీరు దూరమగు పర్వతకాననదేశ మేగిరో
కూరు బుభుక్ష నంచు ననుకొంటిని, వ్యాధి యెదేని కల్గెనో
యేరయినన్ శపించిరొ యిదేమి విపక్షుండవైతి బోసిగా. 305

మ. స్మయదూరుం డతండంత ప్రేమ యొలికింపం జూచి నానోటమా
టయు రాలేదు మఱిన్ మఱింగనుల వెంటన్ బాష్పముల్ వాంచగా

భయమై యిచ్చటిదాఁక వచ్చి వచియింపంజాలనో యంచు వి
స్మయ మేపారఁగ నంత దేహ మపరిశ్రాంతమ్ముగా నొటయున్. 306

చ. ముని కనులందుఁ గన్నులను బూనిచి చెప్పితి, నేను తమ్ముఁడున్
గనుకని స్పర్ధపూని వడిగా మఱియెత్తుగ మిన్నులందుఁ బో
వనువలె, వాఁడొ నేనొ చనువాఁడధికంబుగ నంచు నిర్ణయిం
పనువలెనంచుఁ బోయితిమి మౌనివరేణ్య వియత్కటాహమున్. 307

శా. కైలాసంబున మౌనిసంతతుల మున్గాన్ బందెముంబెట్టి మా
యీ లావుం దుది నిర్ణయించుటకు సర్వేశున్ జగచ్చక్షునిన్
వాలాయంబున మధ్యవర్తియవు నేర్పాటొప్పఁగా మిన్నులన్
హేలం బట్టితి మెల్లచూపఱు త్రిధాహేళిభ్రమం బొందఁగన్. 308

అశ్వగతి.
ఇర్వుర మద్రిశిఖాగ్రము నేకపదోద్గతిగా
గర్వితపక్షబలంబునఁ గావడిమోసినటుల్
పర్వితి మాకసమందున భాస్కరు తేరున రెం
డర్వము లీతల వీడ్వడి యాఅడిపోవునటుల్. 309

శ్యేని.
మిన్ను తెక్కలాగి మేలమాడుచున్ మున్ను దవ్వునెల్ల మోహరించుచున్
నిన్ను నేను నేను నిన్నటంచు సంపన్నమైన స్పర్ధవాక్కు లాడుచున్. 310

జలధరమాల.
అకాశంబందున గరుదాక్షోదంబై యే కోనల్ పోయితి మట నే దిక్కేదో
కాకుండన్ గన్నులు జతుకావర్ణంబై యేకోవల్ తోచవు మది కేదో భీతిన్. 311

చంద్రవర్త్మ.
ఉర్వియెల్ల నొకయుండవలె మహో ఖర్వమూర్తి కనగాను వెలసె దా
ముర్వి బెద్దనదు లూచకొనియె నా దూర్వకాడ లన దోచె నచటికిన్. 312

సధ్యాక్కఱలు.
అకాశమందుండి పడిన నద్దిలో నవనిపైగాక
యాకాశమున నిల్లె యుఱక యల్లాడు టౌనేమొ యనగ
నాకిట్లు భూమియు పైన నలిన భాంధవుడు సమాన
మై కానిపించెను భూమి యది యెంతొ యంతగా రవియు. 313
అప్పటి భయ మింత యంత యని చెప్పనైనది కాక
యుప్పరం బూరకే మ్రింగునో యున్న యూహా కల్గినది
యప్పటిలోఁ బడి గ్రుక్కయాడక యంతమ్ము గనిన
గొప్పయే యిదియేమొ తెలిసికోరాని గుండెతో చావు. 314

వ్రక్కవచ్చు జటాయు వొకని రాకచే బ్రతికియుంటి నను
నొక్కయూహా త్యజించి యేమియును లేద యుల్లంబునందు

తెక్కలాడించుచున్నాను ఋషిమహావృషభ! యాడించు
టక్కటా! తెలియదు నాకు, ననుకొన్న నాశ్చర్య మిపుడు.

ఇటు చూడఁగా జటాయువు నొకింత పల్కోనియు లేని
పటుగరుద్యుగ్మంబు చచ్చుపడి జాఱిపడుచుండె మింటఁ
బటు తీక్ష్ణకర భాను పటలిచే వాని తెక్కలును
జిటమట లాడుచున్నవియు శిఖిధూమ చిహ్నంబుగాఁగ. 3

క. అప్పుడు నాతెక్కలనున్ నిప్పంటుకొనంగ వలయునేకద యంచుం
జొప్పడనే లే దూహయుఁ దప్పక దక్షి చవలయుఁ దమ్ముని నంచున్. 3

మ. అతఁడే వంపులు వంగుచుంబడెనొ తా నాకాశ మందుండి ప
క్షతి కా వంపులు వంచుకొంచును గరుచ్ఛాయాపరిత్రాణసం
గతిగా నాతని వెంటనే దిగితి నక్కంజొప్పు తైక్ష్ణ్యంబు త
ప్పితి మంతన్ స్మృతిలేక నేఁబడితిఁ బృథ్వీభృద్దరీ భూమిపై. 3

ఉ. తాను జటాయువుం బడెడి ధారుణి చూచుచు నంతలో జన
స్థాన మటంచుఁ దోచినది సంస్మృతిపోయెను నాకు సంతటన్
గానఁగ రాని యేమి మెలికల్ తనుపిండము కాంచియున్నదో
నే నిట వింధ్య శైలదరణిం బడినాఁడను సొమ్మసిల్లుచున్. 31

క. లేదు వియత్సామ్రాజ్యము లే దిఁకఁ దమ్ముఁనిఁ గనంగ లేవు గరుత్తుల్
మీ దర్శనంబు నైనది యేదో పుణ్యమున సెలవు నిప్పింపగఁదే. 32

గీ. ఒక ప్రపాతంబునన్ బడి యుసురులింక వీడెదను సెల విప్పింపవే యనంగ
నీకు తెక్కలు కావలె నిజము మరల నేల మొగమాట పడియెద వింతచెప్పి

శా. నీకున్ తెక్కలొసంగఁ గల్గుదునుగానీ యాయఁగా నొల్ల నీ
వే కార్యంబు ఘటింప దైవ మది నిన్నీరీతిగాఁ జేసె నీ
వా కార్యంబును నిర్వహింపవలె నీ వందే వసింపన్ వలెం
గా కిం కొక్కవిధాన నెట్టులగు నక్కార్యంబు నాలింపుమీ! 32

శా. ఏ సూర్యుండు భవద్గరుద్ద్వయము నిట్లేర్చెన్ మహోర్చిర్వ్రతుం
డా సూర్యాన్వయ రాజసంతతి యయోధ్యాధీశు లాశాంతరా
భ్యాస స్వచ్ఛయశః ప్రబంధులును బాహాశౌర్యకుల్యోగ్రధా
రా సంపూరిత దేవతానగర సౌర శ్రీ తటాకంబులున్. 323

ఉ. వారల నేటి భూమిపతి పంక్తిరథుండు కలంగి పుత్త్రికుల్
లేరని యశ్వమేధ విమలీకృత పాపపథుండు నల్వురన్
గూరిమి పుత్రులం ధరణిగోపనబాహుల గాంచు వారిలో
శ్రీరఘురాముఁడొక్కరుఁడు సీతయు నాతని ధర్మపత్నియై. 324

. ఒక పినతల్లిమాటవయి నుర్వి త్యజించి రఘూద్వహుండు పా
యక వనసంతతిన్ వట పయః పరిబద్ధ జటా నిటాలుఁడై
సకి యగు సీతతోడ ననుజన్ముఁడు లక్ష్మణుతోడ వచ్చు నం
తకు నుత దక్షిణాముని వితాన వితాన కృశాను దీప్తిగా. 325

. నావెనుకతట్టు లంకను దీవిం గల రావణుండు దీప్తభుజుండున్
దేవానధిగమ్యుఁడు దో రావిష్కృతయామ్యదండుఁ డవనీజాతన్. 326

. ప్రళయ పినాకి వోని రఘురాముని భార్యను దొంగిలించుఁ గం
దళమున నిప్పు కట్టుకొని తాను వణిక్కు విధాన ఘోరమ
ర్దళరవుఁ డేగి లంక కొస దద్దడ మందునఁ బెట్టి సీత సం
బళమును భద్రపెట్టినను బమ్మెరఁ గాలుని కాలిబంటుగా. 327

. పృథులములైన భక్ష్యములు పేణులు లడ్డులు ముందుఁబెట్టి యు
వ్విధివితనూజచేతఁ దినిపింపఁగఁ జచ్చిన చావగున్ మనో
వ్యథఁబడి చెట్టరక్కసికి నామె భుజింపదు చిక్కిపోదు న
వ్విధము నెఱుంగలేక వలభీకృత దృష్టి నిశాచరుండు కాన్. 328

. చిత్ర మన్నమ్ము తెచ్చి ప్రాచీనబర్హి అర్ధి పరమాన్న మమృతప్రఖ్యంబు నముచి
సూదనైకభోగ్యంబు భాసురసురాళి దుర్లభము సీతకొఱకు ముందు నిడిపోవు.

. తొలి కబళంబు తీసి యిది తోయజనేత్రులు రామలక్ష్మణుల్
ప్రళయ సముద్రశౌర్యులది భాగ మటంచును బెట్టు సీత, వా
రలు జనకాత్మజాత యిడు ప్రాశనవేళకుఁ జేతిలో బలా
బల లిడు తృప్తిమించిన ప్రభం గనుచుందురు కానలందునన్. 330

. గిరిసంకాశులు సూర్యతేజులు భుజాక్రీడామహోశాను లు
ర్వరయం దేగుచు వత్తురిం దవనిజా పర్యేషణావ్యగ్రులు
ద్ధురులై వానరయూథనాథులు దిసంతుల్ కొట్టుకొం చీవు మ
త్పరమార్థోక్తులు వారికిం దెలుపుమీ బాలించు చీ కొండపై.

మ. సరిగా వారిట కేగుదెంచునెడఁ బక్షవ్యుష్టి నీకున్న నే
గిరిపై నుందువొ యేమహాంబునిధిపైఁ గ్రీడింతొ నీవిందె వా
నరయూథంబు ప్రతీక్ష సేయుచు నిరంతం బుండు మంచున్ నిశా
కరుఁ డాజ్ఞం బొనరించె నేను నది తొక్కల్లేక పాలించుదున్. 332

క. సురలకు మునులకు బ్రాహ్మణ నరులకు నభివాంఛనీయ బంధుర కార్యం
బురవడిఁ జేయఁగ నేలా గరుత్ప్రరోహాభిలాష గలుగును నాకున్. 333

క. మఱియును ముని చెప్పెను మీరరుదెంచినయంతమీఁద నాశాస్యంబున్
విరచించిన యంతటిలో గరుదుద్గమనంబు నాకుఁగలుగు నటంచున్. 334

మ. జటి చెప్పెన్, మఱి దేవదానవ మహాసంగ్రామముం జూచిత
చ్చటు, నిచ్చోటను రామరావణ మహాసంగ్రామముం జూతు, వ
క్కటా నా కుండగ వీలులేద యదికాకన్ జూడ వాంఛింప నే
నిటలాక్షాభుని రాము దైత్యశమనోన్నిష్టానమాహాత్మునిన్. 30

ఉ. దింపగరాని యీ బరువు దీర్ఘము పుక్కిటం [illegible] నై
లింపము కార్యభార మిది లేఖ్యముగా [illegible]
దింపితి నేటి కీ బరువు దెప్పరమైనది [illegible]
గంపితచిత్తవృత్తి యిది కాంచినయంతట [illegible]

మ. ముని మీ రెవ్వరు చూడలే దటనిరింపున్ దృష్టతత్వార్థద
ర్శను మిమ్మందఱ నేను జూచితి [illegible]
ప్పెనొ యట్లా రఘురామమూర్తి [illegible]
మనుండై వాడకయుండెనే [illegible]

వ. మునియు నంతఁ దన యాశ్రమాంతరం [illegible]
ఆలు ముక్కుతో నడిమిపట్టి [illegible]
యెక్కి యీ కందరంబున [illegible]

ఉ. మీ రరుదెంతురో [illegible]
మీ రరుదెంతురో యిదియు [illegible]
ధారపుటాసచేఁ [illegible]
కార! వివస్వదస్త మదయుంటు [illegible]

మ. ప్రతిచూడామణి మౌని యంతట [illegible]
ర్గతిగాంచెన్, వనవాసి జంతుతతి [illegible]
ట్టితి మన్నట్టిది లేక బిగ్గడిలి, [illegible]
ప్పితి నా మౌనికి వెట్టిరా మని [illegible]

ఉ. ఈ నెలనాళ్ళలోఁ దెలిసె [illegible]
బూనినగుండెలో వగపు [illegible]
లానతశత్రు వా దశరథాత్మజ [illegible]
బూనెనొ లేదొ దీక్ష యొక [illegible]

మ. పదియో తొమ్మిదియో నెలల్ [illegible]
య్యది వార్తన్ వినుమాంక [illegible]
యెద నా పుత్రుడు వచ్చి చెప్పినది [illegible]
టది మౌనీంద్రుండు చూచినట్టులుగ నాడెన్ [illegible]

సీ. అన్నము పూటలు లేకున్నఁ [illegible]
గుండెనెత్తురు చూడకుండ వచ్చితి [illegible]

నా గర్భమునఁ బుట్టినావా! నిజంబుగ వైనతేయుని దైన వంశమెల్ల
నీ మూలమున నపనింద పాలైనది యని లక్ష్మ తిట్టితినయ్యా! కొడుకు
గీ. నెంత గుట్టినలాడిపోయితి నెడందఁ బ్రాణమిత్రుని దశరథు నను గుబిడ్డ
యిట్టి దుస్థితి పొందఁగా నేమిచేయ లేకపోయితి ఛిత కదళీ విధాన. 343

సీ. మఱియువిచారింప మాజటాయువుఁబోలె గసిమసంగియయుండుఁగాదెయసుర
కొడుకు వాఁడటులైనఁ గూడు లే కిచ్చట నేఁ జచ్చియుండు, మనీషిలోక
సార్వభౌముని మునీశ్వరు నాజ్ఞ పాలించుటది యెట్టులౌనని యాశ్వసిల్లి
కపియూథనాథు లింకను రార యంచును నెలలు దినములు గణించుకొంచు
గీ. మెట్టఁ బ్రాయోపవిష్టుల మిమ్ముఁ జూచి వట్టికోఁతు లేమోయని వట్టిమాడ
నట్టులాడితి ననుకొన్నయట్టులైతి రిట్టలంబైన కార్యంబు నినుమడింప. 344

వ. అనుచుండ వానరయూథనాథుల యుత్సాహంబు శతసహస్రాధిక గుణంబై సంపాతి గాంభీర్యంబు గాంభీర్యం బంత పౌరుషంబు పౌరుషంబంత విజ్ఞానంబు విజ్ఞానంబంత మెత్తనిగుండెయుఁ జూచి మన్వంతరజీవులన్వరూపం బిట్లుండు ననుకొంచు ఋషిపరమేశ్వర ప్రాగభిజ్ఞాత రామకార్యసిద్ధిలోఁ దమకార్యసిద్ధి యున్న దనుకొనుచుండ. 345

మ. ఒక యేఁడాదియు సంగ్రహీతమయి యే యొక్కండుగానొ నిమే
షక కాలంబునఁ గుంచుకొన్నటుల వృక్షశ్రేణి కాంతారకా
మకమౌ బహ్వృతుకాలికంబు పరిణామం బొక్క హిక్కానిమే
షక కాలంబునఁ గుంచుకొన్నటుల దృక్కాలూక ముద్భిన్నమై. 346

క. సంపాతికిఁ బక్షంబులు శంపా తీవ్రంబుఁ గాఁగఁ జనుదెంచుటయున్
సంపాతికి సంతోషము శంపాతీవ్రంబుగాఁగ జనుదెంచుటయున్. 347

చ. కనుఁగొనుచున్న వానరులఁ గన్గొనుచున్ ఖగనాయకుండు న
మ్మునిపి వచించెనే నా యసువు ముంగిలినేస్తు నిశాకరుండు న
మ్మని నిచించెనే తెక్కలును మొల్చిన వమ్ముని చెప్పినట్లు మీ
[illegible] గరుత్తులునుం జనుదెంచెఁ జూడుఁడీ. 348

[illegible] [illegible] ప్రోదిచేడు నది యుత్సాహంబు గలుగు నాలోఁ దొల్లిం
[illegible] [illegible] వచ్చిన యది మఱి యబ్బురముకావె యమ్మునిమాటల్.

వ. మత్స్యక [illegible] [illegible] డింక నాలస్యం బేల? మిమ్ము లంకాపురికిఁ
[illegible] [illegible] [illegible] సంపాతికి దోయిలించి తాతా! నీవు మేరుబలశాలి
[illegible] [illegible] [illegible] నీ తెక్కలయందు స్థలము చాలదు.
పైగా మే [illegible] నీ [illegible] బర్వతాభులము. మేము నము
[illegible] [illegible]. రావణుని పదిజ బట్టికట్టి తేఁగల మన్న సంపాతి
[illegible] చేసితి నింక మీ యిష్టము నేనును బ్రస్రవణగిరి గగనలంబినై
[illegible] శ్రీరామచంద్రునిగాంచి పోదు నని వెడలిపోవ. 350

సీ. కపిచమూ హీహీ నికామ హాస విదీర్ణ దంతకాంతిచ్ఛటా తాండవములు
కపినాయకాల్పలంఘన సమాక్లప్తోరు జంఘా విఘట్ట నాస్ఫాలనములు
కపిరాజ తనుపార్శ్వ కండూత్యపాకరణోగ్ర వక్రనఖాగ్ర నిగ్రహములుఁ
గపినాథ కంఠనిర్గత తర్జనాభీల ఘుర్ఘురారావ సంఘోషణములు
గీ. నగ్రతరుశాఖికా డోలికాత్తవేగ లంబమా నాన్యశాఖికా లంఘనములు
జనిత సంతోష వల్గన చాలనములు వింధ్యగిరిగుహా నిస్వనాభీల .మయ్యె. 351

సీ. లాంగూల పరితాడనాంగార నిర్వమ ద్భంగీ శిలాకోణ భాసురములు
సంజాత కోపదృక్కుంజాత నిర్దహన్మంజావనీ సమున్మూలకములు
శింజాన మధుకరీ యుంజాన మదభావ గంజారవత్కుంఠకాహాళములు
సంఘాత విచలితా జంఘాల పటుమేండ శింఘాణవర్ధరా త్సీత్కృతములు
గీ. ధరణి లంఘితశైలాభ దర్దురములు నరణివద్ఘోర నికష శౌర్యాగ్నికములు
జనిత సంతోష వల్గన చాలనములు కపి మహాసేన లద్రిభాగమున నరిగె. 352

గీ. ప్రవిసర ద్ఘోరవార్బంధ వాగురా విలగ్న తిమితిమింగిల విగళన్మహోగ్ర
నాద మేదురితాకాశనాళమైన వారిరాశిని జూచెను ప్లవగచమువు. 353

భుజంగ విజృంభిత.

పాతాళాయాతాహిశ్రేణీ బహుళకుటిలగమన విభావనాద్భుతమాలికా
సీతాన్వీత ప్రౌఢాశ్లేషాసితర జలచర నిచయ నీలవర్ణసితచ్ఛవిన్
స్రోతోవ్రాత వ్యాకీర్ణాంబు క్షుభిదళిత సిత కిసలసోమపల్కుతరూర్మ్యలున్
ద్రేతాధూత క్రీడాభూమాతిపథ చరిత సుగుణవిస్ఫురహాసభాసజ్జలున్. 354

అష్టమూర్తి.

నాకస్పృగ్వ్యధుతినేగున్ నతమహాసారమాగున్ నగమహోత్కలికోగున్
బాకారి ప్రముఖసారప్రణతి గంభీరరేఖా ప్రవిమలాద్భుతతేజః
ప్రాకారాంతర నిగూఢప్రచలనాభోగ ధర్మప్రసరణాంచితమూర్తిన్
లోకాలోకకుధరాంఘో లలితపర్యాయమూర్తిన్ లుఠనమంథరమూర్తిన్. 355

లయగ్రాహి.

స్వర్ఘటితవీచిచయ దుర్ఘటిత నిష్కరుణ దోర్ఘటిత జంతుతతి నిర్ఘృణజలౌఘాం
తర్ఘృణ మణీనిచయ దుర్ఘటమహాచ్ఛవి సుదీర్ఘపరిణాహక వపుర్ఘనమహోబ్ధిన్
దుర్ఘటకసంతరణ దుర్ఘటికలందు సువిదీర్ఘభుజతాడనము ఘుర్ఘురరవంబుల్
స్వర్ఘటనదేరెదు సనర్ఘమణివాంఛయదిదుర్ఘటము వార్లహరినిర్ఘృణునియందున్.

వరాహము.

దిక్సీమాంతకమిత ధిమితధిమిత ధిమకధిమక పటుతరమృదంగోద్యత్
స్రక్సంరావముల నటనచతుర శవర శకునినిచయకృతసాహాయ్యున్
ప్రాక్సృష్టిన్ వెలుచు జలజభవకృత నుతిభరిత సవనఘటనానేహః
స్రుక్సందీపిత మహితచరునిహితనుత రుచిర మహిమహోధాయ్యున్. 357

స్రగ్ధర.

సంత్రస్తప్రాణిలోక జ్వలిత జలమహోచండు మైనాకభూభృత్
సంత్రాణోపేతకార్యచ్ఛదన వదనవిచ్ఛాయగంభీరభావున్
సంత్రైవిద్యప్రశస్తక్షతిరహిత సమజ్యామహోద్యేత్ప్రసామ
ర్జ్మంత్రాయాత ప్రకీర్ణోన్మధురరవ మహోమండలీభూతరావున్.

పద్మనాభము.

హేలాజగ్రద్రూప సర్వేశ్వరాముక్త హీరావళిప్రౌఢ హోరాళిభూషా
ప్రాలంబికాయుక్త ముక్తావళీ హేమగ్రైవేయక ప్రోజ్జ్వలత్స్ఫారితథ్యా
మాలాచల ద్గుచ్ఛగుచ్ఛార్ధనక్షత్రమాలా చకత్పత్రపాశ్యాసవంచ
ద్వ్యాలోల సత్కర్ణికాకుండలానేక వస్తుచ్ఛటా నైష్కికాకారదివ్యున్.

సీ. భోగవతీ ఝరాంబువులు క్షేత్రాజీవులాసారముగ గూడవేసినట్లు
మౌళి రత్నచ్ఛటా మహనీయ చక్షుశ్శ్రవశ్చమూతతి దండు వచ్చినట్లు
రత్న సంగ్రహమతిం బ్రస్ఫోటనములంతో జిట్లు బస్తకమును జెఱగునట్లు
జగదంకురములు విశ్లథ వళక్ష దళ భాసుర వనంబులు తలసూపునట్లు

గీ. నాగలోక మహోగ్రవానరచమువులు తమ్ముఁగని తర్జనాభీల దంతదర్శ
నోగ్రముగ దూకఁగా బోవుచున్నయట్లు నచ్చెరువు భీతిఁ గొల్పెడు యామ్యవ

గీ. దేవతలురాక్షసులునుమథించినారు పూర్వమెపుడో యాభయమింకఁ బోవకే
తనకు నవిరతకంపునకును జగమ్ము భయముపెట్టు దురధికారి వార్ధిరాజు.

గీ. ఎచటనైనను కట్టిన సిచయ మనిల ధూతమై చెంగు లవి మేనఁ దొల
నవనిదేవి యీ కట్టినయట్టి బట్ట యామె దేహాంచలంబుల హత్తుకొనెడు

గీ. అయిదుఋతువులయందు వర్షాగమంబు కావలయు నల్ల నాగలోకంబునం
నచట వర్షించుస్తనయిత్నువైన మేఘ పటలి యుపరిభాగంబ యీ వార్ధిర

వ. ప్రథమదర్శనభయంబు తీఱి యాశ్చర్యంబునఁ జూచుచు సంతరణ భావ
గదుర నిస్స్పృహు లగుచు వివర్ణులై గ్రుక్కిళ్ళుమ్రింగుచు విచారించి విచా
విషాదంబు భజించి యచటఁ బ్రాయోపవేశంబుమేలైనది సంపాతివాక్య
త్సాహంబు వృథాయని కటిమస్తక విలోచన విన్యస్తహస్తులైయున్న వానరవీ
గని హనూమత్సమాన ప్రతిభుఁడైన యంగదుండిట్లనియె.

గీ. జడము దుఃఖంబు నతితరోత్సాహవృత్తి చేతనత్వంబు నుత్సాహసిద్ధి ప్రా
పత్త్వమును మృత్యువు విషాదభావ మీ వివేకమున మనంగవలయు వీరచయ

శా. ఈ యంభోధి తరింపలేమనినచో నిందేల రానయ్యెడిన్
బ్రాయాపీనత నందె యుండెదము సంపాతిక్షుధాపూర్తిగా
శ్రేయోదూత నిశాకరుండు వచియించెన్ దేని నయ్యర్థ మం

చ. ఉదధియు నొక్క యాదిశనె యున్నదొ తక్కిన మూఁడుదిక్కులం
దుదధులు పెక్కులున్నయవి యూర్జితబాహులు తద్దిశాగతుల్
త్రిదివ సముల్ కపీంద్రు లరుదెంచెద రింతకె యన్నిగాంచి యా
మ్యదిశకు వచ్చినట్టి మనయందున నున్నది దోషమంతయున్. 367

చ. కవియు నిషాదమై యకృతకార్యుల మేగినఁ జండశాసనుం
డవు పినతండ్రిచే బ్రదుకుటన్నది యుండదు నాత్మహత్యచేఁ
గవిసెడు రౌరవాది నరకంబు ఫలంబగు, వీరజాతికిన్
దవిలిన కార్యమార్గమునఁ దారుట చచ్చియు స్వర్గహేతువే. 368

ఉ. ఈదెస సీతయున్కి నదియెంతొ యెఱుంగును వానరేశ్వరుం
డీదెస నామె యున్నదనియే వచియించె జటాయువన్న, మి
మ్మీదెస కన్పె రా జుదధి యిచ్చట నున్నదటంచుఁ జెప్పెనే
కాదె పయోధితారకునిఁ గానకమే వచియించెనందురా. 369

మ. తనయూహల్ మఱి తానెఱుంగుఁ గసిరాడ్ధాత్రీశుఁ డీయింతమం
దిని రత్నాకర చండవాస్తరణ సందీప్తోరు బాహో నిబం
ధనులెవ్వారొ యెఱుంగకే పనిచెనా తచ్చౌర్యరేఖాబ్ధు లిం
దున వారెవ్వరొ వారివారిఁ గనుగొందున్ నేన యేలా వ్యథల్. 370

క. ఇతర దిశా పర్యేషణ కతని నతని నొకని నొకని నంపించెఁ జమూ
పతులను బన్నిద్దఱ నీ క్షితికిం బంపించె నేమి చిత్తము కలఁడో. 37

ఉ. అందఱు మాకుఁ గాదనినయట్టుల నిట్టులఁ గూరుచుండఁగాఁ
గ్రందగువేళ వాఁడు యువరాజగదా మనకేలయంచు నా
కెందును దప్పదిందు మఱి యెవ్వరొ నిర్ణయమాచరించెదన్
వందురనేల ముంగిటికి వచ్చిన సిద్ధిని స్వీకరింపకన్. 37

మ. పగటం జూచితి మీ పయోనిధి నిశాబాంధుర్య మెట్లుండునో
తగ నీరెండు నెఱింగి పోవలయుఁగాదా! వార్ధిపైఁ బోవ నెం
చగ నేదోయొక వందయామడలు నుజ్జాయింపు లెక్కేపదో
మిగులంగల్గిన నంతమించి చనలేమిన్ వాఁడొకం డేమనున్. 37

శా. అన్యాధారములేని యీయిరులు ఘోరాంభోధినైల్యచ్ఛటా
జన్యంబుల్ జలజాంగనాప్రియ జగచ్చక్షుశ్ఛటా వాహినీ
జన్యప్రాప్త నిశాజయంబులు దిదృక్షామూర్తిమ ద్విఘ్నముల్
వన్యేభంబులనన్ దటీ ధవళ వార్యావ్యజోగ్రదంతంబులై. 37

వ. అనుచున్న యంగదుని నొసంటఁ బ్రొద్దుపొడిచిన నాంజనేయాదుల ప్రాతః
లిక జపతపఃకర్మాదులైన యనంతరంబున శరవణభవాది యోధసైన్యాగ్రయాం
యయిన పురుహూతునింబోలె నొప్పారి వాలిపుత్త్రుఁ డిట్లనియె. 3

గీ. ఈ మహాకార్యమిది ఘటియిల్లె మనకు నన్యులకు శతయోజనాయత మహ
నుఋుకఁగా దుస్తరంబు దోరూరు జవన ప్పాత మహానిలులైన వారికిని గా

ఉ. ఈచమువెల్లరుం దిరిగి యింటికినేగుచు నాలుబిడ్డలన్
జూచుకొనం బొనర్పఁగల సుందరమూర్తి యెవండు రామకా
ర్యాచరణంబునందుఁ బ్రభువై చను నెవ్వఁడు వార్ధిమీఁద జం
ఘాచణుఁ డెవ్వ డింత దుముకంగలవాడు గరుత్మదాభుఁడై.

చ. తరణి వియత్పదంబునను దా ననిలుండు దిశాంతరంబులం
దరిగెడునట్లు దక్షిణదిశాంబుధి నే మహనీయమూర్తి యు
ద్ధురతరవేగపాతమున దూఁకగఁజాలినవాఁడు వానరే
శ్వర పటు కోపభాక్పటుల శాసనభీతిని నిస్తరింపఁగా. 3

చ. క్షితితనయానభిజ్ఞతను శ్రీరఘురామ ధనుర్వినిర్గమత్
శితశరవహ్నిమాలికలచేతఁ ద్రిలోకము పేర్చి భస్మసా
త్కృతముగఁ గాకయుండ నురరీకృతసత్కరుణాబ్ధి వేఁడు దో
ర్నుత పటువేగ లంఘన గరుద్వినతాసుత నూత్నమూర్తియో. 37

మ. నను లంఘించెడు వీఁడటన్న యభిమానం బబ్ధి రాజానకుం
డను, దల్లంఘన తీవ్రకార్య మదియున్ మర్యాదగాఁ జూచుకోఁ
గను, దానెవ్వఁడు సర్వధర్మమయ మాకారంబుగా నూఱు యో
జనముల్ దాఁటెడు దక్షిణాంబుధి శిరశ్చామీకరాకల్పమై. 38

మ. అనినన్ గుండెలు చాల కే కపియు మాటాడంగ నుంకింపకుం
డినఁ, దారేయుఁడు కార్యమింత తలపై నిం గూరుచుండంగఁ బ
ల్కనురాకుండిన నెట్టు లిట్టిపగిదిం గాకున్న నింకొక్కరీ
తిని బ్రశ్నించెద నంచుఁగన్నుఁగవ సందీపించునుత్సాహమై. 381

ఆ. ఎవ్వరెవ్వరెంతయెంత దవ్వును బోవఁ గలరొ వార్ధిమీఁదఁ దెలియవలయు
వారువారు చెప్పవలయు నాకిప్పుడు కార్యవశతఁ జెప్పఁగడఁగుడనిన. 382

వ. గజగవాక్షులు దశవింశతులు గవయుండు ముప్పది శరభగంధమాదనులు చత్వా
రింశ త్పంచాశద్యోజనంబులు మైందద్వివిదులు షష్టి సప్తతులు సుషేణుం
డెనుబదియు యోజనంబులు గమింప సమర్థులమని చెప్పి యూరకుండిన
వృద్ధతముండయిన జాంబవంతుం డిట్లనియె. 383

ఉ. తొంబదియైన యామడలు దూఁకెదనంచుఁ దలంతుఁ బూర్వకా
లంబున మాట యేటికి బలంబున వేగమునందుఁ దొల్లి న
న్నుం బురుడించువానిని గనుంగొనలేరును బెద్దవాఁడనై
తిం బహుకాల మేఁగినయదిన్ జవసత్వము లింతతగ్గగా. 384

క. పదిపది తక్కువగాఁ జెప్పెదరు సుషేణాదు లవియు వెస నాచను తొం
బదియును నొక్కటియే, కార్యదశోనము లెన్నియైనసని నిష్ఫలముల్. 385

శా. పైకింజూచిన రామకార్యముగఁ గన్పట్టున్ గపివ్రాతహే
లాకృత్యంబుగఁ దోఁపవచ్చు మదిఁబోలంజూచినన్ ధర్మవే
లాకైడర్యము సర్వపక్షిమృగ మాలాభోగ్యమున్ ముక్తి రే
ఖా కళ్యాణ పథంబు సర్వసుమనః కాండాభిసంస్పృష్టమున్. 3

గీ. ఒక్కస్త్రీయొక్కపురుషుఁడహో! యనాదిపథముదిదీనియందు విపక్షలేదు
చెఱిసగంబుగ మేనొందు చెందియున్న యీశ్వరాకారమునకు నా యేడికోళ్ళు

మ. జగమున్ విప్లవహేతుకోహలను విష్టబ్ధంబు గావించు జీ
వ గణంబుల్ ప్రవహింపకుండను, నిలింప ప్రత్నభావంబు జా
రఁగనీకుండను, ధర్మదేవతలు సంరక్షింత్రుగాతన్ మమున్
బగదీర్పంగఁ బరాంగనామతి మహోపాయంబు కల్గింపకన్. 3

ఉ. మున్ను త్రివిక్రముం డుఱియ మూఁడుజగంబులు మేననిండ నేఁ
దన్నిగమాంతమూర్తికిఁ బ్రదక్షిణముల్ పొనరించినాఁడఁ గా
లున్నిలుపన్ మహాజవన లోలత నట్టిఁడ నేను రామకా
ర్యోన్నయనంబువేళఁ బదియుంగొఱమైతిని కాలమెట్టిదో. 3

క. వేల్పులకు మృతియె కల్గన యుల్పులకున్ జరయుఁ గల్గు నవి యెన్ని మవి
కల్పములు బ్రతికియైన నవల్పం బీ ధర్మబుద్ధి యది రక్షించున్. 3

క. ఒక్కఁడ నే నిట్లొటను దక్కువ కారాదు సముదిత ప్రభుకార్యం
బిక్కపిలోకము నానా దిక్కుంఠన వార్ధితరణ దివ్యంబగుతన్. 3

వ. అనిన నంగదుం డీ వందయోజనంబులు నేఁ బోవఁగలను గాని తిరిగి రా
నన్న భయ మున్నది యేమి చేయుదు ననిన జాంబవంతుం డిట్లనియె. 3

శా. చాలుంజాలును నే నెఱుంగుదును నీశక్తిన్ శతంబంచు నే
లా లక్ష్మైన మఱేం బదైనఁ జన నేలా నీవు మా స్వామివై
పోలన్ ప్రేష్యుల మేము ప్రేషయిత వీవున్ నీవు పంపింతువున్
మాలో నెవ్వఁడో సేయుస్వామికృతియున్ మన్నింపకెట్లొప్పెడున్. 3

ఉ. స్వామి కళత్రమెల్లపుడు సైన్యచయంబున కీవు లేక మే
మేమియుఁ జేయఁ జాలము మహీయసుఁ డీవును స్వామిభావర
క్షామహితార్థివై నిలువ సర్వపయోధులు జానుదఘ్నముల్
గా మసలన్ మఱెంతటనుకన్ బ్రతిపాల్యుఁడ వీవు మాకిటన్. 3

క. గురుఁడవు గురుపుత్త్రుఁడవు పరమాధారమవు మాకుఁ బ్రతిపాల్యుఁడవున్
భరణముగ మూలమే చెడఁ దరువు కిసాలయు పిశంగ దళఫల మగునే?

వ. నిన్నాశ్రయించి మా బుద్ధివిక్రమంబులు ఫలించు, నిన్నాశ్రయించి మే మర్థ
ధకుల మగుదుము, నిన్నాశ్రయించి జగంబులు నడచుచున్న వన నంగదుఁ
హనుమంతునివంకఁ గాంచి జాంబవంతునితో నిట్లనియె.

చ. అవు నిది నేను చేయనిది యన్యులు చేయరు చేయకున్న నే
మవు రఘురామకార్యము వృథాంగదహస్త విలగ్నయత్నమై
వివర మెఱుంగఁ బ్రాయ ముపవేశనమే మఱలన్ బొనర్పఁగా
నవు. విపులాగ్రహాగ్రహ విహారుఁ గపిప్రభుఁ జేరు టెట్లగున్. 397

శా. ఏనా! రాజనుగాదు కాననుటలే దీ సంధిలో నుంటిఁ బో
నైనం జాతురు వచ్చు మాట యది వే అన్నన్ భవద్వాక్యసం
ధానం బిట్టుల సున్న దింక నెవరో తన్నిర్ణయం బీవ సం
ధానింపన్వలె నన్నుఁ బ్రేషయితయన్నన్ బ్రేష్యుఁడన్నన్ సరే. 398

మ. శితధీకుల్ శ్రిత బాహులందఱును దూష్ణీంమగ్నులైయున్న ధి
క్కృత సర్వారిచమూనిబంధనుఁడు సుగ్రీవుండు నాతండ్రినన్
బలిగాగం బొనరించి పంపిన చమూభారంబు నా నేర్చు ప
ద్ధతిగా జేసెద చేయుచున్ జలధిమధ్యం బందు నేమైననున్. 399

గీ. అదియు సుగ్రీవుఁడేమొ నన్నధిపతిగను జేసి పంపించనే లేదు చిత్తములను
మీరె యనుకొనుచుండిరి మెరమెరైనఁ కనులు దివ్వెయటం చూహ కలిగినట్లు.

వ. అనిన జాంబవంతుండు నేను సాధించెద నీకెందు కూరకుండుమని మాటా
డకుండ దూరముగాఁబోయి కూర్చున్న హనుమంతుని సమీపించి విషణ్ణమైన
వానరసేనఁ జూపించి యిట్లనియె.

క. నీ వొకఁడవు కాకుండగ నీ వానరసేన దుఃఖ మెవ్వఁడు తీర్చున్
నీవేమొ పట్టనట్టుల భావించెదు మూఁగనోము పట్టినయట్టుల్. 402

శా. నీకున్ భక్తుఁడు రాజు నంగదుఁడు వానిన్ నీవు మన్నింపనుం
గైకోనన్వలయున్ భవత్ప్రతిభ యాకాంక్షించి కూర్చుండె నీ
వేకాంతంబునఁ గూరుచుంటి విట నేఁడీ రామకార్యంబు బా
హోకుంఠీకృతవార్ధి! వార్ధితటమం దాందోళితం బయ్యెడిన్. 403

శా. ఈ నిన్ మించరు సూర్యసూతియునుగానీ! రామసౌమిత్రులుం
గానీ శౌర్యమునన్ బలంబునను వేగంబందుఁ బాండిత్య మం
దీ నీ జన్మయె వేదశాస్త్రపరిషద్దేలా మనోజ్ఞావతా
రానూన ప్రభామయంబగుఁ గపివ్యాజాకృతీ! మారుతీ! 404

వ. అనిన సర్వసేనాపతులును సర్వవానర చమువును నిర్నిమేషదృష్టి శ్రీహను
మంతుం గాంచుచుండ జాంబవంతుం డిట్లనియె. 405

ఉ. దండిత దందశూక సముదాయుఁ డనంతసఖుండు పేర్చి బ్ర
హ్మాండము లెల్ల ఱెక్కకవయందునఁ దాల్చు నరిష్టనేమి పు
త్రుండగు వైనతేయుఁ డొకరుండు గరుత్మదభిఖ్యఁ బక్షి మా
ర్తాండుఁ డనంత పక్ష జవహారి వియద్భ్రమణ ప్రచండుఁడై. 406

ఉ. అయున నెన్నిసార్లయిన నారసినాఁడ మహోద్భుతాక్షి సం
ధాయుతమూర్తి నొచు గగనంబున షాగర వర్తమాన నా
దేయ భుజంగలోక కుసృతిప్రవిదారణ కర్మభాగ్గరు
చ్ఛ్రీయుతవేగ నేత్ర వివశీకృతి వైష్ణవ చక్రసన్నిభున్. 407

శా. ఈనిన్ మించరు వైనతేయుఁడునుగానీ రామ సౌమిత్రులుం
గానీ తీవ్ర వియద్భ్రమత్తను సమగ్ర ప్రౌఢవేగంబుచే
నీ నీ జన్మ సతీ పరిగ్రహణ పూర్వేచ్ఛాక శ్రీకంఠ రూ
పానూన ప్రతిభామయంబు మతి సంస్త్వాయాకృతీ! మారుతీ! 408

గీ. బలముచే బుద్ధిచేత సత్త్వంబుచేత నధిక తేజస్సుచేత నీ యంతవాఁడు
చెలఁగు త్రైకాలికంబైన సృష్టియందుఁ గానరాడయ్య! మేలుకో కపిమహేశ! 409

వ. అనుచుండ సర్వవానరపతులును సర్వవానరసేనయు వివృతాక్షి గోళంబులఁ గను
చుండ జాంబవంతుం డిట్లనియె. 410

ఉ. నీవు మహోభానువుఁడవు నీదగు జన్మకథాసుధాఝురిన్
నా వినినట్టిదాని నొకనాఁడు వచించెద మిత్రులౌ మరు
ద్దేవుఁ డుషర్బుధుం డటవిదేశవిహారము సేయుచున్ దహా
త్పావకు నంటె యేగు పృషదశ్వుని నగ్నివచించె నీగతిన్. 41

చ. ఒక శిలవెన్క నే నొదిగియుండి సమస్తము విన్నదాని, భ
ల్లుకములు వహ్నిభీతి కడలున్, సఖ! నీకును నంజనాప్లవం
గికి జత యెట్లు కూడినది కీశకులంబున నీకుఁగోర్కి యే
ల కలిగె మైత్రి భావశబలంబుగఁ జెప్పుమటంచు నాడినన్. 41

చ. అనినను బ్రక్కచెట్ల చివురాకుల నీలలు వేసికొంచు నం
తన యనిలుండనెన్ గిరినితంబిని సంపిహితోత్తరీయమో
హన కుచమండలీ విరచితాంగజ కౌసుమ ముగ్ధవర్మ, తా
రిన కనుమేరలన్ మధు ఝురీ శఫరీవిలుఠత్తరంగమై. 41

ఉ. అమెను నే నెఱుంగుదున యాయమ యచ్చర పుంజికస్థలా
ఖ్యామసృణాంగవల్లిక యొకానొక శాపముచేతఁ గుంజరా
ఖ్యామహానీయుఁడౌ కపికినాత్మజయై జనియించెఁ గానలం
దామెయుఁ గామలబ్ధ వివిధాకృతియై విహరించుచుండెడిన్. 4

చ. మొగమునఁ గోతియై సకల ముగ్ధతమాంగములం దలౌకిక
ద్విగుణితమౌ వనోత్సవ వితీర్ణిగ నొక్క శిలాతలంబునం
దు గిరినితంబఁ గొంచిన కనుంగవ సొంగ వపుశ్ఛవి ప్రపీ
తిగఁ దిగ కంటకిన్ మరులు తెచ్చెడి యందము ముచ్చిలింపఁగన్.

ఉ. సంగమవేళ భావ రససంగత వృత్తులౌ యేమొకాని మా
తంగమనోజ్ఞయానలు ఘృతాచియు నూర్వశి రంభ, భావ సం

ధ్యంగ మనోజ్ఞతా కఠినతామృదుతా నవయౌవనోత్సవా
సంగకుడుంగమూర్తిఁ గనినన్ సరిపోలరు పుంజికస్థలన్. 417

చ. ఎఱుఁగని వేళ స్త్రీవసనమింత హరింపుము కన్నువిచ్చెపెన్
వెఱఁగున నీ వెఱుంగకయ వేచు నొకానొక యాభిముఖ్య మీ
నఱుమగ నొక్కసాహసము నార్ద్రిత సాంత్వన చాటువైఖరుల్
మెఱవడి నీకుఁ బొల్కడలిమీఁగడ యందు మథింపకుండఁగన్. 418

మ. రతిభావాంబుధి సూక్ష్మనిర్మథన సారంబౌ రహోవేళ నా
సతి వక్షోంశుకముం బిఱుందువయి వస్త్రం బవ్వియే జాఱెనన్
గతి సూక్ష్మంబుగ నే హరించితి నెఱుంగన్ లేద నేఁ గౌఁగిలిం
చితి గాటంబుగ నెంతదాఁక వివృతాక్షిక్లిన్నభీతత్రపన్. 419

శా. నా కౌమార హరుం డెవండనియె, సంధ్యావల్లి నోదార్చితిన్
గోకన్ లాగుచు నే భయంపడకు నీకుం గీడుకావింపనే
నీకుం బాపము రాదు నేఁ గౌనెద దానిన్ మంజుగుంజద్గళా!
శ్రీకారశ్రవణా! నవాధర సుధాశ్రీకా! కపోలారుణా! 420

ఉ. అప్పుడు పుట్టె మా హనుమ యస్మదనంత జవోగ్రమూర్తి తా
నప్పుడు పుట్టుచే యెగిరె నాకసమం దుదయించు వేవెలుం
గొప్పిన యీఁతపండ్లవి నతోజ్జ్వల గుచ్ఛమటంచటంచుఁ దాఁ
జెప్పుచు నేగె వాయువును జేరని విన్కలిగాఁగ దవ్వులన్. 421

మ. మరి వీఁడెవ్వఁడొ క్రొత్తరాహు కబళింపన్ వచ్చుచున్నాఁడు బం
ధురునిన్ సూర్యునటంచు నేసె బురుహూతుం డంజనాసూను బం
ధురునిం జెక్కిలిక్రిందిచోట హనుమంతు డంత మూర్ఛన్ గనెన్
కురువుం గాంచిన యంజనాగళ రవాక్రోశంబు క్రోశంబునన్. 422

మ. వినుచుంగాలి బిగించె ముజ్జగమునన్ విజ్జెన ప్రాణుల్ హరిం
పను ముక్కోటులు కాళ్ళవేళ్ళఁబడి సంప్రార్థించి యుజ్జీవితుం
బొనరింపన్ హనుమంతునప్పటికి వంపుల్ తీఱె లోకంబునన్
దునుగన్ రానివి చేరె నిన్ బహు మహత్తుల్ సర్వదైవత్యముల్. 423

ఉ. ఓ మహనీయ వానర కులోదధి పూర్ణశశాంక! నీకు ని
చ్ఛామరణం బొసెంగె జలజాసన మూర్తి యశస్త్రవధ్యతన్
నీ మెయిలావు ధారణియు నింగియుఁ బట్టవు నీ జవంబు ది
క్సీమలు వట్ట వెంతయు నసీమ పరాక్రమ వార్ధి! మారుతీ! 424

మ. ఉదయత్సూర్యుని దొట్టి యస్తమయసూర్యుండైన దాఁకన్ సమల్
చదువన్ దోఁజన మిన్నునం దెవనికో సాధ్యంబు దా నట్టి నీ
కిది యేపాటిది గోటిమీఁది పని మ మ్మీయల్పవారాశియుం
దదయత్వంబున ముంపకే సకల విద్యాభారతీ! మారుతీ! 425

వ. అనినంత సర్వవానరపతులును సర్వవానరసేనయు మహాశ్చర్యరస నిమగ్నులై భయభ్రాంతబాష్పనేత్రంబుల నతశిరస్కులై నిలువ జాంబవంతుండు. 426

మ. మునుపో తాత! యధోక్షజుండు సహసాపూర్తిన్ ద్రిధావిక్రమిం
చిననాఁడేను ప్రదక్షిణించితి మహోక్షిత్యాకృతిన్ వెంట వెం
టనె ముమ్మాఱు జరాభరంపడిన తోడం జన్న వానాళ్ళ నే
నును చన్నన్ మఱి నీవు చన్నదగునే నూల్కోఁగదే మారుతీ! 427

శా. ఆపన్మగ్నుల నుద్ధరింపవె ప్లవంగానీకినిన్ వీ రహో
నీ పంతంబును నీమహాబలమునున్ నీమింటి సాంయాత్రిక
త్వాపూర్ణోగ్రజవంబు చూడవలెనం చంతం బ్రతీక్షింతుర
య్యా! పాలింపవె మమ్మిటన్ గగనబాహావ్యాపృతీ! మారుతీ! 428

చ. వివృత విలోచనాంబుజుఁడు విస్మృతదేహుఁడు జాంబవద్యథా
ర్థ వచన పాలికాశ్రవణ రంజితచిత్తుఁడు స్వస్వరూప సా
ధు విమలభావనా మతియుతుండయి పొల్చె బుగర్థదీవనా
శ్రవ పరితో వివర్త మధుర స్థితిఁగొంచు బిడౌజువోలికన్. 429

మ. అట యోగింబలెఁ గూరుచున్న ప్రభువౌ నయ్యాంజనేయుండు వి
స్ఫుట సంస్తోత్రము లాడుచున్నకొలఁదిన్ స్తోత్రోక్తికార్థాన్వయ
స్ఫుటతేజోపఘనోల్బణంబుగ దిశాస్తోమంబునిండారె నం
తట దర్శించెడు వానరోత్తముల నేత్రంబుల్ దువాళింపఁగన్. 430

మ. ఒగిఁ గూర్చుండినయట్టిఁడౌ హనుమ కూర్చున్నట్లుగా నొక్క హే
లగ నల్దిక్కులు చూచి చూచు త్రుటిలో లాంగూల మాభీల జి
హ్మగపుచ్ఛోగ్రవిచాలనాద్భుత రవ వ్యాదీర్ణరోదోంతరం
బుగ సంతాడన మాచరించె వసుధాభోగంబు నిమ్నంబుగా. 43

ఉ. అంత నభస్వదాత్మజుని యాననమండల మంబరీష వి
భ్రాంతిగ నేత్రగోళక భరంబగుచున్ హసనీ జ్వలంబుగాఁ
జెంతలనున్న వానరులు చేతములందు భయంబు హర్ష వి
క్రాంతులు దందడింపఁగ ముఖంబుల మిశ్రవికారభావులై. 43

ఉ. ఉంభితదేహమై గిరిగుహోరు శయానము నిద్రలేచి పెన్
జృంభణ మాచరించిన మృగేంద్రమహాస్యమువోలె దర్శనో
త్తంభన మూర్తియైన వృషదశ్వతనూజుని వక్త్రగహ్వరా
లంభితమౌ విహాయసతలం బతియామ్య జగత్ప్రబర్హమై. 43

ఉ. మున్ను త్రివిక్రముం డఖిలభూభువనంబులు నిండె నెట్లుగా
నన్న నదిట్లుగానను నుదాహృతిఁ, జండదిగుంభితంబుగా
మిన్నున కంతనంతఁ బయిమెల్చిన మౌళి తలంబుగా జగా
కన్నులు చంద్రసిప్రాకలుగా హనుమంతుఁడు నిల్చెనుగ్రుఁడై.

చ. నలుగురున్ మహాకపియనన్ వినుటొక్కటి మంత్రిభావ ము
జ్జ్వల మధికార మొక్కటియు సంగత గౌరవహేతువుల్ కపీం
ద్రులకును మున్ను నేఁ డసిత తోయదమూర్తి నభోంతరాళ సం
జ్జ్వలిత తనూరుహోపఘన చండునిఁ గాంచిన గుండెబ్రద్దలై. 435

వ. అంత హనుమంతుండు హరివృద్ధులకు నమస్కరించి యిట్లనియె. 436

మ. పృథివీభృత్ప్రవికంపనోగ్రము యదాభీలప్రవేగంబు సా
రథి యెవ్వాఁడవు జీవకోటికి సమారబ్ధాసు యాత్రా మహా
పథమం దావృషదశ్వ నౌరసుఁడ మద్బాహూరురేఖల్ జవా
వధికంబుల్ ననునేన పోలుదుఁ బ్రభావస్థైర్య వేగంబులన్. 437

ఉ. ఎంతటివాఁడు కావలయు నెవ్వఁడు యత్ప్రతిభా విశిష్టుఁడై
యంతటివాఁడు నేనగుదు నప్పుడు తత్ప్రతిభా విశిష్టుఁడై
యంతక ప్రాంగణస్థిత మహాధ్వజవ ద్భుజదండ తీవ్రుఁడన్
జింతితకార్యముల్ తనరఁ జేయఁగఁ గల్పతరూపమానుఁడన్. 438

ఉ. నా జవమున్ బలంబును మనస్సున కందవు సర్వభూమిభృ
ద్రాజులఁ బెల్లగించి విసరంగను జాలుదు దిక్చయంబులన్
భ్రాజితవార్ధి వాశ్చయభరంబును జిమ్ముదు ధారుణీ స్థలిన్
నా జనియింపఁజేయు గళనాదముచేత దిశల్ చలింపఁగన్. 439

ఉ. ఇంతటివాఁ డెవండనిన నింకొకరుండు మరుత్తనంగనై
నంతటి వైనతేయుఁడు మహాగరుదుత్థమహోగ్ర వేగుఁడై
క్రాంత వియత్పథంబు జనఁగా నొకనేన ప్రదక్షిణింతు నే
కాంతమనస్కుఁడై యొరులు కావని సారణ కుంచనంబులన్. 440

మ. పుడమిం జీల్చెద రెండుగా నడిమికిన్, భూమీధరంబుల్ పొడిం
బొడిగాఁ జేసెద, వార్ధివారి ధరణిం బూరింతు గగ్గోలుగా
వడి మద్వేగ వికృష్టమై చని వియత్ప్రస్థానవేళన్ ననున్
బడి యే తెంచున మింట వృక్షచయముల్ వల్లీప్రతానంబులున్. 441

ఉ. ద్వ్యత్రివిలిప్తలన్ గగనవీథిఁ జరింతును నేను స్వాతి న
క్షత్రమువోలె నన్నుఁగని కంపము నొందఁగ సర్వభూతముల్.
ధాత్రియు మత్పదాహతికిఁ దాళదు లంఘనమందువేళ మ
ద్గాత్రపు బర్వుచేతను దిగంబడిపోవు మహాబిలంబుగా. 442

మ. మరి మింటంజన నేను నన్నుసరింపంగల్గు భూతంబు లే
దురువేగంబున మింటికేగఁ గనుఁడోహో మీరు శాకామృగే
శ్వరు లీనన్నుఁ ద్రి విక్రమ క్రమ తనూసంస్తాయ మెట్లుండెనో
గరుడుండుం బవనుండు నిద్దఱిది వేగంబాగు నాముందటన్. 443

ుదివేల యోజనంబులను దూఁకెదను మీకుఁ జాలునో, ధరణిసుతన్
ముదితాత్మం గని వచ్చెద ముదితాత్ములకందు భయముపొందుకుడెదలన్.

ిదియునుజాల కింక వలెనేనియు లంకను బెల్లగించి తె
చ్చెదఁ బురుహూతుఁడున్ విధియుఁ జేతులయం దమృతమ్ముఁదొంచియుం
వెద రనుకొండు సాయుధులు, చెచ్చెర దానినినైనఁ గొంచు వ
చ్చెద నిది చేయలే ననిన చేఁత యెఱుంగను నేను సృష్టిలో. 445

ంత. 446

మును శ్రీరాముఁడు జానకీవిరహసంభూతోగ్రకోపుండు వి
ల్లన ద్రుందించెదనంచు నన్నపుడు ముల్లోకంబు ముల్లోకమెం
త నితాంతోగ్రభయంబు పొందినదొ యంతంబొందె నా డాంజనే
ముని యీ రీతిగ విక్రమించెడు ప్రతాపోక్తి ప్రపంచంబులన్. 447

పి తమవాఁడునుం దమది కార్యము కావున సంతసంబులో
నపుడు భయం బెఱుంగదు మహాకపి వాహిని విస్మయాక్షిని
స్త్రపముఁగ జూచుచుండి,. యరుదార జగం బిది స్వోపయోగమా
తవుఁ దెలివైన యట్టిదియ తత్త్వవిచారణ లేదు దానికిన్. 448

ంత జాంబవంతుండు హనుమంతుని వాక్యంబులు విని వానరుల సంతోషంబు
ని పరిసంప్రాప్తుండై యిట్లనియె. 449

తాతా! కేసరిపుత్ర! యార్యసుతపుత్రా! వీరచూడామణీ!
జ్ఞాతుల్ సంతసమంద సాగరతితీర్షం బోయి రావయ్య! యూ
హాతీతాద్భుతబాహుశౌర్యవిభవా! అంభోధిగంభీర! య
జ్ఞాతోదాత్తమతిప్రభావ! సుసమజ్ఞావ్యాకృతీ! మారుతీ! 450

రువృద్ధానుమతంబునను ఋషిప్రసాదమహింబునను మహార్ణవంబు లంఘించి
మ్ము నీ కోసము మే మిచట నొంటికాలి మీఁదఁ దపస్సు చేయుచుందు
మన నాంజనేయుం డిట్లనియె. 451

ఈయల్పశిలాసంహతి క్ష్మాయిది మత్పాదఘాతచటులత నణఁగున్
వోయెద మహేంద్రగిరిశిఖరాయత గాఢాశ్మబంధురావని కనుచున్. 452

కపిమూర్ధన్యుఁడు నమ్మహేంద్రగిరిశృంగం బెక్కె మేరూర్విభృ
ద్విపులప్రస్థము పంకజాసనుడు నాన్ బృథ్వీధరం బెక్కి యా
క్షిపదుగ్రోపలపాతిగాఁగ విహరించెన్ లంఘనాది ప్రధా
న పరాభూతనగేంద్రవాసి సకలప్రాణి ప్రకంపంబుగన్. 453

కెవ్వున గీపెట్టి క్షితిధరంబంతఁ బంచాస్యంబు మదకుంభిఁజఱచినట్లు
శిరుఝురీధారలై యోడ్చెను గిరిరాజు తడిగుడ్డ చేతులఁ బిడిచినట్లు

ఘనశిలాతతి వ్రీలఁగానయ్యె నగము చేతులఁ బండ్లకొమ్మను దులిపినట్లు
వగసికిందికి వ్రాలె నగరాజు నల్లనౌ నుడుపులు చవుడులో నుప్పినట్లు
గీ. ఉస్సరనెఁ గొండ పాములు బుస్సకొట్టి కందరాబిలసీమలు, కత్తిరిల్లి
యొకవిరక్తి వహించెఁ దానుర్విధరము కదలు చఱియల సిద్ధులు వదలిపోవ

చ. మంగళరూప! యయ్య! హరిమర్కటమర్కట! పంచవక్త్ర! ఖ
ట్వాంగమహాసిఖేటకుధరామృతకుంభసృణి ప్రదీపితో
త్తుంగకరాంబుజాత! నవతోయదమూర్తి! త్రిపంచనేత్ర! స
ర్వాంగదకంఠహార! కరుణాంబుధి! నన్ దయచూడు మారుతీ!

శా. నీపాలం బడినాము చంచలమతిన్ నీ దోరుదగ్ర ప్రభా
శ్రీపాండిత్య మెఱుంగలేమును గటాక్షింపంగదే రామకాం
తాపర్యేషణ పెండ్లికూతురయి యందాలొప్పెడున్ వార్ధిర
థ్యాపల్యంకిక నూత్నధాత! హనుమంతా! యాపదుద్ధారకా!

ఖండాంతము

మ. ఇది కిష్కింధము స్వామి! కోమలచమత్కృత్యర్థ్వనిర్మాణ సం
పదమానోజ్జ్వల రమ్యభావరససామగ్రీసమగ్రంబు నీ
పదపద్మోపరి సంభ్రమద్భ్రమర రావాశ్లేషణాకూతి నీ
పదరాజీవపుఁ దేనె నా పెదవి నబ్బా! తాకనీవే! శివా!

మ.తా నస్మద్విలత్కృతిశ్రవణసంధాబుద్ధి ముక్తీల ధా
త్రీనాథుండతడున్ మహాత్ములును ధాత్రీమండలోద్యద్రథా!
నీ నిర్వ్యాజకృపాకటాక్షములు పండింపంగదే! యేది కూ
ర్పో నీ నేర్పె యెఱుంగ నాంతరరసాహత్యాకృతీ! వారికిన్.

ఉ. ఓ ప్రభు! నిన్ను నేనడుగుచుండిన యట్టులఁ దోచు ముక్తికై
దీప్రములైన భోగములు దీనిని విన్నటువంటి వారికై
క్షప్రమువోని నాయునికి కమ్మని గాలివి నీవువీవఁగా
క్షిప్రముగా హరించి చనుఁ జెందఁగ దప్పక నాకు నీకునున్.

శిఖరిణి.
విషగ్రీవాకాంతి ప్రసృమర సుధావిర్భవజగత్
తృషాపూర్త్యుద్రేక ప్రవిమల దయాదీప్తివిభవా!
మృషావ్యాహారాఘాంబుధిజల సదాదృత్యవరధీ
తుషాగ్ని వ్యాపార ప్రకటిత మహస్త్రాణధిషణా!

మాలిని.
ప్రణవప్రకృతిమూర్తీ! పార్వతీచ్ఛందవర్తీ!
తృణచలననిదానా! దేశరూపాత్మసీనా!
ద్వ్యణుక కలలహేతూ! పాశుపాల్యార్ద్ర సేతూ!
అణిమముఖవిభూతీ! అశరత్వాభియాతీ!

ఓం తత్సత్.